# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

గురువారము, అక్టోబరు 6, 2005

12 వ శా. స. IV స. వాల్యూం -- VII నంబరు --5

శక సంవత్సరము - 1927, అశ్వీయుజం - 14

## THURSDAY, THE 6th OCTOBER, 2005

**12 L.A. IV S. VOL-- VII No. - 5**

**14 - Asvin , 1927 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

# ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ టి. జీవన్ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | శ్రీమతి కుతూహలమ్మ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీ డి. నరేంద్ర కుమార్ |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | ః | శ్రీ షాబాజ్‌ఖాన్ |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. వెంకటేష్ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ యు. జగదీశ్వర్ |
| | | శ్రీ ఎన్. అంజయ్య |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. అశోక్‌రావు |
| | | శ్రీ కె. తులసీరాం |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ పి. సుదర్శన్ రెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( నాల్గవ సమావేశము : ఐదవరోజు )
గురువారము, అక్టోబరు 6, 2005
సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

----------

విషయ సూచిక

1. సభా కార్యక్రమము 6.10.05

వాయిదా తీర్మానములు

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. సభా కార్యక్రమము
4. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
5. సభా కార్యక్రమము
6. సభా సమక్షములో ఉంచిన పత్రములు
7. ప్రభుత్వ బిల్లులు

    1. 2005, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (మూడవ సవరణ)బిల్లు
    2. 2005, ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారములు, ఆజీవికలు మరియు ఉద్యోగములపై పన్ను, ఆంధ్రప్రదేశ్ స్థానిక ప్రాంతములలోకి మోటారు వాహనముల ప్రవేశముపై పన్ను విధింపు, ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి మరియు ఆంధ్రప్రదేశ్ స్థానకి ప్రాంతములలోనికి సరుకుల ప్రవేశం పై పన్ను విధింపు ( సవరణ)బిల్లు
    3. 2005, ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారములు, ఆజీవికలు మరియు ఉద్యోగములపై పన్ను (సవరణ) బిల్లు
    4. 2005, ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి ( సవరణ)బిల్లు
    5. 2005, ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల (సవరణ)బిల్లు
    6. 2005, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుసూచిత కులాలు, అనుసూచిత జాతుల కమీషను ( సవరణ)బిల్లు
    7. 2005, ఆంధ్రప్రదేశ్ శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ( సవరణ)బిల్లు
    8. 2005, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి (సవరణ)బిల్లు

(ప్రతిపాదించబడినవి)

8. లఘుచర్చ

పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ గురించి (కొనసాగింపు)

9. ప్రకటన

..Cont...

10. ప్రభుత్వ బిల్లులు

    1. 2005, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు ఎయిడెడ్ విద్యాసంస్థల ఉద్యోగుల (వేతన క్రమబద్ధీకరణ )బిల్లు (2005/ఎల్.ఎ.బిల్లు నెం.15)
    2. 2005, ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యా ఉపాధ్యాయులు, ఇతర ఉద్యోగుల (ప్రస్తుతమున్న సర్వీసు కేడర్ల రద్దు , నియామకం, సర్వీసు నిబంధనల క్రమబద్ధీ కరణ )బిల్లు (2005/ఎల్.ఎ.బిల్లు నెం.16 )
    3. 2005, ఆంధ్రప్రదేశ్ ఖనిజ నిక్షిప్త భూముల (మౌలిక సదుపాయాలు ) సెస్సు బిల్లు (2005/ఎల్.ఎ.బిల్లు నెం.28 )

4. 2005, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (రెండవ సవరణ )బిల్లు (2005/ఎల్.ఎ.బిల్లు నెం.29 )

5. 2005, ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ (నాల్గవ సవరణ )బిల్లు (2005/ఎల్.ఎ.బిల్లు నెం.26 )

6. 2005, ఆంధ్రప్రదేశ్ (స్వదేశీ మద్యం, విదేశీ మద్యం, వైన్, బీర్‌ల టోకు వ్యాపారం, పంపిణీ, చిల్లర వ్యాపారముల క్రమబద్ధీకరణ ) (సవరణ)బిల్లు (2005/ఎల్.ఎ.బిల్లు నెం.27 )

(ఆమోదించబడినవి)

---

## సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: Adjournment Motion given notice of by Sri T. Devender goud garu and others regarding agitation among the people of B.C. Sections due to reduction in Budget allocation meant for scholarships to B.C. students and abolition of reimbursement of fees is dis-allowed.

Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Rao garu and others regarding inaction of the Government in arresting terrorising and killing activities of Kobras created panic among the people is dis-allowed.

Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah garu and others regarding problems of environmental pollution and displacement of lakhs of local people due to mining of crores of rupees worth Visakha Bauxite Deposits and awarding contracts to private organisations like Zindal is dis-allowed.

Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy garu and others regarding problems of environmental pollution and displacement of lakhs of local people due to mining of crores of rupees worth Visakha Bauxite Deposits and awarding contracts to private organisations like Zindal is dis-allowed.

Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi Sahab and others regarding harassment of domestic electricity consumers by the A.P.Transco vigilance squads in the name of checking meters leading to death of innocent persons is dis-allowed.

The last Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding agitation among S.C. people for inaction of Central Government for not considering the resolutions passed by the Andhra Pradesh Legislative Assembly to make law categorising of SCs into A, B, C, D is also dis-allowed.

Members are aware of the procedure when the Adjournment Motions are dis-allowed. The options are clear. So, you can come under different rule. Now let us go to Question Hour.

(ఈ దశలో తెలుగు దేశం శాసన సభ్యులు "బి సి స్కాలర్‌షిప్పుల కోసం పెట్రోల్, డీజిల్ ధరల పెంపు పై ఎస్ వంచన-ప్రభుత్వం నయ వంచన" " ఫీజుల రీయింబర్స్‌మెంట్ పునరుద్దరించాలి" "బి సి లను అణగద్రొక్కే చర్యలను ఉపసంహరించుకోవాలి" "బి సి ల పట్ల ప్రభుత్వ కక్ష్య సాధింపు చర్యలు నశించాలి" అని రాసివున్న ప్లకార్డులను ప్రదర్శించారు. )

DR. G. VIJAYA RAMA RAO (GHANPUR): Sir, regarding these kobras ప్రభుత్వం వాస్తవాలు తెలియజేయాలి.

మిస్టర్ స్పీకర్: మీరు దానిపై నోటీస్ ఇవ్వండి ఐ విల్ ఎగ్జామిన్ You have to come under different rule. దానిపై నోటీస్ ఇవ్వండి ఎగ్జామిన్ చేస్తాను. Kindly co-operate.

మిస్టర్ స్పీకర్: ఈ రోజు నాకు ఆరు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ వచ్చాయి. వాటన్నిటినీ చదివి డిసలౌ చేయడం జరిగిందని చెప్పాను.I will take up as per Agenda now. You give notice under different rule. I will examine it.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రేకల్): అధ్యక్షా జిందాల్‌తో చేసుకున్న ఒప్పందాన్ని బయట పెట్టమనండి.

(ఈ దశలో తెలుగుదేశం శాసనసభ్యులు వెల్ దగ్గరకు చేరుకుని" స్పీకర్ సర్, ఇది బీసీలకు చెందిన సమస్య, దీనిని వెంటనే పరిష్కరించాలి" అని డిమాండ్ చేయసాగారు.)

మిస్టర్ స్పీకర్: ఈ రోజు నాకు అందిన ఆరు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ గురించి చదివి వినిపించడం జరిగింది. వాటిని డిసలౌ చేయడం జరిగిందని కూడా చెప్పడం జరిగింది. మీరు వాటిపై ఇతర రూపంలో చర్చించాలనుకుంటే నా ఛేంబర్‌లో వచ్చి కలిస్తే వుయ్ విల్ ఫైండౌట్ ఎ వే ఔట్.Otherwise it cannot be taken up. We are going through the Question Hour. Please co-operate. You give me a notice దానిని ఎగ్జామిన్ చేస్తాను.You give notice. I will examine it. It cannot be taken up now. దయచేసి కూర్చోండి.

డా. ఎన్. జనార్ధన రెడ్డి(నాగర్‌కర్నూల్): అధ్యక్షా, బీసీల గురించి ఆలోచించండి సార్.

MR. SPEAKER: Adjournment Motions I have read out. I am advising you to come under different rule.

(అంతరాయం )

MR. SPEAKER: I cannot allow. చాలా ఇంపార్టెంట్ ఇష్యూస్ ఇంకా పెండింగ్‌లో వున్నాయి. చాలా అంశాలు అందులో ఇన్వాల్వ్ అయి వున్నాయి.There should not be any deviation in Agenda. What we have decided earlier, we are taking up. If you need any change, I am also willing to make such change. Let us go to Question Hour. Kindly co-operate.

శ్రీ నోముల నర్సింహయ్యః జిందాల్ కంపెనీతో కదుర్చుకున్న ఒప్పందాన్ని బయట పెట్టమనండి సార్.

MR. SPEAKER: We have been taking up as per Agenda Narasimhaiah garu. ఈ రోజు అజెండాలో లిస్ట్ అయిన అంశాలన్ని పూర్తి చేసుకుందాము. దయచేసి కో ఆపరేట్ చేయండి. ఇప్పుడు ప్రశ్నోత్తరాలకు వెళదాము. Why do you make disruption? I am telling you. If you come to my Chambers, I will find a way out.

(INTERRUPTIONS)

MR. SPEAKER: You give me a notice under different rule. You meet me in my Chambers. I will find a way out. Yes Minister garu.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## విద్యుత్ శాఖచే పేద గ్రామీణులపై తప్పుడు కేసులు

ప్రశ్న నెం.31(3726)

Sri S. Ramalinga Reddy(DOMMAT) - Will the Minister for Information & Public Relations and Energy be pleased to state:

a) whether it is a fact that the Vigilance officials of Electricity Department are highhandedly behaving towards poor villagers and inflicting the innocent people in false cases; and
b) if so, the steps taken by the Government to prevent the same?

**MINISTER FOR INFORMATION & PUBLIC RELATIONS AND ENERGY (SRI MOHD. SABHIR ALI):**

a) No. It is not a fact that the Vigilance Officials of Electricity Department are highhandedly behaving towards poor villagers and inflicting the innocent people in false cases. They are booking cases only on a basis of concrete evidence.
b) Does not arise.

## సభా కార్యక్రమము

(INTERRUPTIONS)

MR. SPEAKER: I have to find a way out. మీరు నా ఛేంబర్‌లో వచ్చి కలవండి. Ramalinga Reddy garu - any supplementary? We have to find a way out to run the House. If you have no supplementary, let us go to another Question.

(INTERRUPTIONS)

MR. SPEAKER: I have given you option. If you come under a different rule, I will examine it.

(INTERRUPTIONS)

(At that juncture, the Member of TDP rushed to the Podium)

మిస్టర్ స్పీకర్: చెప్పాను కదండీ నా చేంబర్‌లో వచ్చి కలవమని You give me a notice under different rule. I will examine it. If you continue to agitate like this, we will lose Question Hour. దయచేసి కూర్చోండి.

ఉ. 8.50

మీరు నా ఛేంబర్స్‌లో కలవండి. ఆ సమస్యను పరిష్కరిద్దాము. ప్రశ్నోత్తరాలకు వెళ్దాము. ఆ తరువాత నేను మాట్లాడుతాను. Nothing before that. Take your seats. తప్పనిసరిగా దీనిని ఏ విధంగా చర్చించాలో నేను మాట్లాడుతాను. It cannot be sorted out on the floor of the House. ఇది పద్ధతి కాదు. దయచేసి కూర్చోండి. రామలింగారెడ్డి గారు! మీరు ప్రశ్నలు వేయండి.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే తీవ్ర అంతరాయం)

సమయం లేదంటారు, ఈ విధంగా సమయాన్ని వృధా చేస్తారు. మీకు మార్గం చూపించాను కదా. మీకు సజెషన్ ఇచ్చినప్పుడు దానిని పాటించాలి. ఇష్యూస్ కెనాట్ బి సార్టెడ్ అవుట్ ఇన్ ది వెల్. దయచేసి మీరు నా ఛేంబర్స్‌లో కలవండి. దీనిని ఏ విధంగా చర్చించాలో నిర్ణయిద్దాము. ఇది ప్రశ్నోత్తరాల సమయం. టీ బ్రేక్‌లో మిమ్మల్ని పిలుస్తాను. దానిని సార్ట్ అవుట్ చేద్దాము. We will work it out. అంతే కాని లిస్టెడ్ ఎజెండాని పక్కన పెట్టడం సమంజసం కాదు.

(ఇంటరప్షన్స్)

I am sorry, please take your seats. నేను మీతో మాట్లాడి దానిపై నిర్ణయం చేస్తాను. This is not proper. మీరు వెళ్లి కూర్చోండి. నా ఛేంబర్స్‌లో మీట్ అవ్వండి. దయచేసి మీరు మీ సీట్లలో కూర్చోండి. ఆ తరువాత నా ఛేంబర్స్‌లో కలవండి. I will find a way out. 9.30 కల్లా క్వశ్చన్ అవర్ క్లోస్ అవ్వాలి. రామలింగారెడ్డి గారు! మీరు మాట్లాడండి.

శ్రీ ఎస్. రామలింగారెడ్డి: అధ్యక్షా, రాష్ట్రంలో రైతులకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని ..........

(బి.సి విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ వెంటనే ఇవ్వాలంటూ తెలుగుదేశం పార్టి సభ్యులు నినాదాలు చెయ్యసాగారు )

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి. క్వశ్చన్ అవర్ వద్దా? My suggestion is very clear. నేను సజెషన్ ఇచ్చాను. మీరు, టీ బ్రేక్‌లో నన్ను కలవండి. అందరం కూర్చొని డిస్కస్ చేద్దాము. 9.30 కి సింగిల్ సప్లిమెంటరీస్, పదింటికల్లా క్వశ్చన్ అవర్ క్లోస్ చెయ్యాలి. దయచేసి మీరు వెళ్లండి. మనకు చాలా ఇష్యూస్ ఉన్నాయి.

(INTERRUPTIONS)

మనకు ఎజెండా చాలా ఉంది. We have to complete the agenda.

(Continued interruptions)

House is adjourned for 10 minutes.
(The House then adjourned at 8.45 am)

**THE HOUSE REASSEMBLED AT 9.00 A.M.**
**(WITH THE HON'BLE SPEAKER IN THE CHAIR)**

## సభా కార్యక్రమము

/తెలుగుదేశం సభ్యులుపోడియం వద్దకు వచ్చి బిసిలకు స్కాలర్‌షిప్పు వెంటనే ఇవ్వాలని స్లోగన్స్ చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు./

మిస్టర్ స్పీకర్: నేను చెబుతాను మీరు వెళ్లి కూర్చోండి. ప్లీజ్ టేక్ యువర్ సీట్సు. ఐవిల్ ఫైండ్‌ది వే అవుట్.

/బిసిలపై ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి అని తెలుగుదేశం సభ్యులు పోడియం వద్దకు వచ్చి అంతరాయం కలిగించసాగారు./

నేను చెప్పాను. I will call all the Floor Leaders in my chambers and take a decision. ఈ విధంగా ఇక్కడ మాట్లాడడం మంచిది కాదు. ఈ ఇష్యూను ఏ పద్ధతిలో చేయాలో ఆలోచించి నిర్ణయం చేద్దాము. అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చిన తరువాత మాట్లాడడానికి అవకాశం ఇస్తానని అన్న తరువాత ఇలా చేయడం మంచిది కాదు. One by one issue has to be take-up for discussion.

/ ఎలక్షన్సు కోసం రు. లక్షల కోట్లు ఖర్చుపెట్టారు, బిసి జనాభా 52 శాతం మంది ఉన్నారు, బిసిలకు స్కాలర్‌షిప్స్ వెంటనే ఇవ్వాలని కోరుతూ తెలుగుదేశం సభ్యులు పోడియం వద్దకు వచ్చి అంతరాయం కలిగించసాగారు./

నిన్నటి రోజున ఇరిగేషన్‌కు సంబంధించిన చర్చ, వైరల్ ఫీవర్ గురించి, ట్రైబల్ ఏరియాల ఇష్యూ గురించి చర్చించవలసి ఉంది. త్రీనాట్‌ఫోర్‌లు రెండు న్నాయి.

/బిసిల పై కక్ష సాధింపు నశించాలని, బిసిలకు వెంటనే స్కాలర్‌షిప్పు మంజూరు చేయాలని తెలుగుదేశం సభ్యులు స్లోగన్స్ చేయసాగారు.)

ఏరూల్ క్రింద ఎలా టేకప్ చేయాలో we will discuss in my chambers. ఈ విధంగా అల్లరి చేస్తుంటే రెగ్యులర్ బిజినెస్ ఎలా జరుగుతుంది? గవర్నమెంట్ స్టాండ్, మీ స్టాండ్ ఏదైనా rushing to podium is not good. ఇది పద్ధతా? ఈ అంశాన్ని ఏ విధంగా టేకప్ చేయాలి? ఫ్లోర్ లీడర్సుతో డిస్కస్ చేయాలి. ఈ పద్ధతిలో కాదు. మీకు ఈ అంశంపై చర్చ కావాలి. ఏ విధంగా టేకప్ చేయాలనేది సార్ట్ అవుట్ చేస్తాను.అడ్జర్న్‌మెంట్ మోషన్‌పై మాకు మైకు ఇవ్వండి అంటే కుదరదు. Anything can be sorted out by sitting in my chambers.

(Interruptions)

మీరు కూర్చోండి. ఫ్లోర్ లీడర్సుతో నా ఛాంబర్‌లో మీటింగ్ పెడతాను. ఫ్లోర్‌లీడర్సును పిలిచి నా ఛాంబర్‌లో మాట్లాడి నిర్ణయం చేద్దాము. అవునండీ, పరిష్కారం కావాలని అంటున్నారు. నేను మీటింగ్ పెడతానని చెబుతున్నాను. అందరితో చర్చించి నిర్ణయం చేద్దాము. ఏ రూల్ క్రింద చేయాలనేది స్పీకర్ నిర్ణయం చేయాలి. ఈ రోజు ఇంత ఎజెండా పెట్టుకొని ఇలా చేస్తే ఎలా? ఇది ఏమిటి? మీరు లేవనెత్తిన అంశాన్ని మాట్లాడుదామని చెప్పాను. మీరు వెళ్లి కూర్చోండి. హౌస్ ఆర్డర్‌లో లేదు. ఫ్లోర్ లీడర్సును పిలిచి మాట్లాడుతాను. We have to run the House in accordance with the rules of procedure.

/అంతరాయం/

శ్రీ కె.రోశయ్యః నా విజ్ఞాపన. మీరు కూర్చుంటే ప్రభుత్వం వైపు నుండి మేము చెప్పవలసింది చెబుతాము.

/తెలుగు దేశం సభ్యులు పోడియం దగ్గర నుండి వారి వారి సీట్లకు వెళ్లి కూర్చున్నారు. /

శ్రీ ఇ. దయాకర్‌రావు(వర్ధన్నపేట): మంచి మాట చెప్పండి.

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, మా వైపు నుండి ఎప్పుడూ మంచి మాటలే వస్తాయి. కాని చెడు మాటలు రావు. బిసి స్కాలర్‌షిప్స్ కు సంబందించిన అంశం వారు ప్రస్థావించారు. అడ్జర్న్‌మెంట్‌మోషన్ ఇవ్వడం జరిగింది. ఇటీవల బిసిసంఘాల విద్యార్థులు వచ్చి నాతో మాట్లాడిన సందర్భాలున్నాయి. యాన్యువల్ బడ్జెట్‌లో వారికి సరిపోయిన విధంగా కేటాయింపులు చేయడం , రీ ఇంబర్స్‌మెంట్ కొరకు హెడ్ బడ్జెట్ ప్రొవైడ్ చేస్తున్నాము.

ఉ.9.10

కాని దురదృష్టవశాత్తూ ఏ గవర్నమెంట్ వున్నా, కొన్ని పాత బకాయిలు మిగిలి పోతున్నాయి. ఇప్పుడు మేము ప్రొవైడ్ చేసిన డబ్బుల నుండి పాత బకాయిలు కడుతూ వుంటే మరలా బకాయిలు పెరుగుతున్నాయి. అందువలన నేను ఒకటి మనవి చేస్తున్నాను. నేను సభ దృష్టికి తీసుకువెళుతున్నాను. మీకు వున్న ఆందోళనను ప్రభుత్వం అర్థం చేసుకున్నది. బిసిల పట్ల, బిసి., వెల్ఫేర్ పట్ల ఈ ప్రభుత్వానికి ఎవరికంటే కూడా, ఏ పొలిటికల్ పార్టీ కంటే కూడా తక్కువ ప్రేమ గాని, వారి పట్ల న్యాయం చేయాలనేటటువంటి సదుద్దేశ్యములో తక్కువేమీ కాదు. నేను మనవి చేసేదేమిటంటే ఇష్యూను మీరు హైలేట్ చేశారు. సెషన్

అయిన తరువాత బిసి., మినిష్టరు గారు, నేను రెండు, మూడు రోజులు కూర్చొని ఎంత వుంది, వాటిని ఎంత వరకు సర్దుబాటు చేయగలుగుతాము, ఏమిటి, అనేది విచారించి వారికి న్యాయం చేయడానికి ప్రయత్నిస్తాము.

( తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల నుండి అంతరాయం )

SRI T. DEVENDER GOUD(MEDCHAL) : Speaker Sir, One suggestion. Only one minute.

MR. SPEAKER : You people want me to run the House or not.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ ః స్పీకర్ సర్, మనం ఒక వ్యవస్థలో వున్నాము. We are in a Democratic set up. బిసి.,లకు చెందిన పిల్లలు 36సార్లు ధర్నాలు చేశారు. మూడు లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన వ్యవహారం. వారు కాంట్రాక్టర్లందరికీ మాత్రం బకాయిలు చెల్లించారు.

శ్రీ కె. రోశయ్య ః అధ్యక్షా, అడ్జర్న్‌మెంట్ మోషన్ మీద మీరు డిస్అలౌ చేశారు. చేసిన తరువాత ప్రొసీజరల్‌గా గవర్నమెంట్ వైపు నుండి గాని, మరొకరు లేచి చెప్పడం గాని కాదు. ఇది ఒక ప్రత్యేకమైన విషయంగా మేము కూడా అంగీకరించి మాట్లాడాము. ఇక దీని పైన .......

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

అధ్యక్షా, ఇది డిస్అలౌ చేసిన తరువాత గవర్నమెంట్ వారి మనస్సులో వున్న సమస్యను అర్థం చేసుకున్నది. మేము కూడా అంతకంటే తీవ్రంగా స్పందించి వారికి సహాయం చేయాలనే ఉద్దేశ్యముతో వున్నాము. కాబట్టి జవాబు చెప్పాము, అయిపోయింది. మరలా దీనిని డిబేట్‌గా, డిస్కషన్‌గా మొదలుపెడితే ఇది ఎండ్‌లెస్ అవుతుంది. ప్రొసీజరల్‌గా కూడా డీవియేట్ అయినట్లవుతుంది. దయచేసి అర్థం చేసుకోండి. రెండు, మూడు రోజులలో 8వ తేది పూర్తి అయిన తరువాత శ్రీనివాస రావు గారు వారి వీలునుబట్టి త్వరగా మాట్లాడితే వీలున్నంత త్వరలో మాట్లాడదాము. ఆలస్యం చేయాలని కాదు. సెషన్ వున్నందు వలన, ఉదయం, సాయంత్రం కూడా కూర్చుంటున్నాము కాబట్టి ఈ సమస్య పైన కూర్చొని చర్చించే దానికి వ్యవధి దొరకదు అనే ఉద్దేశ్యముతో మూడు, నాలుగు రోజులని చెబుతున్నాము. At the earliest, we will sit and try to sort it out. Please understand and do not make any fruther speeches. మీ వైపు నుండి ఒకటి మాట్లాడి, నేను ఒకటి మాట్లాడడం నిబంధనలకు విరుద్ధం అవుతుంది. మిగిలిన అడ్జర్న్‌మెంట్ మోషన్స్ మీద కూడా మిగిలిన వారు కూడా ఇలాగే మాట్లాడతామంటే అసలు సభా సాంప్రదాయమే మరొక రకంగా పోతుంది. Now the Government has said yes in a couple of days, the B.C.Welfare Minister would decide.

మిస్టర్ స్పీకర్ ః అందుకే ఇనీషియల్ స్టేజ్‌లో ఎడ్జర్న్‌మెంట్ మోషన్ డిస్అలౌ అయిన తరువాత సభ ముందు I gave one suggestion. ఈ ఎడ్జర్న్‌మెంట్ మోషన్స్ పైన స్పీకర్ ఛాంబర్స్‌లో మాట్లాడి under what Rule or under what provision దీనిని హౌస్ ముందుకు తీసుకువచ్చే దానికి మీరందరితో చర్చించి దానిని ఫైనల్ చేద్దామని చెప్పాము. Let me complete . ఆ అంశాన్ని నేను చాలా స్పష్టంగా చెప్పాను. మరలా మీరు ఒక మాట గవర్నమెంట్‌తో చెప్పమనండి అని అన్నారు. Basing on that suggestion, I expected everybody to cooperate and I expect that Floor Leaders would come and meet me in my Chambers. Let me complete. I am making some observations. బిసి., వెల్ఫేర్ మినిష్టరు గారు మాట్లాడతామని అన్నారు. Let him complete. ఆ ఎడ్జర్న్‌మెంట్ మోషన్ కాక మిగిలిన ఎడ్జర్న్‌మెంట్ మోషన్స్ వున్నాయి. అందుకొరకు I will call the Floor Leaders to my Chambers. ఫ్లోర్ లీడర్స్‌తో మీటింగ్ పెట్టించి, దీనిని ఏ పద్ధతిలో టేకప్ చేయాలో, ఆ పద్ధతిలో మాట్లాడతానని నేను చెప్పాను. మీ అందరినీ పిలిచి ఈ రోజు మాట్లాడతానని

చెబుతున్నాను. You have to understand Mr. Devender Goud Garu. When I am making observations, you have to listen. When you have found a solution, what else you want? Please take your seats.

( తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల నుండి అంతరాయం )

డా. యన్. జనార్థన రెడ్డి : బిసి.,లు అంటే అంత చులకనా సార్. స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. స్టేట్‌మెంట్ ఇవ్వలేరా? బిసి.,లు అంటే వాళ్లకు ఇంత చులకనా సార్?

మిస్టర్ స్పీకర్ : అవునండీ, నేను ఏమి చెప్పాను. గవర్నమెంట్‌ను రియాక్ట్ చేయమని అన్నారు మీరు. అది స్టేట్‌మెంట్‌నా, చర్చనా , I will call all of you to my Chambers. Please sit down. We will find a way out. ఈ రోజు టీ బ్రేక్‌లో ఫ్లోర్ లీడర్స్‌ను పిలిపించి మాట్లాడతామని చెప్పాను. స్టేట్‌మెంట్‌నా లేక చర్చా అనేది నా ఛాంబర్స్‌లో నిర్ణయం చేద్దాము. ఆరు ఎడ్జర్న్‌మెంట్ మోషన్స్ వున్నాయి. We have to discuss it. మీరు మొదట ఏమని అన్నారు. మినిష్టరు గారితో ఒక మాట చెప్పించండి అని అన్నారు. I said no. మినిష్టరు గారు గాని, మీరు గాని, ఎవరైనా మాట్లాడడానికి వున్నది. We will sort it out in the Speaker's Chambers అని చెప్పాను. తరువాత మరలా వారిని ఒకసారి మాట్లాడనీయమని అన్నారు. మీరు ఏమి చెప్పారు. అవునండీ, స్టేట్‌మెంట్‌నా, చర్చనా we will sort it out. ఇప్పుడు నేను చెప్పేది ఏమిటంటే ఫ్లోర్ లీడర్స్‌ని స్పీకర్ ఛాంబర్స్‌లోకి పిలిపించి మీరు లేవనెత్తిన ఎడ్జర్న్‌మెంట్ మోషన్‌ని ఏ పద్ధతిలో టేకప్ చేయాలనేది మాట్లాడతామని చెప్పాను. అది స్టేట్‌మెంట్‌నా, చర్చనా అనేది we have to sort it out.

( తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల నుండి అంతరాయం )

అంటే ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ మీకు అవసరం లేదా అని అంటున్నాను. This is most irresponsible behaviour. ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ పెట్టి మాట్లాడతామని చెప్పాను కదా. కూర్చోండి. Please take your seats. ఇంకా ఏమిటి?

డా. యన్. జనార్థన రెడ్డి : అధ్యక్షా, ఈ ప్రభుత్వం పద్ధతి చాలా అన్యాయంగా వుంది.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : వారు కాంట్రాక్టర్స్ అందరికీ పేమెంట్స్ ఇస్తున్నారు కాని పిల్లలకు పైసలు ఇవ్వడం లేదు.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (కొనసాగింపు)

MR. SPEAKER :Now, Q.No. 31(3726)

శ్రీ యస్. రామలింగారెడ్డి : అధ్యక్షా, ఈ రోజున రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మన ప్రియతమ ముఖ్యమంత్రి గారు రాష్ట్ర రైతాంగానికి 1200 కోట్ల రూపాయల విద్యుత్ బకాయిలను మాఫీ చేసి, ఉచితంగా కరెంట్‌ను ఇవ్వడం చాలా హర్షించదగిన విషయం. దానిని ఎవరూ కాదనలేరు. ఈ రోజున రైతులకు ప్రభుత్వం సౌకర్యాలను కల్పిస్తున్నది. మరి గృహోపయోగ కరెంటును వాడుకుంటున్న గరీబులు ఏమి పాపం చేశారు. ఈ రోజున యస్‌సి., యస్‌టి., బిసి., ఇతర మైనారిటీలు, బలహీన వర్గాల వారు కరెంటు దోపిడీకి పాల్పడనప్పటికీ, శత్రు దేశంపై సైనికులు దాడి చేసిన మాదిరిగా, శత్రు దేశంపై సైనిక తిరుగుబాటును మరిపించే రీతిలో వారి మీద విజిలెన్స్ అధికారులు దాడులు చేసి, అన్యాయంగా కేసులు పెట్టి అమాయకులను జైలుపాలు చేసి లేనిపోని శిక్షలు వేసి, పేదోళ్ల బ్రతుకులను అన్యాయం చేస్తున్నారు. ఈ రోజున ముఖ్యంగా విద్యుత్ విజిలెన్స్ అధికారుల దాడులతో చాలా గ్రామాలు భీతిల్లిపోతున్నాయి. వాస్తవంగా విద్యుత్ చోరీకి పాల్పడనప్పటికీ వారు ఈ రోజున కరువుకాటకాలతో ముఖ్యంగా రైతాంగములోని చాలా మంది కూలీ చేసుకుంటున్నారు. బీడీ కార్మికులు ఆత్మహత్యలకు

పాల్పడుతున్నారు. ఈ రోజున ఆత్మహత్యలకు గురవుతున్నారు. వారు కరెంటు బిల్లు చెల్లించడం కొద్దిగా ఆలస్యం అయితే వారి పైన దొంగతనం చేసినట్లుగా తప్పుడు కేసులు నమోదు చేసి అన్యాయంగా కోర్టుల చుట్టూ తిప్పుతూ వారి ఆత్మాభిమానం దెబ్బ తీసి, వాళ్ల కుటుంబాలను అల్లకల్లోలం చేస్తున్నారు. రంజాన్ పండుగ సందర్భముగా ఉపవాసాలు ప్రారంభం అవుతున్న సందర్భములోనే దౌలత్‌ఖాన్ అనే పేరు గల మైనారిటీ మిత్రుడు విజిలెన్స్ దాడులకు తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఈ రోజున పేపర్లో చూశాము. ముఖ్యంగా ఈ రోజున గ్రామీణ ప్రాంతాలలో ప్రధానంగా దొమ్మాట నియోజక వర్గానికి వస్తే మెదక్‌లోని చాలా ప్రాంతాలు కరువు, కాటకాలతో తల్లడిల్లుతున్నాయి. వాస్తవంగా రాష్ట్రమంతటా వరదలు, వర్షాలు, అతివృష్టి వున్నప్పటికీ మా ప్రాంతములో కరువు నెలకొంది. వర్షాలు లేవు. ఈ కరువు ప్రాంతముపై విజిలెన్స్ అధికారులు దాడులకు పాల్పడుతుంటే ప్రజలు భీతిల్లుతున్నారు. ముఖ్యంగా మేము గవర్నమెంట్‌కు రిక్వెస్ట్ చేసేదేమిటంటే ఈ రోజున మంత్రిగారు సమాధానం చెబుతూ విజిలెన్స్ దాడులు జరగలేదని, దౌర్జన్యాలు చేయడం లేదని అంటున్నారు. మేము చెప్పేది ఏమిటంటే విద్యుత్ అధికారులు కూడా ప్రభుత్వానికి సరైన సమాచారం ఇవ్వడం లేదు. వారికి ఆదేశాలు వున్నాయో, లేవో గాని విజిలెన్స్ అధికారులు గ్రామీణ ప్రాంతాలలో అతిగా ప్రవర్తిస్తున్నారు.

MR. SPEAKER : It is already 9.30 a.m. So many supplementaries will not be possible. Lot of issues are to be discussed.

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్ : అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు దొమ్మాటకు సంబంధించిన విషయాలను తెలియజేశారు. విజిలెన్స్ అధికారులు ఎవరైనా సరే, వారి దగ్గర కాంక్రీట్ ఎవిడెన్స్ వుంటేనే వారు కేసులు బుక్ చేస్తున్నారు. 1,28,85,393 డొమెస్టిక్ కనెక్షన్స్ వుంటే కేవలం 73,000 కేసులు మాత్రమే బుక్ అయినాయి.
ఉ. 9.20

కాంపౌండింగ్ కూడా యాభై ఒక వేల మీద జరిగింది. మెదక్‌కు వస్తే కేవలం 53 కేసులు ఉన్నాయి. స్పెసిఫిక్ కేసెస్ ఉన్నప్పుడు తప్పనిసరిగా నా దృష్టికి వస్తే న్యాయం చేస్తాను. విజిలెన్స్ వాళ్లు ఎవరైనా తప్పుగా చేస్తే తప్పకుండా ఎంక్వయిరీ చేయిస్తాను, ఎంక్వయిరీ చేయించి న్యాయం చేయిస్తానని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్: ఇప్పుడు సమయం ఉ. 9.20 అయ్యింది. ఫస్ట్ క్వశ్చన్ ఇది. We have to end everything by 10.00 a.m. ఈరోజు వైరల్ ఫీవర్ పై చర్చ ఉంది. నిన్నటిది పెండింగ్ ఉంది, 304లు ఉన్నాయి. కాబట్టి I am sorry. ఇంత లిస్టెట్ ఎజెండా పెట్టుకొని ఇంకా ఫస్ట్ క్వశ్చన్‌లోనే ఉన్నాము.

(INTERRUPTIONS)

MR. SPEAKER: ఇంకా ఫస్ట్ క్వశ్చన్‌లోనే ఉన్నాము. There is a lot of agenda to be taken up. I am sorry. We cannot. I request the Members to please take their seats.

It is already 9.20 a.m. I will allow one from each party on the first question only. Please, take your seats.

శ్రీ ఇ. దయాకర్ రావు: అధ్యక్షా, జిల్లాలలో ఎస్.సి, ఎస్.టిల మీద ఎక్కువగా దాడులు జరుగుతున్నాయి. నా కాన్స్‌టిట్యుయెన్సీలో సుమారు 12 వందల మంది మీద దాడులు చేసి, విజిలెన్స్ కేసులు పెట్టడం జరిగింది. అందరూ కూడా ఎస్.సి, ఎస్.టిలు. గత ప్రభుత్వంలో 210 కోట్ల రూపాయలు మాఫీ చేయడం జరిగింది. మాఫీ చేసారని చాలా మంది సంతోషించడం జరిగింది. గత ప్రభుత్వంలో దాడులు జరగలేదు, కేసులు పెట్టలేదు. 210 కోట్ల రూపాయలు మాఫీ చేసిన దానిని

మళ్లీ వసూలు చేస్తున్నారు, అది వాస్తవమేనా? ఎస్.సి, ఎస్.టిల మీద రాష్ట్రంలో విజిలెన్స్ కేసులు ఎన్ని పెట్టారు? వరంగల్‌లో స్పెసిఫిక్‌గా ఎన్ని పెట్టారు? వీటి మీద ప్రభుత్వం స్పష్టంగా సమాధానం చెప్పాలి.

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం): అధ్యక్షా, విజిలెన్స్ పేరుతో గిరిజన గ్రామాలలో కరెంట్ అధికారులు, పోలీస్ అధికారులు దాడులు చేస్తున్నారు. దాదాపు 8 మండలాలలో 450 గిరిజనుల మీద తప్పుడు కేసులు పెట్టారు. 2001-02లో విద్యుత్ సబ్సిడీ పేరుతో ఆనాడు మీటర్ల కోసం అప్లై చేయించుకున్నారు. వాడినా వాడకపోయినా బిల్లులేసి, కట్టకపోతే, వరంగల్ సెంట్రల్ జైలుకు పంపించారు. మొన్న, కురుసా ముత్తయ్య అనేటువంటి గిరిజనుడి మీద 6 నెలల క్రితం అక్రమంగా కేసు పెట్టారు. నా పరిస్థితి ఏమిటని ఆయన జైలు చుట్టూ తిరుగుతున్నాడు. ఈ కేసును ఎత్తివేయాలని కోరుతున్నాను.

جناب سید آحمد پاشاہ قادری-وجلینس سیل کی جانب سے غریب عوام پر ظلم وزیادتی کی جارہی ہے- 22 September کے دن چھاؤنی ناد علی بیگ میں وجلینس سیل کی جانب سے جوزیادتی کی گئی تھی اسمیں ایک عورت کا انتقال ہو گیا-اسی طریقہ سے سنگاریڈی میں ایک شخص جناب دولت خاں صاحب کو انتقال ہو گیا-ان وجلینس سیل کی ظلم وزیادتی کی وجہہ سے کئی انسانوں کی جانیں ضائع ہو رہی ہیں- حکومت اس پر سنجیدگی کے ساتھ غور کریں- وجلینس سیل کی جانب سے غریب عوام پر جھوٹے مقدمات ڈالے جارہے ہیں جس کی وجہہ سے غریب معصوم لوگوں کی جانیں ضائع ہو رہی ہیں-فوری اس ظلم کو روکا جائے-میں حکومت سے مطالبہ کرتا ہوں کہ ان وجلینس آفیسرس کے خلاف سخت سے سخت کاروائی کریں-

శ్రీ చాడా వెంకట రెడ్డి(ఇందుర్తి): అధ్యక్షా, ఈ విజిలెన్స్ దాడులకు సంబంధించి పరిస్థితి అతి దారుణంగా ఉంది. గత టి.డి.పి ప్రభుత్వ హయాంలో ఎస్.సి, ఎస్.టి కాలనీలలో బిల్లులన్నీ వాయిదా వేశారు. అవి తడిసి మోపెడయ్యాయి. అయిదు వేలు, పది వేల దాకా అయ్యాయి. దానికి సంబధించి బిల్లు కడతారా లేదా అని ఒత్తిడి చేస్తున్నందు వల్ల బిల్లు కట్టలేని స్థితిలో అందకారంలో ఉండవలసి వస్తుంది. విజిలెన్స్ వాళ్లు 5 వందల నుండి వెయ్యి రూపాయల దాకా జరిమానా వేస్తున్నారు. డబ్బు కట్టకపోతే జైలు పాలు చేస్తామంటున్నారు. ఇది చాలా దారుణంగా ఉంది. ప్రభుత్వం ఇందిరా విద్యుత్ దీపం పథకం ప్రవేశపెడతామన్నారు. ఆ ఆలోచన ఉందా అని అడుగుతున్నాను. అదే విధంగా పాత బకాయిలు రద్దు చేసే ప్రయత్నం చేస్తుందా? మేము జనరల్ బాడీ మీటింగ్స్‌కి వెళ్లినప్పుడు ప్రతి సంవత్సరం నిలదీస్తున్నారు. ఏమిటి ఈ అన్యాయం అంటున్నారు. దానికి సరైన సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి(హిమాయత్‌నగర్): అధ్యక్షా, మీ పక్క నియోజకవర్గంలో ఆర్మూర్‌లో ఇదే రకంగా విద్యుచ్ఛక్తి ఛార్జీల వసూళ్ల విషయంలో, ప్రభుత్వానికి సంబంధించినటువంటి విజిలెన్స్ అధికారులు అవమానం చేస్తే బిల్లు కట్టలేదని, ఆత్మహత్య చేసుకున్న విషయం తమకు తెలుసు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాలలో ఇలా జరుగుతుంది. కమర్షియల్ కనెక్షనా లేదా డొమెస్టిక్ కనెక్షనా చూడవలసిన అవసరం ఉంది. వ్యాపారస్తులు మోసం చేస్తే చర్య తీసుకోవచ్చు గాని పేద వారిని బిల్లు కట్టలేదని వేధించడం ఎంతవరకు సమంజసం? వారు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దీని గురించి ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలి.

శ్రీమతి వి. సునీతాలక్ష్మా రెడ్డి(నర్సాపూర్): అధ్యక్షా, ప్రభుత్వం మంచి ఉద్దేశ్యంతో రైతులకు ఉచిత కరెంట్ ఇవ్వడం జరుగుతోంది. డొమెస్టిక్ పర్పస్‌తో కూడా ఫ్రీగా కరెంట్ ఇవ్వాలని చాలా మందిలో ఉంది. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో దీనికి చాలా ఇబ్బంది పడుతున్నారు. రెండు నెలల్లో బిల్ కట్టకపోయినట్లయితే దానికి విజిలెన్స్ కేసులు without any notice డిస్ కనెక్ట్ చెయ్యకుండా, ఇల్లీగల్‌గా ట్యాపింగ్ చేస్తున్నారనే ఉద్దేశ్యంతో కేసెస్ బుక్ చెయ్యడం జరుగుతుంది. దీంతో వారి బిల్ 200 అయితే కాంపౌండింగ్ ఫీ వెయ్యి రూపాయలు అవుతుంది. దీంతో చాలా ఇబ్బంది పడుతున్నారు. రెండవది, ఈ ట్రాన్స్‌ఫార్మర్స్

మెయిన్‌టనెన్స్ కోసం  ఇరవై రూపాయలు పే చెయ్యాలని చెబుతున్నారు. అది కడితే గాని ట్రాన్స్‌ఫార్మర్స్ రిపేర్ చెయ్యమని చెబుతున్నారు. దీనిపైన కూడా శ్రద్ధ వహించాలి.  దయాకర్ రావు గారు మాట్లాడుతూ రెండు వందల కోట్ల రూపాయలు మాఫీ చెయ్యడం జరిగిందని అన్నారు, గతంలో   మాఫీ చెయ్యకుండా వట్టిగా పేపర్‌లో పెడితే మన ముఖ్యమంత్రి గారు  మాఫీ చేసారని తెలియజేస్తున్నాను.

శ్రీ పి. శశిధర్ రెడ్డి(మెదక్):  అధ్యక్షా,  ఈ ప్రభుత్వం రైతులకు సంబంధించిన ప్రభుత్వం. అందులో ఏ మాత్రం అనుమానం లేదు.  ప్రధానమైనటువంటి విషయం ఏమిటంటే, ఎలక్ట్రిసిటీకి సంబంధించిన విషయంలో ముఖ్యంగా బీద రైతులైన ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ గృహాలకు సంబంధించిన విషయంలో విజిలెన్స్  వాళ్లు దాడులు చేస్తున్నారు. భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.  మా మెదక్ జిల్లాలో దౌలత్ ఖాన్ అనే వ్యక్తి ఉరితీసుకున్నాడు. అతనికి ఎక్స్‌గ్రేషియా ఇచ్చే అవకాశం ఉందా?

శ్రీ మహ్మద్ ఆలీ షబ్బీర్:  అధ్యక్షా, దయాకర్ రావు గారు మాట్లాడారు. సెస్ చట్టం  2000లో తీసుకొచ్చిన విషయం మరచిపోతున్నారు.     గత ప్రభుత్వ హయాంలో 2003లో 18,000 మంది రైతులను జైలు పాలు చేసిన విషయం మరిచిపోయినట్లున్నారు.  ఎలక్షన్ కంటే ముందు ఎస్.సి, ఎస్.టి ఏరియాలకు డొమెస్టిక్ కనెక్షన్ మాఫీ చెయ్యాలని 15వ తేదీన జి.ఒ ఇచ్చాము.  ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. రైతులకు ఉచిత కరెంట్ ఇస్తామని చెప్పి ఎలక్షన్‌లో ఇచ్చిన వాగ్ధానం పూర్తి చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి ఉంది.  12 వేల కోట్ల రూపాయలు రైతుల మీద ఉన్న బకాయిలు మాఫీ చేసిన ఘనత ఉంది. అంతేకాకుండా, ఎస్.సి, ఎస్.టిల విషయంలో 24 ఇన్‌స్టాల్‌మెంట్స్ ఇచ్చాము.
ఉ.9.30

24 ఇన్‌స్టాల్‌మెంట్స్ ఇస్తూ, వారికి ఇంటరెస్టు కూడా మాఫీ చేయడమయింది.     వాళ్ల బకాయిల మొత్తాన్ని 24 వాయిదాల్లో కట్టమని చెప్పడమయింది.  ఎస్సీ, ఎస్టీలకు చెందిన కనెక్షన్లను డిస్‌కనెక్టు చేయవద్దని రాష్ట్ర ముఖ్యమంత్రిగారు స్పెసిఫిక్‌గా డైరక్షన్ ఇవ్వడమయింది.  అదే విధంగా విజిలెన్స్ వారు ఎక్కడా వేధింపు చర్యలకు పాల్పడటం లేదు.  అయితే అటువంటి సంఘటనల గురించి స్పెసిఫిక్‌గా చెప్పినట్లయితే, బాధ్యులైన వారి మీద చర్య తీసుకుంటాము.  అదే విధంగా చార్మినార్ ఎం.ఎల్.ఏ.గారు దౌలత్‌ఖాన్ కేసు గురించి చెప్పారు
جناب شیشی دھر ریڈی صاحب اور پاشاہ قادری صاحب نے دولت خاں کے انتقال کے تعلق سے کہا ہے وجیلینس آفیسرس ضرور دولت خاں صاحب کے گھر گئے تھے اس گھر میں وائر لگا ہوا تھا ان پر کوئی مقدمہ درج نہیں کیا گیا۔ انھیں دل کا عارضہ ہونے کی وجہہ سے ان کا انتقال ہو گیا۔ گورنمنٹ کی جانب سے چیف منسٹر صاحب کے فنڈ سے ایکس گریشیا دینے کے تعلق سے سوچ رہی ہے۔

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : Everything is important.  ఏది ఇంపార్టెంటు కాదు?

## ములుగు నియోజక వర్గంలో బొగ్గు నిక్షేపాలు

ప్రశ్న నంబరు 32 (3446)

శ్రీ పి. వీరయ్య (ములుగు) – సమాచార పౌరసంబంధాల, ఇంధన శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపిదెరాః

(అ)ములుగు నియోజకవర్గంలోని ఏజెన్సీ ప్రాంతాలయిన పాస్ప బండల, లవ్వల, లింగాల, సర్వాపురం, లంకన్నగూడెం గ్రామాల్లో బొగ్గు నిక్షేపాలను కనుగొన్న విషయం వాస్తవమేనా?
(ఆ)అయితే, అందుకు సంబంధించిన వివరాలేమిటి?

**సమాచార పౌరసంబంధాల, ఇంధన శాఖ మంత్రి (శ్రీ మహమ్మద్ షబ్బీర్ అలీ):**

(అ) అవునండీ. వరంగల్ జిల్లా ములుగు నియోజకవర్గంలోని ఏజెన్సీ ప్రాంతాలైన పాస్ర, బండాల, లింగాలలో మాత్రమే బొగ్గు నిక్షేపాలను కనుగొనడమయింది. సర్వాపూర్, అక్కనగూడెం, లవ్వాల ఏజెన్సీ ప్రాంతాల్లో కాదు.
(ఆ) ప్రభుత్వ రంగ సంస్థ అయిన నాగ్‌పూరులోని మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్, పస్ర-బండాల-లింగాల ప్రాంతాలలోని 42.60 చ.కి.మీ. విస్తీర్ణంలో ప్రమోషనల్ ఎక్స్‌ప్లోరేషను పనులను చేపట్టి, 1998 సంవత్సరంలో 313 మిలియను టన్నుల బొగ్గు నిక్షేపాలు ఉన్నట్లుగా సూచించింది.

శ్రీ పి. వీరయ్య : అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెపుతూ, 1998 వ సంవత్సరంలో బొగ్గు నిక్షేపాల గురించి సర్వే చేయడమయిందని, 42.60 చ.కి.మీ విస్తీర్ణంలో 313 మిలియన్ టన్నుల బొగ్గు నిక్షేపాలు ఉన్నట్లుగా చెప్పారు. అది బాగానే ఉంది. కాని సర్వే చేసి 8 సంవత్సరాలు కావస్తోంది. ఇప్పటి వరకు ఆ నిక్షేపాలను వెలికి తీయలేదు. దాదాపుగా 12 ప్రాంతాల్లో అంటే గొల్లపల్లి, బస్వరాజపల్లె, మాధవరావు పల్లె , పెద్దాపూర్, నర్సింగాపూర్ పాస్ప బండల, లవ్వల, లింగాల, సర్వాపురం, లంకన్నగూడెం మొదలైన ప్రాంతాల్లో నిక్షేపాలు ఉన్నట్లుగా మంత్రిగారు సమాధానం చెప్పారు. ఈ నిక్షేపాలన్నింటిని ఓపెన్ కాస్ట్ విధానం ద్వారా తీయాలంటూ సర్వే రిపోర్టు ఇవ్వడం జరిగింది. ఈ నిక్షేపాలను కనుక బయటకు తీసినట్లయితే, ఇక్కడ లభించే బొగ్గు, రామగుండం,గోదావరి ఖని గనుల బొగ్గు కన్నా మేలైన బొగ్గుగా తేలుతుందని 1998లోని సర్వేలోనే చెప్పడమయింది. కాబట్టి దయచేసి వెంటనే సదరు బొగ్గు నిక్షేపాలను బయటకు తీయించేందుకు చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఈ నిక్షేపాలను బయటకు తీసినట్లయితే వెనుకబడిన ప్రాంతం అయిన ఆ ప్రాంతాలన్నీ అభివృద్ధి చెందేందుకు దోహదపడుతుందని కూడా ఈ సందర్భంగా మీ ద్వారా మంత్రిగారికి తెలియచేసుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ షబ్బీర్ అలీ : అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పినట్లుగా ఖమ్మం జిల్లా గుండాలలో ప్రిలిమినరీ ఇన్వెస్టిగేషన్ పూర్తయిపోయింది. 2007 లో ఓపెన్ మైన్స్‌గా ప్రారంభిస్తాము. అలాగే లింగాల మరియు పసరలో 2008-10 సంవత్సరం కల్లా ఈ కార్యక్రమం మొదలు పెట్టడం జరుగుతుందని మీ ద్వారా సభ్యులకు తెలియచేస్తున్నాను.
ఉ.9.40

MR. SPEAKER: Question No. (33) 3477 has been postponed at the request of the Member. Question No. (34) 3296 has been postponed at the request of the Member. Question No. (35) 2960 has been postponed at the request of the Member.

## ప్రభుత్వ పాఠశాలలలో సిబ్బంది నియామకం

ప్రశ్న నెం. 36 (3277)

సర్వశ్రీ డా.సిహెచ్.వంశీకృష్ణ (అచ్చంపేట), కె.లింగయ్య(నేరెళ్ల) - గౌ.పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

(అ)శాశ్వత ప్రాతిపదికపై ప్రభుత్వ పాఠశాలల్లో స్వీపర్లు, అటెండర్లు, వాచ్‌మెన్‌లను నియమించే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా?

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

**పాఠశాల విద్యా శాఖ మంత్రి (శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి):**

(అ) లేదండీ

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా.సిహెచ్. వంశీకృష్ణ : అధ్యక్షా, రాష్ట్రంలో కొత్తగా ఈ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎంతో కాలం నుండి పెండింగులో ఉన్న స్వీపర్స్ యొక్క జీతాలను ఒకేసారి రిలీజ్ చేసి, వారిని ఆదుకున్న ఘనత ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిగారికే దక్కిందని మనవి చేస్తున్నాను.

రాష్ట్రంలో చాలా మంది స్వీపర్లు, అటెండర్లు, వివిధ యాజమాన్యాల కింద ఉన్నటువంటి పాఠశాలల్లో పనిచేస్తున్నారు. వీరిలో చాలా మంది కంటింజెంట్ వర్కర్స్‌గా నెలకు 75 రూ.ల చొప్పున పనిచేస్తున్నారు. దాదాపుగా 30 సంవత్సరాల నుండి వీరు ఎలాంటి పదోన్నతులు లేకుండా, పర్మినెంట్ సాలరీస్ లేకుండా పార్ట్ టైమ్‌గా పనిచేస్తున్నారు. వీరికి పదోన్నతి కల్పించాలని కోరుతున్నాను. అదే విధంగా చాలా పాఠశాలల్లో స్వీపర్లు లేరు. దాని వల్ల ఆ యా పాఠశాలల పారిశుద్ధ్యం చాలా వరకు కుంటుపడింది. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లోని పాఠశాలల్లో స్వీపర్లు, అటెండర్లు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి వెంటనే ఆ పాఠశాలల్లో వీరిని నియమించవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉంది. అదే విధంగా వెంటనే కంటింజెంట్ వర్కర్స్‌గా పనిచేస్తున్న స్వీపర్లకు పదోన్నతి కల్పించి, వారి సర్వీసుల్ని రెగ్యులరైజ్ చేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, రాష్ట్రంలో ఈ రోజు ప్రభుత్వ రంగంలో ప్రాథమిక పాఠశాలలు, అప్పర్ ప్రైమరీ పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు మొత్తం 6906 ఉన్నాయి. అదే విధంగా జిల్లా పరిషత్, మండల పరిషత్ ఆధీనంలో మొత్తం 66,377 పాఠశాలలు ఉన్నాయి. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ఈ ప్రభుత్వ పాఠశాలల్లో కూడా వాచ్‌మెన్, అటెండర్లు, స్వీపర్ల అవసరం ఉన్న మాట వాస్తవమే. అయితే ఆర్థిక పరిమితుల దృష్ట్యా, ఈ ఉద్యోగాలను శాశ్వత ప్రాతిపదికపై నియమించడానికి కొన్ని సమస్యలున్నాయి. అయితే ఈ సమస్యలను అధిగమించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని మీ ద్వారా సభ్యులకు తెలియచేస్తున్నాను. అలాగే రాష్ట్రంలో ఎక్కువ పాఠశాలలు జిల్లా పరిషత్, మండల పరిషత్ ఆధీనంలో ఉన్నాయి. ఈ పాఠశాలల్లోని వాచ్‌మెన్, అటెండర్లు, స్వీపర్ల కోసం బడ్జెట్‌లో కంటింజెంట్ నిమిత్తం కొంత మొత్తాన్ని, అలాగే other grant in aid హెడ్ కింద కొంత మొత్తాన్ని కేటాయిస్తున్నాము. ఈ మొత్తంలో నుండి ఈ పాఠశాలలు ఈ ఉద్యోగస్థుల ఖర్చులను భరించవలసి ఉంటుంది. ఈ మొత్తం నుండే అవుట్‌సోర్సింగ్, ఇతర ఏజెన్సీల ద్వారా ఉద్యోగులను నియమించుకునే వెసులుబాటు వారికి ఉంది. అయితే ప్రభుత్వ పాఠశాలలకు కూడా ఈ సమస్యలున్నాయి. కంటింజెన్సీ ద్వారా కొంత మేర ఈ సమస్యల్ని ఈరోజున అధిగమిస్తున్నాము. ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో కంప్యూటర్లు, సైన్సు పరికరాల లేబరేటరీల పరిరక్షణ నిమిత్తం బీమా సదుపాయం కూడా కల్పించాలనే ఆలోచన ఈ ప్రభుత్వం చేస్తోంది. ఈ కంటింజెంటు గ్రాంటు కనుక చాలకపోతే,ఆ విషయాన్ని ఆర్థిక శాఖ దృష్టికి తీసుకుని వెళ్లి గ్రాంటును తెచ్చే ప్రయత్నం కూడా చేస్తున్నాము. ఈరోజున గ్రాంట్ల పరిస్థితి ఎలా ఉంది, ఏ విధంగా ఇస్తున్నాము అనే విషయాన్ని కూడా సభ్యులకు తెలియచెప్పవలసిన అవసరం ఉంది. రెగ్యులర్‌గా

నాన్ టీచింగ్ స్టాఫ్ జీతాల కోసం అంటే అటెండర్లు మొదలుకుని జూనియర్ అసిస్టెంట్ల వరకు ఈ సంవత్సరం జిల్లా పరిషత్‌లకు రు.80 కోట్లు మండల పరిషత్‌లకు రు.20 కోట్లు మొత్తం రు.100 కోట్ల రూ.లను ఇవ్వడం జరిగింది. ఇదే కాదు, మేయిన్‌టెనెన్స్ గ్రాంటు కింద కూడా జిల్లా పరిషత్‌లకు రు.25 కోట్లు మండల పరిషత్‌లకు రు.6 కోట్లు ఇవ్వడం జరిగింది. ఈ మొత్తం నుండి వాచ్‌మెన్, అటెండర్లు, స్వీపర్లకు అయ్యే ఖర్చును కంటింజెంట్ కింద వారే భరించాలి.

MR. SPEAKER: We have crossed 09.30 AM. Now onwards only single supplementary.

డా.సిహెచ్. వంశీకృష్ణ : అధ్యక్షా, మీ ద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను. అధ్యక్షా, మినిమమ్ వేజెస్ యాక్ట్ కింద వాస్తవానికి ఎంత జీతం చెల్లించాలి? ఇప్పుడు అటెండర్లకు, స్వీపర్లకు ఇస్తున్న జీతం ఎంత? వారి విషయంలో ఎందుకు Minimum Wages Act ఇంప్లిమెంట్ చేయడం లేదు? అదే విధంగా చాలా మంది స్వీపర్లు, అటెండర్లు నెలకు 75, 100 రూపాయలకు కూడా పనిచేస్తున్నారు. వారి వేతనాలను పెంచవలసిన అవసరం ఎంతైనా ఉంది. కాబట్టి ఈ విషయాలకు మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి : అధ్యక్షా, నేను ముందే చెప్పడం జరిగింది బడ్జెట్‌లో కంటింజెన్సీ ఖర్చుల నిమిత్తం కొంత మొత్తాన్ని జిల్లా పరిషత్‌లకు, మండల పరిషత్‌లకు కేటాయించడం జరుగుతోంది. దాని నుండి వారే వీరందర్నీ అపాయింట్ చేసుకోవలసిన అవసరం ఉంది. అందువల్ల వారికి ఎంత జీతం ఇస్తున్నారు అనే విషయంతో ప్రభుత్వానికి సంబంధం లేదు. కాబట్టి ఆ ఇన్‌ఫర్మేషన్ మన దగ్గర ఉండదు......

(ఈ దశలో శ్రీ కె.లింగయ్య తనకూ మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని పట్టుబట్టసాగారు)

అపాయింట్‌మెంట్స్ అనేది వారి నిర్ణయానికే వదిలివేస్తున్నాము. మనం ఇచ్చేది మెయిన్‌టెనెన్స్ గ్రాంట్స్ మాత్రమే. అందువల్ల ఆ లెక్కలు మన దగ్గర ఉండవు జనరల్‌గా. జిల్లా పరిషత్‌ల్లో ఉండే వారు మాత్రం పార్ట్ టైమ్ వర్కర్స్‌గా పనిచేస్తున్నారు ఇప్పటి వరకు.

(శ్రీ కె. లింగయ్య నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : తొమ్మిదన్నర తరువాత ఒకరికే అవకాశం ఉంటుందండీ ! అది రూల్. పేర్లు ఉన్నా, తొమ్మిదన్నర తరువాత మొదటి పేరు ఉన్న సభ్యుడినే పిలవడం జరుగుతుంది. కూర్చోండి.

## ప్రాణహిత, ఎల్లంపల్లి ప్రాజెక్టుల నిర్మాణం

ప్రశ్న నెం. 37 (3930)

సర్వశ్రీ టి. దేవేందర్ గౌడ్, కె.హరీశ్వర్ రెడ్డి(పరిగి), జి.సాయన్న(కంటోన్మెంట్), ఎస్.మారుతి(చొప్పదండి), ఇ.దయాకర్‌రావు, ఇ.రాజేందర్(కమలాపూర్), కె.నగేష్ (ఆలేరు), కె.ఈశ్వర్(మ్యాడారం), కొమిరెడ్డి రాములు(మెట్‌పల్లి) –గౌ.భారీసాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

(అ) రంగారెడ్డి జిల్లాలో సాగునీరు, త్రాగునీటి అవసరాల్ని తీర్చడానికి గోదావరి జలాల మళ్లింపు పథకం కింద 2004 డిసెంబరు నాటికి ప్రాణహిత, ఎల్లంపల్లి ప్రాజెక్టుల నిర్మాణపు పనులను ప్రారంభించడానికి ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చిన విషయం వాస్తవమేనా?

(ఆ)ఆ ప్రాజెక్టుల నిర్మాణం కొరకు ఖర్చు చేసే మొత్తం ఎంత?

(ఇ)వీటికి పరిపాలక, సాంకేతిక ఆమోదం పొందడం జరిగిందా? అయితే ప్రస్తుతం ఈ ప్రాజెక్టులు ఏ దశలో ఉన్నాయి?

(ఈ) సదరు ప్రాజెక్టుల ద్వారా సమకూరుతున్న ప్రయోజనం ఎంత?

భారీ సాగునీటిశాఖ మంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య):

(అ) 2004, డిసెంబరు నాటికి శ్రీపాదసాగర్ ప్రాజెక్టు(వైబిపి) నిర్మాణాన్ని మాత్రమే ప్రారంభించగలమని గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారు హామి ఇచ్చారు.

(ఆ)ఈ క్రింది ప్యాకేజీల నిర్మాణాన్ని చేపట్టడానికి దాదాపు రూ. 2244.77 కోట్లు అవసరమవుతాయి.

1. స్టేజ్ – 1, బ్యారేజ్ నిర్మాణం

2. ఫేజ్ –2 లో ఎస్.టి.పి.పి. (ఎన్‌టిపిసి) రామగుండంకు, మంథని ప్రాంతంలోని 20,000 ఎకరాలకు సాగునీటి సామర్థ్యాన్ని కల్పించడానికి 8.50 టిఎంసిల నీటిని ఎత్తిపోతల ద్వారా వినియోగించుకోవడం

3. స్టేజ్ –2, ఫేజ్ – 1 కరీంనగర్ జిల్లాలో 2.00 లక్షల ఎకరాలకు సాగునీటి సామర్థ్యాన్ని కల్పించడానికి 12.00 టిఎంసిల నీటిని ఎత్తిపోతల ద్వారా వినియోగించుకోవడం .

స్టేజ్ – 2, ఫేజ్ – 2 కింద 2.5 లక్షల ఎకరాల మిగులు విస్తీర్ణాన్ని అభివృద్ధి పరచేందుకు అంచనాలను రూపొందించడమవుతున్నది.

(ఇ) శ్రీపాదసాగర్ ప్రాజెక్టుకు చెందిన ఈ క్రింది అంశాలకు ప్రభుత్వం పరిపాలక ఆమోదాన్ని ఇచ్చింది. ఈ పనులను ఇప్పటికే ప్రారంభించడమయింది.

1. స్టేజ్–1, ఫేజ్–1, ఫేజ్ – 2

2. స్టేజ్ – 2, ఫేజ్ – 1 పనులు కొనసాగుతున్నాయి.

(ఈ ) తెలంగాణ ప్రాంతం అంటే, కరీంనగర్, మెదక్, నల్గొండ, వరంగల్లు జిల్లాలకు చెందిన మెట్ట భూములు, వెనుకబడిన ప్రాంతాలకు శ్రీపాదసాగర్ ప్రాజెక్టు కింద 4.70 లక్షల ఎకరాల మేరకు సాగునీటి సామర్థ్యాన్ని కల్పించడమవుతుంది. అంతేకాకుండా, హైదరాబాదుకు త్రాగునీటి అవసరాలు, పారిశ్రామిక అవసరాలతోపాటు తెలంగాణా ప్రాంతం అంటే ఆదిలాబాదు, కరీంనగర్, మెదక్, నల్గొండ, నిజామాబాదు, రంగారెడ్డి జిల్లాలలోని మెట్టభూమి, వెనుకబడిన ప్రాంతాలకు ప్రాణహిత నది నుండి శ్రీపాదసాగర్ ప్రాజెక్టుకు 16.00 టిఎంసిల నీటిని మళ్లించడం ద్వారా 12.00 లక్షల విస్తీర్ణం మేరకు సాగునీటి సామర్థ్యాన్ని కల్పించడమవుతుంది.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : స్పీకర్ సార్, ఇది ముఖ్యంగా ఆదిలాబాదు, నిజామాబాదు, కరీంనగర్, రంగారెడ్డి, మెదక్, నల్గొండ జిల్లాలకు సంబంధించిన అతి కీలకమైన ప్రాజెక్టు. అదే విధంగా గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా ఇక్కడే ఉన్నారు. అధ్యక్షా, డిసెంబరుకల్లా ప్రాణహిత, ఎల్లంపల్లి లింక్ ప్రాజెక్టు పూర్తి చేసి రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్ల వరకు నీళ్లు తీసుకుని రావడం జరుగుతుంది, డిసెంబరులో ఎట్టి పరిస్థితుల్లోనూ పనులు ప్రారంభించడం జరుగుతుందని గౌ.ముఖ్యమంత్రిగారు ఒకసారి కాదు, రెండుసార్లు కాదు అనేక సందర్భాల్లో వారు ప్రకటనలు చేసి ఉన్నారు. మెదక్ జిల్లాకు వెళ్లినపుడు చెప్పారు, మా జిల్లాకు

రెండుసార్లు వచ్చినపుడు రెండుసార్లూ చెప్పారు. కరీంనగర్‌కు వెళ్లినపుడు చెప్పారు. స్పెసిఫిక్‌గా దీనిపైన టోటల్ నాలెడ్జ్‌తో వారు చెపుతూ వచ్చారు. Institution of Engineers సంస్థకు చెందిన ఇంజనీర్లు ఈ ప్రాజెక్టు most viable project అని కూడా రిపోర్టు ఇచ్చారు. ఈ ప్రాజెక్టు మూలంగా వెనుకబడిన ప్రాంతాల్లోని జిల్లాలకు 160 టిఎంసిల నీటిని పొందే అవకాశం ఉంది. కనుక ఈ ప్రాజెక్టును టేకప్ చేయడానికి ఫీజిబిలిటి రిపోర్టును కూడా గత శాసనసభ సమావేశాల్లో మీ ద్వారా గవర్నమెంట్‌కు సమర్పించడం జరిగింది. అయితే ఈ రోజు చూస్తే, నేను నా ప్రశ్నలో క్లియర్‌గా అడిగాను. రంగారెడ్డి జిల్లాలో సాగునీరు, త్రాగునీటి అవసరాల్ని తీర్చడానికి గోదావరి జలాల మళ్లింపు పథకం కింద 2004 డిసెంబరు నాటికి ప్రాణహిత, ఎల్లంపల్లి ప్రాజెక్టుల నిర్మాణపు పనులను ప్రారంభించడానికి ముఖ్యమంత్రిగారు హామి ఇచ్చిన విషయం వాస్తవమేనా అని. దానికి మంత్రిగారు, 2004, డిసెంబరు నాటికి శ్రీపాదసాగర్ ప్రాజెక్టు(స్టైబిపి) నిర్మాణాన్ని మాత్రమే ప్రారంభించగలమని గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారు హామి ఇచ్చారు అని జవాబు చెప్పారు. అంటే మేము ఎల్లంపల్లి తప్ప మిగతాప్రాజెక్టును తీసుకునే ప్రపోజల్ కూడా లేదు, డిస్‌కషన్ చేయలేదు అని చెపుతున్నారు. ఆ ప్రపోజల్ కూడా లేదన్నట్లుగా మంత్రిగారు జవాబు ద్వారా తెలుస్తోంది. దానికి తగ్గట్లుగా ఈ రోజే పత్రికల్లో వచ్చింది ఏమిటంటే, ప్రాణహిత, ఎల్లంపల్లి లింక్ కెనాల్ గాని, దుమ్ముగూడెం గాని తెలంగాణా ప్రాంతానికి సంబంధించి ప్రాజెక్టులన్నింటిని మేము సెంట్రల్ గవర్నమెంట్‌కు సెంట్రల్ అసిస్టెన్స్ కోసం అని చెప్పి ప్రత్యేక ప్యాకేజ్ గురించి అక్కడకు పంపించి వేశామని చెప్పినట్లుగా వచ్చింది. కనుక దానిని గౌ. ముఖ్య మంత్రిగారు క్లారిఫై చేయవలసిన అవసరం ఉంది. ఇది చాలా ఇంపార్టెంట్ ప్రాజెక్టు. ప్రాణహిత వద్ద తప్ప గోదావరి జలాలను అప్‌ల్యాండ్ ఏరియాలకు నీళ్లు తీసుకుని వెళ్లే వేరే పాయింట్ ఎక్కడా లేదు. దీని మీద అనేక సెమినార్లు జరిగాయి. అనేక మంది ఇంజనీర్లు కూర్చొన్నారు. ఫైనల్‌గా ఈ లింకేజ్‌ను ఎల్లంపల్లిలో కలిపి, ఎల్లంపల్లి ద్వారా మొత్తం లిఫ్ట్ చేస్తే తప్ప ఈ యొక్క ప్రాంతానికి విముక్తి లేదనే విషయాన్ని అందరూ నిర్ధారణకు వచ్చి, ప్రభుత్వ పరంగా అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చారు. ఇన్‌వెస్టిగేషన్ చేయాలంటే మొదట 50 టిఎంసిలకే ఇచ్చారు అధ్యక్షా. ఆ తరువాత ఆల్ పార్టీస్ వెళ్లి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని రావడం, మంత్రిగారికి చెప్పడం, అవన్నీ చేసిన, లేదూ వారు ప్రామిస్ చేసినట్లుగా 160 టిఎంసిల కొరకు ఇన్‌వెస్టిగేషన్ చేయాలని చెప్పి ఒక జి.ఓ. ఇచ్చారు. కనుక నేను మంత్రిగారిని ఇప్పుడు అడుగుతున్నాను ఇన్‌వెస్టిగేషన్ యొక్క ప్రస్తుత స్టేజ్ ఏమిటి? గౌ. ముఖ్యమంత్రిగారు పదిసార్లు ప్రకటించారు. నేను కావాలంటే పేపర్ కట్టింగ్స్ మీకు ప్రజంట్ చేస్తాను. కనుక వారు ఇచ్చిన హామి ప్రకారం మీరు డిసెంబరులో పనులు స్టార్ట్ చేస్తామన్నారు. ఇన్‌వెస్టిగేషన్ ఎంత వరకు వచ్చింది? దానిపైన ఎప్పటిలోగా అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇస్తారు? ఎప్పటిలోగా టెండర్సు కాల్‌ఫర్ చేస్తారో ం తెలియచేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : వారు అడిగిన ప్రశ్న స్పష్టంగా ఉంది, నేను చెప్పిన జవాబూ స్పష్టంగానే ఉంది. ఒక ప్రాజెక్టుకు మరొక ప్రాజెక్టుకు జోడించి ముఖ్యమంత్రిగారు చెప్పినారని అన్నారు. అలా కాదు. ఈ శ్రీపాదసాగర్ ప్రాజెక్టు మాత్రమే డిసెంబరు నాటికి పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని స్పష్టంగా నేను జవాబు ఇచ్చాను. ప్రాణహిత నుండి 160 టిఎంసిల సాగునీటిని తరలించడానికి, మెట్ట ప్రాంతం, కరవు ప్రాంతం, వెనుకబడిన ప్రాంతం అయిన తెలంగాణా ప్రాంతాన్ని ఆదుకోవడం కోసమే ముఖ్యమంత్రిగారే మొదట ఆ ఆలోచన చేశారు. ఆ మాటనే ఈ ప్రభుత్వం నిలబెట్టుకుంటూ, పెండింగు ప్రాజెక్టులతోపాటు వృ ధాగా పోతున్న గోదావరి జలాలను వాడుకోవడానికి స్పష్టమైన విధానాన్ని అవలంభిస్తూ, మొట్టమొదటిసారిగా తెలంగాణా ప్రాంతంలోని చేవెళ్ల వరకు నీటిని తీసుకుని వచ్చే అవకాశాన్ని పరిశీలిస్తామని ఖచ్చితంగా చెప్పారు. చాలామార్లు చెప్పారు. దానికనుగుణంగానే గత ఫిబ్రవరిలో నా సమక్షంలో 6వ తేదీన గౌ.శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యుల సమావేశం జరిగింది. ఆ తరువాత ఫిబ్రవరి 8వ తేదీన ముఖ్యమంత్రిగారు స్వయంగా అందర్నీ పిలిచి మాట్లాడటం జరిగింది.

ఉ. 9.50

దానికి ఒక కమిటీని వేసారు. దాంట్లో కమీషనర్ గోదావరి బేసిన్ సి.ఇ చొక్కారావు గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్, చీఫ్ ఇంజనీర్, హైడ్రాలజి, చీఫ్ ఇంజనీర్, ఎస్.ఆర్.ఎస్.పి స్టేజ్.2, సూపరింటెండ్ ఇంజనీర్, చొక్కారావు గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్‌లతో ఒక

కమిటీ వేసారు. ఈ కమిటీ వేసిన తరువాత ప్రాథమికంగా ఒక రిపోర్ట్ ఇచ్చారు. ఈ రిపోర్ట్ ప్రకారం ప్రాణహిత నుండి నీళ్లు తీసుకోడానికి ఇన్స్‌టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఇచ్చిన రిపోర్ట్‌ను కూడా అధ్యయనం చేసి పూర్తి వివరాలతో సర్వే చేయించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దానికి అనుగుణంగా 15 జూలైన పూర్తి స్థాయిలో ఇన్వెస్టిగేషన్ చేయడానికి డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేయడానికి డిజైన్స్, డ్రాయింగ్స్ ఇంక్లూడింగ్ ఇ.ఐ.ఎ, ఇ.ఎం.పి, ఆర్.ఆర్ ప్లాన్ రిపోర్ట్స్ తీసుకోడానికి ఒక జి.ఒ ఇచ్చాము. 160 టి.ఎం.సిల నీటిని తరలించడానికి పన్నెండు లక్షల ఎకరాల భూమికి సాగునీరు అందించడానికి అదిలాబాద్, కరీంనగర్, మెదక్, నల్గొండ, నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాలకు అలాగే హైదరాబాద్ పట్టణానికి త్రాగునీటితోబాటు ఎన్‌రూట్ పరిశ్రమలకు అవసరమయ్యే నీటిని కూడా దీంట్లో పొందుపరచడం జరిగింది. ఇదే కాకుండా ప్రస్తుతం ఉన్న షార్ట్‌ఫాల్స్ ఏవైతే ఉన్నాయో, ఎగ్జిస్టింగ్ ప్రాజెక్ట్స్ లోని మంజీరా బేసిన్‌లో జి.4లోనూ అదే విధంగా మానేరు బేసిన్‌లో జి.6 లోనూ ఇది సప్లిమెంట్ చెయ్యడానికి అవకాశం ఉంది. ఈ సర్వే పురోగతిలో ఉంటుంది. ఈ సర్వే చేసిన తరువాత, డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ వచ్చిన తరువాత దాని అంచనాలను పరిశీలించి, ప్రభుత్వం తప్పనిసరిగా తీసుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టిందని సభ దృష్టికి, గౌరవ సభ్యుల దృష్టికి తీసుకొస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, నిన్న మీరు చూసారు. గోదావరి పైన డిబేట్ జరిగింది. గోదావరిలో ఉన్నటువంటి వాటర్ పైన, ముఖ్యంగా వెనుకబడ్డ ప్రాంతాలలో చేపడుతున్న ప్రాజెక్టులేమిటి? ఏ ప్రాజెక్టులలో వాటర్ ఉంది? ఇన్ని జిల్లాలకు వాటర్ వస్తుందని ఉందా? ఎక్సెప్ట్ ఎల్లంపల్లి మీరు ఏదీ చేపట్టడం లేదు. మేము ఏదైనా మాట్లాడితే ప్రాంతీయ తత్వం గురించి మాట్లాడుతున్నారు, పదవులు పోయాయి కాబట్టి మాట్లాడుతున్నారు అనే దోరణితో వాళ్లు ఉన్నారు. 320 టి.యం.సిలకు సంబంధించి పోలవరం ప్రాజెక్ట్ అక్కడ స్టార్ట్ అయ్యింది. ప్రాజెక్ట్ కాకముందే కాలవలు త్రవ్వుతున్నారు. ప్రాణహిత గురించి ముఖ్యమంత్రి గారిని చెప్పమనండి. ఇది జీవన్మరణ సమస్య. ఈ ప్రాంతానికి ఈ నీరు కూడా రాకపోతే వేరే అవకాశమే లేదు. అటువంటి ప్రాజెక్టును చేపడతామని, డిసెంబర్‌లో పనులు చేస్తామని మాట ఇచ్చారు. ఆ విధంగా లేదు. ఇప్పుడేమో ఎల్లంపల్లికి మాత్రమే అని ముఖ్యమంత్రి గారు చెప్పారని వారు చెపుతున్నారు. It is very important project.

(అంతరాయం)

నలభై నుండి యాభై వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులన్నీ టేకప్ చేసి ఈ ప్రాంతానికి వచ్చేసరికి సెంట్రల్ ప్యాకేజ్ క్రింది పడేస్తామని చెబుతున్నారు. అన్ని పేపర్లలో కూడా వచ్చాయి. అసలు ఈ ప్రాజెక్టులు ఎప్పటిలోగా టేకప్ చేస్తారు? అసలు పరిస్థితి ఏమిటి? ఇది వదిలిపెట్టేసి, ఉన్న నీళ్లను లిఫ్ట్ ద్వారా తీసుకెళ్లి, గోదావరి నుండి కృష్ణా లో కలుపుతామంటారు, అసలు పరిస్థితి ఏమిటి? ఎప్పటి లోగా చేస్తారు? పదే పదే చెబుతూ వచ్చారు. ముఖ్యమంత్రి గారు రియాక్ట్ కావాలని చెబుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, చాలా ఆవేదనతో, ఆందోళన చెందుతున్నట్లు కనబడుతుంది. చాలా సంతోషం. ఈ రాష్ట్రంలో 26 ప్రాజెక్టులకు సంబంధించి గత రెండు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉంటే, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత యుద్ధప్రాతిపదిక మీద 8 ప్రాజెక్టులను రెండు సంవత్సరాలలో మిగతా 18 ప్రాజెక్టులను 5 సంవత్సరాలలో పూర్తి చేస్తామనే సంకల్పంతో ఉన్నాము. ఇవి కొత్తవి కావు, పెండింగ్‌లో ఉన్నాయి. రెండు దశాబ్దాల నుండి నిర్లక్ష్యానికి గురి కాబడ్డాయి. అప్పుడు ఈ ఆందోళన ఏమయ్యిందో, ఆవేదన ఏమయ్యిందో అర్థం కావడం లేదు. ముఖ్యమంత్రి గారు ఈ ప్రాజెక్టులను పూర్తి చేస్తూనే వృ ధాగా పోతున్న జలాలను వాడుకోడానికి ఒక మాస్టర్ ప్లాన్ తయారు చెయ్యడానికి సంకల్పించారు, దానికనుగుణంగానే ప్రాణహిత విషయం దృష్టికి వచ్చింది. అంతే తప్ప మరొకటి కాదు. నీళ్లు తీసుకురండని ఈరోజు గట్టిగా అంటున్నారు. ఎందుకంటున్నారు, ప్రాజెక్టులు కడుతూ ఉంటే, పనులు జరుగుతుంటే, వాళ్లు చెయ్యకపోతే, పేరు మాకు వస్తుంటే, మిగతా జిల్లాలకు ఆడుగుతున్నామని అనిపించుకోవడానికి, రాజకీయ లబ్ధిని పొందడానికి, మేము కూడా చేస్తున్నామనే ప్రతిపాదన జనానికి తెలియడానికి, మీడియా ద్వారా ప్రచారం చేసుకోవడం తప్ప మరొకటి కాదు. వీళ్లకు అవకాశం ఉన్న నాడు నిర్లక్ష్యానికి గురి

చేసారు తప్ప ప్రాజెక్టులు తీసుకురాలేదు. ఈరోజు నదీజలాలు వృధాగా సముద్రంలోకి కలుస్తుంటే హృదయం తరుక్కు పోతుంది. గతంలో ఈ నదీజలాలను సద్వినియోగం చేసుకున్నట్లయితే ఆంధ్ర రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందేది. ఒక వైపు పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తూనే మిగతా ప్రాజెక్టుల గురించి మేము ఆలోచిస్తున్నాము. గౌరవ ముఖ్యంత్రి గారు ఈ విషయం స్పష్టంగా చెప్పారు.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, దేవేందర్ గౌడ్ గారు జీవన్మరణ సమస్యను ఇప్పుడే విన్నాము. 9 సంవత్సరాలు వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు జీవన్మరణ సమస్య గుర్తు రాలేదేమో ! ఇవ్వాళ కనబడుతుంది. మా మంత్రి గారు ఇప్పుడే చాలా క్లియర్గా చెప్పారు. 45 వేల కోట్ల రూపాయల ఫిగర్ నాకు తెలిసినంతవరకు, నాలుగైదు సంవత్సరాల క్రితం చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ రాష్ట్ర అసెంబ్లీలో ఇదే సీట్లో కూర్చున్నప్పుడు, రాష్ట్రానికి సంబంధించి పెండింగ్ ప్రాజెక్టులను త్వరగా, వేగవంతంగా పూర్తి చెయ్యాలని, మేము అపోజిషన్ నుండి మాట్లాడినప్పుడు, ఇవన్నీ పూర్తి చెయ్యాలంటే 26 పెండింగ్ ప్రాజెక్టులున్నాయి, 46 వేల కోట్ల రూపాయలవుతాయి అని ఆ రోజు నుండి వస్తున్న ఫిగర్. మేము అధికారంలోకి వచ్చిన తరువాత మొట్టమొదట, రెండవ రోజో, మూడవ రోజో అనుకుంట ఇరిగేషన్ సెక్రటరీ గారిని పిలిపించాము. అప్పుడు క్యాబినెట్ కూడా లేదు. ఇరిగేషన్ సెక్రటరీ గారిని పిలిపించి ఈ ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చెయ్యాలని ఒక సంకల్పాన్ని వ్యక్తపరచి, వీటిని ఏ విధంగా తీసుకొస్తాము, ఏ విధంగా చెయ్యాలి, దీనికి సంబంధించి ఫండింగ్ ఏ విధంగా చెయ్యాలి, మంచి చెడ్డ అనే కార్యక్రమాలు మొదలు పెట్టాలని చెప్పి అన్నాము. అప్పుడు రోశయ్య గారు ఫైనాన్స్ మినిస్టర్ ఇంకా అవ్వలేదు. రోశయ్య గారిని పిలిచి, ఇరిగేషన్ వాళ్లు, మీరు కలిసి ఈ కార్యక్రమాన్ని ఎట్టి పరిస్థితులలోనైనా పూర్తి చెయ్యాలని వ్యక్తపరచడం జరిగింది. ఆ రోజు నుండి మేము చేస్తున్న కార్యక్రమాలు రాష్ట్రప్రజలందరికీ తెలుసు. 16 మే అనుకుంట. మే 14 న నేను ఆఫీసులోకి వచ్చాను. 22 మే రోశయ్య గారు ఫైనాన్స్ మినిస్టర్ అయ్యారు. ఆ రోజు నుండి కూడా ఈ 26 ప్రాజెక్టులు కూడా పూర్తి చెయ్యాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాలు చేస్తున్నాము. రాష్ట్ర ప్రజలకు కూడా తెలుసు. ఇవన్నీ చేస్తే కొన్ని జిల్లాలకు బాగా ప్రయోజనం ఉంటుంది. ఉదాహరణకు తెలంగాణాలో కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ, మహబూబ్నగర్, కొంత నిజామాబాద్కి కొంత అదిలాబాద్కి కూడా ప్రయోజనం ఉంటుంది. మరీ ముఖ్యంగా బాగా ఇబ్బంది ఉన్న మెదక్, రంగారెడ్డి జిల్లాలలో 26 ప్రాజెక్టులు పూర్తి చేసినా ప్రయోజనం ఉండదనే ఉద్దేశ్యంతో మళ్లీ కొంతమందితో మాట్లాడి ప్రాణహిత నుండి..... నేను కూడా ఈ హౌస్లో 25 సంవత్సరాల నుండి ఉన్నాను. ఎప్పుడైనా ప్రాణహిత నుండి ఎల్లంపల్లికి నీళ్ల తీసుకురావాలనే ఆలోచన ఏ ఒక్కరైనా చెప్పారో లేదో చెప్పమనండి. ఇటువంటి ఆలోచన చేసి, ప్రాణహితకు చెదళ్ల అని నామకరణం చేసి, ప్రాణహితకు నీళ్ల తీసుకొచ్చే కార్యక్రమానికి అంకురార్పణ చేసి మేమేదో మొదలు పెట్టే ప్రయత్నం చేస్తే , ఇటువంటి ప్రయత్నాలను త్యాగించమనండి.

ఉ.10.00

ఇటువంటి ప్రయత్నాలను శ్లాఘించండి. బలపరచండి. నేను చెబుతున్నాను, మా వద్ద ఉన్న డబ్బుతో ఈ రాష్ట్ర ప్రభుత్వం నానా కష్టాలు పడి విపరీతంగా, tightened our belts in all possible ways. ఎన్ని రకాలుగా నష్టపోయినా, గిలగిలా గింజుకున్నా ఈ 26 ప్రాజెక్టులనీ మా వద్ద ఉన్న డబ్బుతో కట్టడానికి వీలు లేదని అనుకుంటున్నాం. అంతే కాక కొత్త ప్రాజెక్టులు ఇంకా కట్టాలనే ఆలోచన, ఆశ కూడా ఉంది. తప్పనిసరిగా ప్రాణహిత ప్రాజెక్టు చేయాలని గట్టిగా ఉంది. దానితో బాటు దుమ్ముగూడెం నుంచి నాగార్జునసాగరు టెయిల్ పాండ్లకు నీళ్లు తీసుకువెళ్లాలని గోదావరి జలాలను కూడా నాగార్జునసాగరు ఆయకట్టుకు మళ్లించే ప్రయత్నాలు చేయాలని అనుకుంటున్నాము. ప్రతి కొత్త ప్రాజెక్టుకు సంబంధించిన ఫినాన్షియల్ టైఅప్స్ రాష్ట్ర ప్రభుత్వం వద్ద లేవు. రాష్ట్ర ప్రభుత్వ వనరులతో అవి చాలవు. కేంద్ర ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా అడుగుతున్నాము. ఇటువంటి ప్రాజెక్టులు జాతికి చాలా అవసరం. వీటిని తప్పకుండా చేయాలని అడుగుతున్నాం. ఏదో విధంగా మన అదృష్టం కొద్దీ కేంద్ర

ప్రభుత్వంలో కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉంది. సోనియా గాంధీ గారి ఆధ్వర్యంలో మంచి ప్రభుత్వం పని చేస్తోంది కాబట్టి, మన్మోహన్ సింగ్ గారికి ఆంధ్రప్రదేశ్ అంటే ప్రత్యేక మైన ప్రేమ ఉంది కాబట్టి తప్పనిసరిగా ఈ కార్యక్రమాలు చేద్దాము.

దేవేందర్‌గౌడ్ గారు ఇక్కడున్నపుడు ఎప్పుడైనా తెలంగాణా గురించి మాట్లాడటానికి భయపడేవారు. తెలంగాణా గురించి ఒక్కరోజైనా మాట్లాడటానికి భయపడే వారు, ఈ రోజు తెలంగాణా మీద విపరీతమైన ప్రేమ చూపిస్తున్నారు. అధ్యక్షా, మేము అధికారంలోకి వచ్చేక, I am just giving you the figures. అది ఇవ్వడానికి ఈ ప్రియాంబుల్ అంతా చెప్పవలసి వచ్చింది. మేము అధికారంలోకి వచ్చింది మే నెల, 2004లో. 2004-05 సంవత్సరానికి బడ్జెటులో ఇరిగేషను ప్లానులో పోయిన సంవత్సరం ఖర్చు చేసింది రూ.3,331కోట్లు. అందులో కోస్తాకు ఖర్చు చేసింది రూ.722 కోట్లు. రాయలసీమకు ఖర్చు చేసింది రూ.716 కోట్లు. తెలంగాణాకు ఖర్చు చేసింది రూ.1893 కోట్లు. పర్సంట్‌వైజ్ అయితే కోస్తాకు 22 శాతం ఖర్చు చేశాం. రాయలసీమకు 21 శాతం, తెలంగాణాకు 57 శాతం ఖర్చు చేశాం.

ఈ సంవత్సరం మొదటి 6 మాసాలు పూర్తయ్యాయి. అధ్యక్షా, పోయిన సంవత్సరం అంతా కలిపి రూ. 3,331 కోట్లు ఖర్చు చేస్తే, ఈ సంవత్సరం మొదటి 6 మాసాలలోనే రూ.2,247 కోట్లు ఖర్చు చేశాం. అందులో కోస్తా ఆంధ్రకు రూ.634 కోట్లు, రాయలసీమకు రూ.461 కోట్లు ఖర్చు చేశాము. తెలంగాణాకు రూ.1,152 కోట్లు ఖర్చు చేశాం. పర్సంటేజి లెక్కలు చూస్తే, కోస్తా ఆంధ్రకు 28 శాతం, రాయలసీమకు 21 శాతం, తెలంగాణాకు 51 శాతం ఖర్చు చేశాం.

మేము ఈ విధంగా వెనుకబడిన తెలంగాణాకు ప్రత్యేకమైన కృషి చేస్తూ వుంటే వీలున్నపుడల్లా దేవేందర్‌గౌడ్ గారు మేమేదో తెలంగాణాకు తక్కువ చేస్తున్నామని మాట్లాడటం చాలా తప్పు. రాష్ట్రంలో ప్రజలందరూ చూస్తున్నారు. పైన దేవుడు చూస్తున్నాడు. ఏ ఒక్క మాట మాట్లాడినప్పటికీ చిత్తశుద్ధితో మాట్లాడాలి. మేము ఏ ఒక్క రోజూ తెలంగాణా ప్రాజెక్టుల పైన తక్కువ చేసే ప్రసక్తి రాదు, రాదు, రాదని తెలియజేస్తున్నాను.

(Interruptions from Sri T.Devender Goud)

MR.SPEAKER: You wanted the Hon'ble Chief Minister to clarify. He has clarified. What is that you want?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : స్పీకర్ సర్. ఒక విషయం ముఖ్యమంత్రి గారి దృష్టికి తేదలచుకున్నాను. ఒకటి, ఎవరైనా ఈ ప్రాంతం గురించి మాట్లాడితే, ఇంతకు ముందు మీరేం చేశారని, పదవులు లేనపుడు ఈ విధంగా మాట్లాడుతున్నారని చెప్పడం దారుణం.

రెండవది, మా పీరియడ్‌లో లెక్కలతో సహా చెబుతాము. ఖర్చు చేసిన ప్రతి రూపాయిలో తెలంగాణాకు ఒక్క పైసా ఎక్కువ పెట్టామే గాని, తక్కువ పెట్టామని అంటే నేను రాజకీయాల నుంచి తప్పుకుంటాను. I am challenging. 9 సంవత్సరాల కాలంలో చేసిన ఖర్చులో తెలంగాణా ప్రాంతానికి తెలుగుదేశం ప్రభుత్వం చేసిన ఖర్చులన్నీ ఫైనాన్సు మినిస్టరు గారి వద్ద ఫిగర్సు ఉన్నాయి. అందులో తెలంగాణాకు రావలసిన దానిలో ఒక్క పర్సంట్ తక్కువ వచ్చినా నేను శాశ్వతంగా రాజకీయాలనుంచి తప్పుకుంటాను. ముఖ్యమంత్రి గారిని నిరూపించమనండి. కాకపోతే మీ ప్రాధాన్యతలు ఒకటి, మా ప్రాధాన్యతలు ఒకటి. మీ ప్రాధాన్యత ప్రకారం మీరు ఇరిగేషను ప్రాజక్టులు తీసుకుంటున్నారు. ఈ ప్రాధాన్యతలలో అన్యాయం జరుగుతోందని, ఆ కోణంలో చెబుతున్నాను. అది ఖచ్చితంగా నిరూపిస్తాను. ముఖ్యమంత్రి గారిని రిక్వెస్టు చేస్తున్నాను. మీరు చెప్పిన, ఇచ్చిన ఫిగర్సు ప్రాజెక్టు వారీగా చెప్పమని డిమాండు చేస్తున్నాను. ప్రాంతాల వారీగా ప్రాజెక్టు డీటెయిల్సు ఇవ్వమనండి. ఎన్ని ప్రాజెక్టులు ప్రారంభించారు? ఎన్నిటికి అడ్మినిస్ట్రేటివ్ శాక్షన్సు ఇచ్చారు. ఎన్ని వర్క్సు ఆన్‌గోయింగ్ జరుగుతున్నాయి?

ఎంత ఖర్చు చేశారో చెప్పమని పదే పదే అడుగుతున్నాను. ఏవో కాగితాలు తీసి చెప్పేసి కూర్చుంటున్నారు. ముఖ్యమంత్రి గారే చెప్పారు.

(Interruptions)

మిస్టర్ స్పీకర్ : మినిస్టరు గారు జవాబు చెప్పారు. తర్వాత ముఖ్యమంత్రి గారు జవాబు చెప్పాలని అంటారు. ఆయన చెప్పేక మళ్లీ మాకు కావాలంటారు. ఇది ప్రశ్నోత్తరాల సమయమా? డిస్కషనా? బడ్జెటు సమావేశాలనుకుంటున్నారా? What is this? మీరు ప్రాజెక్టువైజ్ డిబేట్ కావాలంటే, it is not proper. What is this behaviour? మినిస్టరు గారు మాట్లాడాలని, ముఖ్యమంత్రి గారు మాట్లాడాలని అంటారు. ఇది ప్రశ్నోత్తరాల సమయం. ప్రతి ఇష్యూ చర్చ అంటే ఎట్లాగండి? You cannot dictate like this. Please take your seats. You want every question to turn into a discussion. Please take your seats.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : సమస్యను జటిలం చేయడానికి నేను చెప్పలేదు. కాని ఈ ఛాలెంజ్‌లు, సూపర్ ఛాలెంజ్‌లు గురించి ఒకసారి ఆలోచించండి. 10 సంవత్సరాలలో రూ.10 వేల కోట్లు కూడా ఖర్చు చేయలేని దయనీయమైన స్థితిలో ఉన్నారంటే ఆలోచించాలి.

మిస్టర్ స్పీకర్ : ముఖ్యమంత్రి గారిని ఈ విధంగా చెప్పాలని అంటారు. ఇది ప్రశ్నోత్తరాల సమయం. ఈ ప్రశ్నకు జవాబు వచ్చిందా లేదా? Beyond that ఇన్‌ఫర్మేషను ఉంటే ఇచ్చారు. What is this? It is not proper. ప్రతి ఒక్కటీ ఈ విధంగా చేయడం it is not a good practice. క్వశ్చన్ అవర్‌లో డిస్కషన్ అని, షార్ట్ డిస్కషనులో డిస్కషను అని అంటే ఎట్లా? మాట్లాడే పద్ధతులు నేర్చుకోండి. It is not proper. అందరూ పోయి కూర్చోండి. మార్నింగ్ నుంచి మీరు అడిగిన దానికి ప్రతి దానికి ఒప్పుకోవడం జరిగింది. What more do you want? పొరబాటు ఇది. ఇది మంచి పద్ధతి కాదు. మనం ఇంకా 3వ ప్రశ్నలో ఉన్నాం. మంత్రి గారు జవాబు ఇచ్చారు. సింగిల్ సప్లిమెంటరీలో 10 సప్లిమెంటరీలు అడిగేరు. ముఖ్యమంత్రి గారు జవాబు చెప్పాలంటే వారు చెప్పారు.

ఉ 10 .10

మెంబరుగారు అడిగారు . ఇది క్వశ్చనవర్ . ఉదయం నుండి నేను చెబుతున్నాను . మీరు అడిగింది ప్రతి ఒక్కటీ యాక్సెప్ట్ చేశాను . This is question hour. Sorry, this is not done. నేను అవకాశం కల్పిస్తున్నాను . మేము మాట్లాడిందే మాట్లాడుతాము . మిగతా వాళ్లు మాట్లాడవద్దు అంటే ఎట్లా ? ఇంకా చాలా క్వశ్చన్స్ ఉన్నాయి . Every Member has got a right on this. My job is to complete the agenda. ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తరువాత దేవేందర్ గౌడ్‌గారు ప్రశ్నలు అడిగారు . దానికి మంత్రిగారు జవాబు చెబుతున్నారు . ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తరువాత దేవేందర్ గౌడ్‌గారు మళ్లీ మాట్లాడారు . ఒక్కరే మాట్లాడుతాము అంటే ఎట్లా ? మినిస్టరుగారు చెబుతున్నారు . మీరు ఇంకా చెప్పాలనుకుంటే దానికి వేరే మార్గాలు వున్నాయి . దాంట్లో మాట్లాడాలి . ఇది క్వశ్చనవర్ . It is not proper. విజయ రామారావుగారూ కూర్చోండి . ఇది ప్రశ్నోత్తరాల సమయంలో లేవనెత్తిన అంశం . ప్రశ్నోత్తరాలలో ఉదయం 9 . 30 తరువాత సింగిల్ సప్లిమెంటరీ అడిగే అవకాశం ఉంటుంది అని రూల్స్‌లో ఉంది. సంప్రదాయం ఉంది . ఆ సంప్రదాయం ప్రకారం అడిగారు . మంత్రిగారు జవాబు చెప్పారు . మళ్లీ అడిగారు . ముఖ్యమంత్రిగారు జవాబు చెప్పారు . దానికి మళ్లీ అడిగారు . మినిస్టరు గారిని మాట్లాడమని చెప్పాను . సింగిల్ సప్లిమెంటరీ ఉంటుంది . ప్రతి ఒక్కటీ ఈ విధంగా చేయడం, it is not proper.

డా జి . విజయ రామారావు : సార్, టిడిపి వాళ్లు డబ్బులు ఎక్కువ ఇచ్చారు . కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ డబ్బులు ఇచ్చిన తరువాత ఇన్ని ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉండడానికి కారణం ఏమిటి ? ఎత్తిపోతల పథకం పూర్తి కాలేదు . ఇప్పుడు పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ వర్క్ ఎంత స్పీడుగా జరుగుతోంది ? ఎల్లంపల్లి ...............

మిస్టర్ స్పీకర్ : విజయ రామారావుగారూ, హౌస్ ఆర్డరులో లేదు . I request the Members to take their seats. I have given ample opportunities to speak. This is Question Hour. Please take your seats. If you want long discussion, you please come in another form.

డా జి . విజయ రామారావు : ఎల్లంపల్లి ప్రాజెక్టుకు సంబంధించిన సర్వే అంత త్వరగా ఎక్కడా జరగడంలేదు .

మిస్టర్ స్పీకర్ : ఇది క్వశ్చనవర్, బడ్జెట్ డిస్కషన్, లేకపోతే షార్ట్ డిస్కషన్ కాదు . క్వశ్చనవర్‌లో 1, 2 సప్లిమెంటరీలు అడుగుతారు , జవాబు చెబుతారు . నిరసన చెప్పడానికి వేరే మార్గాలు ఉన్నాయి . అవి ఉపయోగించాలి కానీ క్వశ్చనవర్‌లో అన్నీ రావాలంటే ఎట్లా ? సమాధానం చెబుతారు . వెళ్లి కూర్చోండి . టేక్ యువర్ సీట్ . మీరు అడుగుతున్న దానికి Minister will reply to the querries. ఎలాగండీ ? What more you want ? మీరు కూర్చోండి .

డా జి . విజయ రామారావు : నాకు కూడా అవకాశం ఇవ్వాలి సార్ .

MR. SPEAKER : I request the Members to kindly take their seats. I have asked the Minister to reply. If there is anything from the Government side, the Minister will reply.

(INTERRUPTIONS FROM MEMBERS BELONGING TO TELUGU DESAM PARTY)

MR. SPEAKER : Now, I am going on to the next question. This is not proper. How can it be possible? This is Question Hour. It is not proper. ప్రతి ఒక్క ఇష్యూ మాట్లాడమని చెబుతాను . మీరు లేవనెత్తిన ప్రతి అంశం డిస్కస్ చేయమని చెబుతాను . ఇంకా ఏమి కావాలి . ఇది ప్రశ్నోత్తరాల సమయం . రిలేటెడ్ ఉంటే మాట్లాడాలి . మైక్ ఇవ్వగానే చర్చలోకి మారుస్తున్నాము . జవాబు కావాలంటే, you have to understand the provision. This is not proper. ప్రశ్నకు సంబంధం ఉన్న సప్లిమెంటరీ ఆన్సర్ వచ్చిందా రాలేదా ? అనుబంధ ప్రశ్నలలో డీవియేట్ అయి, దానికి జవాబు చెప్పాలంటే ఎట్లా అవుతుంది ? ఇది క్వశ్చనవర్ . గతంలో ఈ విధంగా జరిగిందా ? చూడండి . ఇది ప్రాపర్ కాదు . క్వశ్చనవర్‌లో ఏ విధంగా మాట్లాడాలో రూల్స్ ఒకసారి చూసుకోండి . మీరు కూడా అర్థం చేసుకోవాలి . రూల్స్ ఏమి వున్నాయో, ఈ హౌస్ ఎంత ఫెక్సిబుల్‌గా నడుస్తున్నదో చూడండి . ప్రతిదీ చర్చగా మారుద్దాము అంటే, I am sorry. I cannot allow. My job is to ensure that all the questions are completed. హౌస్ బిజినెస్, ఎజెండాలో అందరూ సహకరించాలి . ఆ విధంగా ఉంటేనే ఎజెండా పూర్తి అవుతుంది . అట్లా నడవవద్దు అంటే మీ ఇష్టం . మిగతా పార్టీ సభ్యులకు ప్రశ్నలు ఉన్నాయి . I cannot help you. I am sorry. నేను మాట్లాడిన తరువాత మాట్లాడకూడదు అంటే ఎట్లా ? I am sorry. I request the Members to take their seats. I have given ample opprotunties. నాలుగుసార్లు అవకాశం ఇచ్చాను . మీరు ప్రశ్నోత్తరాలు ఏ విధంగా వాడుకోవాలో నేర్చుకోవాలి . I am sorry. You have to go back. దయచేసి మీరు వెళ్లి కూర్చోండి . Kindly take your seats. మనం క్వశ్చనవర్‌లో వున్నాము . I have given ample time. ఈ రోజు గంట టైం ఇచ్చాము . క్వశ్చనవర్ తరువాత సప్లిమెంటరీలకు ఇవ్వడం జరిగింది . ఈ విధంగా చేస్తే ఎజెండా పూర్తి కాదు . I will not allow. మీకు ప్రశ్న కావాలంటే మీ సీట్లోకి వెళ్లి కూర్చోండి . అల్లరి కావాలంటే ఇక్కడకు రండి . మీరు కూర్చోండి . ఇక్కడ ఉంటే మీకు మైక్ రాదు . నేను కావాలంటే రికార్డు తెప్పించి చూపిసాను . క్వశ్చన్ ఏమి ఉంటే రిలేటెడ్ ఏమి అడిగారు ? వెళ్లి కూర్చోండి .

( టిడిపి గౌరవ సభ్యులు  పోడియం దగ్గర నుండి  తమ స్థానాలకు వెళ్లి కూర్చున్నారు  )

## రాష్ట్రంలో బి.సి హాస్టళ్ల మంజూరు

ప్రశ్న నెం.38(3739)

Sri E. Pratahap Reddy(Atmakur) - Will the Minister for Backward Classes Welfare be pleased to state:

a) whether it is a fact that the Government has sanctioned only two B.C. Hostels in a period of nine years;
b) whether it is also a fact that the expenditure on establishing each B.C. Hostel with 100 boarders will be Rs.9 lakhs per year;
c) whether it is also a fact that about 50% population belongs to B.C. Community are suffering a lot due to non-establishing of B.C. hostels since many years; and
d) if so, whether the Government could consider sanctioning of more number of B.C. Hostels immediately to avoid hardship to the B.C. Community people?

MINISTER FOR BACKWARD CLASSES WELFARE ( SRI D. SRINIVAS ) :

a) Yes, Sir.
b) Yes, Sir.
c) & d) Wherever and whenever there is extra demand, additional seats are being sanctioned.

( తిరిగి టిడిపి  గౌరవ సభ్యులు సర్వశ్రీ పి కేశవ్,  డి . నరేంద్రకుమార్ ,  డి . వెంకటరమణ తదితరులు  పోడియం వద్దకు వచ్చి కూర్చున్నారు )

డా . ఎన్ జనార్థన రెడ్డి : మళ్లీ ఇదేమిటి సార్ . అవకాశం ఇవ్వండి .

మిస్టర్ స్పీకర్ :  జనార్థన రెడ్డిగారూ, మినిస్టరుగారు  రిప్లయి  ఇచ్చారు . దేవేందర్ గౌడ్‌గారు  సప్లిమెంటరీ అడిగారు . దానికి  జవాబు  ఇచ్చారు . దానికి మళ్లీ ముఖ్యమంత్రిగారు  చెప్పాలని  అన్నారు .   తరువాత  దేవేందర్ గౌడ్‌గారు మళ్లీ మాట్లాడారు . The Government says they have nothing more to add to this. The issue is closed. మినిస్టరుగారూ, మీరు జవాబు  చెప్పండి . The Government  says, there is nothing more to add to this.

(INTERRUPTIONS)

మిస్టర్ స్పీకర్ : మీరు వెళ్లి కూర్చోండి .  You have asked.  The Government has nothing more to add. We are going on to the next question.

ఉ.10.20

## సభా కార్యక్రమము

( పోడియం వద్దనున్న తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

శ్రీ ఇ.ప్రతాపరెడ్డి : అధ్యక్షా, 9 సంవత్సరాల కాలంలో అప్పటి ప్రభుత్వం కేవలం రెండు బి.సి. హాస్టళ్లను మాత్రమే మంజూరు చేసిన విషయంం వాస్తవమేనా అంటే ' అవునండీ ' అన్నారు, సంతోషం. 100 మంది బోర్డర్లను కలిగిన ఒక్కొక్క బి.సి. హాస్టల్ స్థాపించడానికి అయ్యే ఖర్చు సంవత్సరానికి రు.9.00 లక్షలనే విషయం వాస్తవమేనా అని అడిగితే కూడా ' అవునండీ ' అన్నారు.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : మీరు త్వరగా కంప్లీట్ చేయండి

శ్రీ ఇ.ప్రతాపరెడ్డి : జనాభాలో 50 శాతంగా వున్న బి.సి.లకు సంబంధించిన హాస్టల్స్ ఇస్యూ మాట్లాడుతున్నాను, తమరు కొంచం టైమ్ ఇవ్వాలి.

( పోడియం వద్దనున్న తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ఈ పద్ధతిలో క్వశ్చన్ అవర్‌ను కొనసాగించాలంటే it becomes very difficult. Unless everybody cooperates, it will be very difficult for the Chair to function like this. The remaining questions are deemed to have been answered. (అనుబంధము – 1)

Now, tea break for ten minutes.

(Then the House adjourned at 10.22 a.m. for the tea break.)

THE HOUSE REASSEMBLED AT HALF PAST ELEVEN OF THE CLOCK
(HON'BLE SPEAKER IN THE CHAIR)

## సభా కార్యక్రమము

MR. SPEAKER: Before taking up the short discussion, I would like to inform the Hon'ble Members that in the larger interest of the functioning of this House and as a healthy parliamentary practice, it is advised that the Hon'ble Members should restrain themselves from coming into the Well of the House. Objections, if any, protest, if any they would be given opportunity to register their protest. But as a practice, as a convention and as a rule it is not advisable for the Members to come into the Well of the House. I hope that all the Members would cooperate with this direction from the Chair as Andhra Pradesh Legislative Assembly has got a very long checkquered history of holding very high parliamentary practices.

Now, all the Papers are deemed to be laid on the Table of the House.

## సభా సమక్షములో ఉంచిన పత్రములు

1. A copy of the Notification issued in G.O.Ms.No.15, Housing (HB.1) Department, dated 05.02.2000, as required under Section 70(3) of the Andhra Pradesh Housing oard Act, 1956, together with reasons for delay.

2. A copy in each of the following Notifications issued, as required under Section 130(2) of the Andhra Pradesh Cooperative Societies Act, 1964:

1. G.O.Ms. No.223, Agriculture and Cooperation (Co-op.IV) Department, dated 27.06.2005
2. G.O.Ms.No.324, Agriculture and Cooperation (Co-op.IV) Department, dated 29.07.2005
3. G.O.Ms.No.326, Agriculture and Cooperation (Co-op.IV) Department, dated 01.08.2005
4. G.O.Ms. No.354, Agriculture and Cooperation (Co-op.IV) Department, dated 05.09.2005
5. G.O.Ms. No.356, Agriculture and Cooperation (Co-op.IV) Department, dated 05.09.2005
6. G.O.Ms. No.375, Agriculture and Cooperation (Co-op.IV) Department, dated 28.09.2005

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2005, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (మూడవ సవరణ)బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI KANNA LAKSHMINARAYANA: Speaker sir, I beg to move:

" That leave be granted to introduce the Andhra Pradesh Cooperative Societies (Third Amendment) Bill, 2005. "

MR. SPEAKER: Motion moved. The question is:

" That leave be granted to introduce the Andhra Pradesh Cooperative Societies (Third Amendment) Bill, 2005. "

(PAUSE)

The motion was carried and the Bill was introduced.

### 2. 2005, ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారములు, ఆజీవికలు మరియు ఉద్యోగములపై పన్ను, ఆంధ్రప్రదేశ్ స్థానిక ప్రాంతములలోకి మోటారు వాహనముల ప్రవేశముపై పన్ను విధింపు, ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి మరియు ఆంధ్రప్రదేశ్ స్థానికి ప్రాంతములలోనికి సరుకుల ప్రవేశం పై పన్ను విధింపు ( సవరణ)బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI KONATHALA RAMAKRISHNA: Speaker sir, I beg to move:

" That leave be granted to introduce the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments, The Andhra Pradesh Tax on Entry of Motor Vehicles into Local Areas, The Andhra Pradesh Rural Development, and The Andhra Pradesh Tax on Entry of Goods into Local Areas, Acts (Amendment) Bill, 2005. "

MR. SPEAKER: Motion moved. The question is:

" That leave be granted to introduce the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments, The Andhra Pradesh Tax on Entry of Motor Vehicles into Local Areas, The Andhra Pradesh Rural Development, and The Andhra Pradesh Tax on Entry of Goods into Local Areas, Acts (Amendment) Bill, 2005. "

(PAUSE)

The motion was carried and the Bill was introduced.

**3. 2005, ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారములు, ఆజీవికలు మరియు ఉద్యోగములపై పన్ను (సవరణ) బిల్లు**
**(ప్రతిపాదించబడినది)**

SRI KONATHALA RAMAKRISHNA: Speaker sir, I beg to move:

" That leave be granted to introduce the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) ill, 2005. "

MR. SPEAKER: Motion moved. The question is:

" That leave be granted to introduce the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) ill, 2005. "

(PAUSE)

The motion was carried and the Bill was introduced.

**4. 2005, ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి ( సవరణ)బిల్లు**
**(ప్రతిపాదించబడినది)**

SRI KONATHALA RAMAKRISHNA: Speaker sir, I beg to move:

" That leave be granted to introduce the Andhra Pradesh Advocates' Welfare Fund (Amendment) Bill, 2005. "

MR. SPEAKER: Motion moved. The question is:

" That leave be granted to introduce the Andhra Pradesh Advocates' Welfare Fund (Amendment) Bill, 2005. "

(PAUSE)

The motion was carried and the Bill was introduced.

**5. 2005, ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల (సవరణ)బిల్లు**
**(ప్రతిపాదించబడినది)**

SRI KONERU RANGA RAO: Speaker sir, I beg to move:

" That leave be granted to introduce the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2005. "

MR. SPEAKER: Motion moved. The question is:

" That leave be granted to introduce the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2005. "

(PAUSE)

The motion was carried and the Bill was introduced.

**6. 2005, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుసూచిత కులాలు, అనుసూచిత జాతుల కమీషను ( సవరణ)బిల్లు**
**(ప్రతిపాదించబడినది)**

SRI D.S. REDYA NAIK: Speaker sir, I beg to move:

" That leave be granted to introduce the Andhra Pradesh State Commission for Scheduled Castes and Scheduled Tribes (Amendment) Bill, 2005. "

MR. SPEAKER: Motion moved. The question is:

" That leave be granted to introduce the Andhra Pradesh State Commission for Scheduled Castes and Scheduled Tribes (Amendment) Bill, 2005. "

(PAUSE)

The motion was carried and the Bill was introduced.

## 7. 2005, ఆంధ్రప్రదేశ్ శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ( సవరణ)బిల్లు (ప్రతిపాదించబడినది)

SRI PINNAMANENI VENKATESWARA RAO: Speaker sir, I beg to move:

"That leave be granted to introduce Sri Padmavathi Mahila Viswa Vidyalayam (Amendment) Bill, 2005."

MR. SPEAKER: Motion moved.

(Interruptions from Sri G. Kishan Reddy)

You can raise your objections when the Bill is taken up for consideration.

(INTERRUPTIONS)

శ్రీ జి. కిషన్‌రెడ్డి :-అధ్యక్షా, పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం చట్టం 1983ని ఈ రోజు మార్చాలని ప్రతిపాదన చేస్తున్నారు. ఇది తెలుగు ప్రజల ఆత్మాభిమానానికి, సంస్కృతికి సంబంధించింది. ఈ చట్టాన్ని ప్రతిపాదించడాన్ని మేము వ్యతిరేకిస్తున్నాము. 1983లో ఎన్.టి.రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ పద్మావతి విశ్వవిద్యాలయాన్ని పెట్టడం జరిగింది. ఈ విశ్వ విద్యాలయం యొక్క పేరును మార్చడం ఆంధ్ర ప్రదేశ్‌లోని 7 కోట్ల ప్రజలకు అవమానకరం.

MR. SPEAKER: The question is:

" That leave be granted to introduce Sri Padmavathi Mahila Viswa idyalayam (Amendment) Bill, 2005. "

(PAUSE)

The motion was carried and the Bill was introduced.

## 8. 2005, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి (సవరణ)బిల్లు (ప్రతిపాదించబడినది)

SRI PINNAMANENI VENKATESWARA RAO: Speaker sir, I beg to move:

" That leave be granted to introduce the Andhra Pradesh State Council of Higher Education (Amendment) Bill, 2005."

MR. SPEAKER: Motion moved. The question is:

" That leave be granted to introduce the Andhra Pradesh State Council of Higher Education (Amendment) Bill, 2005."

(PAUSE)

The motion was carried and the Bill was introduced.

## లఘు చర్చ

## పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ గురించి

(కొనసాగింపు)

MR. SPEAKER: Now, short discussion. Ch. Venkat Reddy garu, you have to conclude within ten or fifteen minutes.

శ్రీ చాడా వెంకటరెడ్డి :- అధ్యక్షా, నేను లేవగానే తొందరగా ముగించమని చెపుతున్నారు. మూడు రోజుల నుండి చర్చ కొనసాగుతోంది. బి.ఎ.సి.లో చర్చించినప్పుడు కేవలం ఒక్క రోజులోనే ముగించేద్దామని చెప్పారు.

మిస్టర్ స్పీకర్ :- వారు తొందరగా ముగించలేకపోయారు. తొందరగా మీరు చెప్పాల్సింది చెపితే Yes, it will be good example.

శ్రీచాడా వెంకటరెడ్డి :- అధ్యక్షా, వీలైనంత తొందరగా ముగిస్తాను. నిన్న జరిగిన చర్చల సారాంశం చూశారు. ఒక రకంగా పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్ గురించి విశ్లేషణ పూర్తిగా చేయడానికి ప్రయత్నం చేస్తాను. రాష్ట్రంలో ఒకవైపున తెలంగాణా పూర్తిగా వెనుకబడి ఉంది. రాయల సీమ కూడా వెనుకబడి ఉంది. అలాగే కోస్తా ఆంధ్రాలో కూడా కొన్ని ప్రాంతాలు ఉన్నాయి. భారత కమ్యూనిస్ట్ పార్టీ రాష్ట్ర సమగ్రాభివృద్ధే ధ్యేయంగా అనేక పద్ధతులలో రాష్ట్రంలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని ఉద్యమాలు చేస్తూ వస్తున్నాము. గోదావరి, కృష్ణా, పెన్న నదులు ఉన్నాయి. పెన్నా నదిలో నీరు ఎప్పుడో గాని రాదు. గోదావరి ఎల్లప్పుడు ప్రాణహితతో కలిసి ఉండడం వల్ల పెద్ద ప్రవాహంగా ఉంటుంది. నిన్న రవీంద్రారెడ్డి గారు మాట్లాడుతూ, శ్రీబాగ్ ఒప్పందం గురించి చెప్పారు. అది నిజమే. మరి తెలంగాణాలోఆరు సూత్రాల పథకం పై ఒప్పందం జరిగింది.

ఉ. 11.40

ఇవన్నీ కూడా అమలు అయినందువల్లనే ఈ రోజున వందల వేలాది క్యూసెక్కు నీరు, టిఎమ్‌సిల నీరు వృధా గా పోతున్నాయి. సముద్రం పాలవుతున్నాయి. అందుకే మేము ప్రధానంగా ఈ విషయాన్ని ఇక్కడ నొక్కి వక్కాణించేది. అసలు దీనిని ఎవరు చేశారు ? ఎందుకు ఈ దౌర్భాగ్యమైన పరిస్థితి వచ్చింది? గత 3 లేక నాలుగు సంవత్సరాలు తీవ్రమైన కరువులో అసలు త్రాగడానికి నీరు లేని పరిస్థితి ఎందుకు కల్పించబడింది? నీళ్లు కిందకు పోతున్నాయి? మరి వెనుకబడి ఉన్న తెలంగాణాగానీ, మరింత అధ్వాన్నంగా ఉన్న రాయలసీమ గానీ ఎందుకు త్రాగు నీటికి ఇబ్బంది పడుతున్నది అనే అంశం మనం ఒకసారి లోతుగా అధ్యయనం చేస్తే , గతంలో ఉన్న కాంగ్రెసు ప్రభుత్వంలో గానీ, టిడిపి ప్రభుత్వంలో గానీ , ఈ రెండు ప్రభుత్వాలూ నేర పూరిత, నిర్లక్ష్య వైఖరిని అవలంభించాయని, కాబట్టి ఈ రకమైన పరిస్థితి దాపురించిందని నేను అంటున్నాను. ఈ రోజున కూడా ప్రాంతీయ పార్టీలలో అసమానతలు ఎందుకు పొడచూపుతున్నాయి? ఎందుకు ఈ ప్రాంతాల మధ్య ఇంకా తెలంగాణా , రాయల సీమ , ఆంధ్ర అంటూ అసమానతలు వస్తున్నాయంటే కారణం ఆ ప్రాంతాలలో

సమగ్రమైన అభివృద్ధి జరగలేదు . కాబట్టి, ఈ రకమైన దానిని గురించి మనం లోతుగా అధ్యయనం చేయాలి. తెలంగాణా ప్రాంతం సామాజికంగా, ప్రాంతీయంగా వెనుకబడితే, రాయలసీమ ప్రాంతంలో అది రాళ్లసీమ అయిపోయి వెనుకబడ్డ పరిస్థితిని మనం ఇక్కడ గుర్తు చేసుకో వలసిన అవసరం ఎంతైనా ఉంది.

ప్రధానంగా తెలంగాణా ప్రాంతంలో బ్రహ్మాండమైన గోదావరి నది ఉన్నా కూడా దాని నీటిని ఉపయోగించుకోవడం అన్నది ఎత్తిపోతల పథకం ద్వారానే సాధ్యమయ్యే అవకాశం ఉంది. అనేక సందర్భాలలో మేం ఈ విషయం చెప్పాము. గత ప్రభుత్వంలో అసలు ఎత్తిపోతల పథకం అసాధ్య మైన ప్రాజెక్టు అనీ, దానికి వయబిలిటీ ఉండదని చెప్పిన పరిస్థితి ఉంది. ఇప్పటి ఈరోజు ఆలోచన ఎత్తిపోతల పథకం తప్ప ఇంకో మార్గం లేదు , ఎత్తిపోతలే శరణ్యం అనే పరిస్థితికి ఇప్పుడు వచ్చింది. టెక్నాలజీలో మార్పుల వల్ల ప్రపంచ వ్యాప్తంగా వచ్చిన పరిస్థితుల వల్ల ఎత్తిపోతలే తప్పని సరైనటువంటి పరిస్థితి అని ప్రభుత్వం అంగీకరించిన విషయాన్ని ఈ సందర్భంగా నేను గుర్తు చేస్తున్నాను. అంటే ఈ రోజు వై.ఎస్.రాజ శేఖర్ రెడ్డి గారి ప్రభుత్వం వచ్చిన తర్వాత , ప్రధానంగా ' జల యజ్ఞం ' పేరుతో మొత్తం రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రాజెక్టులన్నిటినీ వారు టేకప్ చేస్తామని చెప్పారు. అది ఒక మంచి పరిణామమేనని మా పార్టీ అభిప్రాయ పడుతున్నది. ఒక మంచి యాక్టివిటీ అడాప్ట్ చేస్తున్నదన్న అభిప్రాయంతో మేము ఉన్నాం .

మేము కూడా సిపిఐ ప్రతినిధి బృందంగా అన్ని ప్రాజెక్టులను చూశాము. ఇప్పుడు అన్నిటిలో కూడా మెల్లమెల్లగా కదలికలు వస్తున్నాయి. అయితే, దీనికి భూ సేకరణలో కొన్ని ఇబ్బందులు వచ్చినా, ఓవరాల్‌గా మొత్తం ప్రాజెక్టులన్నీ కూడా కదలికలోకి వస్తున్న పద్ధతి నేను స్వయంగా చూసి వచ్చాను. అందువల్ల ఉన్నటువంటి పరిస్థితులలో తెలంగాణాకు సంబంధించి ప్రాధాన్యక్రమంలో ప్రాజెక్టులు నిర్మించాలనే విషయాన్ని మేము గతం నుండే చెబుతూ వచ్చాము. ఇప్పుడు కూడా అదే చెబుతున్నాము. ప్రాణహిత గురించి, ప్రొద్దున్న ఇక్కడ చర్చ జరిగింది. ప్రాణహితకు నీరు తీసుకోకపోతే మరో మార్గం లేదు. తప్పని సరిగా తీసుకోవాలి. ఇలాంటి అన్ని జాగ్రత్తలు ఈ ప్రభుత్వం తీసుకోవడం లేదని నేను చెప్పడం లేదు. అయితే ఈ రోజు పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరు గురించి మేము లోతుగా అధ్యయనం చేసి చూశాము. ఇది శ్రీశైలం నుంచి బ్యాక్ వాటర్ 841 క్యూసెక్కు లెవెల్ ఉన్నపుడు కొంచెం ఇందులోకి అంటే, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరులోకి వచ్చే అవకాశం ఉంది. 854 లెవెల్ ఉంటే తప్ప ఇందులోకి నీరు వచ్చే పరిస్థితి లేదు. అందువల్ల ఈ దశలో దీనికి సంబంధించి చూస్తే, నిజంగా బనకచర్ల వద్ద గాలేరు నగరికి సంబంధించి, తెలుగు గంగకు సంబంధించి, ఎస్‌కె ఛానల్ 3 ఛానల్సుకు 11,500 క్యూసెక్కు వాటర్ అక్కడ కూడా ఈ చిన్న చిన్న రెగ్యులేటర్లు పెట్టిన పరిస్థితి ఉంది. అంటే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరు అనేది ఒకరకంగా అది కంఠం. రాయలసీమకు కఠం లాంటిది. గుండెకాయ లాంటిది. మరి అలాంటి పరిస్థితి ఎందుకు చేశారంటే, అక్కడ ఉన్నటువంటి నీళ్లు జనరేషను కోసమే ఉన్నాయి. అంటే , కరెంటు ఉత్పత్తికి పెట్టింది శ్రీశైలం ప్రాజెక్టు కాబట్టి. శ్రీశైలంలో ఆ ఉత్పత్తి కాగా వేస్టేజి వాటర్ ఏదైతే ఉందో దానిని పూర్తిగా ఉపయోగించుకోవడం అనే దశలో , దానిని పరిగణించడానికి 11 టిఎంసిల నీరు జనరేటరు వాటరుకు సంబంధించి, 8 టిఎంసిలు కెసి కెనాల్ మోడర్నయిజేషను వల్ల పొదుపు అయినటువంటి 19 టిఎంసిల నీరు ఎస్ఆర్‌బిసికి ఇవ్వాలని, ఈ విధమైన పద్ధతులలో నిర్ధారణకు వచ్చారు. ఆ పరిస్థితిని మనం అర్థం చేసుకోవాలి.

బనకచెర్ల అనేది ప్రధానమైనటువంటిది. అక్కడ నుంచి తప్ప ఇంకో మార్గం లేదు. వెలుగోడు, బ్రహ్మం గారి మఠం, సోమశిల, కండలేరు ఇవన్నీ చూస్తే, ఈ రోజు వెలుగోడుకు ఈ తెలుగు గంగ నుంచే నీరు పోవాలి తప్ప వెలుగోడుకు ప్రత్యేకంగా నీరు లేదు. బ్రహ్మం గారి మఠం, వెలుగోడు ఎప్పుడో కట్టినా కూడా అది కేవలం రిజర్వాయర్లుగా ఉన్నాయి తప్ప నీరు నిండిన పరిస్థితులు లేవు. సోమశిల, కండలేరు కూడా ఎప్పుడూ పూర్తిగా నిండుగా ఉన్న పరిస్థితి లేదు. వీటన్నింటికీ, మద్రాసుకు నీరు తెలుగు గంగ నుంచే పోవాలి. చిత్తూరు జిల్లా , కాళహస్తిలోని పూండీ ద్వారా నీరు అక్కడకు పోవాలి . అందువల్ల దీనికి చాలా ప్రాముఖ్యం ఉంది .

కాబట్టి ఒక రకంగా ఈ ప్రభుత్వం 40 వేల క్యూసెక్కు నీటికి జీవోను ఎందుకు హడావుడిగా విడుదల చేసింది? అంత తొందరగా ఎందుకు చేసింది? అలా చేయడం అవసరం, అనవసరం అనే చర్చలు ఇక్కడ శాసనసభలో మనం చేస్తున్నాం. దీనికి సంబంధించి మేము లోతుగా స్టడీ చేశాము. మా అభిప్రాయం కూడా చెప్పాము. ఒకరకంగా ఈ సంవత్సరం 1031 టిఎంసిల నీరు వృధాగా పోతున్నది. గత మూడు సంవత్సరాలుగా ఒక సంవత్సరం 5 టిఎంసిలు, ఒక సంవత్సరం 11 టిఎంసిలు వృధాగా పోయాయి. గత సంవత్సరం 1031 టిఎంసిల నీరు వృధాగా పోయింది. మొన్నటి వరకూ ప్రభుత్వం 1016 క్యూసెక్కు అని చెప్పినా, 1031 క్యూసెక్కు నీరు సముద్రంలోకి వృధాగా పోతోంది. దీనికి సంబంధించి మా అభిప్రాయర ఏమంటే, ఈ సముద్రం పాలయ్యే నీటిని ఉపయోగించుకోడానికి ఎవరికీ అభ్యంతరం లేదు. అయితే ఒక ప్రాంతానికి అన్యాయం జరిగే పరిస్థితి ఉంటే అబ్జక్షను ఉంటుంది. మరో సమస్య ఏమిటంటే, ఏదయినా నీరు ఉంటే గేటు లేవబట్టి తీసుకుపోయే పరిస్థితి ఆనవాయితీగా వస్తోంది. కాబట్టి, ఇలాగే ఇక్కడ కూడా 40 వేల క్యూసెక్కు పెంచి, 854 లెవెల్ కంటే తక్కువ ఉన్నపుడు కూడా ఒకసారి తీసుకుపోవడానికి అవకాశం ఉంటుంది అనే సందేహాలు లేకపోలేదు.

అయితే ఓవరాల్‌గా సముద్రం పాలవుతున్న నీరు గురించి చూస్తే, ఇప్పుడు ఈ ప్రభుత్వం కూడా జలయజ్ఞం అనే ఒక ఆలోచనకు వచ్చింది. రాష్ట్రంలో ఒక సెంటు భూమి కూడా వృధాగా పోకుండా మొత్తం సాగు భూమికి సాగునీరు అందించే లక్ష్యంతో ఈ ప్రభుత్వం ఆలోచిస్తోందని మేము ఇప్పటికీ నమ్ముతున్నాము. ఈ ప్రభుత్వం యొక్క పట్టుదలకు సంతోషిస్తున్నాం . దాని పట్టుదలపై మాకు వేరే అభిప్రాయం లేదు. వారి పట్టుదలను శంకించడం లేదు. అందువల్ల ఇప్పుడున్న ఈ పరిస్థితులలో కృష్ణా నదిలో వరదలు వచ్చిన సందర్భంలో, ఎక్కువగా వచ్చిన ఆ నీరు సముద్రం పాలుకాకుండా సద్వినియోగం చేసుకోవడం అనే ఆలోచన చేయడం చాలా మంచిది. వెనుకబడిన ప్రాంతాలకు ఆ నీటిని ఇవ్వడం అనే ఉద్దేశ్యం చాలా మంచిది. ఈ ఉద్దేశ్యాన్ని ఎలా అమలుపరచాలో ఎలా చేయాలి అన్న దాని గురించి మనం చర్చలు చేయాలి. దానిని ప్రజల ముందుకు తీసుకురావాలి. ఆ విషయాన్ని కొంత ఇక్కడ తమకు నివేదిస్తున్నాం. అయితే నిజంగా గత రెండు మూడు సంవత్సరాలుగా రాష్ట్రంలో కరువు ఉంది. ఈ సంవత్సరం బాగా వర్షాలు పడి వరదలు వస్తున్నాయి కాబట్టి, మనం ఎంతో తొందరపడి ఏమి చేయాలో నిర్ణయం చేయాలి. ఈ పరిస్థితిలో ఏమి చేయాలి అనే ఆలోచన ప్రభుత్వం చేయడం మంచిది. 40 క్యూసెక్కులు నీటిని మనం ఒకసారి డ్రా చేస్తే మొత్తం రాయలసీమలో ఉన్న అన్ని ప్రాజెక్టులను నింపడానికి మనకు అవకాశం ఉంటుంది. తెలుగు గంగ ద్వారా రాయలసీమకు మద్రాసుకు నీరు వస్తాయనే ఆలోచన వారికి వచ్చి ఉండవచ్చు. కాని ఇక్కడ జీవో 13వ తారీకున విడుదల చేసిన పరిస్థితి ఉంది. అసెంబ్లీ 28 నుంచి సాగుతున్నప్పటికీ జీవో ఎసెంబ్లీ కన్నా ముందు రావడం ఎందుకు జరిగింది? ఇంత తొందరగా ముందుగా ఎందుకు చేశారు అని తప్ప ఈ వరద నీరు వృధాగా పోయే నీళ్లను రాయలసీమకు ఇవ్వవద్దనే పరిస్థితి మాకు లేదు. వద్దనే పరిస్థితిలో ఎవరు ఉన్నా అది కరెక్టు కాదు. మొత్తం మీద తెలంగాణాలో ఉన్న వెనుకబడ్డ ప్రాంతాలు గానీ , ఆంధ్రలో వున్న వెనుకబడిన ప్రాంతాలు గాని, రాయలసీమలో గాని మా కమ్యూనిస్టు పార్టీ తరపున అనేక పద్ధతులలో గత ప్రభుత్వ హయాములో మేము ఉద్యమాలు నిర్వహించాము. ఈ పెండింగు ప్రాజెక్టులు సమగ్రంగా పూర్తి చేయండి. రాష్ట్ర అభివృద్ధిని సాధించండి అని అనేక సందర్భాలలో చెప్పాము. అందువల్ల మేము ఈ రోజు అభిప్రాయ పడుతున్నది నిజంగా పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటరు వద్ద 11,500 క్యూసెక్కు నీరు ఉంటే బనకచెర్ల వద్ద 3 హెడ్ రెగ్యులేటర్సుకి ఒక్కొక్కటి 11,500 వెడల్పుతో ఉన్న మాట వాస్తవం. మేము స్వయంగా మా కళ్లతో చూశాము. దానిని కాదనడం లేదు. ఇటువంటప్పుడు ఇక్కడ నీరు ఎక్కువ తీసుకోవడానికి అభ్యంతరం మేము పెట్టడం లేదు. కాకపోతే ఈ నిర్ణయం తీసుకున్న సందర్భంలో ఆల్‌పార్టీ మీటింగు ఒకటి ఏర్పాటు చేసి, చర్చించి, జీవో నెం.170 అమలు పరిచి ఉంటే బాగుండేదని మా అభిప్రాయం. అయితే ఇప్పుడు కూడా ఈ ప్రాంతాల మధ్య కొన్ని వైషమ్యాలు వచ్చే అవకాశం కనబడుతోంది. ఈ ప్రాంత వైషమ్యాలకు వీలు లేకుండా వెనకబడ్డ ప్రాంతాల నీటి అవసరాలను తీర్చడానికి ముఖ్యమంత్రి గారు , మొత్తం ప్రభుత్వం ప్రయత్నం చేయాలి. రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రాజెక్టులను మేము పూర్తి చేస్తామని, ఏ ఒక్క ప్రాజెక్టును విడిచిపెట్టము అని, అన్ని ప్రాజెక్టులకు అవసరమైన డబ్బులు ఏది ఏమయినా నూరు

ఆరైనా ఆరు నూరైనా తీసుకువచ్చి కడతాము అనే దృఢ సంకల్పంతో ఈ ప్రభుత్వం ఉంది. అయితే మేము ఇందాకా చెప్పినట్లు వారి అభిప్రాయంతో ఏకీభవిస్తున్నాము. ఇప్పటికే కడుతున్న, పోయిన సంవత్సరం కొంత కట్టి, ఇప్పుడు కడుతున్నవి అమలు జరుగుతున్నవి ఉన్నాయి. అయితే దీనికి సంబంధించి మా అభిప్రాయం ఈ ఎస్ఆర్బిసికి కూడా 19 టిఎంసిల నికర జలాలు కేటాయించవలసి ఉంది. అయితే జీవోలో వీళ్లు ఏం చేశారంటే,The Districts of Rayalaseema and upland areas of Nellore are drought proned. There is no dependable source of water except Krishna and Pennar rivers. The available dependable flows are very meager. The Telugu Ganga Project, Srisailam Right Branch Canal and Galeru Nagari Sujala Sravanthi are entirely dependant on the floodwaters of Krishna River. నిజానికి 19 టిఎంసిల నీరు ఎస్ఆర్బిసికి కేటాయించబడి ఉన్నాయి. జీవోలో తొందరపడి పొందుపరచకపోవడం తొందరపడి జీవోను వెలువరించిన పరిస్థితి ఇక్కడ కనబడుతున్నది.

ఉ.11.50

రాష్ట్రవ్యాప్తంగా ప్రాజెక్ట్లకు సంబంధించిన సమస్యపై కూడా అనేక సందర్భాలలో ఈ సభలో చర్చించాము. ఇది ఒక సెన్సిటివ్ ఇస్యూ, సున్నితమైన సమస్య. మొన్న కూడా నా అభిప్రాయం చెప్పాను. వరదలవల్ల సముద్రం పాలవుతున్న నీటిని ఉపయోగించుకుంటే ఎవరికీ అభ్యంతరం ఉండవలసిన అవసరం లేదనేది మా పార్టీ అభిప్రాయం. ఏదైనా తెలంగాణాకు అన్యాయం జరగటానికి వీలులేదు. తెలంగాణాకు అన్యాయం జరిగే ఏ పరిస్థితినైనా మేము వ్యతిరేకిస్తాము. గతంలో కూడా అనేక సందర్భాలలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేశాము. కృష్ణా, పెన్నాకు సంబంధించిన విషయంలో ఆరోజు కూడా మా కమ్యూనిస్ట్ పార్టీ గట్టిగా మాట్లాడింది. ఇటు ఆంధ్ర ప్రాంతానికి, అటు రాయలసీమకు, తెలంగాణాకు కూడా పొరకం కావలసిన అవసరం ఉన్నదనేదే మా పార్టీ అభిప్రాయం. జి.ఓ.170ని ఎబయెన్స్లో పెట్టాలి. దీనిపై ఆల్ పార్టీస్ మీటింగ్లో సుదీర్ఘంగా చర్చించి ఒక అవగాహనకు రావాలని కోరుతున్నాను. సముద్రం పాలవుతున్న 40,000 క్యూసెక్కుల నీటిని తీసుకువెళితే ఎవరికీ అభ్యంతరం లేదు. ఆ నీటిని రెగ్యులరైజ్ చేస్తాము, భవిష్యత్తులో మొత్తం తీసుకువెళతామంటే తద్వారా నాగార్జునసాగర్కు, మహబూబ్నగర్, మెదక్, కృష్ణా జిల్లాలకు నష్టం వాటిల్లే పరిస్థితి ఉత్పన్నమౌతుంది. రాష్ట్రవ్యాప్తంగా కన్సాలిడేట్ చేసుకుని ఒక చుక్కనీరు కూడా వృథాగా సముద్రంపాలుకాకుండా చూస్తే బాగుంటుందని ఈ సందర్భంగా నేను అభిప్రాయపడుతున్నాను. ఏదిఏమైనా ప్రభుత్వం ప్రాజెక్ట్లపట్ల చిత్తశుద్ధితో ముందుకుపోతోంది. 40,000 క్యూసెక్కుల విషయాన్ని, జి.ఓ.170 మరొక్కసారి పునఃఆలోచనచేయాలి. రాయలసీమకు సంబంధించి మాకు ఎటువంటి అభిప్రాయం లేదు. అక్కడి ప్రాజెక్ట్లకు సంబంధించిన పనులు శీఘ్రంగా జరుగుతున్నాయి. అయితే అక్కడి ప్రాజెక్ట్లలో నీరు లేదు కాబట్టి వాటికి కూడా నీరందించవలసిన అవసరం ఉన్నదని అభిప్రాయపడుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ జె. కృష్ణారావు(కొల్లాపూర్): పోతిరెడ్డిపాడు అంశంపై రెండు రోజులుగా వాడి, వేడి చర్చ జరుగుతోందంటే దీనియొక్క ప్రాధాన్యం ఎంత ఉందనేది అర్థమౌతోంది. ప్రతి ఒక్కరు, అన్ని పార్టీలవారు చర్చిస్తున్నారు. మనకు స్వాతంత్ర్యంవచ్చి 56 సంవత్సరములు అయినది. రాష్ట్రం ఏర్పడి 50 సంవత్సరాలు అయినది. చర్చలవలన ఉపయోగం ఏదైతే ఉందో అది వాస్తవంగా చూస్తున్నాము, theory and practice. ఇన్ని సంవత్సరాలనుండి ఎన్ని మాట్లాడుకున్నప్పటికీ నీరు ఉండి కూడా వాడుకోలేని పరిస్థితి ఉన్నది. ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ నీరు ఎక్కడ ఉన్నాయి, నిధులు ఎక్కడ ఉన్నాయి అనే మాట మాట్లాడుతున్నారు. కృష్ణానదిలో గత 36 సంవత్సరాల హిస్టరీలో సుమారు 7 సంవత్సరాలు తప్ప మిగిలిన అన్ని సంవత్సరాలు యావరేజ్న 1300 టి.ఎం.సి.ల సర్ప్లస్ వాట ర్ సముద్రం పాలవుతున్నది. గోదావరి నదినుండి యావరేజ్న 2,750 టి.ఎం.సి.ల నీరు సముద్రం పాలవుతున్నది. ఒక్కసారి నీటి ప్రాధాన్యతను అంచనా వేస్తే నీటికి పేదరికానికి, అనారోగ్యానికి, ఎక్స్ట్రీమిజానికి అవినాభావ సంబంధం ఉన్నది. నీటి విలువ లెక్క కట్టారో, లేదో నాకు తెలియదుగాని 1 టి.ఎం.సి. నీరు 10,000 ఎకరాలకు సరిపోతుంది. ఎకరానికి రూ.10,000 విలువైన పంట పండుతుందని అనుకున్నప్పటికీ దాని విలువ రూ.100 కోట్లు. కేవలం ఈ ఒక్క

సంవత్సరం కృష్ణా నదిద్వారా సముద్రం పాలైన 1000 టి.ఎం.సి.ల నీటి విలువ సుమారు రూ.10,000 కోట్లు. గోదావరి, కృష్ణా నదులు రెంటినీ కలిపితే మన రాష్ట్ర బడ్జెట్‌కంటే కూడా విలువైన నీరు మనం సముద్రంపాలు చేసుకుంటున్నాము.

మనం చర్చలకే పరిమితం అవుతున్నాము తప్ప వాస్తవంలోకి వెళ్లటంలేదు. ఉన్నటువంటి నీటిని వాడుకోవటమే మన ప్రథమ కర్తవ్యం కావాలి. ఆ కోణంలోనుండి చూసే భారతదేశ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా మన ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు ఉన్నప్పటికీ ఇన్ని ప్రాజెక్టులు చేపట్టి ఈ కార్యక్రమం చేస్తుంటే దీనిని హర్షించవలసిన బాధ్యత మనందరికీ, అన్ని పార్టీలవారికి ఉన్నది. ప్రతిపక్ష పార్టీలవారు మాటవరుసకైనా మంచి పని చేస్తున్నారనే మాట మాట్లాడుతున్నారా? "పెట్టని అమ్మ ఎటూ పెట్టలేదు పెట్టేటువంట....." ఇంకోమాట ఉన్నది, సామెత ఆవిధంగా ఉన్నది. నిన్న గౌరవ ఉపనాయకులు మాట్లాడుతూ పోతిరెడ్డిపాడుకు 841 లెవెల్‌ద్వారా నీరు తీసుకుపోవటంవలన మిగిలిన ప్రాంతాలకు నీరు రాదని అన్నారు. సర్‌ప్లస్ వాటర్‌ను సముద్రంపాలుకాకుండా వాడుకోవటం తప్పు కాదు. మొన్న మాట్లాడినవారు పాలమూరు జిల్లాపైన ఎనలేని ప్రేమ చూపారు. పాలమూరుకు నష్టం జరుగుతుందని అంటున్నారు. దేవేందర్‌గౌడ్‌గారు మాట్లాడుతూ సమగ్ర ప్రణాళిక అమలుచేయాలని, డబ్బులు ఎక్కడ ఉన్నాయని మాట్లాడుతున్నారు. పాలమూరు జిల్లా విషయానికి వస్తే తామే ప్రాజెక్టులు కట్టామని మాట్లాడుతున్నారు. పాలమూరు జిల్లాలోని జూరాలను తామే చేశామని అంటున్నారు. 1981వ సంవత్సరంలో ఆనాడు అంజయ్యగారు ఉన్నప్పుడు ప్రాజెక్ట్ మొదలుపెట్టినప్పుడు అది కేవలం రూ.100 కోట్ల ప్రాజెక్ట్. లక్ష ఎకరాలకు ఉద్దేశించబడినది. ఆరోజునుండి ఈరోజువరకు 18 సంవత్సరాలు పరిపాలించిన తెలుగుదేశంపార్టీకి ఆ ప్రాజెక్ట్‌ను పూర్తిచేయటానికి ఇన్ని సంవత్సరాలు పట్టింది. అది ఇప్పటికీ పూర్తికాలేదు. ఆ లెక్కన ఈరోజు ఈ ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రాజెక్టులన్నీ పూర్తిచేయాలంటే కనీసం 100 సంవత్సల సమయం ఇచ్చినప్పటికీ ప్రతిపక్ష నాయకుల పార్టీకి సాధ్యం కాదని తెలియచేస్తున్నాను. ఇంకొక ఉపనాయకులు మాట్లాడుతూ పాలమూరు జిల్లాను ఉద్ధరించినట్లుగా మాట్లాడుతున్నారు. కల్వకుర్తి మేజర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ను తామే శాంక్షన్ చేశామని, అదేవిధంగా భీమా, జూరాల కూడా తామే చేశామని అంటున్నారు. వారు చేసింది కాగితాలపైన మాత్రమే. దానికే వారు పరిమితమయ్యారు. కేవలం ఎన్నికలు వచ్చినప్పుడు, 1994 ఎన్నికలు వచ్చినప్పుడు అక్కడ పునాదిరాయి వేశారు. 2004 ఎన్నికలు వచ్చినప్పుడు దానికి టెండర్ పిలిచే కార్యక్రమం చేశారు. వాస్తవానికి కాల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ విలువ రూ.3,000 కోట్లు కాగా గత 10 సంవత్సరాలలో వారు ఖర్చుచేసింది కేవలం రూ.5 కోట్లు మాత్రమే. ఈ లెక్కన ఒక ప్రాజెక్ట్ పూర్తిచేయాలంటే ఈ టర్మ్‌లో కాదు, రెండు, మూడు టర్మ్స్ వచ్చినప్పటికీ పూర్తికావు. అసెంబ్లీలో మాటలు కోటలు దాటేట్లుగా నాగం జనార్ధనరెడ్డిగారు మాట్లాడేప్పుడు ఎగిరెగిరిపడుతున్నారు. వాస్తవాలు దాచి ప్రజలను ప్రక్కదారి పట్టిస్తున్నారు. ఆర్భాటం కోసమే చేస్తున్నారు. ఏవిధంగానైనా ప్రాజెక్టులను ఆపాలనే ఉద్దేశ్యంతో బురదచల్లాలని ప్రయత్నిస్తున్నారు. ప్రాజెక్టులు పూర్తి అయితే ఈ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది కాబట్టి ఆ మంచి పేరు రాకుండా చేయాలనే ఆలోచన చేస్తున్నారు.

(శ్రీ బి. వేదవ్యాస్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

కేవలం తప్పుడు మాటలు మాట్లాడుతూ బురదచల్లుతున్నారు. అధ్యక్షా, ఈనాడు పోతిరెడ్డిపాడుద్వారా 40,000 క్యూసెక్కుల నీటిని తీసుకోవటంద్వారా మిగిలిన ప్రాంతాలకు నష్టం జరుగుతుందని అంటున్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఒక విషయాన్ని ఉదహరిస్తాను. శ్రీశైలంలో మినిమమ్ డ్రా లెవెల్ మెయింటైన్ చేయాలి. ఆ మినిమమ్ డ్రా లెవెల్ మెయింటైన్ చేయకుండా తెలంగాణాకు, మిగిలిన ప్రాంతాలకు నష్టం జరిగేట్లుగా అవసరానికి 770, 780 అడుగులవరకు నీరు తీసుకుపోయే కార్యక్రమం వారు చేశారు.

మ.12.00

అప్పటి ప్రభుత్వం శ్రీశైలం డ్యాంలో మినిమం డ్రా లెవెల్ మెయిన్‌టెయిన్ చేయకుండా అక్కడి నుండి వాళ్ల ఇష్టం వచ్చినట్లు నీరు తీసుకుపోయే పరిస్థితి కల్పించారు. వారికి చిత్తశుద్ధి లేకపోవడం వల్ల పోతిరెడ్డి పాడు నుండి కూడా అట్లా

తీసుకెళ్లడానికి కూడా ప్రయత్నం చేశారు. అధ్యక్షా, నేను మనవి చేసేదేమిటంటే, కృష్ణా నది నుండి కాని గోదావరి నది నుండి కాని ఒక్క చుక్క కూడా నీరు సముద్రం పాలు కాకుండా మొత్తం నీటిని మనం వాడుకొని ఈ రాష్ట్ర రైతాంగాన్ని కాపాడవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం పైన, ఈ ముఖ్యమంత్రి పైన ఉన్నది. ఆ ఉద్దేశం మేరకు ఈ రోజున ఈ ప్రభుత్వం నిధులు లేకున్నా ఈ ప్రాజెక్టులన్నింటినీ చిత్తశుద్ధితో పూర్తి చెయ్యడానికి చేస్తున్న ప్రయత్నాలను నేను అభినందిస్తున్నాను. మా పాలమూరు జిల్లాకు సర్‌ప్లస్ వాటర్ కేటాయించారు. అధ్యక్షా, బచావత్ ట్రిబునల్ అవార్డ్ ప్రకారం గత 50 సంవత్సరాల నుండి ఆంధ్ర ప్రాంతానికి నీళ్లు ఇవ్వడం జరిగింది. 2000 సంవత్సరంనాటికి అగ్రిమెంట్ పూర్తయ్యింది కాబట్టి ఇప్పుడు రీ అలొకేట్ చేసుకునే పరిస్థితి వుంది. కాబట్టి ఈరోజున వెనుకబడ్డ పాలమూరు జిల్లాలో కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు కాని నెట్టెంపాడు ఇరిగేషన్ స్కీమ్‌కు కాని సర్‌ప్లస్ వాటర్ కింద కాకుండా వీటికి 60 టి.యం.సిల వాటర్‌ను ప్రత్యేకంగా కేటాయించి ఈ ప్రాజెక్టులను పూర్తి చెయ్యాలని ఈ ప్రభుత్వాన్ని , ముఖ్యమంత్రిని కోరుతున్నాను. గత ప్రభుత్వం పోతిరెడ్డిపాడు స్కీమ్‌ను స్టార్టింగ్‌లో పదకొండు వేల క్యూసెక్కుల నీటిని తీసుకుపోయే విధంగా డిజైన్‌చేసి ఆ తరువాత ఏ ఉద్దేశంతో, ఎవరిని మోసం చేయాలని ఎందుకు ఇన్‌టేక్ మాత్రం 11 వేలు పెట్టి తరువాత 16 కిలో మీటర్ల డెప్త్ లో మూడు వెంట్లను పెట్టి తెలుగు గంగ,గాలేరు నగరి ప్రాజెక్టులకు కలిపి 35 వేల క్యూసెక్కుల నీటిని తీసుకుపోయే విధంగా పెట్టారో సమాధానం చెప్పవలసిన బాధ్యత ప్రధాన ప్రతిపక్ష పార్టీపైన వున్నది. ఈ రోజు సముద్రం పాలవుతున్న గోదావరి నీటినిఉపయోగించుకునే విధంగా పోలవరం, అదే విధంగా దుమ్ముగూడెం ప్రాజెక్టు ను కూడా టేకప్ చేసినట్లయితే దాని ద్వారా 180 టి.ఎం.సిలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి సాగర్ ఆయకట్టు క్రింద దుమ్ము గూడెం ప్రాజెక్టు ద్వారా మరియు పోలవరం ప్రాజెక్టు ద్వారా 170 టి.ఎం.సిల నీటిని కృష్ణా డెల్టాకు ఇస్తారు కాబట్టి ఈ నీటి లభ్యతను తెలంగాణాకు, ప్రత్యేకంగా మహబూబ్‌నగర్ జిల్లాకు కేటాయించాలని కోరుతున్నాను. అధ్యక్షా, పాలమూరు జిల్లాలో బీమా, కల్వకుర్తి, నెట్టెంపాడు ప్రాజెక్టులను వచ్చే మూడు సంవత్సరాలలో అనుకున్న ప్రకారమే పూర్తి చేస్తే ఈ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని తెలుగుదేశం పార్టీకి నామరూపాలు లేకుండా పోతాయనే ఉద్దేశ్యంతోనే ప్రధాన ప్రతిపక్ష నాయకులు టెండర్లలో కుంభకోణం అంటూ రకరకాల ఆరోపణలు చేసి ఈ ప్రాజెక్టులను అడ్డుకుంటున్నారు. వారి ఆరోపణలు ఎలాంటివంటే గతంలో పుష్కరాల విషయంలో కూడా జనార్థన రెడ్డి గారు ఎం.ఎల్.ఎ పై విచారణ చేయాలంటూ సి.యం గారికి కంప్లెయింట్ చేసారు. ఈ విషయంలో హైకోర్టు వారు కూడా ఈ ఆరోపణ తప్పు అని, ఆ కాంట్రాక్టర్‌కు సంబంధించి బియ్యం ఇవ్వమని ఆదేశిస్తూ జడ్జిమెంట్ ఇచ్చిందంటే వారు చేసే ఆరోపణలకు ఇది ఒక ఉదాహరణ మాత్రమే. కాబట్టి వారు చేసిన ఆరోపణలో ఏ మాత్రం వాస్తవాలు లేకుండా కేవలం ప్రాజెక్టులను అడ్డుకోవాలనే దుర్బుద్ధితో తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. గత 17 సంవత్సరాల తెలుగుదేశం పరిపాలనలో ఈ రాష్ట్రంలో ఏ ఒక ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేకపోయారు. నిధులు లేవని కాదు. వారి హయాంలో యాభై వేల కోట్ల రూపాయలు ప్రపంచ బ్యాంకు నుండి అప్పు తీసుకొచ్చినప్పటికీ ఒక ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేని వారు ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రాజెక్టుల విషయంలో ఆరోపణలు చేస్తూ ఆ ప్రాజెక్టులను రాకుండా అడ్డుకుంటున్నారు. ప్రభుత్వం చేసే మంచి పనులను సమర్థించకుండా దురుద్దేశ్యంతో ఆరోపణలు చేస్తున్నారు. ప్రాజెక్టులను పూర్తి చేయాలన్న ఈ ప్రభుత్వాన్ని నేను సమర్థిస్తున్నాను. మా పాలమూరు జిల్లా ప్రాజెక్టులకు సంబంధించి నాల్గవ లిఫ్ట్‌ను కూడా శాంక్షన్ చేసి జిల్లాలోని మిగతా ప్రాంతాలైన జడ్చర్ల, మహబూబ్‌నగర్, కల్వకుర్తి ప్రాంతాలకు కూడా సాగు నీరు అందించేందుకు, అదేవిధంగా జిల్లాలోని అన్ని ప్రా జెక్టులనుఅనుకున్న సమయంలో పూర్తి చెయ్యడానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా.ఎన్. జనార్థన రెడ్డి: అధ్యక్షా, కృష్ణారావు గారు ఏదో కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంను మేమే కనుకున్నామన్నట్లు మాట్లాడుతున్నారు. ఇది వాస్తవం కాదు. ఈరోజు కాంగ్రెస్ పార్టీకి వంద సంవత్సరాల పైగా చరిత్ర ఉండవచ్చు. కాని, కృష్ణానది కలియుగం నుండి ఉంది. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు ఆనాడు పదమూడులిఫ్టులకు రూపకల్పన చేశాము. ఎందుకంటే ఎలిమినేటి మాధవ రెడ్డి ప్రాజెక్టుకు వంద మీటర్ల ఎత్తు పెట్టి దాదాపు 18 వేల హార్స్ పవర్‌తోమోటార్స్ పెట్టి ఏర్పాటు చేసినలిఫ్టులను స్వయంగా చూసిన మీదట అదే పద్ధతిలో ఆ ప్రాజెక్టును నేను ఆనాడు దాదాపు వంద మంది ఇంజనీర్లతో వాళ్లను

కూర్చోబెట్టి దీనికి రూపకల్పన చేయడం జరిగింది. ఆ విధంగా బుద్వేలిగట్టు, జొన్నలబగడ సింగోటం, రిజర్వాయర్ అవన్నీ రూపకల్పన చేసి వాటికి టెండర్లు పిలిచి పనులు చకచకా ప్రారంభించడం జరిగింది. అట్లాంటి దానిని ఏదో మేము చేసామని మాట్లాడడం వాస్తవం కాదు. ఈ విధంగా ప్రజలకు తప్పుడు సమాచారం ఇవ్వడం మంచిది కాదు.ఈ విషయాలన్నీ అర్థం చేసుకోవాల్సిన అవసరముంది అధ్యక్షా. అదే విధంగా జూరాల ప్రాజెక్టు గురించి మాట్లాడారు. రు. 550 కోట్లతో తెలుగుదేశం ప్రభుత్వం ఈ ప్రాజెక్టును చేపట్టడం జరిగింది. ఆర్‌డిఎస్ లింక్ కెనాల్ తెలుగుదేశం ప్రభుత్వమే చేపట్టింది. ఆ రోజున ఆర్.డి.ఎస్‌కు గండికొట్టే విధంగా హైడెల్ ప్రాజెక్ట్ వస్తే నోరు మెదపని ఎం.ఎల్.ఏ గారు ఈరోజు మాట్లాడుతున్నారు. ఈ రోజు కల్వకుర్తి ప్రాజెక్టుకు సంబంధించిన మెయిన్ కెనాల్ విషయంలో బేసిక్ పెరామీటర్స్‌ను మారుస్తూ బ్రిడ్జి విడ్త్‌ను 20.5 కు మార్చి 12 మీటర్ల వరకు కుదించినా ఎం ఎల్ ఎ గారు కుమ్మక్కై నోరు మెదపకుండా వున్నారు.అలాంటి వారు ఈ శాసనసభలో ఏదో చేస్తామని మాట్లాడడం సమంజసం కాదు. సిద్ధేశ్వరం ఈ ఎం.ఎల్.ఎ గారే తీసుకొచ్చారు. సిద్ధేశ్వరం నుండి మల్లేశ్వరం వరకు సోమశిల నుండి కలుపుతూ 854 ఫీట్లకు సంబంధించిన జి.ఒ. తెచ్చారు. అధ్యక్షా, మేము 860 అడుగులు పెడుతూ జి.ఒ. తెచ్చిన తరువాత 854 అడుగుల జి ఒ. చెల్లుతుందా అధ్యక్షా? ఏ కాలంలో అయినా వంద టి ఎం సి ల నీరు అక్కడ వుండేలా మేము చర్యలు తీసుకున్నాము. ఏ రోజున కూడా వంద, వందా యాభై టి ఎం సి లకు తక్కువ కాకుండా అక్కడ నీరు లేకుండా పోలేదు. అధ్యక్షా, ఈ రోజున క్రిష్ణా డెల్టా ఏమైంది? గుంటూరు, నల్గొండ, ప్రకాశం జిల్లాలు ఈ రోజున కనీసం త్రాగునీటికి కూడా ఇబ్బంది పడుతున్న పరిస్థితి వుంది. శ్రీశైలంలో నీళ్లు లేనప్పుడు నాగార్జున సాగర్ పరిస్థితి ఏమిటి సార్?
మ 12.10

అటువంటపుడు శ్రీశైలంలోకి నీరు ఎలా వస్తుంది. త్రాగునీరైనా దొరుకుతుందా? దీన్ని చెప్పవలసిన అవసరం ఉంది. దయచేసి ఈ సభలో ఉన్న గౌరవ సభ్యులు అర్థం చేసుకోవాలి. సిద్ధేశ్వరం ప్రాజెక్టు కట్టిన తర్వాత శ్రీశైలంలో నీరు ఉంటుందా? కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌కు నీళ్లు లభ్యమవుతాయా? కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము సిద్ధేశ్వరం ప్రాజెక్టు క్రింద ఉంది . ఈరోజు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

మిస్టర్ స్పీకర్ : జనార్థన్ రెడ్డిగారూ, పూర్తి చేయండి.

డా.ఎన్. జనార్థన్ రెడ్డి : సార్, కృష్ణారావుగారు పర్సనల్ అలిగేషన్స్ చేశారు, నాకు ఒక నిముషం సమయం ఇవ్వండి. దీంట్లో ఈరోజు కృష్ణారావుగాని ఇతరులు గాని 860 ఫీట్ల వరకు సిద్ధేశ్వరంలో నీరుంచి అక్కడ హైడల్ ప్రాజెక్టు పెట్టి రాజకీయంగా గాకుండా ఆర్థికంగా లబ్ధి పొందడానికి వేసినటువంటి ఎత్తుగడ సార్ ఇది. మొత్తం కృష్ణా రివర్ వాటర్‌ను డైవర్ట్ చేసి కడప జిల్లాలకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు . ఇటువంటి వాటిని అరికట్టవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

డా. జి. చిన్నారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు నాగం జనార్థన్‌రెడ్డిగారు నిన్న ఈరోజు మాట్లాడుతూ, మహబూబ్‌నగర్ జిల్లాలో అన్నీ మేమే చేశాం, ఈరోజు మీరు కొత్తగా చేసిందేమీ లేదని పదేపదే చెప్పడానికి ప్రయత్నం చేశారు. అన్నీ మీరే చేసి ఉంటే మొన్న జరిగిన శాసనసభ ఎన్నికలలో జిల్లా నుంచి మీరొక్కరే ఎందుకు గెలిచారండీ? అదే మాదిరిగా మీ గెలుపు కూడా......

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మీరు ఏదేదో చెప్పి మభ్యపెట్టడానికి ప్రయత్నం చేస్తే ప్రజలు నమ్మడానికి సిద్ధంగా లేరు. తెలుగుదేశం ప్రభుత్వమే జూరాల ప్రాజెక్టును పూర్తి చేసిందని నిన్న చెప్పారు. మీరు 1994 లో గెలుపొందిన తర్వాత, రామారావుగారు ముఖ్యమంత్రి అయిన తర్వాత, పది మాసాలలోనే ఆయనను దింపేసి చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రి అయిన తర్వాత 1995 లో చంద్రబాబు

నాయుడు గారిచే జూరాల ప్రాజెక్టును జాతికి అంకితం చేయించారు. అంటే పది మాసాలలోనే మీరు జూరాల ప్రాజెక్టును కట్టారా? అంతకు ముందు ఐదు సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు జూరాల డ్యాము పోర్షన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసిన మాట వాస్తవం కాదా? తప్పుడు మాటలు చెబుతున్నారు, ఈ సభ ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించ డానికి ప్రయత్నం చేయడం అన్యాయం . కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమును కూడా మేమే మొదలు పెట్టామని చెబుతున్నారు . కల్వకుర్తి స్కీముకు సంబంధించి మీరు జీ.ఓ. జారీ చేశారు, కేవలం ఐదు టిఎంసిల నీళ్లు మాత్రమే కేటాయించి , మీ నియోజక ర్గంలో 50 వేల ఎకరాలకు నీరందే మాదిరిగా రూపకల్పన చేసుకున్నారు. మహబూబ్‌నగర్ కరవు జిల్లా అనే అభిప్రాయంతో 3.40 లక్షల ఎకరాలకు నీరందించాలనే ఉద్దేశ్యంతో దాదాపు 25 నుంచి 30 టిఎంసిల నీటిని కేటాయించింది మా కాంగ్రెస్ ప్రభుత్వం . ఇంకా అవసరమైతే మహబూబ్‌నగర్ సగం జిల్లాకు ఆరు లక్షల ఎకరాలకు నీరు ఇవ్వాలని ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంటే మేమేదో చేశాం, మేమేదో చేశామని పదేపదే చెప్పుకోవడం మంచిది కాదు. మంచిని కూడా మీరు హర్షించలేకపోతున్నారనే మాట మనవి చేస్తున్నాను. ఈనాడు తెలుగుదేశం పార్టీ తరపున జిల్లాలో మీరొక్కరే ఉన్నారు. ఇదే విధంగా ప్రవర్తిస్తే భవిష్యత్తులో ఆ ఒక్క సీటు కూడా రాదని మనవి చేస్తున్నాను.

శ్రీ జె. కృష్ణారావు : అధ్యక్షా, వాస్తవంగా మొదట కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము క్రింద జీ.ఓ. జారీ చేసి శాంక్షన్ ఇచ్చింది కేవలం 50 వేల ఎకరాలకు మాత్రమే . దానికి ఐదు మోటర్లు పెట్టారు, ఒక్కొక్క మోటర్ కెపాసిటీ 18 మెగావాట్లు . అయితే ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత మా జిల్లా ఎంఎల్ఏలమంతా వెళ్లి ముఖ్యమంత్రిగారిని కలిసి రిక్వెస్ట్ చేస్తే మోటర్ కెపాసిటీ 30 మెగావా ట్లకు అంటే ఐదు మోటర్ల కెపాసిటీ మొత్తాన్ని 150 మెగావాట్లకు పెంచడం జరిగింది. సార్, తెలుగుదేశం పార్టీ వాళ్లు తప్పుడు సంకేతాలిస్తున్నారు. ఈరోజు ఈ ప్రభుత్వం 3.50 లక్షల ఎకరాలకు నీరందించాలనే ఉద్దేశ్యంతో టెండర్లను పిలవడం జరిగింది. వాస్తవంతా కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము గురించి మాట్లాడే నైతిక హక్కు తెలుగుదేశం వాళ్లకు లేదు

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి : సార్, చిన్నారెడ్డిగారు నన్ను పర్సనల్‌గా తీసుకున్నారు, వాళ్లతో మమ్ములను తిట్టిస్తారా సార్? మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి సార్.

మిస్టర్ స్పీకర్ : ముందు మీరు మాట్లాడారు, తర్వాత వారు మాట్లాడారు . Sorry, I cannot allow you. కిషన్‌రెడ్డి గారూ మీరు మాట్లాడండి. Janardhan Reddy garu, you have to understand. Minister has not yet given his reply.

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి : సార్, ఇది బాగా లేదు, నాకు మాట్లాడడానికి ఒక నిముషం సమయం ఇవ్వండి. పర్సనల్ ఎక్స్‌ప్ల నేషన్‌కు అవకాశం ఇవ్వండి.

MR. SPEAKER : You are saying as if he has made an allegation. I can't allow such kind of things. He was only trying to dispute your claim. You are also claiming. You have submitted your version, he has also given his version. వారి కంటే ముందే మీకు అవకాశం ఇచ్చాను, ఇంకా ఏమి చెబుతారు, this will not proper Janardhan Reddy garu. This is not good, I am telling you, please take your seat. Kishan Reddy garu, kindly speak.

డా.ఎన్. జనార్ధన్ రెడ్డి : Sir, this very bad, ఇలా చేస్తే ఎలా సార్? వాళ్లతో మమ్ములను తిట్టిస్తే మీకు సంతోషమా సార్? హౌస్ వారి ప్రాపర్టీ కాదు కదా సార్?

శ్రీ జి. కిషన్ రెడ్డి ః అధ్యక్షా, ప్రపంచంలో ఈరోజు నీటికి చాలా ప్రాముఖ్యత పెరిగింది. ఈ నీటి విషయంలో పాలకులు గాని, ప్రజలు గాని తీసుకునే ప్రతి చర్య, నిర్ణయం కూడా ఆలోచించి చేయవలసిన అవసరం వుంది. ఇది చాలా తీవ్రమైన విషయం ఇది . ఈ నీటి విషయంలో పాలకులు గాని, రాజకీయ పార్టీలు గాని నిర్ణయాలు తీసుకునే సమయంలో ...........

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి ః సార్, మాకు అవకాశం ఇవ్వండి, మమ్ములను తిడుతున్నారు సార్?

మిస్టర్ స్పీకర్ ః ముందు మీరు మాట్లాడారు, తర్వాత వాళ్లు మాట్లాడారు. What has gone on record is record. నిలబడి మీరు వాళ్లు మాట్లాడుకుంటే ఎలా? What was on record, that has to be looked into.

డా.ఎన్. జనార్ధన్ రెడ్డిః అటువంటపుడు కృష్ణారావుగారికి ఎందుకు అవకాశం ఇచ్చారు సార్? మాకు కూడా గౌరవం ఇవ్వాలి, మాకు కూడా ఇవ్వండి సార్ మైకు .

MR. SPEAKER : You can not question the Chair. వారికెందుకు, వీరికెందుకంటే మీరు చెప్పినట్లు నేను హౌస్‌ను నడపించాలా? Please, take your seat.

మ.12.20

I request the Members to kindly cooperate with the Chair. ప్రక్క ప్రక్కన ఉంటూ ఎలిగేషన్ అంటే ఎలా? మీరు ఏమి సాధించాలని అనుకుంటున్నారు? What are you trying to achieve. మీరు మాట్లాడుతానని అన్నారు, మీరు మాట్లాడారు. తరువాత చిన్నారెడ్డిగారు మాట్లాడుతూ ఆ విధంగా కాదు, ఈ విధంగా జరిగిందని చెప్పారు. మీరు మంత్రి కాదు, వారు మంత్రి కాదు. గవర్నమెంట్ వర్షన్ రావాలి. దాని మీద క్లారిఫికేషన్ అడగండి. I am sorry, this is not the way of participating in the proceedings of the House.

డా. ఎన్.జనార్ధన్ రెడ్డిః ఐ విల్ ప్రొటెస్ట్.

మిస్టర్ స్పీకర్ః జనార్ధన్ రెడ్డిగారూ, మీకు మైకు ఇచ్చినందుకు ప్రొటెస్ట్ చేస్తారా?అది వారి అభిప్రాయం . అది ఇప్పుడు కట్టారా, ఎప్పుడు కట్టారు అనేది గవర్నమెంట్ వర్షన్ వస్తుంది.ఇది పద్ధతి కాదు. I have heard as to what he has said and there was no personal allegation in his comments. మీకు మైకు ఇచ్చినందుకు ప్రొటెస్ట్ చేస్తారా? మీ, మీ పార్టీ అభిప్రాయాలు చెప్పారు. క్లారిఫికేషన్సు అడగండి.

డా.ఎన్.జనార్ధన్ రెడ్డిః ఈ హౌస్‌లో ఎవరికి చెప్పాలి మేము? మాకు న్యాయం చేయరా?

మిస్టర్ స్పీకర్ః గవర్నమెంట్ రిప్లై అయిన తరువాత క్లారిఫికేషన్ అడగండి.

శ్రీ జి. కిషన్ రెడ్డిః ప్రభుత్వం గత నెల ..............

/అంతరాయం/

మిస్టర్ స్పీకర్‌: నేను హౌస్‌లోకి వచ్చినప్పుడు మీరు ముగ్గురు నిలబడ్డారు. I have given ample opportunity to all of you. అది అలా చేశావు, ఇదలా చేశావు? మీకు ప్రతిది ఎక్స్‌ప్లెయిన్ చేయాలా? నేను తీసుకునే ప్రతి చర్య మీకు ఎక్స్‌ప్లెయిన్ చేయాలా? అయామ్ సారీ.

శ్రీ జి. కిషన్ రెడ్డి: నా లాంటి చిన్న పార్టీలు మాట్లాడానికి వచ్చినప్పుడు మాకు సరైన అవకాశం రాకుండా నష్టపోతున్నాము. పెద్ద పార్టీల వారు సహకరించాలి.

మిస్టర్ స్పీకర్: There is no scope for protest.

/అంతరాయం/

మీ మీ అభిప్రాయాలు మీరు చెప్పారు. He has given his version. నేను ఇక్కడకు రాగానే ముగ్గురు నిలబడ్డారు. మీ ముగ్గురికి అవకాశం ఇచ్చాను. మీరు కూడా అర్థం చేసుకోవాలి.

/అంతరాయం/

క్లారిఫికేషన్సులో ఐ విల్ గివ్ యు ఆపర్చునిటీ. You cannot go on disturb like this. ప్రతిసారి ఈ విధంగా చెప్పడం బాగుండదు. అందుకని ఎప్పుడు మాట్లాడినా ఛెయిర్‌ను చూసి మాట్లాడాలి. That is the procedure. If you deviate from the procedure, all these problems are coming-up.

డా.ఎన్.జనార్థన్ రెడ్డి: మీరు మా రెస్క్యూకు రాకుండా మమ్ములను తిట్టిపిస్తే ఎలా?

మిస్టర్ స్పీకర్:ఒక మెంబర్ ఎమోషన్‌లో ఉన్నారు. మిగతా సభ్యులు ఎక్స్‌ప్లెయిన్ చేసి కూర్చోపెట్టాలి.

/డా.ఎన్.జనార్థన్ రెడ్డి నమస్కారం పెట్టి నిలబడ్డారు. /

నమస్కారం పెట్టి కూర్చోండి. ఛెయిర్ నుండి ఇంత వివరంగా అయామ్ రెక్వెస్టింగ్. అర్థమయ్యేట్టు చెబుతున్నాను. మీ పైన పర్సనల్ ఎలిగేషన్ రాలేదు. వారి పార్టీ అభిప్రాయాలు చెబుతున్నారు. ప్రపంచం బాధ్యత అంతా మీకెందుకు? కూర్చోండి.

శ్రీ కె. రోశయ్య: తెలుగుదేశం పార్టీ సభ్యులకు మనవి చేస్తున్నాను. మనం మామూలుగా ఎన్నోసార్లు సభలో ఉద్రిక్తత వచ్చినా, కూర్చుని మాట్లాడుకుని సర్దుబాటు చేసుకొని సభను సవ్యంగా నడుపుకుంటాము. ఈ సమస్యను నిన్నటి నుండి చర్చిస్తున్నాము. ఇది నిన్ననే ముగించవలసి ఉంది. ఈ రోజు ముగించాలని లోపలికి వచ్చాము. మీరు మాట్లాడిన వాటిని ఖండించడమో లేదంటే ఎవరైనా ప్రస్తావన చేస్తే ప్రతి పర్యాయం ప్రతిసారి నేను జవాబు చెప్పాలని అంటే ఈ వ్యవహారం నడవదు. మీరు మాట్లాడే తీరులో మీరు మాట్లాడారు. ఇంకొక మెంబర్ తనకు ఉన్న పరిధిలో తాను మాట్లాడేటప్పుడు ప్రస్తావన చేస్తే అల్టిమేట్‌గా చివరకు మీరెవరైనా ఒకరు లేచి పర్మిషన్ అడిగి అన్నిటికీ జవాబు చెప్పే ప్రయత్నం చేస్తే ఫరవాలేదు. కాని అలా కాకుండా అందరూ అరుస్తుంటే ఎలా?

/అంతరాయం/

అందరూ లేచి ఒకేసారి మాట్లాడితే సభ నడుస్తుందా? మీరు తప్ప ఎవరినీ మాట్లాడనివ్వరా? సభ అంతా చూస్తుంది. దేశం అంతా చూస్తుంది. చూచి ఏమి చెప్పాలో కూడా చెప్పారు. సభ నడుపుకొనడానికి సహకరించమని ప్రార్థిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: కిషన్ రెడ్డిగారు ప్లీజ్ కంప్లీట్ ఇట్.
మ.12.30

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, నేను ఈ సభకు చాలా కొత్తగా వచ్చాను. సభకు సంబంధించి ఈ రకమైనటువంటి సున్నితమైన విషయాల పైన మాట్లాడుతున్నప్పుడు అన్ని పార్టీలు కూడా కొంత జాగ్రత్తతో మాట్లాడాలి. మంచినీటి సమస్య అనేటటువంటిది సాగునీటికి గాని, త్రాగునీటికి గాని రోజు,రోజుకు ప్రపంచవ్యాప్తముగా చాలా ప్రాముఖ్యత పెరుగుతుంది. ఈ రోజున గ్రామీణ ప్రాంతములలోని ప్రజలు మంచి నీటి కోసం చాలా పట్టుదలతో వున్నారు. సాగునీటి ప్రాజెక్టులు కట్టే విషయంలో గాని, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో గాని, సాగునీటి ప్రాజెక్టుల విషయంలో గాని మన యొక్క స్పందన బయట పెడుతున్నప్పుడు మనం ఆచి,తూచి మాట్లాడవలసిన అవసరం వుందని చెప్పి మీద్వారా ఈ సభలో వున్న అన్ని రాజకీయ పార్టీల వారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

ప్రభుత్వం గత నెల పదమూడవ తేదీన జీవో నెం.170 ద్వారా శ్రీశైలం రిజర్వాయరు నుండి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా నీటి విడుదల కోసం సుమారు పదకొండు వేల వరకు వున్న నీటి విడుదల స్థాయిని నలభై వేల క్యూసెక్స్‌కు ఏకపక్షముగా పెంచాలని నిర్ణయించినటు వంటి చర్యను తొందరపాటు చర్యగా భారతీయ జనతా పార్టీ భావిస్తున్నది. జీవో నెంబరు 170 కారణంగా నాగార్జునసాగర్ ఆయకట్టు కింద, కృష్ణా డెల్టా ఆయకట్టు కింద వున్న రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఆ విషయం పట్ల ప్రభుత్వం రైతులకు విశ్వాసం కలిగించవలసిన అవసరమున్నది. వారి యొక్క ఆందోళనను దూరం చేయవలసిన అవసరమున్నది.

ఈ రోజు ఉదయం గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ 26 ప్రాజెక్టులకు మించి కొత్త ప్రాజెక్టులను తీసుకోవడం లేదని చెప్పారు. ఈ రోజు రాష్ట్రములో ఆర్థికముగా అనేక రకాలైన ఇబ్బందులు వున్నందున ప్రాజెక్టులను చేపట్టడం లేదని అన్నారు. చాలా సంతోషం. మరొక వైపు కనీసం క్యాబినెట్ మీటింగ్‌లో కూడా చర్చించకుండా, 1252 కోట్ల రూపాయల విలువ గల ఈ పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్‌కు సంబంధించిన జీవోను ప్రభుత్వం ఏ రకంగా జారీ చేసిందని అడుగుతున్నాను. మీరు కొత్త ప్రాజెక్టులు కట్టమని, డబ్బులు లేవని అంటున్నారు. ఉన్న ప్రాజెక్టులకే ఇంతవరకు ఫైనాన్షియల్ ఎన్‌క్లోజర్ కాలేదు. ఆర్థిక సంస్థల నుండి అనేక రకాలైన బాండ్స్ విడుదల అవుతున్నాయని చెప్పారు. యల్ఐసి., నుండి తీసుకువస్తున్నామని చెప్పారు. ఇతర దేశాల నుండి వస్తున్నాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది అని చెప్పారు. ఈ రోజు వరకూ ఏ ప్రాజెక్టుకు కూడా కాంక్రీట్‌గా ఫైనాన్షియల్ ఎన్‌క్లోజర్ లేకుండా 26 ప్రాజెక్టులకు మించి కట్టడం లేదని చెబుతూ, 1252 కోట్ల రూపాయలు ఖర్చు కాగల పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌కు సంబంధించిన ప్రాజెక్టుకు ఏ రకంగా ప్రభుత్వం ఆమోదం తెలిపిందనే విషయాన్ని కూడా ఈ రోజున ప్రజలకు చెప్పవలసిన అవసరం వుందని చెప్పి నేను కోరుతున్నాను.

అధ్యక్షా, ఇది ఈ రోజున సాగర్ డెల్టా క్రింద ముప్పయి లక్షల ఎకరాల ఆయకట్టు చేస్తున్న రైతుల భవిష్యత్తుకు సంబంధించిన విషయం. కృష్ణా నదిలో వచ్చినటువంటి వరదకు సరైన నిర్వచనం ఏమిటి అని అడుగుతున్నాను. ఫ్లడ్ ఫ్లోకి సంబంధించిన నీటిని మాత్రమే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా కడప జిల్లాకు మళ్లించబోతున్నామని చెప్పారు. నేను చెప్పేది ఒక్కటే. కడప జిల్లా కూడా ఆంధ్ర ప్రదేశ్‌లో భాగమే. కడప జిల్లా కూడా వెనుకబడినటువంటి ప్రాంతమే. ఈ రోజున ఇప్పటికే త్రాగునీటి కొరకు కృష్ణా నది మీద ఆధారపడుతున్నటువంటి డెల్టా గాని, కృష్ణా నది మీద ఆధారపడుతున్న తెలంగాణా

జిల్లాలుగాని, రైతులకు సంబంధించిన, త్రాగునీటికి సంబంధించిన విషయాన్ని పణంగా పెట్టి నీటిని కడపకు తీసుకొని పోవడం మాత్రం సరైనటువంటి చర్య కాదని నేను భారతీయ జనతా పార్టీ తరఫున చెబుతున్నాను. కడప వెనుకబడిన ప్రాంతము కాబట్టి కడపకు కూడా భవిష్యత్తులో న్యాయం చేయాలి. మీరు నిజంగా కృష్ణా ప్రాంతాన్ని, కృష్ణా ఆయకట్టుకు సంబంధించిన రైతుల భవిష్యత్తును ఆలోచనలోకి తీసుకోవలసిన అవసరం వుంది. కృష్ణా నదిలోని నీటిని మీరు కడప జిల్లాకు తరలించాలంటే ముందు గోదావరి నదికి సంబంధించిన నీటిని పూర్తిగా వినియోగించుకోవాలి. ఆ తరువాత, ఆ నీటిని వినియోగించుకున్న తరువాత మాత్రమే మీరు కడపలో కృష్ణా నదిని అనుసంధానం చేయండి. ఆ తరువాత మాత్రమే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌కు సంబంధించిన స్థాయిని పెంచే విషయం ఆలోచన చేయండి. అంతవరకూ ఈ జీవోను ఆపివేయవలసిందిగా నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదే విధంగా నిన్న, ఈ రోజున రాయలసీమకు సంబంధించి అనేక రకాలైన చర్చ జరిగింది. రాయలసీమ వెనుకబడిన ప్రాంతము. రాయలసీమ నుండి ఎన్నికైన అనేక మంది ముఖ్యమంత్రులు వున్నారు. తెలుగుదేశం పార్టీకి చెందిన చంద్రబాబు నాయుడు గారు తొమ్మిది సంవత్సరములు ముఖ్యమంత్రిగా వున్నారు. ఇప్పుడు రాజశేఖర్ రెడ్డి గారు వున్నారు. గతంలో నీలం సంజీవరెడ్డి గారు, అంతకు ముందు సంజీవయ్య గారు, విజయభాస్కర రెడ్డి గారు ముఖ్యమంత్రులుగా వున్నారు. ఒక రాష్ట్రపతి, ఒక ప్రధాన మంత్రి కూడా రాయలసీమ నుండి సారథ్యం వహించిన సంగతి మీకు తెలుసు. కాబట్టి ఈ రోజున రాయలసీమకు సంబంధించి సాగునీటి ప్రాజెక్టులు రాయలసీమలో వున్న రిసోర్సెస్‌ను ఉపయోగించుకొని, అక్కడి అభివృద్ధి విషయంలో తీసుకోవలసిన చర్యల విషయంలో ఎందుకు తీసుకోలేదని అడుగుతున్నాను. కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ శాసన సభ్యులు రవీంద్రారెడ్డి గారు మాట్లాడుతూ రాయలసీమ రాళ్ల సీమగా మారిపోయిందని అన్నారు. రతనాల సీమగా వున్న రాయలసీమ రాళ్ల సీమగా మారిపోయిందని అన్నారు. ఎవరు మార్చారు? దానికి కారణం ఏమిటి? మీ పార్టీ వారు ముఖ్యమంత్రులుగా వున్నప్పుడు ఎందుకు చర్యలు తీసుకోలేదు. రాయలసీమకు చెందిన ప్రజలకు మీరు ఏమి ఇచ్చారు? బాంబులు ఇచ్చారు. రాయలసీమ ప్రజలకు మీరు నేర్పింది ఏమిటి? ఫ్యాక్షనిజం అధ్యక్షా. రాయలసీమ గురించి రవీంద్రా రెడ్డి గారు మాట్లాడారు. మీరు, మీ పార్టీలో వున్నవారు ఫ్యాక్షనిజంకు వ్యతిరేకంగా ఏమి చేస్తున్నారు? అని అడుగుతున్నాను. ఫ్యాక్షనిజంను అరికట్టి, రాయలసీమ ప్రజలకు సాగునీటిని తీసుకువచ్చి, రాయలసీమ అభివృద్ధి కోసం ఎందుకు నిర్మాణాత్మకంగా చర్యలు తీసుకోలేదని కూడా కాంగ్రెస్ శాసన సభ్యులుగా వున్న రవీంద్రారెడ్డి గారిని అడుగుతున్నాను. ఈ విషయాలను గురించి ఆలోచన చేయండి.

కృష్ణా నది పైన ఆల్మట్టి నిర్మాణం జరిగిన తరువాత ఎంత ఫ్లడ్ ఫ్లో వచ్చింది? ఈ రోజున 1,252 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఈ యొక్క హెడ్ రెగ్యులేటర్ కట్టబోతున్నారు. ఆల్మట్టి నిర్మాణం జరిగిన తరువాత మీరు ఇచ్చిన ఫ్లడ్ ఫ్లోకి సంబంధించిన వివరాలు అన్నీ సర్‌ప్లస్ వాటర్ రిలీజ్ అయ్యి, సముద్రంలోకి వెళ్లిందని అన్నారు. ఇది ప్రకాశం బ్యారేజీ నుండి ఇచ్చారు. కృష్ణా నది నుండి ఇంత స్థాయి ఫ్లడ్ ఫ్లో ఎప్పుడు వచ్చింది? శ్రీశైలం నుండి ఇంత స్థాయిలో సాగర్‌లోకి వచ్చిందా? ఈ విషయాల గురించి ప్రభుత్వం చెప్పవలసిన అవసరం వుందని అడుగుతున్నాను. మీరు ఇచ్చిన నివేదికలో ఆల్మట్టి నిర్మాణం అయిన తరువాత ప్రకాశం బ్యారేజీ నుండి ఫ్లడ్ ఫ్లో సముద్రంలోకి వెళ్లలేదన్నది వాస్తవం. ఈ సంవత్సరము పోయింది గాని వాస్తవంగా ఈ యొక్క హెడ్ రెగ్యులేటర్ కట్టడం ద్వారా, దాని స్థాయిని పెంచడం ద్వారా తెలంగాణా జిల్లాలకు గాని, లేక ఈ నాలుగు జిల్లాలైనటువంటి మహబూబ్‌నగర్, నల్గొండ, ఖమ్మం, పశ్చిమ గోదావరి, అదే విధంగా కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలలోని రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ విషయం గురించి ప్రభుత్వం పునరాలోచన చేయవలసిన అవసరమున్నది. గోదావరి నదీ జలాలను కృష్ణా నదిలో అనుసంధానం చేయండి. ఆ తరువాత ఈ రాష్ట్రములో వున్న నదులన్నింటినీ, నదులలోకి వస్తున్నటువంటి ప్రతి వర్షపు చుక్కను కూడా సముద్రంలోకి పోనీయకుండా మీరు ఆనకట్ట వేయండి. ఈ రాష్ట్రములో వున్న ప్రతి ఎకరా భూమికి సాగునీరు అందించినట్లయితే మనం ఈ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడానికి అవకాశం వుంది. అంతేగాని

తొందరపాటు చర్యలతో ఏకపక్షంగా, ఇతర రాజకీయ పార్టీలతో మాట్లాడకుండా, కనీసం క్యాబినెట్‌లో కూడా చర్చించకుండా మీరు ఈ విధంగా జీవో తెచ్చి వందల, వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు.

మిస్టర్ స్పీకర్ : కిషన్ రెడ్డి గారూ, పూర్తి చేయండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి : పూర్తి చేస్తాను సర్. ప్రత్యేకంగా ఈ విషయం గురించి ఆలోచన చేయవలసిన అవసరమున్నది. నేను ఈ సందర్భముగా ఒకటి కోరుతున్నాను. వరద నీటిని సముద్రంలోకి వదిలి, వృథా చేయవలసిందిగా ఏ రాజకీయ పార్టీ కోరదు. తెలుగుదేశం పార్టీ గాని, కాంగ్రెస్ పార్టీ గాని, కమ్యూనిస్ట్ పార్టీ గాని, భారతీయ జనతా పార్టీ గాని ఏ ఒక్క పార్టీ కూడా ఒక్క చుక్క నీరు సముద్రంలోకి వృథాగా పోయినా ఆ నేరం మనందరిదీ అవుతుంది.

స్వాతంత్ర్యము వచ్చి 58 సంవత్సరములు అయింది. ఈ 58 సంవత్సరములలో సముద్రంలోకి పోతున్న నీరు ఏదైతే వుందో, ఏ రాజకీయ పార్టీ అధికారంలో వున్నప్పటికీ కూడా వారు భవిష్యత్ తరాల వారికి జవాబు చెప్పవలసిన అవసరమున్నది. తెలుగుదేశం పార్టీ గాని, కాంగ్రెస్ పార్టీ గాని జవాబు చెప్పవలసిన అవసరమున్నది. సముద్రంలోకి నీరు వృథాగా వెళుతున్న కారణంగా రాయలసీమలో గాని, తెలంగాణా జిల్లాలలో గాని, కృష్ణా డెల్టాలో గాని ప్రతి ప్రాంతములోని రైతులు, వెనుకబడ్డ ప్రాంతములోని పేద ప్రజలందరికీ కూడా జవాబు చెప్పవలసిన అవసరం వుంది.
మ.12.40

ఈనాడు ప్రభుత్వం పునరాలోచన చేయవలసిన అవసరం వుంది.

MR. SPEAKER: Please conclude.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: ఇది రైతులకు సంబంధించిన జీవన్మరణ సమస్య. ఆ ప్రాంతపు రైతులు తమ జీవితాలను పణంగా పెడుతున్నారు. ఏ ఒక్క జిల్లాకో నీటిని తీసుకుపోవడం సమంజసం కాదు. అన్ని ప్రాంతాలను గురించి ఆలోచన చేయవలసిన అవసరం వుంది. ఎక్సెస్ వాటర్ విషయంలో ప్రభుత్వం సభను తప్పు తోవ పట్టిస్తున్నది. అందువల్ల ఆ జీవోను అబెయెన్స్‌లో పెట్టండి. దీని గురించి పునరాలోచించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మ య్య ( భారీ నీటిపారుదల శాఖా మంత్రి): అధ్యక్షా,

శ్రీ డి. నరేంద్రకుమార్(పొన్నూరు): అధ్యక్షా, మాకు అవకాశం కావాలి. ఇది ప్రధాన సమస్య.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: చర్చకు జవాబు యిచ్చే అవకాశం నాకు మూడవ రోజు వచ్చింది.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి ఇంటరప్షన్స్ )

మిస్టర్ స్పీకర్: మంత్రిగారి జవాబు తరువాత క్లారిఫికేషన్స్ అడిగే సందర్భంలో మీకు అవకాశం యిస్తాను. ముందు రిప్లయ్ కానీయండి.

( తెలుగుదేశం పార్టీ సభ్యులు తమకు మాట్లాడుటకు అవకాశం యివ్వవలసిందిగా కోరుతూ తమ సీట్ల నుండి లేచి నిలబడ్డారు )

Let the reply come. రిప్లయ్ తరువాత నరేంద్రకుమార్ గారికి అవకాశం యిస్తాను. He will be given opportunity. Let the reply be completed.I will give him opportunity. మంత్రిగారూ, జవాబు కానీయండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, మిమ్ములను చూస్తే నాకు చాలా జాలి వేస్తుంది.

(' అలా అవుతే మీరిద్దరూ సీట్స్ ఎక్స్‌ఛేంజ్ చేసుకోండి' అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి కామెంట్స్)

అధ్యక్షా, మీరెంతో కష్టపడుతున్నారు, బాధపడుతున్నారు. నా తరఫున ఒక్క మాట మాట్లాడనీయండి అధ్యక్షా. ఈ సభకు సాంప్రదాయాలు, నియమనిబంధనలు అన్నీ వున్నాయి. అయినప్పటికీ మీ అవస్థ చూస్తూ వుంటే నాకు జాలివేస్తోంది. ఈ సభను నడిపించడానికి మీరెంత శ్రమపడుతున్నారో, ప్రజల అవసరాలను తీర్చడానికి యిన్ని రకాల మాటల లోపల, యిన్ని రకాల ఆరోపణల లోపల, యిన్ని అవసరాల లోపల, యిన్ని ఆరోపణలు, ప్రత్యారోపణల లోపల రాజశేఖరరెడ్డిగారు జలయజ్ఞం తలపెట్టారు. ఇది ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయడానికి చేసిన నిర్ణయం. గౌరవ సభ్యులు విజయరామారావు గారు, దేవేందర్ గౌడ్ గారు, డి.యల్. రవీంద్రారెడ్డి గారు, నోముల నర్సింహయ్య గారు, చాడా వెంక టరెడ్డి గారు, కిషన్‌రావు గారు, వీరంతా మాట్లాడారు. ఈ చర్చలో కొంతమంది ఎంతో ఆవేదనతో తమ అవసరాలను సభ దృష్టికి తెచ్చారు.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

మిస్టర్ స్పీకర్: నరేంద్రకుమార్ గారూ, కూర్చోండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: ఈ సభలో ఎంతో ఆవేదనతో చారిత్రక అవసరాన్ని, నిర్లక్ష్యానికి గురియైన విషయాన్ని సభ దృ ష్టికి తీసుకువచ్చారు. ఇంకా కొంతమంది ఆవేశంతో సమస్యను మరింత జటిలం చేయడానికి ప్రయత్నించారు.

( టిడిపి సభ్యులు డి. నరేంద్రకుమార్‌కి మాట్లాడడానికి అవకాశం యివ్వవలసిందిగా కోరుతూ తమ సీట్ల నుండి లేచి నిలబడ్డారు )

మరికొందరు ఉద్రేకంతో అవాస్తవాలను ఈ సభలో ప్రస్తావించి రాజకీయ లబ్ధిని పొందాలనుకుంటున్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన వెనువెంటనే ఈ రాష్ట్రంలోని జల వనరులను సద్వినియోగం చేసుకోవడం కోసం , అదే విధంగా దశాబ్దాలుగా పెండింగ్‌లో వున్న ప్రాజెక్టులను శాశ్వత ప్రాతిపదికన పూర్తిచేయడానికి టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకున్న నేపథ్యంలో 8 ప్రాజెక్టులను రెండు సంవత్సరాల్లో పూర్తి చేయాలని, 18 ప్రాజెక్టులను 5 సంవత్సరాల కాలంలో పూర్తి చేయాలని, అంతే కాకుండా వృధాగా పోతున్న నదీ జలాలను సద్వినియోగం చేసుకోవడం కోసం భవిష్యత్తులో తీసుకోవలసిన కార్యక్రమాలను గురించి చర్చించి శాశ్వత ప్రాతిపదికన కొన్ని ప్రాజెక్టులను తీసుకోవడానికి కార్యక్రమాలను రూపకల్పన చేయడం జరుగుతోంది.

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

మిస్టర్ స్పీకర్: మంత్రిగారు రిప్లయ్ యిస్తున్నారు. అది అయిపోగానే క్లారిఫికేషన్స్‌కు అవకాశం యిస్తాను. ఇది అయిపోగానే వైరల్ ఫీవర్స్‌పై చర్చ వుంది.

( ఇంటరప్షన్స్ )

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: మీరు చెప్పిందే సబ్జెక్ట్ . మీరు చెప్పేవే వాస్తవాలు. నేను చెప్పేది సబ్జెక్ట్ కాదు, నేను చెప్పేవి వాస్తవాలు కావు అంటే ఎలా? పెండింగ్ ప్రాజెక్టులు తీసుకునే విషయంలో ఇందులో తెలుగుగంగ ప్రాజెక్ట్ వుందా, లేదా? ఇందులో జియన్‌యస్‌యస్ వుందా, లేదా? యస్ఆర్‌బిసికి రూపకల్పన చేసిన మాట వాస్తవం కాదా? 1984లో మొదలుపెట్టిన విషయం వాస్తవం కాదా? 1987 లో గాలేరు-నగరి సుజల స్రవంతి గురించి ఆలోచన చేసిన మాట వాస్తవం కాదా? ఇన్ని ఆలోచనలు చేసిన తరువాత 2005 సంవత్సరంలో ఈ చర్చను దారి మళ్లించే విధంగా ప్రస్థావించడం ఏమిటని ప్రశ్నిస్తున్నాను.

(ఇంటరప్షన్స్ )

మిస్టర్ స్పీకర్: మంత్రిగారి జవాబు తరువాత క్లారిఫికేషన్స్‌కు అవకాశం యిస్తాను. పార్టీకి ఒకరు చొప్పున మాట్లాడాలని డిసైడ్ చేసుకున్నాము. మంత్రిగారి జవాబు తరువాత ఫర్‌దర్‌గా క్లారిఫికేషన్స్ అడుగుతే యిస్తాను. After reply, he can seek clarifications.

( ఇంటరప్షన్స్ )

మీరు మాట్లాడడానికి అవకాశం అడిగారు. నేను మంత్రిగారు రిప్లయ్ యిచ్చిన తరువాత యిస్తానని చెప్పాను. Let the reply come. It is already 12.40 p.m. now.

శ్రీ ఇ. దయాకరరావు: మాట్లాడడానికి అవకాశం యివ్వకపోతే ఎలా సర్?

మిస్టర్ స్పీకర్: పార్టీకి ఒకరు మాట్లాడిన తరువాత రిప్లయ్ యిస్తున్నారు. క్లారిఫికేషన్స్ సందర్భంగా మీ అభిప్రాయాలు తెలపండి.

శ్రీ ఇ. దయాకరరావు: కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలవారిని మాట్లాడనీయండి.

శ్రీ కరణం బలరామ కృష్ణమూర్తి(అద్దంకి) : సాగర్ క్రింద వున్న డెల్టా ప్రాంతపు వారు ఎఫెక్ట్ అవుతున్నారు.

మిస్టర్ స్పీకర్: మంత్రిగారి జవాబు పూర్తి చేయనీయండి. తరువాత క్లారిఫికేషన్స్ అడగండి. Now please take your seats.

శ్రీ కరణం బలరామకృష్ణ మూర్తి: కాలువకు గండిపడి పది రోజులైనా యింకా పూడ్చలేదు. రైతులు నీరు అడిగితే లాఠీ ఛార్జ్ చేయిస్తున్నారు.

( ఇంటరప్షన్స్ )

మిస్టర్ స్పీకర్: మంత్రిగారి జవాబు తరువాత అడగవలసిన క్లారిఫికేషన్స్ అడగండి. ఇం

శ్రీ ఇ. దయాకరరావు:కనీసం క్లారిఫికేషన్స్‌కన్నా ఎక్కువ టైమ్ యిస్తారా?

మిస్టర్ స్పీకర్: క్లారిఫికేషన్స్‌కు అవకాశం యిస్తానని చెప్పాను. రిప్లయ్ తరువాత మరలా మీరు మాట్లాడండి. I have told you inside and I am telling here also.

శ్రీ ఇ. దయాకరరావు: క్లారిఫికేషన్స్‌కు ఎక్కువ టైమ్ యివ్వండి. దయచేసి అర్థం చేసుకోండి. దయచేసి కూర్చోండి. వారిని రిప్లయ్ యివ్వనివ్వండి.

శ్రీ ఇ. దయాకరరావు: ఇక సభను మీ యిష్టం వచ్చినట్లు నడిపించుకోండి సర్. క్లారిఫికేషన్స్‌కు ఎక్కువ టైమ్ యివ్వండి.

మిష్టర్ స్పీకర్: రిప్లయ్ యివ్వనిస్తే కదా మీరు క్లారిఫికేషన్స్ అడిగేది ? Basing on the reply, you will be seeking clarifications. I will give you opportunity in the clarifications. Now, please take your seats.

SRI P.KESHAV(Uravakonda) : Why are we standing? Let the Chair know.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: నేను సమాధానం చెప్పడానికి సిద్ధంగా వున్నాను. వారు లేవనెత్తిన అంశాలకు సంబంధించి ప్రభుత్వ పరంగా తీసుకునే చర్యలను, గతంలో తీసుకున్న చర్యలను తప్పకుండా చెబుతాను. ఈ సభలో లేవనెత్తిన అంశాలను ప్రజలు స్పష్టంగా అర్థంచేసుకోవలసిన అవసరం వుంది అనే దృష్టితో నాకు అవకాశం యివ్వండి. ఎవరేమి మాట్లాడుతున్నారో ప్రజలు తెలుసుకోవడానికి, స్పష్టంగా అర్థం చేసుకోవడానికి అవకాశం యివ్వవలసిందిగా కోరుతున్నాను. 100 టియంసిల నీటిని డాక్టర్ రాజశేఖరరెడ్డి గారు తరలించుకుపోతున్నారనే మాట మాట్లాడారు. హడావిడిగా జీవో యిచ్చారని అన్నారు. 23 రో జులలో జీవో తెచ్చినట్లుగా ఆరోపణలు చేశారు అధ్యక్షా. 1995 తరువాత సర్‌ప్లస్ వాటర్ లేదనే మాట అవాస్తవమని చెప్పారు. అదే విధంగా రాజకీయ పార్టీలను, నిపుణులను కూర్చోబెట్టి ఆలోచించాలనే మాట కూడా చెప్పారు. ముందుగా చెప్పలేదనే మాట కూడా చెప్పారు.

మ 12.50

అదే విధంగా 170 జీ.ఓను అబేయన్స్‌లో పెట్టమని అంటున్నారు. ఈ రకంగా మాట్లాడుతున్నారు. అయితే ఈ మూడు ప్రాజెక్టులు కృష్ణానది మీద మొట్టమొదటిగా 1981 లో ఎస్ఆర్‌బిసి క్రింద 11 టిఎమ్‌సిల రీ జనరేటెడ్ వాటర్, 8 టిఎమ్‌సిల కెసి కెనాల్ మోడరనైజేషన్ ద్వారా వచ్చే సేవింగ్స్‌ను మొత్తం 19 టిఎమ్‌సి ల నీరు నికర జలాలను వాడుకోవడానికి మనకు అవకశాం కల్పించిన మాట వాస్తవమా? కాదా? రెండవది 1984 లో తెలుగు గంగ ఆలోచన చేసినప్పుడు 15 టిఎమ్‌సి ల నీరు చైనై కు తాగునీరు, అదే విధంగా మరో 30 టిఎమ్‌సి లు ఎన్‌రూట్ సాగునీటి కోసం, తాగునీటి కోసం ఆలోచన చేసిన మాట వాస్తవమా, కాదా? గాలేరు నగరి సుజల స్రవంతి1987 లో ఆలోచన చేసినప్పుడు 38 టిఎమ్‌సిల నీరు వాడుకోవడానికి మనం చేసిన ఆలోచన వాస్తవమా, కాదా? అంటే 19 టిఎమ్‌సిల నికర జలాలను వాడుకోవడానికి అయితే 45 టిఎమ్‌సిలు తెలుగు గంగ, 38 టిఎమ్‌సి లు గాలేరు నగరి కోసం మొత్తం కలిపి సర్‌ప్లస్ వాటర్ క్రింద వాడుకోవడానికి ఈ రోజు ఆలోచన చేస్తే ఈ మూడు కలిపితే 102 టిఎమ్‌సిలు అవసరం అని ఆనాడు మేము లెక్కలు కట్టలేదు. ఈ ప్రాజెక్టుల రూపకల్పన కోసం ఆ ప్రాంత ప్రజల తాగునీటి సాగునీటి కోసం చెనై పట్టణానికి నీళ్లు ఇవ్వాలని ఆలోచనతో ఆ రోజు అంకురార్పణ జరిగింది 102 టిఎమ్‌సిలు మాత్రమే. ఆ విధంగా నిర్ధారణ చేసిన మాట మర్చిపోయారా? 2005 లో చేసింది కాదు. అయితే ఇక్కడ అప్రోచ్ ఛానెల్ పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ ఎస్ఆర్ఎమ్‌సి కెనాల్ ఆతరువాత బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ ఈ మూడు విభాగాలుగా కాలువలు ఉంటే ఒక మాట ఆలోచించండి. శ్రీశైలంలో సర్‌ప్లస్ వాటర్ మీదతప్ప మిగతా వాటి మీద లేదు అన్నది అందరికి తెలుసు. ఎస్.ఆర్.ఎమ్.సి కెనాల్ కెపాసిటీ 10 వేల క్యూసెక్కుల లోపు మాత్రమే ఉంది. ఈ సర్‌ప్లస్ వాటర్ ఎన్ని రోజులలో తీసుకుపోవాలని నిర్ణయించుకున్నాము. చారిత్రక గ ణాంకాలు తీసకున్నా 45 రోజులు. నాకు లెక్కలు సరిగా రావు. పూర్తిగా మర్చిపోయినట్లు ఉన్నాను. 10 వేల క్యూసెక్కుల లోతు ఉన్న కాలువ 102 టిఎమ్‌సిల నీరు తీసుకుపోవడానికి ఎన్ని రోజులు పడుతుందో సెలవిస్తే నేను ఒప్పుకుంటాను. నాకు తెలిసినంత మేరకు దాదాపు 8500 క్యూసెక్కుల కెపాసిటీ ఉంటే ఆ కాలువలో నీరు పోయే పరిస్థితి లేదు. అటువంటప్పుడు 102 టి.ఎమ్‌సిల నీరు ఉన్న కాలువ అంటే 8500 తీసుకోవాలన్నా నాకు తెలిసిన మేరకు 136 రోజులు పడుతుంది. మరి శ్రీశైలంలో గతంలో 45 రోజులు ఫ్లడ్ ఉంది. ఈ మధ్య కాలంలో ఏదైతే వచ్చిందో అది 30 రోజుల కంటే ఎక్కువ లేదు అన్న వాస్తవాన్ని గుర్తించారా, లేదా? 45 రోజులు తీసుకుపోవడానికైనా ఈ 8500 కెపాసిటీ అనుకున్నా ఈ ప్రాజెక్టులు

ఆశించిన రీతిలో తాగునీటి సాగునీటి అవసరాలను పెంచడానికి, కల్పించడానికి ఇది వెడల్పు చేయవలసిన అవసరం ఉందా, లేదా అని ప్రశ్నించుకోవాలి. జి.ఓ అతి తొందరగా గూడుపుఠాణి చేసి ఇచ్చారు అన్నారు. ప్రాజెక్టు రూపకల్పనలో నీటి అవసరాలు రెండు దశాబ్దాల క్రింద మనం నిర్ణయిస్తే దానికి అనుగుణంగా ఈ ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టకపోతే, నిర్లక్ష్యానికి గురి కాబడి ఈ ప్రభుత్వం వచ్చాక డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు పెద్ద ఎత్తున పెండింగులో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేద్దాము అనే ఉద్దేశ్యంతో తీసుకున్న చర్యలు. ఈ ఇంబ్యాలెన్సెస్ సవరించడానికి చేసే ప్రయత్నంలో పరిపాలనా పరమైన అంశాలలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంటే ప్రభుత్వం మీద బురద చల్లే కార్యక్రమం ఏమిటి? 102 టిఎమ్‌సిల నీరు ఏదైతే ఉన్నాయో అక్కడ సప్లయ్ చేయవలసిన అవసరం ఉందా, లేదా? ఈ 102 టిఎమ్‌సిల నీరు వరద ఉన్నప్పుడు ఇచ్చే పరిస్థితి ఉన్నదా, లేదా అని ఆలోచన చేయవలసిన అవసరం లేదా? ఈ సాంకేతిక అంశాల మీద రాజకీయ పార్టీలు కలిసి మాట్లాడవలసిన అవసరం ఉంది. ఎక్స్‌పర్ట్స్‌తో మాట్లాడవలసిన అవసరం ఉంది. ఈ రాష్ట్రంలో నాగార్జునసాగర్ డ్యామ్ కట్టారు. శ్రీశైలం డ్యామ్ కట్టారు. మనకు చరిత్ర ఉంది. ఎంతోమంది నిపుణులు ఉన్నారు. ప్రభుత్వం వారిని వినియోగించుకుంటూ, వారి నిర్ణయాలు తీసుకుంటుంది. పరిపాలనాపరమైన అంశాలను రాజకీయం చేసి మాట్లాడితే ప్రజలు క్షమిస్తారా? ఈ ప్రాజెక్టుల విషయంలో ఇంబ్యాలెన్సెస్ ఉన్నాయి. ఈ ఇంబ్యాలెన్సెస్ తొలగించడానికి చేసే ప్రయత్నంలో భాగం. అదే విధంగా ఫ్లడ్ వాటర్ 45 రోజుల నుంచి 35 రోజులకు కుదించబడితే ఈ రోజు అధ్యయనం చేసిన తరువాత తెలుసుకున్న తరువాతనే 40 వేల క్యూసెక్కుల పరిమాణానికి పోయే విధంగా నిర్ణయం తప్ప ఒక ప్రాంతానికి నీళ్లు అడ్డుకోవడానికి కానీ మరో ప్రాంతానికి నీరు తరలించడానికి కానీ చేసే ప్రయత్నం కానే కాదని అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. వాస్తవాలు ఇలా ఉంటే ఇక్కడ రకరకాల వాదనలు వినిపించాయి. సర్‌ప్లస్ లేదు అన్నారు. సర్‌ప్లస్ కూడా గత 38 సంవత్సరాలలో శ్రీశైలం రిజర్వాయర్ లోకి ఏదైతే సర్‌ప్లస్ రావలసి ఉందో అది 7 సంవత్సరాలు మాత్రమే సర్‌ప్లస్ లేకుండా పోయింది. ప్రకాశం బ్యారేజ్ నుంచి పోకుండా ఉంది. అంటే 38 సంవత్సరాలలో 7 సంవత్సరాలు పోతే 31 సంవత్సరాలు మనం ఎంత నిర్ణయం చేసినా 75 శాతం డిపెండబిలిటీ మీద చేస్తున్నాము. ఇది దానికి అనుగుణంగానే ఉంది. ఇక్కడ ప్రకాశం బ్యారేజ్ వివరాలు ఉన్నాయి. కేవలం 2001, 2002, 2003, 2004 ఈ నాలుగు సంవత్సరాల కాలంలో అదే విధంగా1972 లో, 1987 లో మాత్రమే సర్‌ప్లస్ లేదు.

(అంతరాయం)

చూడండి. సబ్జెక్ట్‌ను డైవర్ట్ చేయడానికి, వాస్తవాలు వినిపించనివ్వకుండా చేస్తున్నారు. దీనిని ప్రజలు చూస్తున్నారు. టివి లు ఉన్నాయి. అందరూ అర్థం చేసుకుంటారు.

అదే విధంగా ఇవ్వాళ ఈ నిర్ణయాలు తీసుకుంటే సర్‌ప్లస్ వాటర్ ఏదైతే ఉన్నదో మనం కళ్లారా చూశాము. ఒకవైపు కృష్ణా నదిలో, మరో వైపు గోదావరిలో దాదాపు 4 టిఎమ్‌సి ల నీరు వృధా అయింది. మనం అనుకున్న ప్రాజెక్టులు కట్టగలిగి, నీటిని సద్వినియోగం చేసుకోగలిగితే ఈ రాష్ట్రం చాలా బాగుపడి ఉండేది. జీవన ప్రమాణాలు మెరుగుపడేవి. అందుకే పెద్ద ఎత్తున జల యజ్ఞం ప్రయత్నాలు చేసుకుని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసే దశలో ఈ నిర్ణయం తీసుకున్న విషయాన్ని గమనించాలని కోరుతున్నాను. అది కాక ఈ అపోహలు ఏవైతే ఉన్నాయో శ్రీశైలం నుంచి ఫ్లడ్ వాటర్ కొంచుకుపోతున్నారు పోతిరెడ్డిపాడుకు జి.ఓల ద్వారా క్రింది వారికి ఇవ్వవలసిన నీరు ఇవ్వకుండా తరలించుకుపోతున్నారు అని అపోహలు ప్రచారం చేయడానికి సభను వాడుకుంటున్నారు. అయ్యా గతంలో జి.ఓలు ఇచ్చిన ప్రతి డ్యామ్‌కు, రిజర్వాయర్లకు మాన్యువల్ ఉంది. ప్రయారిటీస్ ఫిక్స్ చేశాము. ఈ ప్రయారిటీ ప్రకారం నీటిని వాడుకోవడానికి మనం జి.ఓలు ఇచ్చాము. ముఖ్యంగా శ్రీశైలం రిజర్వాయర్ విషయంలో 1996 లోనే జి.ఓ 69 విడుదల చేశాము. The following prioritization has to be adopted at Srisailam reservoir. అని ఉంది. ఈ జి.ఓ Madras water supply upto 15 TMC is the priority. రెండవ ప్రయారిటీ Hyderabad water supply though ARMRP or other means. మూడవ ప్రయారిటీ Hydro power generation under Srisailam reservoir utilizing the power house on the right side. A minimum generation of 1170 million Kilo Watt

hours annually has to be generated at 90% dependability. దీని వల్ల ఏమవుతుంది? క్రిందికి నాగార్జున్ సాగర్ లోకి నీళ్లు వస్తాయి. అదే విధంగా నాల్గవ ప్రయారిటీ Irrigation requirements under Prakasam Barrage and Nagarjunasagar. చాలా స్పష్టంగా పేర్కొన్నారు. ఐదవ ప్రయారిటీ Power generation at Nagarjunasagar reservoir has to be limited to the irrigation drawals from Nagarjunasagar required to meet irrigation demands under Prakasam Barrage. The power generation at Nagarjunasagar is purely incidental. అన్న మాట కూడా మనం పేర్కోనడం జరిగింది. ఆరవ ప్రయారిటీ Irrigation requirements under Srisailam Right Branch Canal. ఆరవ ప్రాధాన్యతా అంశం ఎస్ఆర్బీసీకి కల్పించాము. 7 వ ప్రాధాన్యత Irrigation requirements under Telugu Ganga Project. ఎనిమిదవ అంశం Irrigation requirements under Srisailam Left Branch Canal అని ఉంది.

22.061005
1.00 TS..NSK

కం .

ఈ రకంగా మనం డ్యాం మెయిన్‌టెనెన్స్, డ్యాం మానిటరింగ్, నిర్వహణకు నియమనిబంధనలను రూపొందించుకున్నాము. ఆ నియమనిబంధనలకు లోబడి చేస్తే ఎవరికీ అన్యాయం జరగకుండా వుంటుంది. గతంలో నియమనిబంధనలు పెట్టుకున్న సంగతి మరచిపోయారా అని అడుగుతున్నాను. సర్‌ప్లస్ వాటర్ వాడుకునే విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించడం కోసం ఎవరినో అన్యాయం చేస్తున్నట్లుగా ఈ రకంగా ప్రచారం చేయడం ఎంతవరకు సబబు? ప్రాజెక్టులు కట్టడానికి అవసరమైన నీటిని తరలించడానికి ఇది దోహదం చేస్తుందా అధ్యక్షా? ఈ రకంగా వివాదాలకు పోతే చాలా వున్నాయి. వివాదాలు తీరవు, సమస్యలు పరిష్కారం కావు. సమస్యల పరిష్కారం కోసం సవివరంగా సమీక్షిస్తే , ఆలోచనలకు అనుగుణంగా పరిశీలిస్తే తప్పు అర్థం కాదు. విజయరామారావు గారు చాలా మాటలు మాట్లాడారు. నాగార్జునసాగర్‌కు 22, 23 వేల క్యూసెక్స్ నీరు మాత్రమే పంపిస్తూ 21 లక్షల 80 వేల ఎకరాలకు నీరు అందిస్తున్నారని, 40 వేల క్యూసెక్స్‌కు కాలువ తీసుకుపోతున్నారని అన్నారు. ఇది ఏమేరకు నిజమో నేను చెబుతాను. దయచేసి డిస్టర్బ్ చేయవద్దు. నాగార్జునసాగర్‌లో 406 టియంసిల నీరు నిలువ వుంది. నిల్వ వున్న నీటిని ఖరీఫ్‌కు, రబీకి ఒక పద్ధతి ప్రకారం వాడుకోవడం కోసం నియమించిన , నిర్ణయించిన కెపాసిటి అది అధ్యక్షా. 22 లక్షల ఎకరాలకు నీటిని అందించడానికి ఏ మేరకు ప్రాధాన్యత యివ్వాలనేది, పంట చేతికి వచ్చేవరకు ప్రతిదినం ఎంత నీరు వదలాలనే దాని మీద నిర్ణయించిన కెపాసిటీ ఇది అధ్యక్షా. 40 వేల క్యూసెక్స్ కెపాసిటీ దేనికి అధ్యక్షా? 30 రోజుల్లో 102 టియంసిల నీరు తీసుకుపోవడానికి చేసిన నిర్ణయం యిది. దీనికి, దానికి పొంతన లేదు. ఈరకంగా తారుమారుగా చెప్పి ప్రజలను తప్పు దోవ పట్టించే పద్ధతి ఎందుకు? ఒక ఉదాహరణ చెబుతాను. శ్రీరాంసాగర్ ఫ్లడ్ ఫ్లో కెనాల్ మొదలుపెట్టాము. శ్రీరాంసాగర్‌లో చూసినట్లయితే 11,500 క్యూసెక్స్ నీరు మనం విడుదల చేస్తున్నాము. కాకతీయ కెనాల్ ద్వారా 9500 క్యూసెక్స్, సరస్వతి కెనాల్ ద్వారా 1500 క్యూసెక్స్, లక్ష్మి కెనాల్ ద్వారా 500 క్యూసెక్స్, మొత్తం కలిపిబ 11,500 క్యూసెక్స్ సర్. ఫ్లడ్ ఫ్లో కెనాల్‌కి 22 వేల క్యూసెక్స్ కెపాసిటీ వుంది. అక్కడ వరద ఎన్ని రోజులు వస్తుందని నిర్ణయించాము అధ్యక్షా? 15 రోజులు వస్తుందని నిర్ణయించాము. 15 రోజుల్లో 22 వేల క్యూసెక్స్ నీరు వస్తే , అందులో కనీసం 20 టియంసి సర్‌ప్లస్ వాటర్ అయినా వాడుకోవడానికి అవకాశం వుంటుందని శ్రీమతి ఇందిరాగాంధీ చెప్పిన విషయం ఆలోచన చేశాము. ఈ రకంగా మాట్లాడితే 22 వేల క్యూసెక్స్ నీరు మీరు తరలించుకుపోతున్నారా అని నిజామాబాద్ వారు, మరొకరు, యింకొకరు, మిడ్ మానేర్ పైనున్న ఆయకట్‌దారులు ఆరోపణలు చేస్తే మిత్రులు ఏమి సమాధానం చెబుతారు అధ్యక్షా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్: శ్రీరాంసాగర్ లెవెల్స్ చెప్పమనండి అధ్యక్షా.

SRI PONNALA LAKSHMAIAH: 1091 ft is the FRL of Sriramsagar. What is the capacity? 90 TMC. What is the drawal level? 1070 ft. What is the storage capacity? 20 TMC. అంటే 90 టియంసి నుండి 20 టియంసి నీరు వస్తే, 70 టియంసి నీటిని వాడుకోవడానికి అవకాశం వున్నప్పటికీ మనం ఏమి అంటున్నాము? ఓన్లీ ఫ్లడ్ వాటర్ తీసుకుపోతామని అంటున్నాము. ఈ రకమైన ఆరోపణలతో ఒక ప్రాంతం మరొక ప్రాంతంపై ఆరోపణలు చేస్తే ఇది అయ్యే పని కాదు.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

నన్ను కంప్లీట్ చేయనివ్వండి. మీ విజ్ఞతకే వదలివేస్తున్నాను.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

వరద నీటిని తరలించడానికి చేసే ప్రయత్నంలో ......

డాక్టర్ జి. విజయరామారావు: మేము శ్రీశైలం నుండి తీసుకువెళ్లే అవకాశం వుందని చెప్పాము.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: ముఖ్యమంత్రిని కడప జిల్లా ముఖ్యమంత్రిగా వర్ణిస్తూ దూషిస్తున్నారు. అధ్యక్షా, కడప జిల్లాకు ఈ జల యజ్ఞంలో కేవలం 4 లక్షల 76 వేల ఎకరాల కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇక్కడ ఒక విషయం అర్థం చేసుకోవలసి వున్నది. మహబూబ్‌నగర్ జిల్లాలోని 7 లక్షల 93 వేల ఎకరాలకు నీరు అందించే కార్యక్రమాలకు గాను నాలుగు ప్రాజెక్టులకు టెండర్ ప్రక్రియ పూర్తి అయి పనులు ప్రారంభం అవుతున్నాయి. అందుకని మహబూబ్‌నగర్ ముఖ్యమంత్రిగా వర్ణించాలా? నల్గొండ జిల్లాలోని 5 లక్షల 57 వేల ఎకరాలకు సాగునీరు అందించే కార్యక్రమం మొదలుపెట్టాము. వారు నల్గొండకే ముఖ్యమంత్రి అని నల్గొండవాసులు అనుకోవాలా? వరంగల్ జిల్లాలోని 5 లక్షల 63 వేల ఎకరాలకు నీరు అందించేకార్యక్రమం, అదేవిధంగా కరీంనగర్ జిల్లాలోని యస్ఆర్‌యస్‌పి ఫ్లడ్ ఫ్లో కెనాల్ ద్వారా 5 లక్షల 98 వేల ఎకరాలకు సాగునీరు అందించే కార్యక్రమం మొదలుపెట్టాము. ఈ రకంగా కోస్తా ఆంధ్రలో, రాయలసీమ, తెలంగాణాలోని అన్ని జిల్లాలలోని ప్రజల అవసరాలను దృష్టిలో వుంచుకొని పెద్ద ఎత్తున ప్రాజెక్టులు చేపడితే , గతంలోనే నిర్ణయించిన, పెండింగ్‌లో వున్న ప్రాజెక్టులకు సవరణలు చేసి నీరు అందించే కార్యక్రమం చేస్తే , కేవలం కడపకు ముఖ్యమంత్రిని చేసి దొంగతనంగా నీటిని ఎత్తుకుపోయినట్లుగా మాట్లాడుతున్నారు. ప్రజలు అర్థం చేసుకోవాలని ఈమాట చెబుతున్నాను. తెలంగాణా విషయంలో రెండు సంవత్సరాల కాలంలో ఖర్చు చేసిన విషయాలను ఉదయం చెప్పాను. ఈ సంవత్సరం యిప్పటివరకు 172 ప్యాకేజెస్ ఈ రాష్ట్రప్రభుత్వం చేపడితే ,అందులో తెలంగాణా ప్రాంతంలో 75 ప్యాకేజెస్‌కు సుమారు రు. 16,918 కోట్ల అంచనాలు కలిగిన పనులు మొదలుపెడుతూ వుంటే, మొత్తం 22 లక్షల ఎకరాలకు నీరు అందించే కార్యక్రమం మేము ప్రారంభం చేశాము. అదే విధంగా ఆంధ్ర ప్రాంతానికి రు. 8435 కోట్ల అంచనాతో 55 ప్యాకేజెస్, రాయలసీమ ప్రాంతానికి రు. 5463 కో ట్ల అంచనాతో 42 ప్యాకేజెస్ ప్రారంభించాము. ఇందువల్ల 8 లక్షల 79 వేల ఎకరాలకు నీరు లభ్యం అవుతుంది.

శ్రీ కరణం బలరామకృష్ణ మూర్తి: స్టేజెస్ గురించి చెప్పండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: ఖచ్చితంగా చెబుతాము. ఈ విధంగా వాస్తవాలు వుంటూ వుంటే, ఎక్కడికో నీరు తరలిస్తున్నారని, ఎక్కడికో పట్టుకుపోతున్నారని అపోహలు వద్దు. కానీ లోయర్ రైపేరియన్ రైట్స్ వున్న వారికి కొన్ని అపోహలు వుండకపోవు. ప్రభుత్వం ఖచ్చితంగా లోయర్ రైపేరియన్ రైట్స్‌కు సంబంధించి గతంలో ఏర్పాటు చేసిన నియమనిబంధనలకు

అనుగుణంగా , నాగార్జునసాగర్ ఆయకట్‌కు సంపూర్ణంగా నీటిని విడుదల చేయడానికిఅంగీకరిస్తూనే, వరద నీటిని వాడుకోవడానికి చేసే ప్రయత్నాన్ని అడ్డుకోవద్దని తెలియజేస్తున్నాను. గతంలో 102 టియంసి నీటిని ఏదయితే నిర్ణయించామో దానికి అనుగుణంగా, బాటిల్‌నెక్స్ సవరించడానికి, యిన్‌ఫ్రాస్ట్రక్చర్ యిర్రెగ్యులారిటీస్ తొలగించడానికి చేసిన ప్రయత్నం తప్ప కొత్త ప్రయత్నం కాదు. అధిక నీటిని తీసుకోవడం గాని , నీటి ఎలకేషన్ పెంచడం గాని లేదా లెవెల్స్ తగ్గించడానికి చేసే ప్రయత్నాలు ఏవీ జరగలేదు. అటువంటప్పుడు ఈ అనుమానాలకు ఆస్కారం ఎక్కడిది అధ్యక్షా. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ఈ ప్రభుత్వం డాక్టర్ రాజశేఖరరెడ్డి చేపడుతున్న జల యజ్ఞానికి సహకరించవలసిందిగా, అర్థంచేసుకోవలసిందిగా కోరుతున్నాను. ఆవేశంతో పనులు కావు అధ్యక్షా, ఆలోచన కావాలి. We are for it. We wanted flood flow canal. ఏమి చేస్తాము అధ్యక్షా. కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ మధ్య వచ్చిన ఎన్నికలు కూడా ఋజువు చేశాయి. చెప్పిన మాట అమలుచేసే విధంగా ఈ ప్రభుత్వం కృషి చేస్తోంది అధ్యక్షా.

(Interruptions)

I have a lot of sympathy for my friends because they are very much frustrated. They know the reasons for their frustration. But, I can only sympathize them.

మ.1.10

రాజకీయ ఉనికి ప్రశ్నార్థకం అవుతున్న సందర్భంలో ప్రజల్ని మభ్యపెట్టడానికి, ప్రజల సానుభూతిని ఏ రకంగా అయినా పొందాలని చెప్పి అవాస్తవాలను చట్ట సభలో చెప్పడం చాలా బాధగా ఉంది. ఆవేదనను అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. ఆవేశం తగ్గించుకుని ఆలోచించమని కోరుతున్నాను. ఉద్రేకం వదిలి, రాజకీయ లక్ష్యాలను చేరుకోవడానికి మార్గాలను అన్వేషించుకోవడానికి వ్యూహరచన చేసుకోవలసిందిగా మా మిత్రులను కోరుతున్నాను. అవాస్తవాలతో ప్రజలను మభ్యపెట్టే విధంగా చేయవద్దని చెపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : స్పీకర్ సార్, మంత్రిగారు మాట్లాడుతూ, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 102 టిఎంసిల నీటిని తీసుకుని వెళ్లే దానికి మేము చేస్తున్నాము అనే మాట చెప్పారు. నేను మంత్రిగారిని అడుగుతున్నాను. మనకు బచావత్ ట్రిబ్యునల్ ఉంది. దాని ప్రకారం ఏ ప్రాజెక్టుకు ఎంత నీరు ఇవ్వాలో చెప్పడం జరిగింది. మనకు అలొకేట్ అయిన 800 టిఎంసిలతోపాటు, రీజనరేటెడ్ కింద మరో 11 టిఎంసిల నీరు, మొత్తం 811 టిఎంసిల నికర జలాలను ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించారు. వాటిని రాష్ట్రానికి కేటాయించడంతోపాటు, ఏ యే ప్రాజెక్టుల కింద ఎంతెంత నీరు కేటాయించాలో కూడా బచావత్ ట్రిబ్యునల్ చెప్పింది. అంటే అప్పటికే పూర్తయిన ప్రాజెక్టులు కాని, అప్పుడు తీసుకున్న ప్రాజెక్టులకు కాని వాటర్ అలొకేట్ చేసిన విషయం ఒకసారి మంత్రిగారు గుర్తుంచుకోవాలి. కృష్ణా డెల్టా కొరకు ఆనాడు మహానుభావులు సర్ ఆర్థర్ కాటన్.........

(క్లారిఫికేషన్స్ అడగాలి అంటూ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

Mr.Speaker : Yes, he is on clarifications.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : అధ్యక్షా, ఇవ్వాళ అధికారంలో ఉండి, గతంలో అధికారంలో లేనప్పుడు కృష్ణా డెల్టా గురించి ఎన్నో ఉద్యమాలు చేసిన వ్యక్తులు ఉన్నారు. డెల్టాకు నీళ్లు కావాలని చెప్పి పోరాటం చేసిన వారు ఉన్నారు. ఆనాడు వర్షాలు లేకపోయినా, ప్రాజెక్టులో నీళ్లు లేకపోయినా, నీళ్లు ఎందుకు ఇవ్వరు అని చెప్పి పోరాటలు చేసిన వారు ఇవ్వాళ మంత్రులు అయి, శాసనసభ్యులు అయి అధికారంలో ఉన్నారు. పదవులు పొందారు. అటువంటి పరిస్థితుల్లో ఇవ్వాళ్ల ఇంత ఓపెన్‌గా ప్రభుత్వం కృష్ణా డెల్టాకు అన్యాయం చేసే విధంగా అలాగే నాగార్జునసాగర్ ఆయకట్టు కింద ఉన్న 20 లక్షల ఎకరాలకు గాని, డెల్టాలో ఉన్న 15 లక్షల ఎకరాల ఆయకట్టుకు గాని నష్టం కల్గించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సరైంది కాదు. మంత్రిగారు చెపుతున్నారు, 102 టిఎంసిల నీటిని తీసుకొని వెళ్లడానికి 126 రోజులు పడుతుంది, దానికి ఇన్ని వేల క్యూసెక్కుల కెపాసిటి ఉండాలి కాబట్టి

మేము చేశామన్నారు. నేను మంత్రిగారిని అడుగుతున్నాను, ఈ 102 టిఎంసిల్లో నికర జలాల కేటాయింపు ఎంత అని మనం చూస్తే కేవలం 34 టిఎంసిలు అధ్యక్షా. ఎస్.ఆర్.బి.సి. కి గాని, రీజనరేటేడ్ కింద అలొకేట్ అయిన 11 టిఎంసిలు, కె.సి. కెనాల్ మోడ్రనైజేషన్ కింద వచ్చింది, ఎస్.ఆర్.బి.సి. కింద కాని 19 టిఎంసిలు, 1976లో ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు కలిపి, చెరో అయిదు, అయిదు టిఎంసిలు మద్రాసుకు మంచి నీటి సరఫరా కొరకు వారికి అలొకేట్ చేసిన జలాల నుండి ఇచ్చారు అధ్యక్షా. ఈ రెండు ప్రాజెక్టుల నికర జలాలను తీసుకున్నా కేవలం 34 టిఎంసిలు మాత్రమే. అయితే 102 టిఎంసిల నీటిలో నికర జలాలు కేవలం 34 టిఎంసిలు మాత్రమే అని గుర్తు పెట్టుకోవలసిన అవసరం ఉందని చెప్పి మనవి చేస్తున్నాను.

శ్రీ గాదె వెంకట రెడ్డి (బాపట్ల): అది మంత్రిగారు చెప్పారులే....

శ్రీ డి. నరేంద్రకుమార్ : మంత్రిగారు అది చెప్పడం లేదు. 102 టిఎంసిల గురించి చెపుతున్నారు. 102 టిఎంసిలో నికర జలాలు కేవలం 34 టిఎంసిలు మాత్రమే. .....

(శ్రీ పిన్నమనేని వేంకటేశ్వరరావు నుండి అంతరాయం )

కృష్ణా డెల్టాను ఎవరు ఎండబెట్టారు? మీరు లెక్కలు తీయండి. కృష్ణా డెల్టాకు ముందు నీళ్లు ఇచ్చారా? శ్రీశైలం ప్రాజెక్టు కింద ఇచ్చారా, నాగార్జునసాగర్ ప్రాజెక్టు కింద ఇచ్చారా ఒకసారి మీరు ఆలోచించమని కోరుతున్నాను.....

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : వారిని పూర్తి చేయనీయండి. నరేంద్రకుమార్‌గారూ పూర్తి చేయండి.

శ్రీ పిన్నమనేని వేంకటేశ్వరరావు : సార్, ఇది డిబేటా, క్లారిఫికేషనా?

శ్రీ ఆనం వివేకానందా రెడ్డి : సార్, మాకు కూడా డిబేట్‌కు అవకాశం ఇవ్వండి.

Mr.Speaker : Nardendra Kumar Garu, you seek only clarification. చర్చ అయిపోయింది.

శ్రీ డి. నరేంద్రకుమార్ : సార్, గతంలో ఇదే హౌజ్‌లో ఇప్పుడు మంత్రిగా ఉన్న పిన్నమనేని వేంకటేశ్వరరావు ఏం మాట్లాడో రికార్డు ఉంది. శ్రీశైలం ప్రాజెక్టు అనేది కేవలం పరివాహక నీటి ప్రవాహాన్ని స్టోరేజ్ కోసమే కాని ఇరిగేషన్ కోసం తీసుకున్న ప్రాజెక్టు కాదు, కాబట్టి కింద ఉన్న రైపేరియన్ రైతుల హక్కుల కోసం పరిరక్షించడానికి ఉపయోగించవలసిందే తప్ప శ్రీశైలం నుండి నీటిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇరిగేషన్ కోసం ఉపయోగించకూడదు అని చెప్పి వారు చెప్పిన మాటలు కూడా ఉన్నాయి....

మిస్టర్ స్పీకర్ : ఎస్....నరేంద్రకుమార్‌గారూ పూర్తి చేయండి...

(శ్రీ పిన్నమనేని వేంకటేశ్వరరావు నుండి అంతరాయం )

శ్రీ డి. నరేంద్రకుమార్ : సార్, ఇవ్వాళ మంత్రిగారు చెపుతున్నారు. ఫ్లడ్ వాటర్ తీసుకోవడానికి ఇన్ని రోజులు వస్తే కాని కిందకు వదలడానికి వీల్లేదని అని చెప్పుతున్నారు. ప్రభుత్వం దగ్గర లెక్కలు ఉన్నాయి. ఈ హౌజ్‌లో గతంలో క్వశ్చన్స్ కూడా ఇచ్చాము. గత సంవత్సరం 56 టిఎంసిల నీటిని పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా ఇచ్చిన పరిస్థితులు ఉన్నాయని ఒకసారి గుర్తుంచుకోవాలి. 56 టిఎంసిల నీటిని పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా మీరు ఇవ్వగల్గినపుడు, దీనికి ఇవ్వాళ నాలుగు

గేట్లు పెట్టి 102 టిఎంసిల నీటిని ఇవ్వడానికే మేము చేస్తున్నామని చెప్పడం కేవలం మభ్య పెట్టడానికి కాదా అని మంత్రిగారిని అడుగుతున్నాను. గతం సంవత్సరం ఉన్న దాంట్లోనే 56 టిఎంసిల నీటిని పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా ఇచ్చిన పరిస్థితులు ఉన్నాయి. మరి వారి చెప్పిన దాని ప్రకారమే 102 టిఎంసిల్లో 56 టిఎంసిలు నీటిని ఉన్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ద్వారానే మీరు ఇవ్వగలిగినపుడు , ఇవ్వాళ కెనాల్ ఇట్లా ఉంది, గేట్లు అట్లా ఉన్నాయి, 102 టిఎంసిలు ఇవ్వాలి కాబట్టి ఇది చేస్తున్నామని చెప్పి కేవలం మభ్య పెట్టే దానికి ప్రయత్నం చేస్తున్నారని తెలియచేస్తున్నాను.

అధక్షా, ఇంకొక విషయం . ఇవ్వాళ ఫ్లడ్ వాటర్ గురించి మంత్రిగారు చెపుతున్నారు. 35 సంవత్సరాల యావరేజ్ ఫ్లడ్ వాటర్ గురించి ఆయన మాట్లాడుతున్నారు. బచావత్ ట్రిబ్యునల్‌ను చూడమనండి అధ్యక్షా. నాగార్జునసాగర్‌కు కాని, శ్రీశైలంకు కాని క్రస్టు గేట్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెట్టాలనుకున్నప్పుడు కర్ణాటక వ్యతిరేకించింది. ఆనాడు మన ప్రభుత్వం ట్రిబ్యునల్ ముందు ఏమని వాదించిందీ అధ్యక్షా? నాగార్జునసాగర్‌కు ప్రకాశం బ్యారేజ్‌కు మధ్య పడుతున్న అదనపు జలాల లెక్కలు లేవు కాబట్టి స్పిల్ వే పై క్రస్టు గేట్లు పెట్టుకుని,ఆ వాటర్‌ను స్టోర్ చేసుకుని, కింద కృష్ణా డెల్టాకు గాని, నాగార్జునసాగర్ ఆనకట్టుకు చెందిన రైతుల యొక్క అవసరాల్ని తీర్చడానికి ఆనాడు క్రస్టు గేట్లు పెట్టుకోవడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ట్రిబ్యునల్ పర్మిషన్ ఇచ్చిన మాట వాస్తవమా కాదా అని అడుగుతున్నాను. ఇవ్వాళ కొంత మంది రాజకీయం చేసి మాట్లాడుతున్నారు. లేకపోతే, మేము ఏదైనా,ఎందుకయ్యా ఈ విధంగా చేయడం మీరు లెక్కలు తీయండి అని అడిగితే, ఈవేళ మంత్రిగారు ఏవో లెక్కలు చూపించి ప్రకాశం బ్యారేజ్ నుండి ఇన్ని నీళ్లు వెళ్లాయని చెప్పడం సరైంది కాదు. గత నాలుగు అయిదు సంవత్సరాలుగా ఆల్మట్టి వచ్చిన తరువాత గత సంవత్సరం ముఖ్యమంత్రిగారు ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రిని అడిగిన సందర్భాలున్నాయి. ఆల్మట్టి నుండి కనీసం 20 టిఎంసిలు నీటిని మీరు ఇవ్వండి, కనీసం మా రైతులు నారుమళ్ల వేసుకునే అవకాశం కల్పించండని అడిగిన సందర్భాలున్నాయి అధ్యక్షా...................

మిస్టర్ స్పీకర్ : క్లారిఫికేషన్ అడగండి. ఇప్పుడు చర్చ కాదు కదా ! కూర్చోండి. ఈ విధంగా గంటసేపు ఉపన్యాసం ఇస్తే ఎట్లా? మీరు అడిగిన వాటికి మంత్రిగారు క్లారిఫై చేయాలి కదా. మీరు అడిగిన పది ప్రశ్నలకు మంత్రిగారు క్లారిఫై చేయాలి. గంట సేపు ఉపన్యాసం ఇస్తే ఎట్లా? మీరు అడిగారు. దానికి వారు రిప్లయ్ ఇస్తారు.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : చిన్న క్లారిఫికేషన్ ....

మిస్టర్ స్పీకర్ : ఎస్.....లాస్ట్ క్లారిఫికేషన్ ........

మ.1.20

శ్రీ డి. నరేంద్ర కుమార్ : అధ్యక్షా, ఇది స్పీచ్ కాదు. మా ఆవేదన. కింద 35 లక్షల ఎకరాల రైతాంగం ఉన్నారు. మా ఆవేదన అర్థం చేసుకోండి. అధికారంలో ఉన్నపుడు మేము మాట్లాడేము. ఈ వేళ మాట్లాడవలసిన అవసరం లేదు.

మిస్టర్ స్పీకర్ : ఆవేదనలు ప్రశ్నల రూపంలో అడగండి . క్లారిఫికేషన్సుకు జవాబు వస్తుంది.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : మంత్రి గారు చెప్పారు. 170 నెం. జీవో ఇచ్చారు. ఆల్మట్టి ఏర్పడ్డాక గత సంవత్సరం ప్రధాన మంత్రి గారిని 20 టిఎంసి నీళ్లు ఇస్తే మా రైతులు నారుమళ్లు పోసుకుంటారని అడిగేరు. కనీసం శ్రీశైలంలో గాని, సాగరులో గాని ఏమాత్రం ఫ్లడ్ వాటర్ రాలేదు. ఫ్లడ్ వాటరు , నికర జలాలకు ఈ రోజు కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటు అయింది. ఒక ఎక్స్‌పర్టు

కమిటీని ఏర్పాటు చేయండి. ఎనలైజు చేయండి. వాటర్ ఎవైలబిలిటీ, నీరు ఎంత వస్తుంది అనేది నిర్ణయించవలసిన అవసరం ఉంది.

MR. SPEAKER : That is enough. Let the Minister give his reply. He is in a position to give reply. Kindly co-operate. మంత్రి గారిని జవాబు చెప్పనివ్వండి. Let him clarify. Kindly take your seats.

( తెలుగుదేశం, టిఆర్ఎస్ పక్షాలకు చెందిన గౌరవ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : వారి స్పీచిలో కొత్త ఏమీ లేదు. నేను మొదట్లోనే చెప్పాను. ఎస్ఆర్‌బిసికి 19 టిఎంసి, అందులో 8 టిఎంసి savings from modernisation of K.C. Canal అని, 11 టిఎంసి, regenerated water ఉన్నాయని చెప్పాము. తర్వాత ముఖ్యమంత్రుల ఒప్పందం ప్రకారం చెన్నయ్‌కి నీరు ఇవ్వడం, మహారాష్ట్ర, కర్ణాటక, ఎ.పి. మూడు కలిసి 15 టిఎంసి నీళ్లు ఇవ్వాలన్నారు.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : మేము డిమాండ్ చేసేది ఒకటే సార్. ముందు ఈ జీవోను రద్దు చేయాలని కోరుతున్నాను. ఈ జీవోలో ఎక్కడా లొయర్ రైపేరియన్ రైట్సును ప్రొటెక్టు చేసే విషయం లేదు. జీవో అస్పష్టంగా ఉంది. కాబట్టి ఆ జీవోను రద్దు చేయండి. ఎక్స్‌పర్టు కమిటీని వేయండి. నికర జలాలె న్ని ఉన్నాయో చెప్పండి . అఖిల పక్షాన్ని వేయండి. పారదర్శకంగా చేయండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : నికర జలాల గురించి సభ్యులు మాట్లాడేరు. నికర జలాల విషయం మొదట్లోనే చెప్పాను. ఈ 3 రాష్ట్రాలు 5 టిఎంసిల చొప్పున 15 టిఎంసిలు ఇవ్వాలని. ఇలా ఏర్పాటు చేసుకున్నప్పటికీ మిగతా ఏ రాష్ట్రం నుంచి మనకు రావలసిన నీరు రాలేదు. భవిష్యత్తులో గాని, ఈ సంవత్సరం గాని ఎప్పుడో వరదలు వచ్చినపుడు మాత్రమే ఆ నీళ్లు సరఫరా చేసే విషయంలో దృష్టి సారిస్తున్నాము. అందరికీ తెలుసు. అదే విధంగా గత సంవత్సరం 56 టిఎంసిల నీళ్లు రాయలసీమ ప్రాంతానికి ఇచ్చారన్నారు. ఇది వాస్తవమే. ఇది ఎన్ని రోజులు పట్టింది? 4 మాసాలకు పైచిలుకు పట్టింది. దీనికి చెన్నయ్‌కి నీళ్లు, సోమశిలకు నీళ్లు, తెలుగు గంగలో గాని, ఎస్ఆర్‌బిసిలో గాని డ్రా చేసిన నీళ్లు ఉన్నాయి. ఇది ఎప్పుడు ఇచ్చాం? లొయర్ రైపేరియన్ రైట్సు కాపాడుకున్నాకే ఇచ్చాము. అది వారు చెప్పడం లేదు. కృష్ణా డెల్టాకు 86 టిఎంసి నీళ్లు, నాగార్జున సాగరు ఆయకట్టు కింద 291.6 టిఎంసి నీళ్లు, అదే విధంగా హైదరాబాదు సికిందరాబాదు లకు త్రాగడానికి ఎఎంఆర్‌పి కింద 92 చెరువులు, కుంటలు నింపడానికి 16.39 టిఎంసిల నీళ్లు విడిచిపెట్టిన తర్వాత ఫ్లోరైడ్ పీడిత ప్రాంతం అయిన నల్గొండలో చెరువులు, కుంటలు నింపడానికి ఈ ప్రభుత్వం నీటిని విడుదల చేయడం జరిగింది. అంతేగాని రైపేరియన్ రైట్సు మరిచిపోయి, వారికి నీళ్లు ఇవ్వకుండా ఇక్కడ ఇచ్చామని చెప్పడం మంచిది కాదు.

ఈ జీవో రద్దు చెయ్యమంటున్నారు. గతంలో తీసుకున్న ప్రాజెక్టులకు ఉన్న కన్‌స్ట్రెయిన్స్‌ను తొలగించడానికి చేసిన ప్రయత్నమే తప్ప కొత్తగా నీటి ఎలొకేషను గాని, సాగునీటిని ఏర్పాటు చేసింది గాని కాదు. ఇది పరిపాలనా అంశం. గతంలో తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా తీసుకున్న చర్యే కాబట్టి ఈ జీవోను రద్దు చేయనక్కర లేదు. శ్రీశైలం డ్యాం మెయిన్‌టెనెన్సు మానిటరింగ్‌కు స్పష్టమైన విధి విధానాలు ఉన్నాయి కాబట్టి , లొయర్ రైపేరియన్ రైట్సు శ్రీశైలం ప్రాజెక్టు కట్టిన తర్వాత స్పష్టమైన హామీ ఇచ్చాక ఆ జీవోను క్యాన్సిల్ చేయాల్సిన అవసరం లేదు.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, I will not take much of your time. త్వరగా పూర్తి చేస్తాను. అధ్యక్షా, శ్రీరాంసాగరు ప్రాజెక్టు కు సంబంధించి 9 లక్షల 68 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వడానికి సంబంధించిన 3 ప్రధాన కాలువల మొత్తం టోటల్ కెపాసిటి 11,700 క్యూసెక్కులు. శ్రీరాంసాగర్ ఫ్లడ్‌ఫ్లోలో కేవలం 2.2 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు

అందించే కాలువలకు సంబంధించిన ఫ్లడ్ ఫ్లో కెనాల్ కెపాసిటీ 22 వేల క్యూసెక్కులు. ఇది దాదాపు 10 లక్షల ఎకరాలకు కాల్వల ద్వారా నీరు అందించడానికి కాలువల కెపాసిటీ 11,700 క్యూసెక్కులు అయితే 2 లక్షల 20 వేల ఎకరాలకు నీరు అందించడానికి కాలువల కెపాసిటీ 22 వేలు. కారణం ఇంతకు ముందు లక్ష్మయ్య గారు చెప్పారు. ఫ్లడ్ ఫ్లో కెనాల్‌లో నీళ్లు ఇచ్చేది కేవలం 15 రోజులే. 15 రోజులలోనే మొత్తం నీరు డ్రా చేసుకునే ప్రయత్నం కోసం ఆ మేరకు 22 వేల క్యూసెక్కులతో కాలువలు నిర్మించే ఏర్పాటు జరుగుతోంది. So, there is no change in the situation. ఇందులో ఏమీ తేడా లేదు. నరేంద్ర కుమార్ గారు డీటెయిల్డుగా చెప్పారు. పోతిరెడ్డి పాడు నుంచి పోయే నీళ్లలో కేవలం 34 టిఎమ్‌సిల నీరు మాత్రమే ఎష్యూర్డు వాటర్. మిగిలింది సర్‌ప్లస్ వాటర్. ఎష్యూర్డు అయినా సర్‌ప్లస్ అయినా పోవాలంటే కాలువలలో కెపాసిటీ ఉండాలి. పోతిరెడ్డి పాడు నిర్మించినప్పుడు కేవలం ఎస్‌ఆర్‌బిసి మటుకే కాన్‌టెంప్లేట్ చేయబడింది. పోతిరెడ్డిపాడుకు సంబంధించి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ 1.2.1978న ఇవ్వడం జరిగింది. అప్పుడు జలగం వెంగళరావు గారు ముఖ్యమంత్రి అనుకుంటాను. దాని తర్వాత వచ్చిన వివిధ పరిణామాలను బట్టి , పరిస్థితులను బట్టి బనకచర్లకు సంబంధించి పోతిరెడ్డిపాడు నుంచి ఒక అప్రోచ్ ఛానెల్ వచ్చి బనకచర్ల వద్ద క్రాస్ రెగ్యులేటర్ వచ్చింది. దీని నుంచి తెలుగు గంగకు ఒకటి, ఎస్‌ఆర్‌బిసికి ఒకటి, కెసి కెనాల్‌కు ఒకటి సర్‌ప్లస్ నీరు మూడుగా డివైడ్ అవుతాయి. బనకచర్లకు సంబంధించి క్రాస్ రెగ్యులేటర్ 33,450 క్యూసెక్కులతో నిర్మించారు. దీనికి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చింది ఎవరు? ఎన్.టి. రామారావు గారు.

**మ .1 .30**

1988 లో ముఖ్యమంత్రిగా ఆయన ఉన్నప్పుడు అనుకొంటాను . చంద్రబాబు నాయుడుగారు ఏమన్నా కాదంటారా ? బనకచర్లకు సంబంధించి క్రాస్ రెగ్యులేటర్ కెపాసిటీ 33,450 క్యూసెక్కులతో ...........

( అంతరాయం )

డా ఎన్ జనార్ధన రెడ్డి : ఇదేమిటండీ, రెచ్చగొట్టేవిధంగా మాట్లాడుతారు .

డా వై . ఎస్ . రాజశేఖర రెడ్డి : ఏమన్నానండీ నేను .

డా ఎన్ . జనార్ధన రెడ్డి : దయచేసి పద్ధతి మార్చుకోండి . పద్ధతి మార్చుకోమని చెప్పండి . రెచ్చగొడతారా ?

( Interruptions)

MR. SPEAKER : First, let the Chief Minister complete his speech.

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి : తెలుగుగంగకు సంబంధించిన ప్రాజెక్టు మేమే కన్సిడర్ చేశామని అన్నారు . 1984వ సంవత్సరంలో కన్సీవ్ చేసి ప్రారంభించిబడ్డ తెలుగుగంగ కానీ , గాలేరు నగరి సుజల స్రవంతి అనే ప్రాజెక్టు ఎక్కడ నుండి వచ్చింది . గాలేరు నగరి సుజల స్రవంతి అనే పేరు ఎవరు పెట్టారు ? దానికి సంబంధించిన చరిత్ర చెప్పాలంటే చాలా ఉంది . రాజరావు కమిటీ ఇందులో ఎస్ . ఆర్ . బి . సిని ఏ విధంగా పాపాగ్ని దాటి బుగ్గవలస వరకు కొనసాగించే విషయంలో చాలా వున్నాయి దాని రికార్డులు కానీ ఇక్కడ కాల పరిమితి కూడా పాటించవలసి ఉంది . 1984 లో ముఖ్యమంత్రిగా వున్న రామారావుగారు మేము ప్రతిపక్షంలో వున్నపుడు రాజారావుగారి కమిటీని వేశారు . వారు ఇచ్చిన నివేదిక మేరకు , which says " keeping in view the demand of ongoing and contemplated schemes to benefit the drought prone areas of Rayalaseema, the Committee recommends the construction of a Head Regulator at a future date along with the provision for increasing the carrying capacity of the main canal to the extent of about 30,000 cusecs. The Committee is of the view that in order to achieve this objective it would be necessary to design structures of the main canal with a facility to carry out the ultimate discharge of

30,000 cusecs with a reservoir level of +808 ft." ఇప్పటికైనా కూడా పోతిరెడ్డి పాడు డిజైన్ కూడా అట్లాగే చేయడం జరిగింది . టాప్ లెవెల్ 879 అడుగులు పెట్టాము . బాటం లెవెల్ 841 అడుగులు అంటే 38 అడుగులు వాటర్ బెడ్ ఉంటుంది . శ్రీశైలం ఫుల్ రిజర్వాయర్ లెవెల్ 994 అడుగులు ఉంటుంది . పూర్తి రిజర్వాయరు లెవెల్లో ఉన్నపుడు ఈ కాలువ పారడానికి అవకాశం ఉంటుంది . లేకపోతే అవకాశం లేదు . ఆ విధంగా డిజైన్ చేసిన ప్రాజెక్టు కాబట్టి ఇంతకుముందు రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ 33,450 క్యూసెక్కులకు డిజైన్‌గానీ, ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్‌గానీ మొదలు పెట్టించే కార్యక్రమం 88లో ఇచ్చారు . దానిని దృష్టిలో పెట్టుకుని తెలుగుగంగ, గాలేరు నగరి సుజల స్రవంతి, ఎస్ . ఆర్ . బి . సి దానితో పాటు కె . సి కెనాల్ కూడా ఎప్పుడయినా నిండి నీళ్లు అక్కడనుండి ఇవ్వగలిగితే దానిని అనంతపూర్ జిల్లాకు హై లెవెల్ కాలువ నుండి మళ్లించడానికి వీలుంటుందనే ఉద్దేశ్యంతో సముద్రంలోకి పోయే అవకాశం లేకుండా దానిని డ్రా చేసుకునే అవకాశం ఇవ్వడానికి రామారావుగారు నిజంగా ఆయన చూస్తే, వింటే, ఈ అసెంబ్లీలో జరుగుతున్న దానికి ఆయన ఆత్మ క్షోభిస్తుంది . ఆయనగారు ఇచ్చిన 33,450 బనకచర్ల క్రాస్ రెగ్యులేటరుకు నీళ్లు రావాలంటే 11,150 క్యూసెక్కుల కెపాసిటీతో వున్న పోతిరెడ్డిపాడు కెపాసిటీ పెంచాల్సిన అవసరం ఉందా లేదా ? ఆ మంచి కార్యక్రమం చేసి, రామారావుగారి ఆశయం పూర్తిచేసే ప్రయత్నం మేము చేస్తుంటే తెలుగుదేశం పార్టీ సభ్యులు అడ్డురావడం ఏ మాత్రం క్షమించరాని నేరం, దయచేసి ఆలోచన చేయాలని కోరుతున్నాను . 33,450 క్యూసెక్కుల నీరు అక్కడకు రావాలంటే పోతిరెడ్డి పాడు కెపాసిటీ పెంచాలి, 33,450 క్యూసెక్కుల కెపాసిటీకి తేవాలి . దీనికి 6550 క్యూసెక్కులు పెంచడం ఎందుకంటే, ఆల్‌మట్టి కట్టిన తరువాత ఇదివరకు మాదిరిగా రాకుండా తక్కువకు ఫ్లడ్ వచ్చే అవకాశం ఉంది . కాబట్టి మనం తక్కువ ఉన్నదానిని పెంచాము . ప్రధానమైన విషయం ఏమిటంటే, ఇక్కడనుండి వెళ్లే ఎస్యూర్డ్ వాటర్ కొంతవరకే . ఫ్లడ్ వాటర్ ఎక్కువ . ఇక్కడ నుండి నీళ్లు వెళ్లే అవకాశం ఉన్నాకూడా, I want to make one thing clear. కృష్ణాడెల్టాకు సంబంధించిన ఆయకట్టు మొత్తం, కృష్ణా బేసిన్ రైతేరియన్ రైట్స్ అందరికంటే ఎక్కువగా ఉంది . ఇది ప్రతి ఒక్కరు మనం ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా గమనించాలి . We all have to protect this right. మనం కాదని అన్నా సుప్రీంకోర్టు వూరుకోదు . మాకు లోయర్ రైతేరియన్ ఉంది, తప్పకుండా మొదటి క్రాప్‌కు జూన్‌లో అని కృష్ణా ప్రాంతానికి సంబంధించిన ఏ ఒక్క రైతు కోర్టుకు వెళ్లినా వారికి సంబంధించిన ఆయకట్టు తప్పనిసరిగా ప్రొటెక్ట్ చేయాల్సిన అవసరం ఉందని చెబుతారు . కృష్ణా డెల్టా మనం కట్టలేదు, సర్ ఆర్థర్ కాటన్ ఎప్పుడు 150 సంవత్సరాల క్రింద కట్టిన కృష్ణాడెల్టాను , కాకపోతే పైన ప్రాజెక్టులు వచ్చాయి కాబట్టి రైట్ లేదు అనడానికి లేదు . కృష్ణాకు సంబంధించిన బచావత్ అవార్డులో చెప్పిన మేరకు ఎస్యూర్డ్ వాటర్ ఏ ప్రాజెక్టులకయితే ఉందో, నాగార్జున సాగర్, బీమా, ఎస్ . ఎల్ . బి . సి కి గానీ , మాధవరెడ్డి కెనాల్‌కు గానీ వాటికి ఇచ్చిన ఎస్యూర్ వాటర్ ఉంది . ఆ మేరకు వారికి రైట్ ఉంది . తుంగభద్ర కె . సి కెనాల్ గానీ వీటికి సంబంధించిన రైట్స్ వున్నాయి దానిని కాదని అనడానికి ఎవరికీ వీలులేదు . వారి హక్కులకు ఏ మాత్రం భంగం కాకుండా వచ్చిన అదనపు జలాలు ఇరిగేషన్‌కు డైవర్ట్ చేయడానికి అవకాశం ఉంటుంది కానీ మరొక్కటి కానే కాదు అనే విషయాన్ని చాలా గట్టిగా చెప్పాము . ఇంత చేస్తున్న ప్రయత్నం ఏమిటంటే సముద్రంలో కలిసిపోతున్న నీటిని , ఆల్ మట్టి కట్టిన తరువాత నీళ్లు ఎక్కడ వస్తున్నాయి అని అంటున్నారు . ఆల్ మట్టి కెపాసిటీ ఎంతని అడుగుతున్నాను . 120 టిఎంసి గా ఉంది . గడచిన నాలుగయిదు సంవత్సరాలలో కొన్ని కారణాల వలన , ఆ కారణాలు ఏవో నాకు తెలియదు గానీ, శ్రీశైలం లోకి వచ్చిన నీళ్లను గురించే మాట్లాడుదాము .

**మ.1.40**

అధ్యక్షా, శ్రీశైలం లోకి వచ్చిన నీటి గురించి మాట్లాడదాము. శ్రీశైలం లోకి వచ్చిన నీరు అంటే మనకు ఎలొకేటెడ్ వాటర్ 800 టి.ఎం.సి. అనుకుంటే, అందులో మనకు ఇంటర్నల్ జనరేషన్ ఎంతో కొంత వుంటుంది. But most of the water comes from river Krishna only. దీనికి సంబంధించి 2000 సంవత్సరం నుంచీ కొంత తగ్గిపోయిందే తప్ప, 2000

సంవత్సరం వరకూ బాగానే వస్తూ వచ్చింది. శ్రీశైలంలోకి వచ్చిన నీరు గురించి చెప్పాల్సి వస్తే, 1999 నుంచీ నేను పైకి వెళుతున్నాను. 1658, 1185, 1004, 580, 2036, 1268, 941, 1619, 1508, 1066, 1468 -- ఆ విధంగా వచ్చింది.

ఆల్‌మట్టి డ్యాంలో ఒకవేళ దాని ఫుల్ కెపాసిటీ అయిన 120 టి.ఎం.సి. లు స్టోర్ చేసుకున్నా కూడా మనకు ఇంటర్నల్ జనరేషన్ 200 టి.ఎం.సి.లు వుందని అనుకున్నా కూడా 600 టి.ఎం.సి. ల కంటే ఎక్కువగా శ్రీశైలంలోకి వచ్చిన నీరే లెక్క. గడచిన 4, 5 ఏళ్లుగా ఆల్‌మట్టి డ్యామ్ కట్టడం ఒకటి, కృష్ణాలో వరదలు రావడం తగ్గిపోవడం – ఈ రెండు కారణాల వల్లా ప్రధానంగా లోటు కనపడుతోంది తప్ప, గడచిన 35 సంవత్సరాలలో 7 సంవత్సరాలు తప్ప, మనకు రావలసిన దాని కంటే ఎక్కువే వచ్చాయి. బాగా ఇబ్బందులు పడుతున్న వారిని చూసాను.

నీళ్ల వచ్చే ప్రాజక్టులన్నీ డిజైన్ చేసినవి 75 శాతం డిపెండబిలిటీ వుండేవే. ప్రతి 100 సంవత్సరాలలో 75 సంవత్సరాలు తప్పనిసరిగా నీళ్ల వస్తాయని అనుకుంటే, పోనీ ఆ 75 సంవత్సరాలలో 50 సంవత్సరాలో, 40 సంవత్సరాలో ఖచ్చితంగా నీళ్ల వస్తాయని అనుకుంటే, ప్రతి 4 సంవత్సరాలలో 2 సంవత్సరాలో, ఒక సంవత్సరమో నీరు వస్తే, ఎంత పెద్ద అడ్వాంటేజ్ వుంటుంది, గ్రౌండ్ వాటర్ లెవెల్ పెరుగుతుంది, బ్రతకడానికి అవకాశం వుంటుంది, పోయే ప్రాణాలను నిలబెట్టడానికి అవకాశం వుంటుంది. దీని గురించి రామారావు గారు నిర్మాణం చేసిన బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ ఫీడింగ్‌కు, దానికి అవసరమైన కెపాసిటీ మేరకు నింపాలని పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌ను రూపొందించే ప్రయత్నం చేస్తుంటే మీరేమో మీటింగులు పెట్టారా, ఎప్పుడు చేసారు, అర్ధరాత్రి ఎవరూ చూడకుండా దీనికి సంబంధించిన జి.ఒ.లు ఇష్యూ చేసారు, 13 రోజులలో ఎట్లా చేసారని అంటారు.

ఇది 13 రోజుల చరిత్ర కాదు, ఎక్కడి నుంచో వచ్చింది. ఎంత కాలం నుంచో వచ్చింది. మన పూర్వీకులు ధాతు కరువు 1876 వ సంవత్సరంలో వచ్చిందని చెబుతారు. రాయలసీమ ప్రాంతంలో కొన్ని లక్షలాది మంది చనిపోయారు. ఆ రోజు బ్రిటిష్ ప్రభుత్వం అధికారంలో వున్నపుడు వారికి కూడా కొంత బాధ వేసింది. దీనికి సంబంధించి, Sir Mechanzi conceived a project to irrigate 36 lakh acres land in Rayalaseema Region upon rivers Krishna, Tungabhadra and Penna as back as in the year 1919 and the proposals were approved in the year 1947. 1919లో ప్రపోజల్ ఇస్తే, 1947లో, అంటే కొత్తగా మనకు స్వాతంత్ర్యం వచ్చినపుడు అప్రూవ్ అయిందట.

Sir, the Committees listed below stressed that there is no other alternative than making the best use of water resources in river Krishna for the purpose of irrigation in Rayalaseema Region and Krishna is the only perennial river that flows in this region. Sir, Penna is not a perennial river, Chitravati is not a perennial river and Papagni is not a perennial river. So, Krishna is the only perennial river which can give some relief to this area.

ఎన్ని కమిటీలో వున్నాయి. 1927లో సీడెడ్ డిస్ట్రిక్ట్స్ జరిగేషన్ కమిషన్. 1937లో పరమేశ్వరన్ పిళ్లే కమిటీ, 1938 లో ఫామిన్ కోర్ రివిజన్ కమిటీ, 1939 లో సీడెడ్ డిస్ట్రిక్ట్స్ ఇరిగేషన్ కమిటీ, 1941లో సీడెడ్ డిస్ట్రిక్ట్స్ ఎకనామిక్ డవలప్‌మెంట్ బోర్డ్స్, 1942 లో తిరుమల అయ్యంగార్ కమిటీ, 1947లో కమిటీ ఆఫ్ శ్రీ సి.పి. సుబ్బారావు డవలప్‌మెంట్ కమిషన్, 1949లో రాయలసీమ డవలప్‌మెంట్ బోర్డ్, 1951లో కృష్ణా పెన్నార్ స్కీమ్, 1953లో భట్టాచార్య కమిషన్, 1953 లో కోస్లా కమిటీ, 1954లో పిచ్చిరెడ్డి కమిషన్. ఇన్ని రకాలుగా కమిషన్లు అన్నీ రిపోర్టులు ఇచ్చిన తరువాత, 1977వ సంవత్సరంలో, through GO MS No. 499, I & P Department, Dt. 21-6-77, orders were issued to construct a Head Regulator and approach channel at Pothireddipadu near Srisailam Irrigation Project, costing about Rs.2 crores. The location of the Regulator was finalized by Sri KR Chudamani, Divisional Special Officer, Water Resources. Foundation stone was laid on 15-6-1977 by Sri Jalagam Vengala Rao, Chief Minister of Andhra Pradesh.

అధ్యక్షా, దాని తరువాత జరిగిన బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ గురించి చెప్పాను. ఇన్ని రకాలుగా ఆలోచన చేసి, వీరందరి ఆలోచనలకూ అద్దం పట్టేటట్లు మేము ఒక మంచి పని చేస్తూంటే, దానిని అభినందించే కార్యక్రమాన్ని చేయాలి మీరు. తెలంగాణా రాష్ట్ర సమితి అంటే ...I can understand their philosophy. ఎప్పుడూ ఏ రకమైన అవసరం వచ్చినా, ఏ కార్యక్రమం జరిగినా, తెలంగాణాకు అన్యాయం జరిగిపోతోందని చూపించడం వారి ఫిలాసఫీ. I am not disputing that. ఆ రకమైన ఆలోచనా విధానం వారికి వుంటుంది. That is their political philosophy. I am not ready to talk anything about it. కాని తెలుగుదేశం పార్టీకి ఏమైందని అంటున్నాను. రామారావు గారు పునాది రాయి వేసిన బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్‌కు నీరు ఇప్పించే కార్యక్రమాన్ని మేము చేస్తూంటే, దానికి మీరు సంతోషించకుండా, చనిపోయిన రామారావు గారి ఆత్మ క్షోభకు గురయ్యేలా ప్రవర్తిస్తున్నారు. ఇప్పటికీ రామారావు గారిని ఒదిలిపెట్టరా ?

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

అధ్యక్షా, మొత్తం మీద ఒకటి మనవి చేయాలి. అవసరమైన మేరకు కృష్ణా డెల్టాకు, నాగార్జునసాగర్ డెల్టాకు పూర్తి స్థాయిలో వారి అవసరాలను తీరుస్తూనే పోలవరం నుంచి ఇప్పుడు నీరు తీసుకురావాలనే ప్రయత్నం చేస్తున్నాము. కృష్ణా డెల్టాకు ఇవ్వాల్సిన నీటిని పోలవరం ద్వారా గోదావరి నీటిని ఇవ్వగలిగితే, ఆ మేరకు శ్రీశైలం నీటిని ఆదా చేసుకోగలిగితే ఎంత మందికో ఎన్నెన్ని రకాలుగానో మేలు జరుగుతుంది. నల్గొండ జిల్లా, మహబూబ్‌నగర్ జిల్లా, దక్షిణ తెలంగాణాలోని 2 జిల్లాలకు, రాయలసీమలోని 4 జిల్లాలకు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు, మొత్తం 8 జిల్లాలకు ప్రయోజనం చేకూర్చడానికి ఉపయోగపడుతుంది. ప్రకాశం ఎటువంటి జిల్లా? నెల్లూరు ఎటువంటి జిల్లా ? పూర్తిగా శాశ్వతంగా కరువు పీడిత ప్రాంతాలు అవునా కాదా ? ఈ 8 జిల్లాలతోపాటు రంగారెడ్డి జిల్లా, పార్ట్ ఆఫ్ మెదక్ – మొత్తం ఈ 10 జిల్లాలు రాష్ట్రంలో శాశ్వత కరువు పీడిత ప్రాంతాలు అవునా, కాదా ? ఇటువంటి శాశ్వత కరువు పీడిత ప్రాంతాలకు ఎంతో కొంత డబ్బు అదనంగా ఖర్చు పెట్టయినా నీరు తీసుకుపోవడానికి మేము ప్రయత్నం చేస్తుంటే, మేమేదో తప్పు చేస్తున్నాము, ఏదో పాపం చేస్తున్నామని మాట్లాడుతున్నారు.

నేను కడప జిల్లాకు ముఖ్యమంత్రినంటున్నారు. నేను కడప జిల్లాకు ముఖ్యమంత్రిని కాదు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన ముఖ్యమంత్రిని. నేను ముఖ్యమంత్రిగా వున్నంతవరకూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధే నా దీక్ష, లక్ష్యం అనే విషయాన్ని మనవి చేస్తున్నాను. No one can stop this.

(తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

రెచ్చగొట్టే మాటలు మాత్రం మాట్లాడకూడదు. దయచేసి రెచ్చగొట్టే కార్యక్రమాలు చేయకండి. అధ్యక్షా, రామారావు గారి సంగతి కొంచం ప్రక్కన పెడదాము. గాలేరు నగరి సుజల స్రవంతి ప్రాజక్ట్‌కు రేణిగుంటలో 1996 పార్లమెంటు ఎన్నికల కంటే ముందు పునాది రాయి వేసింది, ఆనాటి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అవునా, కాదా ?
మ.1.50

హంద్రీ, నీవ, గాలేరు-నగరి సుజల, స్రవంతికి 11.3.96వ సంవత్సరంలో అనంతపురంలో పునాది రాయి వేసింది ఆనాటిముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు అవునా, కాదా? 11.3.96న అదే రోజున వెలిగొండకి ప్రకాశం జిల్లాకు సంబంధించి పునాదిరాయి వేశారు. కల్వకుర్తి లిఫ్ట్‌కి 5.7.99న ఎన్నికల ముందు ఒక పునాది రాయి వేశారు. గండికోటకి 28.3.96న పునాది రాయి వేశారు. ఇన్ని పునాది రాళ్ల వేసినా దీనికి సంబంధించి నీరు లేకుండా , రాకుండా చేసుకోవాలనే ఉద్ధేశ్యంతో వేశారు. కడదామనా లేక పక్కన పెడదామనా? నీరు ఎట్టి పరిస్థితిలోనూ రావద్దని పోతిరెడ్డిపాడు కెపాసిటిని పెంచే సమస్య ఉండరాదని, దాని కెపాసిటి 11,500 కన్నా ఎక్కువ పోకుండా ఉండాలని ఆలోచన చేశారా? ఇది ఎక్కడి న్యాయం? ప్రతిపక్ష పార్టీలో ఉండి ఈ రోజు ఆ మాట అంటే అభ్యంతరం లేదు. వారు అధికారంలో ఉన్నప్పుడు చేయాలి. చేయలేదు.

మేము చేస్తూ ఉంటే సంతోష పడలేదు. కనీసం ఊరుకోవడం అయినా నేర్చుకోవాలి. ఇది పద్ధతి కాదు. కనీసం ఊరుకునేందుకయినా ఆలోచన చేయమంటున్నాను.

సమగ్రమైన ఇన్వెస్టిగేషన్ తరువాత పూర్తి స్థాయిగా ఎక్కడెక్కడ మిస్సింగ్ లింక్స్ ఉన్నాయో చూడాలి. 26 పెండింగ్ ప్రాజెక్ట్స్ కడుతున్నామంటే , హంద్రీ నివ సుజల స్రవంతి, వెలిగొండ నల్గొండకి సంబంధించి టన్నల్ మొదలైనవి వీటిలో భాగం అవునా, కాదా?వీటన్నింటికి నీరు కావాలంటే, మేము ఏదో ప్రయత్నం చేస్తూ ఉంటే ఇలా మాట్లాడడం ఏమిటి? ఎక్కడయినా మిస్సింగ్ లింక్స్ చూస్తాము. పోతిరెడ్డిపాడు నుండి బనకచర్లకి 33,500 క్యూసెక్కుల కెపాసిటి కట్టారు. పోతిరెడ్డిపాడు నుండి బనకచర్లకు 11,500 ఉంటే దాని కెపాసిటిని పెంచవలసిన అవసరం ఉందా, లేదా? అక్కడి నుండి ఇక్కడికి అప్రోచ్ టన్నల్ రావలసిన అవసరం ఎంతైనా ఉందా, లేదా? ఇక్కడి నుండి అవుకు రిజర్వాయరుకు, అవుకు రిజర్వాయరు నుండి గండికోటకు నీరు తీసుకెళ్లవలసిన అవసరం ఉందా లేదా? ఆ కార్యక్రమాలకు రు.1,120 కోట్లు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇస్తే, ఇది తప్పు చేసినట్లా, పాపమా? మోసం చేసినట్లు, నీటి గజదొంగలనే మాటలు మాట్లాడడం, ఎక్కడి న్యాయం ?

ఈ రాష్ట్రంలో గడచిన 10 సంవత్సరాలు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా 1994 నుండి పూర్తి స్థాయిలో సేద్యపు నీటి రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల ఈ రోజు పూర్తిగా తెలంగాణా కావాలనో, పూర్తిగా రాయలసీమ కావాలనో, పూర్తిగా ఉత్తరాంధ్ర కావాలనే మాటలు వినపడుతున్నాయి. 1994-95లో ఇరిగేషన్ పైన ప్లాన్ ఎక్స్‌పెండిచర్ రు.763 కోట్లు. అది కూడా ఎందుకు వచ్చిందంటే, అంతకుముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి స్పిల్ ఓవర్‌కి రు.763 కోట్లు. దాని తరువాత సంవత్సరం 1995-96లో రు.763 కోట్లల్లా రు.652 కోట్లకి తగ్గింది. తరువాత సంవత్సరం రు.689 కోట్లకి, ఆ తరువాత రు.796 కోట్లు, తరువాత రు.931 కోట్లు, రు.1,075 కోట్లు, రు.1308 కోట్లు, రు.1464 కోట్లు వీరు అధికారంలో ఉన్న చివరి సంవత్సరంలో చేసింది రు.1,528 కోట్లు. సరిగ్గా కాస్ట్ ఎక్స్‌కలేషన్‌కి సరిపడలేదు. ప్రతి సంవత్సరం 5, 10 శాతం ఎక్స్‌కలేషన్ ఉంటుంది. రేట్లు పెరిగే కార్యక్రమం ఉంటుంది. ఆ రేట్ల పెరుగుదలను జాగ్రత్తగా గమనించలేదు.

కేవలం ప్రతి సంవత్సరం విదిలించినట్లు, ఎదిరించినట్లుగా 5, 10 శాతం పెంచుకుంటూపోయి ఏ ఒక్క ప్రాజెక్ట్‌ను సక్రమంగా పట్టించుకోలేక పోయారు. కాబట్టి ఈ రోజు ఎక్కడ పడితే అక్కడ ఉమ్మడి రాష్ట్రాలు మాకు మేలు జరుగుతుందనే ఉద్దేశ్యంతోనే ప్రత్యేక రాష్ట్రాల ఆలోచనలు, ఉద్యమాలు వచ్చాయి. గడచిన సంవత్సరం రోజులుగా మేము అధికారంలోకి వచ్చాము. దేవుడి దయ వల్ల ప్రజలు అధికారాన్ని మాకు ఇచ్చారు. ప్రత్యేక తెలంగాణా వస్తుందో, లేదో ఆ విషయాన్ని కేవలం శ్రీమతి సోనియాగాంధిగారి నిర్ణయానికి వదిలిపెట్టాము. టిఆర్ఎస్ కూడా అలాగే వదిలి పెట్టింది. మేము ఏమి అనుకున్నామంటే, మాకు ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని, అధికారాన్ని వినియోగించి ఎట్టి పరిస్థితుల్లోనయినా సేద్యపు నీటి రంగానికి పెద్ద పీట వేయాలని అనుకున్నాము. అత్యంత ప్రధానంగా ఆ కార్యక్రమాన్ని చేస్తున్నాము. వారున్న చివరి సంవత్సరంలో రు.1500 కోట్లయితే, మేము వచ్చిన తరువాత మొదటి సంవత్సరంలోనే ఖర్చు పెట్టింది రు.3,330 కోట్లు.

ఈ సంవత్సరం రు.6,600 కోట్లు ఖర్చు పెడుతున్నాము. వచ్చే సంవత్సరం రు.10 కోట్లు, బడ్జట్ శాంక్షన్ చేసుకుంటున్నాము. తరువాత సంవత్సరం రు.12,000 కోట్లు, ఆ తరువాత రు.13,000 కోట్లు చేసుకుంటాము. ఈ ఐదు సంవత్సరాల్లో మేము మాట చెప్పిన మేరకు రు.46,000 కోట్లు తప్పకుండా ఖర్చు పెట్టి ఈ రాష్ట్రానికి సంబంధించిన ప్రతి పెండింగ్ ప్రాజెక్ట్ కూడా పూర్తి చేసే కార్యక్రమం తప్పకుండా చేయాలనేది మా దీక్ష. అందుకు దీనిని జలయజ్ఞం అన్నాము. ఇరిగేషన్ మిషన్ అన్నాము. ఇందులో ఏ మాత్రమూ తేడా ఉండరాదనే ఉద్దేశ్యంతో ఉన్నాము. ప్రతీ నెలా కనీసం ఒక్క జిల్లాకయినా వెళ్లి చేస్తున్న ప్రాజెక్టుల నాణ్యతకానీ, మంచి చెడు, ముంపుకు గురి అవ్వడం వల్ల రీహ్యాబిలిటేషన్ క్రమంగా జరుగుతుందా, లేదా,

ప్రాజెక్ట్‌కి సంబంధించి ల్యాండ్ అక్విజిషన్ జరుగుతుందా, లేదా క్షుణ్ణంగా పరిశీలించి, ప్రతీ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలన చేయడానికి పారదర్శకంగా ప్రెస్‌ని కూడా పెట్టుకుంటున్నాము.

నేను స్వయంగా ముఖ్యమంత్రిగా ప్రతి నెలా ఒక జిల్లాకయినా వెళ్లి ప్రాజెక్ట్ మిషన్, జలయజ్ఞానికి సంబంధించి రెవ్యూ చేసే కార్యక్రమం చేస్తున్నామని మరొకసారి మనవిచేస్తున్నాను. 40,000 క్యూసెక్కుల కెపాసిటీతో అక్కడ ఫ్లడ్ ఫ్లో కెనాల్ వస్తుందంటే అందులో అష్యూర్డ్ వాటర్ కేవలం 30, 40 టియంసి అయినా, మిగిలింది ఫ్లడ్ వాటర్ అయినా ఆ నీరు క్రింద డెల్టా నాగార్జునసాగర్‌కిగానీ, ఏ ఒక్క అష్యూర్డ్ వాటర్, బచావత్ ట్రిబ్యునల్ ప్రకారంగా అష్యూర్డ్ వాటర్ ఇచ్చినా, ఏ ప్రాజెక్ట్‌కి ఒక్కచుక్క కూడా తక్కువ కాకుండా చేసి మిగిలిన నీటిని మాత్రమే తీసుకునే కార్యక్రమం జరుగుతుందితప్ప మరొకటి కాదు. ఇందులో ఏ ఒక్కరూ అనుమానం పెట్టుకోవడానికి వీలు లేదని ప్రజలకు మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః వివరంగా చర్చ జరిగింది. క్లారిఫికేషన్ ఫ్లోర్ లీడర్స్ అడుగుతారు. ముందుగా లీడర్ ఆఫ్ ది అపోజిషన్ మాట్లాడతారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః ఈనాడు ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఒక్కసారి హిస్టారికల్‌గా ఆలోచించవలసిన అవసరం ఉంది. ఇందులో ఎన్.టి.రామారావుగారి పేరు వారు తీసుకువచ్చారు. మొట్టమొదట ఈ రాష్ట్రంలో చూసినట్లయితే, 1983లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత కొంతవరకూ ఇరిగేషన్‌ని...

( అంతరాయం )

మ. 2.00

మిస్టర్ స్పీకర్:– సుదీర్ఘమైన చర్చ జరిగింది. అన్ని పార్టీల లీడర్లు క్లారిఫికేషన్స్ అడగడానికి మాత్రమే పర్మిషన్ ఇస్తానని చెప్పాను.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య :– అధ్యక్షా, ఇది చాలా ప్రాధాన్యత ఉన్న విషయం. దీని విషయంలో రెండో అభిప్రాయం లేదు. ఇప్పటికే సమయం రెండు గంటలయింది. క్లారిఫికేషన్స్ నిమిత్తం 5, 10 నిమిషాల తీసుకొంటే బాగుంటుంది. సుదీర్ఘంగా మాట్లాడాల్సి వస్తే రేపు చర్చ పెట్టండి. అభ్యంతరం లేదు. మీరు సభని వాయిదా వేయండి. రేపు మళ్లీ చర్చ కనసాగిస్తే వారు మాట్లాడవచ్చు. ఇంకెవరైనా మాట్లాడవచ్చు. మళ్లీ వాటికి సమాధానం చెప్పుకొందాము.

MR. SPEAKER: The House is adjourned to meet again at 4.30 p.m., today.

(Then the House adjourned at 2.01 p.m., to meet at 4.30 p.m., today, i.e., 6th October, 2005)

(The House re-assembled at 04.30 PM with the Hon'ble Speaker in the Chair)

(The House re-assembled at 04.30 PM with the Hon'ble Speaker in the Chair)

## ప్రకటన

MR. SPEAKER: I am to announce to the House that the following Bills will be taken up by the Assembly tomorrow the 7th October, 2005 in the evening sitting:

1. The Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2005 (LA.Bill No.31 of 2005).

2. The Andhra Pradesh Court Fees and Suits Valuation (Amendment) Bill, 2005 (LA.Bill No.32 of 2005).

3. The Andhra Pradesh State Council of Higher Education (Amendment) Bill, 2005 (LA.Bill No.43 of 2005).

4. The Andhra Pradesh Entertainments Tax (Amendment) Bill, 2005 (LA.Bill No.33 of 2005).

5. The Andhra Pradesh Entertainments Tax (Second Amendment) Bill, 2005 (LA.Bill No.34 of 2005).

6. The Andhra Pradesh Entertainments Tax (Third Amendment) Bill, 2005 (LA.Bill No.35 of 2005).

The Amendments to the Bills will be received upto 10.00 AM tomorrow, the 7th October, 2005.

## ప్రభుత్వ బిల్లులు

**1. 2005, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు ఎయిడెడ్ విద్యాసంస్థల ఉద్యోగుల (వేతన క్రమబద్ధీకరణ )బిల్లు (2005/ఎల్.ఎ.బిల్లు నెం.15)**

**2. 2005, ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యా ఉపాధ్యాయులు, ఇతర ఉద్యోగుల (ప్రస్తుతమున్న సర్వీసు కేడర్ల రద్దు , నియామకం, సర్వీసు నిబంధనల క్రమబద్ధీ కరణ )బిల్లు (2005/ఎల్.ఎ.బిల్లు నెం.16 ) (ఆమోదించబడినవి)**

The Minister for School Education will move the Motion for taking into consideration of the Andhra Pradesh Private Aided Educational Institutions Employees (Regulation of Pay) Bill, 2005 (LA.Bill No.15 of 2005) and also the Andhra Pradesh School Education Teachers and other employees (Abolition of existing Service Cadres and Regulation of Recruitment and Conditions of Service) Bill, 2005 (LA.Bill No. 16 of 2005).

శ్రీమతి ఎన్. రాజ్య లక్ష్మి :అధ్యక్షా, రాష్ట్రంలోని ప్రైవేటు ఎయిడెడ్ విద్యా సంస్థలలోని బోధన మరియు బోధనేతర ఉద్యోగుల వేతన స్థిరీకరణ, ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ పథకం, కెరీర్ అడ్వాన్స్‌మెంట్ పథకం మరియు పింఛను ప్రయోజనాల నిమిత్తం ఎయిడెడ్ సర్వీసును లెక్కించడానికి, దానికి సంబంధించి అనుషగికమైన విషయాలకు సంబంధించిన బిల్లు నెంబరు 15ను పరిశీలనలోకి తీసుకోవలసిందిగా ప్రతిపాదిస్తున్నాను.

అధ్యక్షా, ప్రభుత్వ పాఠశాలల్లోను, మండల పరిషత్తు, జిల్లా పరిషత్తు పాఠశాలల్లోనూ పని చేస్తున్న ఉపాధ్యాయుల, పాఠశాల విద్యాశాఖలోని ఇతర ఉద్యోగుల సర్వీసు కేడర్లను పునర్ వ్యవస్థీకరిచి తిరిగి ఏర్పాటు చేయడానికి, అందుకు సంబంధించిన లేదా వాటి అనుబంధ విషయాలను పొందు పరచడానికి ఉద్దేశించిన బిల్లు నెంబరు 16 ను పరిశీలనలోకి తీసుకోవలసిందిగా ప్రతిపాధిస్తున్నాను.

MR. SPEAKER: Motions moved.

Now discussion on consideration of the Bills.

శ్రీ వి. నరేందర్ రెడ్డి(మహబూబాబాద్) : అధ్యక్షా, పాఠశాల మంత్రి గారు ప్రవేశపెట్టిన ఈ బిల్లును మేము కొంత వరకు మాత్రమే బలపరుస్తున్నాము. ఎందుకంటే దీనిలో కొన్ని సవరణలు చేయవలసిన అవసరం ఉంది. టిడిపి పార్టీ పరంగా మేము ఈ బిల్లులో కొన్ని మార్పులు చేర్పులు సూచిస్తున్నాము. ప్రెయివేటు ఎయిడెడ్ విద్యా సంస్థలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు అన్ ఎయిడెడ్ పాఠశాలలలో ఒకప్పుడు పని చేసిన ఉపాధ్యాయులు, ఈ నాడు ఎయిడెడ్ పాఠశాలలో పనిచేస్తున్నప్పటికీ, వారి ఆనాటి సర్వీసును నిష్ప్రయోజనం చేస్తూ అసెంబ్లీలో ప్రతిపాదించిన ఈ బిల్లు, ఎయిడెడ్ టీచర్సుకు తీవ్ర నష్టం కలిగించే విధంగా ఉంది. కాబట్టి ఈ చట్టాన్ని 1980 నుండి అమలు చేసే నిర్ణయాన్ని ఉప సంహరించుకోవాలని

మేము ప్రతిపాదిస్తున్నాము. 25 సంవత్సరాల క్రితం చేసిన ఈ సర్వీసు చట్టానికి, హైకోర్టు నుంచి ఏదయితే నిర్ణయం ప్రభుత్వానికి వ్యతిరేకంగా వచ్చింది అన్న ఉద్దేశ్యంతో ఇంతకు ముందు జెఏసి ఉద్యోగులు కూడా పోరాటం చేసి ఈ డిమాండుపై సాధించుకున్న యాక్టు అది. ఆ 9/2000 యాక్టును వారు తెచ్చుకున్నారు. అప్పుడ ఆ యాక్టు తెచ్చుకున్నారు. దానిని కూడా రద్దు చేయాలనే ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్న దానిని మేము వ్యతిరేకిస్తున్నామని తెలియజేసుకుంటున్నాను.

ప్రైయివేటు ఎయిడెడ్ పాఠశాలలో వేలాది మంది సిబ్బంది వున్నారు. వాయిదాల పద్ధతిలో ఈ ప్రభుత్వం వారిని వేధించడం సమంజసం కాదు. వారి ఆందోళనను మనం కన్సిడర్‌లోకి తీసుకోవాలని చెప్పి తమకు తెలియజేసుకుంటున్నాను. ప్రైయివేటు ఎయిడెడ్ స్కూల్సులో అసలు టీచర్సు ఎంత మంది ఉన్నారు? ఆ టీచర్సు యొక్క అసలు లెక్కలు కూడా ప్రభుత్వం వద్ద ఖచ్చితంగా లేనట్లు మాకు తెలుస్తున్నది. కాబట్టి, అన్ ఎయిడెడ్ స్కూల్సు నుంచి ఎయిడెడ్ స్కూల్సులోకి మార్చబడ్డ స్కూల్సులో ఉన్న సిబ్బంది సంఖ్యను గురించి సభకు తెలియజేస్తే బాగుంటుందని మంత్రి గారికి తెలియజేస్తున్నాను. ఎందుకంటే చాలా మంది అన్ ఎయిడెడ్ స్కూల్సు నుంచి ఎయిడెడ్ స్కూల్సులోకి వచ్చిన వారు చాలా మంది ఉన్నారు. వారందరికీ నష్టం జరిగేలాగా ఉంది. ఇందులో స్పష్టంగా ఇంతకు ముందు ఉన్న సర్వీసు రూల్సును అంతకు ముందు ఈఅన్ ఎయిడెడ్ స్కూల్సులో ఉండి, ఇప్పుడు ఎయిడెడ్ స్కూల్సులోకి కొందరు వచ్చారు. అంతకు ముందు వారి అన్ ఎయిడెడ్ స్కూలులో పనిచేశారు. కాబట్టి వారి ఆ సర్వీసును కౌంట్ చేయవద్దు అని ప్రభుత్వం అనుకుంటున్నది ఇది మంచి పద్ధతి కాదు. ఎందుకంటే కొద్దోగొప్పో జీతానికి ఎన్నో సంవత్సరాలుగా పని చేస్తున్న వారిని ఆసర్వీసు రూల్స్ కాదనే పద్ధతిగా ఇది ఉంటుంది. ఇది పద్ధతి కాదు.

ఎయిడెడ్ స్కూల్సులో పనిచేస్తున్నవారు, అన్ ఎయిడెడ్‌గా చాలా రోజులుగా పని చేసి, ఎయిడెడ్ స్కూల్సులోకి మారిని వారిని ఇప్పుడు వారి అన్ ఎయిడెడ్ స్కూలు సర్వీసును కౌంటు చేయము అని , పెన్షన్ కౌంటు చేయము అని అనడం పద్ధతి కాదు. ఎందుకంటే ఈనాడు విద్యార్థులను తయారు చేసే పెద్ద సంస్థ అది. దేశ భవిష్యత్తును నిర్ణయించే సంస్థలో ఉన్న వారికి అన్యాయం జరిగితే రేపు విద్యా ప్రమాణాల మీద కూడా ఈ ప్రభావం పడే అవకాశం ఉంది. కాబట్టి దీని గురించి మీరు ఆలోచించాలి. దీని మూలంగా ప్రభుత్వానికి భారం అవుతుందని వారు అంటున్నారు. ఇప్పటికే రూ. 33 కోట్ల రూపాయల భారం అవుతోంది. ఇక ముందు కూడా కాకుండా ఈ భారాన్ని తగ్గించుకోవాలి. లేకపోతే డెవలప్‌మెంట్ తగ్గిపోతుందని వారు నోట్‌లో చూపించారు. అది వాస్తవం కాదు. ఎందుకంటే వచ్చే ప్రతి రూపాయి కూడా ఈ విద్యార్థులకు బోధన చేసే సిబ్బందికే మనం వెచ్చిస్తున్నాము. అది వేస్టు అని దయచేసి ప్రభుత్వం ఆలోచించవద్దని తమరికి తెలియజేస్తున్నాను. ముఖ్యంగా ఈ నాడు సర్వీసు రూల్సు కిందకు వచ్చినప్పుడు కూడా మండల పరిషత్తు, జిల్లా పరిషత్తు స్కూల్సులో ఉమ్మడి సర్వీసుల కిందకు తెచ్చి, గిరిజన సంక్షేమ శాఖకు సంబంధించినవి కానీ, మునిసిపల్ కార్పొరేషన్‌కు సంబంధించిన స్కూల్‌లో కానీ ఇలాంటివి అన్నింటినీ దీనిలోకి తీసుకు రాలేదు. ప్రె సిడెంట్ యాక్టులో అది క్లియర్‌గా ఉందని తెలుస్తున్నది. కాబట్టి దయచేసి వీరు అందరూ ఉపాధి ఏకీకృత సర్వీసు రూల్సు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిల్లులో గిరిజన పాఠశాలలో, శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులను చేర్చాలని కూడా మేము ప్రతిపాదిస్తున్నాము. ప్రభుత్వ పాఠశాలలు, మండల పరిషత్తు , జిల్లా పరిషత్తు పాఠశాలలోని ఉపాధ్యాయులను , జిల్లా విద్యా శాఖలోని ఇతర ఉద్యోగులకు, ఇతర శాఖలోని ఉద్యోగులకు వర్తింప చేస్తున్న సర్వీసు రూల్సు ఏవైతే ఉన్నాయో వాటిలో వారిని కూడా చేర్పించాలని, అలా చేరిస్తే బాగుంటుందని మా పార్టీ ప్రతిపాదిస్తున్నది. గిరిజన శాఖ యాజమాన్యంలోని పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు కూడా ప్రభుత్వోద్యోగులే కనుక ఇతర లోకల్ కేడర్ ఆర్గనైజేషన్ కూడా జి.ఓ 551/ తేది 24.5.1976 జరిగింది అన్నారు. ఇప్పటికి దాదాపు 25 , 30 సంవత్సరాల నుంచి వారు ఈ రోజు వరకూ సర్వీసు రూల్సులోకి రావడం లేదు. వీరు ఇతరులు దాదాపు 10 వేల వరకు ఇలాంటి గిరిజన పాఠశాలలో పనిచేసే సిబ్బంది ఉన్నారు. దాదాపు 90 శాతం గిరిజనులు. నిజమే గిరిజన ప్రాంతాలలో మారుమూల ప్రాంతాలలో పని చేస్తున్న వారికి ఈ సర్వీసు రూల్సు వర్తింప చేసే విధంగా ఈ బిల్లును తీసుకు రావలసిన అవసరం ఎంతైనా ఉంది.

సా.4.40

ఈ ప్రతిపాదిత బిల్లులోని సెక్షన్.1 (2), సెక్షన్.2(4) మరియు (5), సెక్షన్.3(1), సెక్షన్.5(1)లలో గిరిజన సంక్షేమ పాఠశాలల ఉపాధ్యాయులను, మునిసిపల్ ఉపాధ్యాయులను చేర్చేవిధంగా దీంట్లో ఎమెండ్‌మెంట్ చేయాలని తెలియచేసుకుంటున్నాను. ఈనాడు విద్య అవసరం ఎంతైనా ఉన్నది. ఈనాడు 2010 సంవత్సరం లోపల సర్వశిక్షా అభయాన్‌క్రింద 14 సంవత్సరాలలోపు వయసున్న పిల్లలందరినీ బడికి పంపించాలనే కార్యక్రమం తీసుకున్నాము. ఆ కార్యక్రమంద్వారా ఉద్దేశింపబడిన ఫలితాలను సాధించాలంటే దానిని సక్రమంగా నడిపించవలసిన బాధ్యత మనపై ఉన్నది. సర్వశిక్షా అభయాన్‌క్రింద సెంట్రల్ గవర్నమెంట్‌నుండి విపరీతంగా ఫండ్స్ వస్తున్నాయి. ప్రాపర్‌గా వాటిని మానిటర్ చేయలేకపోతున్నందునే చాలా జిల్లాల్లో డబ్బులు ఖర్చుకాకుండా మిగిలిపోతున్నాయి. కాబట్టి వాటి మీద కూడా కొంత కాన్‌సన్‌ట్రేట్‌చేయాలి. విద్యాపరంగా మనం తీసుకునే ప్రతి చర్యా ఉపాధ్యాయులను కూడా సంతృప్తిపరచేవిధంగా ఉండాలి. గతంలో ప్రతిపక్ష నాయకులుగా ఉన్నప్పుడు పెద్దలు రాజశేఖరరెడ్డిగారు మాట్లాడుతూ ఈ బిల్లు చాలా అన్యాయమైన బిల్లు అని, సరైన బిల్లు కాదని మాట్లాడారు. అటువంటి వ్యక్తి ఈరోజు ఇదే బిల్లును తీసుకువచ్చి బోధనాసిబ్బందికి ఇబ్బంది కల్గించేవిధంగా చేయటం సరికాదని తెలియచేసుకుంటూ మాపార్టీ తరపున ఈ బిల్లులో తెలియచేసినట్టి సవరణలు చేయాలని కోరుకుంటున్నాము. మీ ఉద్దేశ్యం కూడా చెబితే బాగుంటుందని మంత్రిగారికి విన్నవించుకుంటున్నాను. మంత్రిగారు తెలియచేసిన తరువాత క్లారిఫికేషన్స్ నిమిత్తమై మరలా మాట్లాడతామని తెలియచేసుకుంటున్నాము.

శ్రీమతి ఎస్. స్వర్ణసుధాకర్: ఆంధ్రప్రదేశ్ ఎయిడెడ్ విద్యా సిబ్బంది వేతన క్రమబద్ధీకరణ చట్టం, 2000లోని 9వ చట్టాన్ని రద్దుచేయటంద్వారా వేతన స్థిరీకరణ, ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ పథకం, కెరీర్ అడ్వాన్స్‌మెంట్ పథకం మరియు పింఛన్ ప్రయోజనాల కొరకు మాత్రమే ఎయిడెడ్ సర్వీసెస్ లెక్కించాలని ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. ఒకవేళ ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ విద్యాసంస్థలలో పనిచేసే సిబ్బంది అన్‌ఎయిడెడ్ సర్వీస్‌ను లెక్కలోకి తీసుకుంటే ప్రభుత్వంమీద భారీగా భారంపడుతుందనేది అందరికీ తెలిసిందే. గతంలో జారీచేసిన జి.ఓ.ఎం.ఎస్. నంబరు.341 ఉత్తర్వుల అమలువల్ల రాష్ట్ర ఖజానాపై రూ.33 కోట్ల భారంపడిందనే విషయం చాలావరకు అందరికీ తెలిసే ఉంటుంది. ఈ సందర్భంగా వాస్తవ పరిస్థితులు ఒక్కసారి పరిశీలించవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని నేను భావిస్తున్నాను. గత ప్రభుత్వ పాలనలో తీవ్రమైన రాజకీయ ఒత్తిడులకు లొంగటంవలన, రాజకీయ జోక్యంవలన అనేక విద్యాసంస్థలను ఎయిడెడ్‌గా గుర్తించారు. ఎప్పుడైతే విద్యాసంస్థలు ఎయిడెడ్‌గా గుర్తించబడినవో అప్పుడు నలుగురు సిబ్బంది ఉన్నచోట పదిమంది ఉన్నట్లు చూపించి తద్వారా ఆయా పాఠశాలలు ప్రయోజనం పొందినవి అని చెప్పటానికి ఎన్నో ఉదాహరణలను మనం చెప్పుకోవచ్చును. గవర్నమెంట్‌నుండి ఎయిడ్ లభిస్తుందని తెలిసిన తరువాత ఆ పాఠశాలలో విద్యాప్రమాణాలు బాగా తగ్గటమేకాకుండా ఒక్కో పోస్ట్‌ను ఒక లక్షనుండి మూడు లక్షలవరకు అమ్ముకున్న దాఖలాలు చాలాచోట్ల కన్పించాయి. దీనివల్ల ప్రభుత్వంపై మోయలేని భారంపడింది. ఎన్నో ఏళ్లనుండి ఆ పాఠశాలలో పనిచేసిన సిబ్బందికి కూడా న్యాయం జరగకుండా ఉండే పరిస్థితి కూడా ఏర్పడింది. కాబట్టి ఈ విషయంలో విద్యాశాఖ గత ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులపై సమగ్రమైన విచారణ జరిపించాలని నేను కోరుతున్నాను. ఇకముందు ఎటువంటి అవినీతి, అక్రమాలు జరగకుండా ఉండాలంటే ప్రతి జిల్లాలో జిల్లాకలెక్టర్ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్‌ద్వారా ఎయిడెడ్ పాఠశాలల పనితీరు, సిబ్బంది సంఖ్య, వారి సర్వీస్, అన్ని వివరాలను శ్రద్ధగా పరిశీలించి వాటికి ప్రభుత్వంద్వారా ఎయిడ్ ఇప్పించగలిగితే ఫర్వాలేదు. దానివల్ల ప్రభుత్వానికి ఎటువంటి భారంపడదు అనుకుంటే అప్పుడు మాత్రమే ఎయిడ్ ఇవ్వాలి. ఏవేవో ఒత్తిడులవల్ల ఎయిడ్ ఇవ్వటంవలన ప్రభుత్వానికి భారంపడుతుంది.

మనం డబ్బు ఖర్చుచేస్తున్నప్పటికీ అవి అందవలసినవారికి అందటంలేదు. ఈ విషయం విద్యాశాఖామంత్రిగారు గుర్తుంచుకుని ఇకముందు ఎటువంటి తప్పులు జరగకుండా జాగ్రత్తపడాలి. ఎయిడెడ్ పాఠశాలలో విద్యాప్రమాణాలను మెరుగుపరచవలసిన అవసరం ఎంతో ఉంది. ఎయిడెడ్ పాఠశాల సిబ్బందికి ఇతర సిబ్బంది మాదిరిగానే జీతభత్యాలను కూడా

పెంపొందించాలి. ఈ పని చాలా కష్టమైనదని అనుకోవచ్చు. అయితే ఇక్కడ ఎవరికిపడితే వారికి పెంచకుండా ఏయే పాఠశాలలైతే సక్రమంగా పనిచేస్తాయో ఆ పాఠశాలలకు మాత్రమే ఎయిడ్ మనం ఇప్పించగలిగితే తప్పకుండా దానివల్ల ప్రభుత్వానికి భారంపడదు. విద్యాప్రమాణాలు తప్పనిసరిగా మెరుగుపడతాయి. ప్రభుత్వం తరపున ఎన్నోవిధాల రాయితీలు కల్పిస్తున్నాము. అయితే అవి సక్రమంగా చేరవలసినచోటుకు చేరటంలేదు. అవి సక్రమంగా పనిచేయాలంటే పాఠశాలలపై విద్యాశాఖాధికారులు, మంత్రిగారు ఇంకా ప్రత్యేకమైన దృష్టిని కేంద్రీకరించాలి. ఆంధ్రలోగాని, రాయలసీమలోగాని విద్యాప్రమాణాలు తెలంగాణా ప్రాంతంకంటే కొంత మెరుగ్గానే ఉంటాయి. ఈ పరిస్థితిని మెరుగుపరచాలంటే తెలంగాణా పాఠశాలల మీద కూడా ఎక్కువ దృష్టిని కేంద్రీకరించి ఎక్కడైతే విద్యాప్రమాణాలు దిగజారాయో అక్కడ వీలైనంతవరకు పెంపొందించటానికి తగిన శ్రద్ధ తీసుకోవాలి. మన ముఖ్యమంత్రిగారు ఏ సదుద్దేశ్యంతో అయితే గవర్నమెంట్‌నుండి వచ్చిన ప్రతి పైసా సక్రమంగా సద్వినియోగపరచుకోవాలని చెప్పారో ఆవిధంగా విద్యాశాఖ ప్రయత్నిస్తే తప్పకుండా సత్ఫలితాలు కలుగుతాయని ఆశిస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ కె. లక్ష్మణమూర్తి: అధ్యక్షా, ప్రైవేట్ ఎయిడెడ్ విద్యాసంస్థలలో బోధన, బోధనేతర ఉద్యోగుల వేతన స్థిరీకరణ, ఆటోమేటిక్ అడ్వాన్స్ పథకం, కెరీర్ అడ్వాన్స్‌మెంట్ పథకం, పింఛనుకు సంబంధించి పాఠశాల విద్యాశాఖామాత్యులు ఇచ్చిన 3/2005 ఆర్డినెన్స్, బిల్లు నంబరు.15ను సి.పి.ఐ.(ఎం) పార్టీ వ్యతిరేకిస్తున్నది. ఎందుకంటే 1980వ సంవత్సరంలో ఇచ్చిన మెమో నంబరు.3866/ఎఫ్.2/786/విద్య/10-01-1980ని ఇరవై అయిదు సంవత్సరాల తరువాత రద్దుచేయటం చాలా దుర్మార్గం. ఏదో అంశంపైన గత ప్రభుత్వం 2000 సంవత్సరంలో యాక్ట్.9 తీసుకువచ్చినప్పుడు దానిపై శాసనసభలో చర్చ జరిగినది. ఆ సందర్భంలో నాటి ప్రతిపక్ష నాయకులుగా ఉన్న నేటి ముఖ్యమంత్రిగారు మట్లాడుతూ యాక్ట్ 9/2000 సరైనది కాదని, చాలా దుర్మార్గమైన చర్యగా ఆనాడు అభివర్ణించిన పరిస్థితి ఉన్నది. వారే ఈనాడు ఈ ప్రభుత్వంలో ఈ చర్యకు పూనుకోవటం ఏవిధంగా సమంజసమో ఒక్కసారి ఆలోచించాలి. యాక్ట్ 9/2000కు భిన్నంగా రాష్ట్ర హైకోర్ట్ కూడా ఒక తీర్పును ఇచ్చింది. రిట్ పిటిషన్ నంబరు.199038/2000, 26-07-2001 ద్వారా ఒక తీర్పు ఇచ్చింది. దాని ప్రకారం అన్‌ఎయిడెడ్ సర్వీసెస్ కూడా అన్ని రాయితీలకు, స్కీమ్‌లకు పరిగణించాలని అందులో పేర్కొనటం జరిగింది. ఆ తీర్పుతోపాటు జె.ఎ.సి. రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేసిన సందర్భాలు కూడా మనం చూశాము. ఆ నేపథ్యంలో వారు యాక్ట్ 9/2000కు వెనుకటి తేది అంటే 10-01-1980 నుండి కాకుండా ప్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌ను యాక్ట్ తేదీనుండి కల్పిస్తూ తిరిగి 2002లో యాక్ట్ 5/2002 తీసుకురావటం జరిగింది. యాక్ట్ 5/2002కు భిన్నంగా వెనుకటి తేదీనుండి అమలయ్యేవిధంగా దీనిని తీసుకోవటం ఏమేరకు సమంజసమో ప్రభుత్వం ఆలోచించాలి. దీనివల్ల ఎయిడెడ్ ఉపాధ్యాయులకు తీవ్రమైన నష్టం జరుగుతుంది. ప్రైవేట్ విద్యాసంస్థలలో వేలాదిమంది సిబ్బందిని గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వం వాయిదా పద్ధతులలో వేధించటం అనేది, తరచుగా వారు ఆందోళనలు చేసేవిధంగా చేయటం అనేది సరైనది కాదు. ప్రభుత్వం ఇచ్చే సౌకర్యాలు వెనక్కు గుంజుకోవటం సరైనది కాదని మాపార్టీ భావిస్తున్నది. ఈ బిల్లును పునఃపరిశీలించి ఉపసంహరించేందుకై చర్యలు తీసుకోవాలని మా పార్టీ డిమాండ్ చేస్తున్నది.
సా.4.50

రెండవ బిల్లు గురించి చెప్పాలంటే ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ రూల్స్‌కు సంబంధించి......... మా సి పి ఎం పార్టీ ఆహ్వానిస్తూనే అందులో చేర్చవలసిన కొన్ని అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను. ఈ రోజున ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలతో పాటు విద్యా శాఖలోని సిబ్బందిని కూడా ఈ ఏకీకృత సర్వీస్ రూల్స్‌లోకి చేర్చడం జరిగింది. అదే సందర్భంలో మిగతా పాఠశాలలో పని చేస్తున్న సిబ్బందిని మాత్రం ఇందులో చేర్చకపోవడమనేది చాలా అన్యాయం. అదే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది ఐ టి డి ఎ ల పరిధిలోని గిరిజన సంక్షేమ పాఠశాలలో పని చేస్తున్న పది వేల మంది ఉపాధ్యాయులున్నారు. వారు అనేక సందర్భాలలో ఏకీకృత సర్వీస్ రూల్స్ పరిధిలోకి తమను కూడా తీసుకురావాలని పోరాటాలు చేస్తున్న పరిస్థితి వుంది. వారిని చూస్తే వారు కూడా ప్రభుత్వోద్యోగులే. మరి జి ఒ ఎం ఎస్ నెం .515, తేది 14.5.1976 మేరకు వారిని లోకల్ కేడర్ ఆర్గనైజేషన్‌గా గుర్తిస్తూ గవర్నర్ గారు ఇచ్చిన ఉత్తర్వులను కూడా మనం పరిశీలించవలసిన అవసరముంది. మరి వారిని 1976

నుండి ఈ రోజు వరకు అంటే సుమారు 30 సంవత్సరాల నుండి సర్వీస్ రూల్స్ లేకుండా , ఉద్యోగ భద్రత లేకుండా, అభద్రతా భావంలో వున్న పరిస్థితిని మనం చూశాము. అందుకనే వారిని కూడా ఇందులో చేర్చవలసిన అవసరముంది. అలా వారిని కూడా ఇందులో చేర్చడానికి ప్రభుత్వానికున్న ఇబ్బందులేమిటో వివరించవలసిన అవసరముంది. అలాగే స్థానిక సంస్థలలో పని చేస్తున్న ఉపాధ్యాయులందరినీ ఒకే గొడుగు క్రిందికి తీసుకురావాలన్న ఉద్దేశంతో ఈ ఏకీకృత సర్వీస్ రూల్స్‌ను తీసుకురావడం జరిగింది. మునిసిపల్ కార్పోరేషన్లను మనం స్థానిక సంస్థలుగా భావించడం జరుగుతున్నది. మునిసిపల్ టీచర్లను మాత్రం ఈసర్వీస్ రూల్స్ పరిధిలోకి తీసుకురాకపోవడమనేది చాలా అన్యాయం. వారిని కూడా ఈ యాక్ట్ పరిధిలోకి తీసుకొస్తే తప్ప వారికి న్యాయం జరిగే అవకాశం లేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రతిపాదించిన ఈ బిల్లు 16/2005 లోని సెక్షన్1, క్లాజ్ 2లోనూ, సెక్షన్ 2, క్లాజ్4 మరియు 5 లోనూ, సెక్షన్ 3 లోని క్లాజ్ 1 లోనూ, సెక్షన్ 5, క్లాజ్ 1లోనూ, గిరిజన సంక్షేమ పాఠశాలలనూ, అలాగే మునిసిపల్ పాఠశాలలను కూడా చేర్చాలని చెప్పి మా సి పి ఎం పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాము. ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

శ్రీ పాయం వెంకటేశ్వర్లు : అధ్యక్షా, గౌరవ మంత్రి గారు ప్రవేశపెట్టిన ఈ బిల్లు అన్ ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులకు సంబంధించినది. రాష్ట్రంలో ఏ డిపార్ట్‌మెంటులోనూ లేని విధంగా ప్రైవేట్ ఎయిడెడ్‌పాఠశాలలో అన్ ఎయిడెడ్ పోస్టుల భర్తీ ప్రభుత్వ విద్యాశాఖ ద్వారా మంజూరు చేయడం జరుగుతుంది. ఇట్టి పోస్టులకు సంబంధించి బాలుర పాఠశాలలకు సంబంధించి ఐదు సంవత్సరాలు, బాలికల పాఠశాలలకు సంబంధించి మూడు సంవత్సరాలు ఓరియంటల్ పాఠశాలలకు సంబంధించి నాలుగు సంవత్సరాల వరకు ప్రభుత్వం గ్రాంట్లు ఇవ్వడమనేది వుంది. దీనికి సంబంధించి ఆయా పాఠశాలల మేనేజ్‌మెంట్లు మాత్రమే ఆ జీతభత్యాలకు సంబంధించిన డబ్బు భరించవలసిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం ఈ విధంగా మేనేజ్‌మెంట్ల దగ్గర అగ్రిమెంట్ చేసుకోవడం జరుగుతోంది. కాని ప్రభుత్వం ఈ గ్రాంట్లను రిలీజ్ చేయడంలో సంవత్సరాలు గడుస్తున్న సందర్భాలలో ఈ గ్రాంట్లు పొందిన తరువాత సదరు ఉపాధ్యాయులకు అన్ ఎయిడెడ్ సర్వీస్‌ను లెక్కించరు. వార్షిక ఇంక్రిమెంట్లను కలుపుకొని ఫిక్స్ చేసి దీనిలో ఇస్తారు. అదేవిధంగా అన్ ఎయిడెడ్ ఉపాధ్యాయులకు సంబంధించి గత ప్రభుత్వం అన్ ఎయిడెడ్ సర్వీస్‌ను, వార్షిక ఇంక్రిమెంట్లను అనుమతించరాదని, ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్‌కు సంబంధించి 10, 15, 22 సంవత్సరాల స్కేల్‌లో 8, 16, 24 సంవత్సరాలుగా లెక్కించరాదని , దీనిని పెన్షన్‌కు పరిగణించరాదని ఆ రోజున ఆర్డినెన్స్ తీసుకొచ్చారు. దీనిపై పాఠశాలల ఉపాధ్యాయులు కోర్టుకు వెళ్లి వారికి అనుకూలంగా ఉత్తర్వులు పొందడం జరిగింది.

జె ఎ సి ఆ రోజున పోరాటాలు చేసి 10.1.1980 నుండి అమలు చేయాలని ఇచ్చిన ఆర్డినెన్స్‌ను తొలగించే పద్ధతిలో ఈ రోజున ఈ బిల్లులో పేర్కొన్నారు. దీనిని ప్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో అనగా 25.4.2000 నుంచి అమలు చేయాలని, అరియర్స్ రికవరీ చేయవద్దని 9960/పిఎస్.1/2001-1, తేది 25.7.2001 ద్వారా సాధించడం జరిగింది. ఈ నేపథ్యంలో కోర్టు వుత్తర్వుల మేరకు కాలేజీ అధ్యాపకులకు జి ఒ నెంబర్ 32, తేది 5.4.2000 ద్వారా అన్ ఎయిడెడ్ సర్వీసులకు వార్షిక ఇంక్రిమెంటు మంజూరు, అడ్వాన్స్‌మెంట్ స్కీమ్‌నకు అన్ ఎయిడెడ్ సర్వీస్‌ను లెక్కించాలని, పెన్షన్‌కు కూడా లెక్కించాలని వుత్తర్వులు ఇచ్చారు. కాని ఈ రోజున ప్రభుత్వం అన్యాయంగా అన్ ఎయిడెడ్ ఉపాధ్యాయులు ఎవరైతే వున్నారో వారికి అన్యాయం జరిగే విధంగా 3/2000 ఆర్డినెన్స్‌ను తెచ్చి అన్ ఎయిడెడ్‌లోపని చేసే ఎయిడెడ్ టీచర్స్ రాష్ట్రం మొత్తం మీద దాదాపు 30వేల మంది వరకు వున్న ఉపాధ్యాయులకు తీరనినష్టం జరిగే ప్రమాదం దీని ద్వారా వుందని అర్థమవుతుంది. ప్రభుత్వ నిబంధనల మేరకు మంజూరు చేసిన అన్ ఎయిడెడ్ పోస్టులలో పని చేసిన వారికి ప్రభుత్వం జీతం ఇవ్వకపోయినా కనీసం వార్షిక ఇంక్రిమెంట్లను నోషనల్‌గా ఇచ్చి వారి సర్వీస్‌ను ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్‌కు, పెన్షన్‌కు వర్తించేటట్లు చేయడం న్యాయంగా వుంటుంది. రికవరీస్ పెట్టడమనేది అన్యాయంగా వుంటుంది. ప్రభుత్వం కేవలం దీని నుండి ఆర్థికంగా నష్టపోతుందన్న వుద్దేశంతో ఈ బిల్లును పెట్టడం జరిగిందని మా యొక్క భావన. దీనికి సంబంధించి దీని వల్ల మేనేజ్‌మెంట్ ఎంత

జీతం ఇస్తే అంత తీసుకొని కొన్ని సంవత్సరాల తరబడి ఆర్థిక ఇబ్బందులకు గుర్తై గ్రాంటులను మంజూరు చేసినప్పటికీ నోషనల్‌గా వున్నటువంటి ఇంక్రిమెంట్లను రద్దు చేస్తూ ఆ రోజున తీసుకొచ్చిన ఈ ఆర్డినెన్స్‌ను చట్టం చేయడానికిఈ రోజున తీసుకొచ్చిన ఈ బిల్లును చట్టం కాకుండా సి పి ఐ పార్టీ తరఫున మేము దీనిని వ్యతిరేకిస్తున్నాము. అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. దేముడుః అధ్యక్షా, వివిధ శాఖలలో వున్న ఉపాధ్యాయులను ఒకే తాటికి తీసుకురావడానికి తీసుకొచ్చిన ఈ బిల్లు మంచిదే. అయితే ఇందులో కొన్ని లోపాలున్నాయి. మన రాష్ట్రంలో వున్న ఉపాధ్యాయులందరూ ఒకే రకంగా లేరు. గవర్నమెంట్ స్కూల్ టీచర్స్ అని, పంచాయతిరాజ్ స్కూల్‌టీచర్స్ అని రకరకాలుగా వున్నారు. అయితే వీరందరికీ జీతాలు గవర్నమెంటే ఇస్తున్నది. అందరికీ జీతం గవర్నమెంటే ఇస్తున్నది కాబట్టి అలాంటి వాటన్నిటినీ ఏకీకృతం చేయాలని ఎస్ టి యూ, అలాగే మిగతా ఉపాధ్యాయ సంఘాలన్నీ ఎవరికి వారు చాలా కాలంగా పోరాటాలు చేశారు.అలా పోరాటాలు చేసిన వారిలో మన శాసన సభలో వున్న ఎమ్ ఎల్ ఎ లు చాలా మంది వున్నారు. అలాంటి వారిలో నేనూ ఒకణ్ణి. కాబట్టి ఈ సందర్భంగా నేను సంతోషిస్తున్నాను. అయితే గత ప్రభుత్వం విడుదల చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ మేరకు జి.ఒ. నెం .538,505 లను హైకోర్టు కొట్టివేసిన నేపథ్యంలో సుప్రీంకోర్టులో ప్రభుత్వం ఎస్.ఎస్.పి వేసింది. ఉపాధ్యాయ సంఘాలు కూడా కోర్టులో వేసారు. కొఠారి కమీషన్ , ఇక్బాల్ కమిటి తదితర కమిటీలు కూడా రాష్ట్రంలో వివిధ శాఖల క్రింద వున్న పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులందరినీ ఒకే గొడుగు క్రిందికి తీసుకురావాలని, వారి సర్వీసులను ఏకీకృతం చేయాలని చెప్పిన నేపథ్యంలో ఆ శాఖలు కూడా వాటినే కోరుకున్నాయి. గతంలో ఇచ్చిన జి.ఓలో ప్రాంతీయీకరణ కాలేదని 505, 538 జి.ఒలను కొట్టివేసారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ప్రభుత్వ, పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్‌ను ఏకీకృతం చేస్తూ ప్రభుత్వం 12/2005 తెచ్చింది. ఇది హర్షనీయం. కాని, ఈ రాష్ట్రంలో ఇంకా మిగతా టీచర్స్ కూడా ఉన్నారు. గిరిజన ఉపాధ్యాయులకు సంబంధించి గిరిజన సంక్షేమ శాఖలో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 9,500 మంది టీచర్స్ పనిచేస్తున్నారు. వీరు గిరిజన విద్యాభివృద్ధి కోసం గత ముప్ఫై సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు. వారికి ఎలాంటి ప్రమోషన్ అవకాశాలు కూడా లేవు. గిరిజన సంక్షేమ టీచర్స్‌కు జి.ఒ.515 తేది. 25.5.1976 ద్వారా రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం లోకల్ క్యాడర్‌గా గుర్తింపు ఇవ్వడం జరిగింది. అలాగే ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ అడ్వైజరీ కమిటీ మీటింగ్ 1.7.2005న మన ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన జరిగింది.

సా.5.00

అధ్యక్షా, మేము పదిహేను మంది ట్రైబల్ ఎం.ఎల్.ఏ.,లము కూడా అడిగాము. గిరిజన టీచర్స్‌ను కూడా ఏకీకృతం చేసేదానిలోకి తీసుకొని, ఇందులో కలపాలని కోరగా, ఏకీకృతం చేస్తామని హామీ ఇచ్చారు. గిరిజన సంక్షేమ టీచర్స్‌ను వీరి శాఖ యొక్క కామన్ సర్వీస్ రూల్స్‌లోకి కలుపుతామనే తీర్మానం కూడా చేశారు. అప్పుడు చేస్తామని ఒప్పుకున్నారు. ఇప్పుడు ఈ బిల్లులో పొందుపరచక పోవడం వల్ల 9,500 మంది టీచర్స్‌కు అన్యాయం జరుగుతుంది. అలాగే ఎయిడెడ్ మునిసిపాలిటీలు కూడా వున్నాయి. వీరందరినీ కూడా ఇందులోకి తీసుకువచ్చినట్లయితే 12, 2005 ఆర్డినెన్స్ నేపథ్యములో 95,96 జీవోలను విడుదల చేశారు. 12, 2005 ఆర్డినెన్స్‌ను చట్టంగా రూపొందించడానికి యాక్చువల్‌గా రాష్ట్రపతి ఉత్తర్వులు పొందాలి. అప్పుడే ఆర్డినెన్స్ అమలులోకి వస్తుంది. తక్షణమే రాష్ట్రపతి, రాష్ట్ర ప్రభుత్వం 12, 2005 ఆర్డినెన్స్ ద్వారా రాష్ట్రములో వున్న పంచాయితీ రాజ్ ఉపాధ్యాయులతోబాటు మునిసిపల్, గిరిజన, ఎయిడెడ్ ఉపాధ్యాయులను కలిపి ఉమ్మడిగా ఏకీకృతం చేసి రూల్స్ పరిధిలోకి తెచ్చి, 371 ఆర్టికల్ మేరకు రాష్ట్రపతి ఆమోదం పొందితే దాదాపు రాష్ట్రములోని నాలుగు లక్షల మంది ఉపాధ్యాయులు ఒకే సర్వీసు రూల్స్ క్రిందకు వస్తారు. ఎన్నో సంవత్సరములుగా కలలు కంటున్న ఉపాధ్యాయ సంఘాల కృషికి ఫలితం కలుగుతుంది. ఉపాధ్యాయులు మానసిక ప్రశాంతతతో బోధన చేస్తారు. ఒకరి మధ్య ఒకరికి వ్యత్యాసాలు వుండవు. ఉపాధ్యాయులందరూ ఒకే జీతం పొందుతారు. అందరికీ ఒకే రూల్స్ వచ్చినట్లయితే వారందరూ సంతోషిస్తారు. తమ ద్వారా గౌరవ మంత్రిగారిని,

ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే ఈబిల్లులో మిగతా ఉపాధ్యాయులను కూడా కలిపి బిల్లు చేయాలని చెప్పి తమరి ద్వారా సవినయంగా మనవి చేస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఈ రోజు ఎయిడెడ్ టీచర్స్ కూడా ప్రభుత్వ విధులు నిర్వర్తిస్తున్నారు. అనగా టీచింగ్‌తోబాటు పార్లమెంట్, అసెంబ్లీ, మునిసిపల్ ఎలక్షన్స్‌కు సంబంధించిన జనాభా లెక్కలను సేకరిస్తూ, ఎటువంటి బత్తెము లేకుండా మిగతా టీచర్స్‌తో సమానంగా పని చేస్తున్నారు. ఈ విషయాలన్నీ తమరికి కూడా తెలుసు. సుమారు మూడు లక్షల మంది ఉపాధ్యాయులలో కేవలం నలభై వేల ఉపాధ్యాయులకు మాత్రమే ఎయిడెడ్, మునిసిపల్, ట్రైబల్ ఉపాధ్యాయులకు ఈ బిల్లు ద్వారా కామన్ సర్వీస్‌ను, ఏకీకృత సర్వీస్ నిబంధనలను వర్తింప చేయలేకపోవడం దురదృష్టకరం. కాబట్టి నేను ప్రభుత్వానికి రికమెండ్ చేసేదేమిటంటే కామన్ సర్వీసు రూల్స్‌ను, ఏకీకృత సర్వీసు రూల్స్‌ను ఎయిడెడ్, మునిసిపల్, ట్రైబల్ టీచర్స్‌కు కూడా వర్తింప చేసి, మన రాష్ట్రములో విద్యాభివృద్ధికి పాటుపడే ఉపాధ్యాయులందరికీ సమాన న్యాయం చేయాలని చెప్పి నేను కోరుతున్నాను. విద్యావ్యవస్థను మొత్తం ఒకే గొడుగు క్రిందకు తీసుకురావాలని ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నానికి మనం కొంత దోహదపడిన వాళ్లము అవుతాము. ఈ రోజు అన్‌ఎయిడెడ్ సర్వీసును టీచర్స్ అపాయింట్‌మెంట్ అయిన తేదీ నుండి కూడా ప్రతి సంవత్సరము వార్షిక ఇంక్రిమెంట్స్‌ను నోషనల్‌గా ఇచ్చి గ్రాంట్ ఇన్ ఎయిడ్ కూడా పోస్ట్‌కు అడ్మిట్ అయిన తేదీ నుండి చూపించినట్లయితే, గ్రాంట్ ఇన్ ఎయిడ్ అడ్మిట్ అయిన తేదీకి పే ఫిక్సేషన్ చేసి, మానిటరింగ్ బెనిఫిట్ ఇవ్వవలసిన అవసరం వుంది. అదే విధంగా పైన చెప్పిన విధంగా అన్‌ఎయిడెడ్ సర్వీస్ వుంది. ఎనిమిది, పదహారు, ఇరవై నాలుగు సంవత్సరముల ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీంకి పరిగణించాలి. గతంలో హైయర్ ఎడ్యుకేషన్ లెక్చరర్స్‌కి జీవో 35 ద్వారా 2004లో విడుదల చేయడం జరిగింది. అదే విధానాన్ని ఈ రోజున స్కూల్ టీచర్స్‌కి, స్కూల్ ఎడ్యుకేషన్‌కి వర్తింప చేయాలని చెప్పి మంత్రిగారిని కోరుతున్నాను. ఆర్డినెన్స్ 3, 2005లో చూపించినట్లుగా 10.1.1980 నుండి గాక ఆర్డినెన్స్ విడుదల అయినప్పటి తేదీ నుండి కూడా దీనిని అమలుచేసి, చట్టములో దీనిని పొందుపరచవలసిందిగా కోరుతున్నాను.

ఈ రోజున అన్‌ఎయిడెడ్ స్కూల్స్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పదవీ విరమణ అనంతరం ప్రధానంగా పెన్షన్ బెనిఫిట్స్‌కు ఒకటే సర్వీసును విధిగా కలపాలని చెప్పి ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ విధంగా కలపడం ద్వారా జనరల్ టీచర్ కూడా తాను పనిచేసిన కాలానికి పదవీ విరమణ అనంతరం వచ్చే బెనిఫిట్స్‌ను లాభంగా గుర్తించే విధంగా సాయపడాలని కోరుతున్నాను. ఈ చట్టాన్ని ఏ న్యాయస్థానంలో కూడా సవాలు చేయకుండా వుండే విధంగా గతంలో ఆర్డినెన్స్‌లో పొందుపరచడం జరిగింది. సర్వీసు విషయంలో గాని, దానికి సంబంధించిన పే ఫిక్సేషన్ కోసం గాని లేక పెన్షన్ బెనిఫిట్స్ కలిపే విషయంలో గాని ఏ ఒక్క కోర్టు కూడా దీనిలో ఇన్‌వాల్వ్ కాకూడదని మనం చెప్పడం జరిగింది. ఈ రోజున టీచర్స్‌కు సంబంధించి ఎయిడెడ్ టీచర్స్ గాని, అన్-ఎయిడెడ్ టీచర్స్ గాని చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఎయిడెడ్ టీచర్స్‌కి సంబంధించి వారికి నాలుగు నెలలకు కూడా శాలరీలు సక్రమంగా అందడం లేదు. ప్రభుత్వ టీచర్స్‌కు ఒకటవ తేదీ, ముప్పయి ఒకటవ తేదీ లేక నెలాఖరులో గాని, నెల మొదట్లో గాని వారికి శాలరీస్ వస్తున్నాయి. ఎయిడెడ్ టీచర్స్‌కి రెండు, మూడు నెలలకొకసారి కూడా మేనేజ్‌మెంట్ శాలరీస్ ఇవ్వడం జరుగుతుంది. దానిని మధ్యలో కొంత చట్టబద్ధము చేసి పూర్తి రక్షణ కల్పించవలసిన అవసరమున్నది. ఈ చట్టము క్రింద మునిసిపల్ ఎయిడెడ్ వారిని ఏకీకృత పరిధిలోకి తీసుకొని రావాలని చెప్పి కోరుతున్నాను. వీరందరికీ వేతనాలు ప్రభుత్వమే భర్తీ చేస్తుంది కాబట్టి వీరందరినీ కూడా ఒకే గొడుగు క్రిందకు తీసుకొని రావాలని చెప్పి కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. వెంకట సుజయ్ కృష్ణ రంగారావు : స్పీకర్ సర్, గౌరవనీయులైన స్కూల్ ఎడ్యుకేషన్ మినిస్టరు గారు ప్రవేశ పెట్టిన రీ-స్ట్రక్చరింగ్ అండ్ రీ-కాన్స్టిట్యూషన్ సర్వీస్ క్యాడర్స్ బిల్లును పూర్తిగా సమర్థిస్తున్నాను.

ఈ బిల్లు ప్రధానంగా తీసుకుంటే మండల పరిషత్, జిల్లా పరిషత్ గవర్నమెంట్ స్కూల్స్‌కు సంబంధించి టీచర్స్ ఏకీకృతనకు సంబంధించిన బిల్లు. ఇంతకు ముందు ఈ మండల పరిషత్, జిల్లా పరిషత్ టీచర్స్ అందరూ కూడా గ్రాంట్ ఇన్ ఎయిడ్‌లో వుండేవారు. 1981వ సంవత్సరములో జీవో నెంబరు 168 ద్వారా మండల పరిషత్ టీచర్స్, జిల్లా పరిషత్ టీచర్స్ అందరూ ఈ జీవో ద్వారా ప్రొవిన్షియలైజ్ చేయడమైనది. ఎప్పుడైతే ఈ టీచర్స్‌ను ప్రొవిన్షియలైజ్ చేయడమైనదో వీరంతా కూడా ఈ గవర్నమెంట్ టీచర్స్‌తో బాటు సమానంగా శాలరీస్, డ్యూటీస్ వున్నాయి. గవర్నమెంట్ స్కూల్ టీచర్స్ ఏమేమి డ్యూటీస్ చేసేవారో, అవే డ్యూటీలను వీరు కూడా చేయడం జరుగుతుంది. డ్యూటీలలోను, శాలరీస్‌లలోను సమానంగా వున్నారనే ఉద్దేశ్యముతో 1998వ సంవత్సరములో ఆనాటి ప్రభుత్వం రెండు జీవోలు 505, 538 ద్వారా ఈ సర్వీసు కండిషన్స్‌ను జిల్లా పరిషత్ టీచర్స్, మండల పరిషత్ టీచర్స్, గవర్నమెంట్ స్కూల్ టీచర్స్‌కు సర్వీసు కండిషన్స్‌లో యూనిఫార్మిటీ తెద్దామనే ఉద్దేశ్యముతోనే ఈ రెండు జీవోలను మంజూరు చేయడమైనది. అయితే ఆ రోజు హైకోర్టు ఈ రెండు జీవోలను క్వాష్ చేసినందున ఇంప్లిమెంట్ చేయడానికి వీలుపడలేదు. ఎప్పుడైతే ఈ జీవోలు ఇంప్లిమెంట్ కాలేదో ఈ మండల పరిషత్, జిల్లా పరిషత్ టీచర్స్‌ను కలిపితే 93 శాతం వున్నప్పటికీ ఈ గవర్నమెంట్ టీచర్స్ కేవలం 7 శాతం మాత్రమే వున్నప్పటికీ అనేక డిస్‌పారిటీస్ ఈ రెండు రకాల టీచర్స్ మధ్యన వుండేది. ముఖ్యంగా ప్రమోషన్స్ విషయంలో ఈ జిల్లా పరిషత్ టీచర్స్, మండల పరిషత్ టీచర్స్‌తో నష్టపోయారనే భావన మనకు డెఫినిట్‌గా కలుగుతుంది. మండల పరిషత్, జిల్లా పరిషత్ టీచర్స్ కేవలం హెడ్ మాష్టర్ స్థాయి వరకే ప్రమోషన్ చెందగలిగేవారు. కాని గవర్నమెంట్ టీచర్స్‌ను చూసుకుంటే కొన్ని సంవత్సరాలలో స్టేట్ డైరెక్టర్స్‌గా కూడా వారు రిటైరైన సందర్భాలు మనకు ఎన్నో కనిపిస్తున్నాయి. ఈ రోజున స్కూల్ ఎడ్యుకేషన్‌కి ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చింది. ఈ ప్రాధాన్యతలో తీసుకుంటే కొన్ని కీలకమైన పోస్టులైనటువంటి యంఈఓ.,లు డిఈఓల పోస్టులను నింపలేని పరిస్థితిలో ప్రభుత్వం వుంది. 2003వ సంవత్సరములో డియస్‌సి.,కి క్వాలిఫై అయిన తరువాత సుమారు 16,449 మంది వున్నారు. వీరందరినీ కూడా అపాయింట్‌మెంట్ చేయడానకి వీలుపడలేదు.

సా.5.10

సర్వీస్ రూల్సు జి.ఒ.538 సెక్షన్ అయింది. వారికి సర్వీసు రూల్సు లేదు. వీళ్లకు అపాయింట్‌మెంట్ చేయడానికి వీలు లేదు. 16వేల మందిని అపాయింట్‌మెంట్ చేయడానికి లేకపోతే స్కూల్ ఎడ్యుకేషన్ పిల్లలకు ఎలా చెబుతాము? వీటిని మైండ్‌లో పెట్టుకొని ఫ్రెష్ జి.ఒ.95, 96 ద్వారా ఈ బిల్లు ద్వారా ప్రమోషన్సు రేషనలైజేషన్‌కు నాయకులుగా మంచి విద్యను మన రాష్ట్రంలో స్కూలు పిల్లలకు ఇవ్వాలని ఈ బిల్లును ప్రవేశపెట్టారు. కాబట్టి దీనిని బలపరుస్తున్నాను. ఇతర మెంబర్సు చెప్పినట్లుగా ఒక సూచన. ట్రైబల్ టీచర్సు మారుమూల ప్రాంతాలలో అనేక ఇబ్బందులు పడి పిల్లలకు చదువు బోధిస్తున్నారు. కాబట్టి మంత్రిగారు వారి మీద సానుభూతి చూపించి త్వరలో ఇంకో బిల్లు తెచ్చి వారికి కూడా ఈ సర్వీసు రూల్సు అప్లై అయ్యేలా చేస్తే బాగుంటుంది. ఈ మంచి బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి: బిల్లు-16 ను దాదాపు సభ్యులందరూ హర్షించడం జరిగింది. చాలా సంతోషము . దీనిని ఆమోదించడానికి సిద్ధంగా ఉన్నారు. బిల్ నెం .15ను దాదాపు ప్రతిపక్ష సభ్యులు వ్యతిరేకించడం జరిగింది. కొంత శాంతంగా ఆలోచిస్తే ఈ బిల్లును కూడా సభ్యులందరూ హర్షిస్తారని నమ్ముతున్నాను. ఈ రెండు బిల్లుల మీద నరేంద్ర రెడ్డిగారు, స్వర్ణ సుధాకర్‌గారు, లక్ష్మణమూర్తిగారు, దేముడుగారు, కిషన్ రెడ్డిగారు, సుజయ్ రంగారావుగారు మాట్లాడారు. గౌరవ సభ్యులు శ్రీ నరేంద్ర రెడ్డి మాట్లాడుతూ ఈ బిల్లు ఎయిడెడ్ టీచర్సుకు వ్యతిరేకమయిందిగా చెప్పడం జరిగింది. ఇది ఎంత మాత్రము నిజం కాదు. ప్రయివేటు సర్వీసు నుండి ఎయిడెడ్ సర్వీసెస్‌కు వచ్చిన ఉపాధ్యాయులకు పే ప్రొటెక్షన్‌కు సంబంధించి 1980లో ఇచ్చిన మెమోను చాలా మంది దుర్వినియోగం చేయడం జరిగింది. అందువల్ల ప్రతి సంవత్సరం ప్రభుత్వం రు.33 కోట్లు అదనపు భారం

పడుతుందని సభ్యుల దృష్టికి తేవడం జరిగింది. దీనిని నివారించడానికి ఈ బిల్లు తీసుకురావడం జరిగింది. దీని వల్ల ప్రభుత్వ ధనం ఆదా అవుతుంది . ఎవరికీ నష్టం జరగదని తెలియ చేస్తున్నాను. ఎయిడెడ్ పాఠశాలలో ఎంతమంది టీచర్సు పని చేస్తున్నారని అడిగారు. 22450 మంది ఎయిడెడ్ ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. మున్సిపల్ టీచర్సు 9867 మంది పని చేస్తున్నారు. గిరిజన ఉపాధ్యాయుల గురించి చాలామంది చెప్పారు. గిరిజన ఉపాధ్యాయులను ఏకీకృత సర్వీసులోకి తేవడానికి ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదు. కొన్ని సాంకేతిక కారణాల దృష్ట్యా ఇది సాధ్యం కాదని చెప్పడం జరిగింది. తరువాత దీనిని పరిశీలనలోకి తీసుకొని పరిశీలిస్తామని సభాముఖంగా చెబుతున్నాను. గౌరవ సభ్యురాలు స్వర్ణ సుధాకర్ మాట్లాడుతూ ఈ బిల్లు ఉద్దేశ్యాన్ని సమర్థించారు. గ్రాంట్ ఇన్ ఎయిడ్‌లో జరిగే మోసాల గురించి చెప్పారు. 1980 జరిగే మెమో ఎలా మోసం చేస్తున్నారని చెప్పారు. గ్రాంట్ ఇన్ ఎయిడ్ పోస్టులను ఎలా మంజూరు చేయాలనే సూచనలు చేశారు. వాటిని విద్యా విద్యా ప్రమాణాలు పెంచాలని అన్నారు. ఈ విషయమై కృషి చేస్తానని తెలియచేస్తున్నాను. తెలంగాణా ఉపాధ్యాయులపై దృష్టి పెట్టమన్నారు. తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు. లక్ష్మణ మూర్తిగారు ఈ బిల్లును వ్యతిరేకించారు. వారు పాత బకాయిలను గురించి అడిగారు. ప్రస్తుతం బిల్లులో పాత బకాయిలను రికవరీ చేయడం లేదు. ఈ విధానాన్ని గౌరవ సభ్యులు గమనించాలి. ఈ బిల్లు ఎవరిని వేదించడానికి ఉద్దేశించింది కాదు. ఇది ప్రభుత్వ ధనం దుర్వినియోగం కాకుండా అరికట్టడానికి చేసింది. ఉపాధ్యాయులు మాత్రమే ఏకీకృత సర్వీసులో చేర్చి సిబ్బందిని వదలి వేశారని అన్నారు. భోదనేతర సిబ్బంది లోకల్ బాడీస్‌లో ఉన్నారు. వారిని ఈ సర్వీసులోకి తేవడం కుదరనందున వదలి వేయడం జరిగింది. మున్సిపల్ సర్వీసు వారిని ఇందులో చేర్చడం కాని పరిగణనలోనికి తీసుకోలేదని సభ్యులకు తెలియచేస్తున్నాను. తాటి వెంకటేశ్వర్లుగారు మాట్లాడుతూ ఎయిడెడ్ ఉపాధ్యాయులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. దానికి అంతకుముందు వివరణ ఇచ్చాను. దేముడుగారు మాట్లాడుతూ గిరిజనులను ఏకీకృత సర్వీసులో చేర్చమన్నారు. దానికి సంబంధించి ఇంతకుముందే పరిశీలిస్తామని తెలిపాను. కిషన్‌రెడ్డిగారు మాట్లాడుతూ టీచర్సు ప్రయివేటు సర్వీసెస్‌ప్రమోషన్, ఆటోమాటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ పెన్షన్ బెనిఫిట్సు అడిగారు. 1999లో పిఆర్‌సిలో ప్రస్తావించారు. ప్రయివేటు సర్వీసెస్‌కు ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ ఇవ్వడం సముచితం కాదని చెప్పడం జరిగింది. సుజయ్ రంగారావుగారు ఈ బిల్లును సమర్థించారు. వారికి నా కృతజ్ఞతలు . రాష్ట్రంలో 9867 మంది మున్సిపల్ టీచర్సు, 9805 మంది గిరిజన టీచర్సు ఉన్నారు. మెజారిటీ టీచర్సు ప్రధాన సమస్య ఏకీకృత ఏర్పాటు చాలాకాలంగా పెండింగులో ఉంది. అందువల్ల ప్రస్తుత బిల్లును వారికి అనుగుణంగా సమర్థించడం జరిగింది. ఈ బిల్లు సుమారు 4లక్షల మందికి సంబంధించింది. వారు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వ పంచాయితీరాజ్ ఏకీకృత సర్వీసు కోసం గత ఏడాదిగా కసరత్తు చేసి అందరికి ఆమోదయోగ్యంగా తీసుకురావడం జరిగింది. ఉపాధ్యాయ ఏకీకృత సర్వీసు లేకపోవడం వారి ప్రమోషన్లలో బదిలీలలో అసమానతలు ఏర్పడుతున్నాయని వారు ఆందోళన చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే. గౌరవ సభ్యులు ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించి సంతోషం కలిగించాలని కోరుతున్నాను.

శ్రీ వి. నరేంద్ర రెడ్డిః ఎయిడెడ్ స్కూలులో జరుగుతున్న వాటిని చెప్పారు. ఎంత తప్పు జరుగుతుందో దానిని సరిదిద్దుకోవాలి. ఎయిడెడ్ ఖాళీలను డిఎస్‌సి వారితో ఫిలప్ చేస్తే బాగుంటుంది. అప్పుడు ఈ ప్రాబ్లమ్ రాదు. ఎయిడెడ్ పోస్టులు అమ్ముకుంటున్నారని వచ్చింది. కాబట్టి డిఎస్‌సిలో మిగిలిపోయిన అభ్యర్థులు ఉన్నారు. విద్యా ప్రమాణాలు పాటించే వ్యక్తులు కాబట్టి క్వాలిఫైడ్ కాబట్టి వారిని ఇందులో అపాయింట్ చేస్తే బాగుంటుంది. మంత్రిగారు దాని గురించి ఆలోచించి ఈ బిల్లులో పెడితే ఎయిడెడ్ స్కూల్సును కంట్రోల్ చేయడానికి అవకాశం ఉంటుంది.

సా.5.20

ఇప్పుడున్న ముఖ్యమంత్రిగారు గతంలో వ్యతిరేకించలేదని మంత్రిగారు చెప్పారు. ఆయన ప్రతిపక్షంలో ఉన్నపుడు ఇక్కడ వచ్చిన బిల్లులను చాలా వరకు గట్టిగా వ్యతిరేకించారు. అదే వ్యక్తి ఇప్పుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత సమర్థిస్తూ మాట్లాడుతున్నారు. ఆయన మాట్లాడినవన్నీ రికార్డుల్లో ఉన్నాయి, ఆ రికార్డుల్లో ఉన్న వాటినే గౌరవ సభ్యులు కోట్ చేయడం జరి

గింది. సంఖ్యాబలం ఉంది కాబట్టి ఈనాడు మీరు బిల్లులను పాస్ చేసుకుంటూ పోతున్నారు. ఆరోజు ప్రతిపక్షంలో ఉన్నపుడు మాట్లాడిన మాటలకు, ఇప్పటి మాటలకు వ్యత్యాసం ఒకసారి గమనించాలని కోరుతున్నాను.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ, ఏదైతే గతంలో చట్టం చేశారో దాన్ని దుర్వినియోగం చేశారు, దీని వల్ల ప్రభుత్వానికి ఆర్థిక భారం పడకూడదనే ఉద్దేశ్యంతో ఈ చట్టం తెస్తున్నామనే మాట చెప్పారు. గతాన్ని మనం ఒకసారి చూస్తే, హైకోర్టులో తీర్పు రావడం జరిగింది. ఏవైతే ఈ బెనిఫిట్స్ ఉన్నాయో వాటిని టీచర్స్ అందరికీ వర్తింప జేయాలని, ఎవరైనా కొంతమంది దుర్వినియోగం చేస్తే చేసి ఉండవచ్చు, వాళ్ల వరకే గాకుండా మొత్తం అందరికీ కూడా ఇవి వర్తింపజేసే విధంగా హైకోర్టు జడ్జిమెంటు ఇచ్చిన విషయాన్ని చెబుతున్నారు, అది దీంట్లో ఉంది. కాని వేతన సవరణ సంఘం ఆబ్జెక్ట్ చేసింది కాబట్టే ఈ బిల్లును తెచ్చినట్లుగా కనబడుతోంది. ఎందుకంటే ఏవైతే సర్వీసెస్ ఉన్నాయో వాటికి సంబంధించి పెన్షన్స్ తదితర విషయాలు వేతన సవరణ సంఘ ప్రొవిజన్స్‌లో లేవు కాబట్టి వాటి వల్ల ప్రభుత్వానికి ఆర్థిక భారం పడుతుందని పిఆర్‌సి చెబుతోంది కాబట్టి ఆ తర్వాతే ఈ చట్టం తీసుకొచ్చినట్లు స్పష్టంగా అర్థం అవుతోంది. టీచర్స్ కోర్టుకు వెళ్లారు, ఏదైతే గతంలో 2000 సంవత్సరంలో చేసిన చట్టం ద్వారా రికవరీ చేయించడం మంచిది కాదని చెప్పడం, బెనిఫిట్స్ టీచర్స్ అందరికీ వర్తింపజేయాలని స్పష్టంగా హెకోర్టు ఫుల్ బెంచ్ తీర్పు ఇచ్చినట్లు ఇందులో ఉంది. ఆర్థిక భారమనే కారణంతో రూ. 33, 35కోట్లు అవుతుందనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈవిధంగా వ్యవహరిస్తోంది. కొన్ని లక్షల మంది టీచర్స్‌కు సంబంధించిన సమస్య ఇది. కాబట్టి వారికి ఈ బెనిఫిట్స్ అందే విధంగా, అమలయ్యే విధంగా చేయాలని చెప్పి నేను కోరుతున్నాను.

అదే విధంగా ఎయిడెడ్ స్కూల్స్‌లో ఉన్న టీచర్ పోస్టులకు సంబంధించి ఏవైతే ఖాళీలున్నాయో వాటిని ప్రత్యేకంగా ఒక రిక్రూట్‌మెంట్ ఏజన్సీ ద్వారా భర్తీ చేయాలి. ఏవిధంగానైతే మున్సిపల్ స్కూల్స్‌కు సంబంధించి టీచర్స్ రిక్రూట్‌మెంటును కలెక్టర్ ఆధ్వర్యంలో చేస్తారో అదే విధంగా ఈ ఎయిడెడ్ స్కూల్స్ విషయంలో కూడా రిక్రూట్‌మెంట్ చేపట్టే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా ఉందా? ఎందుకంటే ఎయిడెడ్ స్కూల్స్‌లో మనం చూస్తున్నాం, అక్కడ నిరుద్యోగులకు అన్యాయం జరుగుతోంది. నియామ కాలు జరిగే సమయంలో ఎవరో ఒక జిల్లా అధికారిని పంపిస్తారు, ఆయన అక్కడుండే కమిటీ వారు కూర్చుని వాళ్లకు కావలసిన వాళ్లను ఎంపిక చేసుకుంటారు, లక్షల రూపాయలు చేతులు మారుతున్న పరిస్థితులున్నాయి. ఆవిధంగా జరగకుండా జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్‌ను పెట్టి ఆ పరిధిలో ఉన్న ఎయిడెడ్ స్కూల్స్‌లో టీచర్స్‌ను రిక్రూట్ చేసే విధంగా ప్రభుత్వం ఆలోచన చేయా లని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రిగారికి ఒకవైపు కృతజ్ఞతలు, రెండో వైపు తప్పకుండా వ్యతిరేకత చెప్పవలసిన అవసరం వుంది. ట్రైబల్ ఏరియాస్‌లో పని చేసే ఉపాధ్యాయులను ఇందులోకి తీసుకోవడంలో తప్పు లేదు కదా ! వాళ్ల సర్వీసెస్ కూడా వీళ్ల సర్వీసెస్‌తో కలిపితే నష్టం లేదు. దానికి మరొక బిల్లు తీసుకరానవసరం లేదు. మనం వెళ్లలేని ప్రాంతాలకు వెళ్లి వాళ్లు చదువు చెబుతున్నారు. ఈ డిస్క్రిమినేషన్ సరైనది కాదు.

దయచేసి మనమందరమూ ఆలోచించవలసిన అంశమేమంటే, విద్యకు సాలీనా రూ. 33 కోట్లు ఎక్కువ అవుతుందట ! ఎక్కువ అవుతుంది కాబట్టే 1980 నుంచి రెట్రోస్పెక్టివ్ ఎఫెక్ట్ పెట్టామన్నారు, అప్పటి నుంచి కట్ చేస్తాం గాని ఇప్పుడు వసూలు చేయమనే మాట చివరన పెట్టారు. పాపం, కడియం శ్రీహరిగారు గతంలో పెట్టి భంగపడి, హైకోర్టుకు పోయి దాని తర్వాత ఇంకొక బిల్లు పెడితే, ఇప్పుడు అమ్మగారు ఆ ఒక్క మాట మాత్రం పెట్టడం జరిగింది. రెట్రోస్పెక్టివ్ ఎఫెక్ట్ ఎందుకు? వాడికి వచ్చే రాయితీలు పోవా? You are elected from this year, మీ గవర్నమెంటు ఇప్పుడే ఎగ్జిస్టెన్స్‌లోకి వచ్చింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ చూస్తామంటే గుడ్డొచ్చి పిల్లను వెక్కిరించినట్లవుతుంది. ఇదెలా న్యాయమవుతుంది? ఇది సరైనది కాదు, ఆలోచించవలసిన అవసరం వుంది.

అధ్యక్షా, నాకు అర్థం గాక అడుగుతున్నాను. అసలు విద్యకు మన కేటాయింపులు ఎన్ని? కేరళ గవర్నమెంటు ఎడ్యుకేషన్ మీద ఎంత ఖర్చు పెడుతోంది? మనం ఎంత ఖర్చు పెడుతున్నాం, అక్కడ నూటికి నూరు శాతం లిటరసీ వచ్చింది, అన్ని రకాలుగా అక్షరాస్యతలో ముందుంది. మనం మాత్రం ఎక్కడో 28 వ స్థానంలో ఉన్నాం . మన కేటాయింపులు పెరిగాయా? ఎవరి కోసం ఇదంతా? ఏదో అధికారులు సార్, ఈ విధంగా చేస్తే బరువు తగ్గుతుందని చెబితే మీరు ఆవిధంగా చేస్తున్నారు. పోయినసారి భాషా పండితుల విషయంలో అదే విధంగా చేశారు. పాపం, అప్పటి వరకు మంత్రిగారు రాజ్యలక్ష్మి గారిని ఎవ్వరూ వెంటపడకపోవచ్చు . ఆ బిల్లు విషయంలో నేను నిర్మొహమాటంగా, నాకు అమ్మలాంటిదైనా, వెంటపడ్డాను. బయటకు వెళ్లిన తర్వాత ఆ భాషా పండితులందరూ గోడుగోడున ఏడ్చారు. ఇప్పుడు మళ్లీ అదే చేశారు మీరు. కోర్టు తీర్పునబోసేక్వెంటుగా వచ్చిందనుకోండి. మీరు విద్య మీద ఖర్చు పెడుతున్నది అతి స్వల్పం . అతి స్వల్పంలో, సూక్ష్మంలో మోక్షం దొరకదు, సూక్ష్మంలో మోక్షం చూసుకోకండి . మొదలు కేటాయింపులు సరిగా లేవు దీనికి . రెట్రోస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో మీరు రికవరీకి పోతే ఉపాధ్యాయుడు మానసిక క్షోభకు గురవుతాడా లేదా? ఆ రెఫ్లెక్షన్ బోధన మీద ఉంటుందా, ఉండదా? ఒకవైపు మనం నాలెడ్జ్ సొసైటీ అంటున్నాం, నాణ్యమైన విద్య అంటున్నాం . ఎలా కరెక్ట్ అవుతుంది? నా చిన్నపుడు మాదగ్గర ఒక పంతులుగారు ఉండే వారు. క్రింద తొడపాశం పెట్టి ఆయనే ఎగిరేవాడు అమ్మో అమ్మో అని. నాణ్యమైన విద్య అని ఒకవైపు చెబుతూనే ఉపాధ్యాయులకు ఇచ్చే మొత్తాన్ని కట్ చేస్తున్నారు. ఇది న్యాయమా చెప్పండి. అందుకనే పైన కారం క్రింద బెల్లంలా ఉండకూడదు. కావున రెట్రోస్పెక్టివ్ లేకుండా ఈ బిల్లునొకసారి సెలెక్ట్ కమిటీకి పంపించండి. దీనికి ముందు చేసిన బిల్లు విషయంలో మిమ్ములను హైకోర్టు ఉల్టాకు తీసుకొచ్చింది. దీన్ని సెలెక్ట్ కమిటీకి పంపించండి, ఒకసారి పరిశీలించండి. దీని పరిస్థితేమిటో ఆలోచించండి. మళ్లీ హైకోర్టు అక్షింతలు వేయకుండా వదలదు, దాన్ని కూడా ఆలోచించమని మనవి చేస్తున్నాను.

సా. 5.30

అంతో ఇంతో చదువు చెబుతున్న ప్రైవేటు ఇనిస్టిట్యూషన్స్‌ను గుర్తించి మనం ఎయిడ్ ఇచ్చాం . ఆ స్కూల్స్‌లో ఒకసారి పోస్టులు ఖాళీ అయితే ఖతం, మళ్లీ భర్తీ చేసేదే లేదు. కొత్తవారిని తీసుకునేదే లేదు. ఏం, మన కుర్చీ, మన వాహనం, మన బువ్వ, మన బట్టనా? అంతేనా ఇక . ఎడ్యుకేషనంతా ప్రైవేటుపరం అయిపోతోంది. ఇదెలా కరెక్ట్ అవుతుంది? ఇదెలా సంక్షేమ రాజ్యమవుతుంది? మీరు ఈ రకమైన బిల్లులను తీసుకొచ్చి సంక్షేమ రాజ్య భావనకు గొడ్డలి పెట్టు పెడుతున్నారు. ఈ రకమైన చర్యలకు పూనుకోవడం సరైనది కాదు. ఇప్పటికే సర్కారు స్కూల్స్‌లో స్వీపర్స్, అటెండర్స్ లేరు. స్కూల్స్‌ను రోజూ పిల్లలైనా ఊడుస్తారు, లేకపోతే ప్రధానోపాధ్యాయుడైనా ఊడుస్తారు, లేదంటే రోజుకొక ఉపాధ్యాయుడు శుభ్రం చేస్తాడు. ఎంత అవమాన కరమిది? సరస్వతికి సంబంధించి ఇంత శుభ్రంగా ఉంచుతున్నామా మనం? ఇంత మలినంతో కూడుకున్న తర్వాత సరస్వతి వృద్ధిలోకి వస్తుందా? సరస్వతికి సంబంధించి అనేక ఇబ్బందులు, సమస్యలున్నాయి. నిన్ననో, మొన్ననో ఎంఇఒ లను వేశారు. 1998 డిఎస్‌సి వాడైయితే లబలబ మొత్తుకుంటున్నాడు, వాణ్ణి కానే పరిస్థితే లేదు. ఏజ్ బార్ అయింది. సర్కారుకు మాత్రం ఏమీ పట్టడం లేదు. మొన్న రాసినోడు వస్తుంది, వస్తుందని లొట్టపిట్ట పెదవులకు నక్క ఆశపడుతున్నట్లుగా కూర్చున్నాడు వాడు . వాడికి అపాయింట్‌మెంటు వస్తుందని ఆశపెట్టుకుని కూర్చున్నాడు. ప్రభుత్వం తనకు రావలసింది ఉంటే మాత్రం తప్పకుండా తీసుకుంటుంది. లేనా హైతే జరూర్ లేనా, దేనా హైతే నహీ దేనా . ఇది ప్రజాస్వామ్య దేశమా? మన కేటాయింపులు ఇలాగే ఉంటాయా? మంత్రిగారిని అధికారులు మిస్‌లీడ్ చేస్తున్నారు. ఫైనాన్సెస్‌కు సంబంధించి ఎంత తగ్గిస్తే అంత మంచిదని చెబుతు న్నారు. ఆర్థిక అరాచకత్వం ఇక్కడ లేదు, మన దీపం క్రింద చీకటిలా వుంది. దీన్ని చూడండి ముందు. గవర్నమెంటు ఈ రకంగా చేయకూడదని చెబుతూ, ఏదో డబ్బు మిగులుతుందనేది గాకుండా దయచేసి ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపించవల సిందగా కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి ః అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన రెండు బిల్లులలో టీచర్స్ ఏకీకృత సర్వీసు బిల్లు ఒకటి, వాస్త వానికి అది అవసరం కూడా . దాన్ని మేము కూడా సమర్థిస్తున్నాం . మా గౌరవ సభ్యులు చెప్పినట్లు మంత్రిగారు కూడా అంగీక రించారు. గిరిజన ప్రాంతాలలో పని చేసే టీచర్స్‌ను కూడా అందులో చేర్చడానికి వారు హామీ ఇచ్చారు. వీళ్లను కూడా అందులో చేరిస్తే మంచిదని నేను అభిప్రాయపడుతున్నాను.

రికవరీకి సంబంధించి గతం నుంచి అంటే రెట్రోస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో రికవరీ చేస్తామంటున్నారు, దాన్ని మేము వ్యతిరేకి స్తున్నాం . ఈ గవర్నమెంటు వచ్చినప్పటినుంచి చేస్తే బాగుంటుందని మేము అభిప్రాయపడుతున్నాం . ఎయిడెడ్ స్కూల్స్ మీద మన నిఘా పెట్టి విద్యా ప్రమాణాలు పెంచడానికి ప్రయత్నం చేయవలసిన అవసరం వుంది. దానిపై ప్రత్యేకమైన నిఘా పెట్టవ లసిన అవసరం వుంది. కొన్ని ఎయిడెడ్ స్కూల్స్ అయితే కేవలం మనం ఇచ్చే ఎయిడ్ కోసమే పని చేస్తున్నాయి, ప్రభుత్వం నుంచి వచ్చే డబ్బుల కోసమే వాళ్లు బోర్డులు పెట్టుకుంటున్నారు . ఈ స్కూల్స్‌లో విద్యా ప్రమాణాలు సరిగా లేవు. ప్రభుత్వం ఈ విషయంపై చిత్తశుద్ధితో పని చేస్తే బాగుంటుంది. మిత్రులు నోముల నర్సింహయ్యగారు చెప్పినట్లుగా ఈ ఉపాధ్యాయులు రకరకా లుగా ఉన్నారు, స్పెషల్ టీచర్స్ అని, కన్సాలిడేటెడ్ శాలరీ పని చేసే వాళ్లని పలు రకాలుగా ఉన్నారు, ఏమిటిది? వీళ్లూ టీచర్సే, వీళ్లు కూడా పని చేస్తున్నారు. ఈ ప్రభుత్వం పెట్టింది కాదు ఇది, గత ప్రభుత్వమే పెట్టింది. వారి సర్వీసులను ఒక పద్ధతి ప్రకారం రెగ్యులరైజ్ చేయడానికి ప్రయత్నం చేస్తే మంచిదని మీద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను. అన్నింటికంటే ఘోరమైన, బాధాక రమైన, అవమానకరమైన విషయమేమంటే మండల్, జిల్లాపరిషత్‌ల ఆధ్వర్యంలో పని చేసే పాఠశాలల్లోని స్వీపర్ల పరిస్థితి . ఎవరైనా రిటైర్ అయినా, చనిపోయినా మరొక స్వీపర్‌ను నియమించే అధికారం లేదు, మండల్స్‌కు, జిల్లాపరిషత్‌లకు, ప్రభుత్వానికి లేదు. స్వీపర్ల పరిస్థితేమంటే, వారికి 50 సంవత్సరాలు గడిచినా, రిటైర్‌మెంట్ వయసు వచ్చినా వారి సర్వీసులను రెగ్యులరైజ్ చేసే పరిస్థితి లేదు. కన్సాలిడేటెడ్ శాలరీస్ నెలకు రూ. 350, 500, 600 లనే పద్ధతిలో వాళ్లు జీతాలు ఇస్తున్నారు. ఈ స్వీపర్లు లేనందున సరస్వతీ నిలయాలైన ఈ పాఠశాలల్లో పరిశుభ్రత లోపిస్తోంది. బాధాకరమైన విషయమేమంటే అక్కడుండే విద్యార్థులు గాని, టీచ ర్స్ గాని పాఠశాలలను శుభ్రం చేసుకోవలసి వస్తోంది. విద్య పట్ల, పాఠశాలల పట్ల ప్రభుత్వం శ్రద్ధ వహించాలి. మంత్రిగారైన రాజ్యలక్ష్మిగారు చాలా చురుకుగా, జాగ్రత్తగా, బాధ్యతాయుతంగా ఆలోచన చేస్తారు. సంబంధిత అధికారులు ప్రత్యేకమైన దృష్టి పెట్టాలి. ప్రాథమిక విద్య చాలా ప్రధానమైనది. ఇది లేకపోతే మాధ్యమికం లేదు, అలాగే జిల్లాపరిషత్ స్థాయిలో కూడా సరైన విద్య వుండదు. కాబట్టి దీనికి సంబంధించిన విషయాన్ని సీరియస్‌గా తీసుకుని ఈ సమస్యలన్నింటినీ పరిష్కారం చేసే విషయం ఈ బిల్లులో పొందుపరచి తప్పనిసరిగా ప్రయత్నం చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఇ. రాజేందర్ ః అధ్యక్షా, ఈరోజు ప్రభుత్వం మొత్తం టీచర్స్ అందరినీ ఒకే గొడుగు క్రిందకు తీసుకరావడానికి ఉద్దే శించిన బిల్లును పెట్టడం జరిగింది, టిఆర్ఎస్ తరపున మేము దీన్ని సమర్థిస్తున్నాం . ఎందుకంటే తరతరాలుగా వివక్షకు గురైన స్థానిక పరిపాలన క్రింద వున్న స్కూల్స్ అన్నింటినీ కూడా ఒకే గొడుగు క్రిందకు తీసుకరావడం శుభపరిణామం . అయితే గిరిజన ప్రాంతాలలో పని చేసె టీచర్స్ యొక్క సర్వీసులను దీనికి క్రిందకు తీసుకరాకపోవడం ఒక లోటు . మున్సిపల్ స్కూల్‌లో పని చేసే టీచర్స్ సర్వీసులను దీని క్రిందకు తీసుకరాకపోవడమన్నది కూడా ఒక లోటేనని మనవి చేస్తున్నాను. మిగతా యాజమాన్యాల క్రింద ఉన్న స్కూల్స్‌లో పని చేస్తున్న ఉపాధ్యాయ వర్గానికి కూడా న్యాయం జరిగే అవకాశం వుంది. ఉమ్మడి సర్వీసు రూల్స్ వచ్చి నంత మాత్రాన ఎడ్యుకేషన్ బ్రహ్మాండంగా ముందుకు పోతుందనే కాన్‌సెప్ట్ కాకుండా వాస్తవాలను గుర్తించి పని చేయాలి. గత పది, పదిహేను సంవత్సరాలుగా బ్యాక్‌లాగ్ వుంటూ కనీసం టీచర్స్ లేని పరిస్థితి వుంది, ఆ ఖాళీలను భర్తీ చేయాలని కోరుతు న్నాను. అన్‌ఎయిడెడ్ స్కూల్స్‌లో పని చేసే టీచర్స్ సర్వీసులను గమనంలోకి తీసుకోకుండా చేయని పరిస్థితి ఏదైతే ఉందో అది మంచి పరిణామం కాదు. ప్రభుత్వపరంగా ఎడ్యుకేషన్‌ను ముందుకు తీసుకెళ్లాలనే కాన్‌సెప్ట్ ఉండాలి. సామాజికంగా డిస్పారిటీస్ ఎక్కువగా వున్నాయి. సమాజంలోని కొన్ని వర్గాలు విద్యకు దూరంగా ఉంచబడ్డాయి. ఆ వర్గాలను కూడా మెయిన్‌స్ట్రీమ్‌లోకి తీసుకరావడానికి వారికి విద్యను అందించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. ఏదేమైనప్పటికీ ఎడ్యుకేషన్ పరంగా కేవలం

అంకెల గారడీ గాకుండా ఆచరణాత్మకంగా ముందుకు పోతే అది సమాజానికి ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ విషయంలో ప్రభుత్వం ముందుండాలని టిఆర్ఎస్ పార్టీ తరఫున కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లును నేను సంపూర్ణంగా సమర్థిస్తున్నాను. టీచర్స్ బ్యాక్‌లాగ్ చాలా వుంది, చాలా వేకన్సీలు ఎంతో కాలంగా భర్తీ గాకుండా వున్నాయి. వాటని తొందరగా భర్తీ చేయాలని కోరుతున్నాను. 1998 డిఎస్‌సి అభ్యర్థులు ప్రతిసారీ ముఖ్యమంత్రిగారిని, ఫ్లోర్‌లీడర్స్‌ను కలుస్తున్నారు. ఈవిషయంలో సానుకూలంగా స్పందించి వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. కామ్రేడ్ నోముల నర్సింహయ్యగారు మాట్లాడుతూ, అధికారులు ఈబిల్లు విషయంలో ప్రభుత్వాన్ని మిస్‌గైడ్ చేస్తున్నారన్నారు. నాకైతే మిస్‌గైడ్ చేసినట్లు కనిపించడం లేదు. కృష్ణయ్యగారు, అదే విధంగా సుబ్రమణ్యంగారు ఈ బిల్లును పర్‌ఫెక్ట్‌గా డ్రాఫ్ట్ చేశారని అనుకుంటున్నాను. ఆడపిల్లలకు సంబంధించి స్కూల్స్ ఉన్నాయి గాని వాటి రూఫ్ సరిగా లేదు, మెట్‌పల్లిలో ఆవిధంగా వున్న విషయాన్ని గమనించాను, కావున వెంటనే బాగు చేయాలని కోరుతున్నాను. ఖాళీగా వున్న టీచర్స్ పోస్టులను భర్తీ చేయాలని, 1998 డిఎస్‌సి అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరుతున్నాను. అధికారులు ఎక్కడా కూడా మిస్‌లీడ్ చేయలేదని , ఈ బిల్లును పర్‌ఫెక్ట్‌గా డ్రాఫ్ట్ చేశారని చెబుతూ, నేను ఈ బిల్లును సంపూర్ణంగా సపోర్ట్ చేస్తున్నాను.

శ్రీమతి ఎన్ . రాజ్యలక్ష్మి : అధ్యక్షా, నరేందర్ రెడ్డిగారు మాట్లాడుతూ, ఎయిడెడ్ పోస్టులను డిఎస్‌సి ద్వారా భర్తీ చేయాలని కోరడం జరిగింది. చాలా మంచి సలహా. తప్పకుండా దీనిగురించి పరిశీలన చేస్తామని హామీ ఇస్తున్నాను . ఎరియర్స్‌ను మేము వ్యతిరేకించామే గాని ఇప్పుడు ఎరియర్స్ జోలికి మేము వెళ్లడం లేదు. నరేందర్ గారు మాట్లాడుతూ, వేతన సవరణ సంఘం సూచించింది కాబట్టే ఈవిధంగా చేస్తున్నారన్నారు . దుర్వినియోగం జరుగుతోందనే విషయం తెలిసి కూడా దాన్ని కొనసాగించడం ఎంతవరకు భావ్యమని అడుగుతున్నాను. దీని వల్ల ప్రైవేటు సర్వీసులో పని చేసే సిబ్బంది కూడా ఇటువంటి సౌకర్యాలు కోరే ప్రమాదం ఉంటుంది . అందుకే ఈ బిల్లును ప్రవేశపెట్టి ఆ ప్రమాదాన్ని నివారించేందుకు ప్రయత్నం చేస్తున్నాం . నోముల నర్సింహయ్య గారు పెద్దలు, మాకందరికీ మార్గదర్శకులు కూడా . గిరిజన శాఖలో జారీ చేసిన జీ.ఓ.నెం . 3 ద్వారా ఏజన్సీ ప్రాంతంలో కేవలం గిరిజనులు మాత్రమే పని చేయాలనే నిబంధన వుంది. ఈ విషయాన్ని నిశితంగా పరిశీలించవలసిన అవసరం వుంది. అందువల్లే ప్రస్తుత బిల్లులో పెట్టకుండా తర్వాత దీన్ని పరిశీలిస్తామని తెలియజేయడం జరిగింది. ఎయిడెడ్ సర్వీసు కాలానికి ఇచ్చే పెన్షన్‌ను ఉపసంహరించడం లేదు.

సా 5.40

కేవలం ప్రైవేట్ సర్వీస్‌కు మాత్రమే పెన్షన్ వర్తింప చేయము అని ఈ రోజు బిల్లులో అనుకున్నాము. విద్య మీద ఖర్చు అతి స్వల్పం అంటున్నారు. మన విద్యాశాఖ బడ్జెట్ ఏటా రు.4436 కోట్లు. ఇది చిన్న సంఖ్య కాదు. అయితే విద్యా రంగానికి ఎన్నో కోట్ల నిధులు అవసరం ఉంది అని నేను ఒప్పుకుంటున్నాను. ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపడం భావ్యం కాదని పెద్దలకు మనవి చేసుకుంటున్నాను. పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం అక్కరలేదు అని నేను అనుకుంటున్నాను. మీరు కొంత నిదానంగా చూస్తే ఈ బిల్లు ఆశాంతం చక్కెర గుళికే. ఎక్కడా చేదు లేదు. గమనించమని కోరుతున్నాను. పెద్దలు చాడా వెంకటరెడ్డి గారు మాట్లాడుతూ ఈ బిల్లులో గిరిజనటీచర్లను చేర్చమని కోరడం జరిగింది. ఇంతకు ముందు చెప్పినట్లు సాంకేతిక కారణాలు ఉన్నాయి. ఈ విషయం తప్పకుండా పరిశీలిస్తాము అని మనవి చేస్తున్నాను. అలాగే గతంలో తప్పిదం జరిగిన దానిని సరిదిద్దడం సహేతుకం కాబట్టి తప్పును సవరించడం, సరిదిద్దడం చాలా అవసరం. బిల్లు నెం.15 లో అది చేయడం జరిగింది. సభ్యులు

రాజేందర్ గారు మాట్లాడుతూ బిల్లు నెంబరు 16 ను సమర్థించారు. బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయమన్నారు. త్వరలో డి.ఎస్.సి 2003 అభ్యర్థులను నియమించబోతున్నాము. దాదాపు 17 వేల మంది ఉపాధ్యాయుల నియామకం జరుగుతుంది. వారందరికీ బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయడం ద్వారా న్యాయం చేస్తాము. చిన్న అనుమానాలు కూడా ఉన్నాయి. కోర్టులో కేసు ఉంది అని చెప్పి పెద్దలు అనుమానిస్తున్నారు. ఎస్.ఎల్.పి వేస్తున్నారా కోర్టులో అని అనుమానాలు ఉన్నాయి. ప్రస్తుతం ప్రతిపాదించిన ఈ బిల్లు ఆమోదం పొందిన తరువాత సుప్రీం కోర్టులో వేసిన ఎస్.ఎల్.పిని రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకుంటుంది. ఈ విషయంలో ఎటువంటి న్యాయపరమైన చిక్కులు ఎదురయ్యే అవకాశం లేదని మీ అందరికీ తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో అందరికీ విద్యను అందించడానికి ప్రభుత్వం అన్ని రకాల కార్యక్రమాన్ని ఈ రోజు అమలు చేస్తున్నది. 2010 వరకు ప్రామాణిక విద్యను అందించడానికి సర్వశిక్షా అభ్యాన్ అమలు చేయడానికి ప్రభుత్వం పకడ్‌బందీగా అమలు చేస్తున్నది. ఈనాడు ప్రభుత్వం ఆ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలి. దానికి ఉపాధ్యాయ సిబ్బంది సహాయ సహకారాలు అవసరం. విద్యాశాఖలో ఉపాధ్యాయులు వేరు వేరు సర్వీసులలో ఉన్న కారణంగా, ప్రమోషన్స్‌లో, బదిలీలలో ఏర్పడుతున్న వ్యత్యాసాల కారణంంగా ఉపాధ్యాయులలో కొంత అశాంతి, అలజడి నెలకొని ఉన్న మాట వాస్తవం. దీనిని తొలగించి ఉపాధ్యాయులను అందరినీ ఒకే తాటిపైకి తెచ్చి రాష్ట్రంలో విద్యా కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడానికి ప్రభుత్వం ఈ బిల్లును ప్రతిపాదించింది. ఉపాధ్యాయులందరికీ మేలు కలిగించే ఈ బిల్లులో గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలకు, వ్యక్తం చేసిన అనుమానాలకు కూడా సంపూర్ణంగా వివరణ ఇవ్వడం జరిగింది. విద్యాశాఖకు సంబంధించి 15, 16 బిల్లులను ఏకగ్రీవంగా సభ్యులందరూ ఆమోదించవలసిందిగా మీ ద్వారా మరొకసారి కోరుతున్నాను.

CHAIRMAN: The question is:

> "That the Andhra Pradesh Private Aided Educational Institutions Employees (Regulation of Pay) Bill, 2005 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES

CHAIRMAN: The question is:

> "That Clauses 2 to 7, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 7, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SMT. NEDURUMALLI RAJYA LAKSHMI: Sir, I beg to move:

> "That the Andhra Pradesh Private Aided Educational Institutions Employees (Regulation of Pay) Bill, 2005 be passed."

CHAIRMAN: Motion moved. The question is:

> "That the Andhra Pradesh Private Aided Educational Institutions Employees (Regulation of Pay) Bill, 2005 be passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

శ్రీ ఎ. గోవింద్‌నాయక్:- అధ్యక్షా, నాకు క్లారిఫికేషన్ ఇవ్వలేదు. మా గిరిజనులకు ఇంత అన్యాయం జరుగుతోంది. క్లారిఫికేషన్స్‌కు అవకాశం ఇవ్వరా?

చైర్మన్:- అవకాశం ఇచ్చాము. మీ పార్టీ వారికి ఇచ్చాము. వారు అడిగారు. మీరు దయచేసి కూర్చోండి.

( శ్రీ ఎ. గోవింద్ నాయక్ గారు పోడియం వద్దకు వచ్చి - మాకు ఇంత అన్యాయం జరుగుతోంది, గిరిజనులను చట్టంలోకి తీసుకురారా, వారు గవర్నమెంట్ ఎంప్లాయీస్ కారా, మాకు క్లారిఫికేషన్‌కు ఎందుకు అవకాశం ఇవ్వరు, అంటూ డిమాండ్ చేయసాగారు)

చైర్మన్:- మీరు మీ సీట్లోకి వెళ్లి చెప్పండి.

శ్రీ ఎ. గోవింద్ నాయక్:- అధ్యక్షా, ఈ హౌస్‌లో గౌరవసభ్యులమందరమూ స్కూల్ ఎడ్యుకేషన్ మంత్రి గారు చాలా యాక్టివ్, చాలా అపారమైన అనుభవం ఉంది అని అనుకుంటాము. మా గిరిజనుల పైన ఎందుకు కోపం? మారు మూల ప్రాంతాలలో, జంగిల్‌లో పని చేస్తున్నారు. వారు గవర్నమెంట్ ఎంప్లాయీస్ కారా? వారు కూడా గవర్నమెంట్ నుంచి జీతాలు తీసుకుంటున్నారు. వారి గురించి ఉన్న సాంకేతిక లోపం ఏమిటి? దీనిలో ఎందుకు చేర్చరు? వారు గవర్నమెంటు నుంచి జీతాలు తీసుకుంటూ ఉంటే సాంకేతిక లోపం ఏమిటి? ఇంత యాక్టివ్‌గా ఉన్న మంత్రి గారు గిరిజనుల పైన ఎందుకు పగ వహిస్తున్నారు? ఇప్పుడే బిల్లులో చేర్చాలని కోరుతున్నాను. సారీ స్పీకర్ సర్.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి:- అధ్యక్షా, నేను మొదటే చెప్పడం జరిగింది. గిరిజన పాఠశాలల్లో పని చేసే టీచర్లను కూడా ఏకీకృ త సర్వీసులోకి తీసుకు రావడానికి ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదు. అయితే ప్రస్తుతం గిరిజన టీచర్ల ప్రమోషన్స్‌ను మాత్రం ఈ విద్యా శాఖ క్రిందకు తెచ్చి పరిపాలనా పదవులలో అధికారులను గిరిజన శాఖ నియంత్రించడం జరుగుతుంది అని పేర్కొనడం జరిగింది. దీని వల్ల పరిపాలనా పరమైన చిక్కులు ఎదుర్కోవలసి వస్తుంది. అందుకే గిరిజన టీచర్ల విషయంలో సమగ్రంగా పరిశీలించి భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు ఎదుర్కోకుండా వారిని కూడా ఏకీకృత సర్వీసులోకి తీసుకురావడానికి పరిశీలిస్తున్నాము. ఈ విషయంలో ఎటువంటి అనుమానాలు అక్కరలేదు అని సవినయంగా మనవి చేస్తున్నాను.

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh School Education Teachers and other Employees (Abolition of Existing Service Cadres and Regulation of Recruitment and Conditions of Service) Bill, 2005 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES

CHAIRMAN: The question is:

"That Clauses 2 to 13, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 13, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SMT. NEDURUMALLI RAJYA LAKSHMI: Sir, I beg to move:

"That the Andhra Pradesh School Education Teachers and other Employees (Abolition of Existing Service Cadres and Regulation of Recruitment and Conditions of Service) Bill, 2005 be passed."

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh School Education Teachers and other Employees (Abolition of Existing Service Cadres and Regulation of Recruitment and Conditions of Service) Bill, 2005 be passed."

(Pause)

## 3. 2005, ఆంధ్రప్రదేశ్ ఖనిజ నిక్షిప్త భూముల (మౌలిక సదుపాయాలు ) సెస్సు బిల్లు (2005/ఎల్.ఎ.బిల్లు నెం.28 ) (ఆమోదించబడినది)

SMT. P. SABITHA: Sir, I beg to move:

"That the Andhra Pradesh Mineral Bearing Lands (Infrastructure) Cess Bill, 2005 be taken into consideration."

CHAIRMAN: Motion moved.

సా.5.50

శ్రీ కె. ధర్మశ్రీ: ధన్యవాదాలు సర్. తొలిసారిగా గవర్నమెంట్ ప్రవేశపెట్టిన ఈ బిల్ ఖనిజ సంపద వున్న ప్రాంతంలో అభివృద్ధి కోసం పూర్తిగా దోహదపడడంతోబాటు ఆ ప్రాంతం తాలూకు అభివృద్ధి కోసం ఎంతో ఉపయోగపడుతుంది. నేను దీన్ని పూర్తిగా సమర్థిస్తున్నాను. మన రాష్ట్రంలో అపారమైన ఖనిజ సంపదలు వున్నాయి. సహజవాయువు మరియు నిధి నిక్షేపాలు వున్నాయి. ఈ ఖనిజ సంపద , నిధి నిక్షేపాలు మనకు భగవంతుడు యిచ్చిన వరం . దీనివల్ల ప్రైవేటు వ్యక్తులు కోట్లాది రూపాయలు గడించి కోటీశ్వరులు అయినారు. కానీ ఆయా ప్రాంతాలు మాత్రం ఏమాత్రం సదుపాయాలు లేక అభివృద్ధికి నోచుకోలేదు. విశాఖ పట్నంలోని ఏజన్సీ ప్రాంతంలో ఎంతో ఖనిజసంపద వున్నప్పటికీ చుట్టపక్కల గ్రామాలు కనీస సదుపాయాలు లేక బాధపడుతున్నాయి. ఈ బిల్లును ప్రవేశపెట్టడం వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా వుంటుంది. ఈ సెస్ వల్ల 50 శాతం జిల్లా పరిషత్తులకు, 25 శాతం మండలాలకు , మరొక 25 శాతం పంచాయతీలకు ఆదాయం వచ్చే అవకాశం వుంటుంది కాబట్టి

తద్వారా రోడ్స్, స్కూల్ బిల్డింగ్స్, హాస్పిటల్స్ , వైద్య సదుపాయాలు మొదలైనవి ఏర్పాటు చేయవచ్చు. క్వారీస్ వల్ల పొల్యూషన్ ఏర్పడి అందువల్ల ప్రజలు నానా యిబ్బందులు పడుతూ వుంటారు. పొల్యూషన్ తగ్గించడానికి, పర్యావరణ పరిరక్షణకు ఈ బిల్లు ఎంతో ఉపయోగపడుతుంది. అదే విధంగా చెట్లు పెంచడం ద్వారా ఆ ప్రాంతపు స్థితిగతులను మార్చవచ్చు. ముఖ్యంగా మైనింగ్ రాయల్టీని చాలామంది చెల్లించడంలేదు. దీనివల్ల చాలావరకు యిల్లీగల్ క్వారీస్ ఈ రాష్ట్రంలో జరుగుతున్నాయి. ఈచట్టాన్ని పకడ్బందీగా అమలుచేసి,సెస్ సకాలంలో వసూలు చేసినట్లయితే , ఆ డబ్బును జడ్‌పిలకు, మండలాలకు, పంచాయతీలకు పూర్తిగా వచ్చేట్లుగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటే ఇది ఉత్తమ బిల్ అవుతుంది. ఇప్పటివరకు ఖనిజసంపదను ఎవరికి వారు దోచుకోవడం జరుగుతోంది తప్ప ఆయా ప్రాంతాలను డెవలప్ చేయడానికి వినియోగించడం లేదు. స్థానిక సంస్థల అభివృద్ధితోబాటు గ్రామీణాభివృద్ధికి కూడా ఈ సెస్ ఎంతగానో ఉపయోగపడుతుంది. ముఖ్యంగా బొగ్గు, సహజ వాయువు, క్రూడ్ ఆయిల్, బెరైటిస్, సున్నపురాయి, గ్రానైట్‌పై సెస్ విధించారు. రాష్ట్రంలో యివి అపారంగా వున్నాయి. కానీ ఈ క్వారీస్ యిప్పటివరకు కొంతమంది చేతిలో వున్నాయి. ఈ బిల్ వల్ల క్వారీస్ డెవలప్‌మెంట్ వల్ల ఆ ప్రాంతపు మౌలిక సదుపాయాలను కూడా పెంపొందించడానికి కావలసిన ఆదాయం ప్రభుత్వానికి వస్తుంది. సుమారు 100 నుండి 110 కోట్ల వరకు ఆదాయం వస్తుంది. ఇది చాలా మంచి బిల్. దీన్ని చిత్తశుద్ధితో అధికారులు అమలుచేయాలి. ఆయా ప్రాంతాల ప్రజలు మౌలిక సదుపాయాలు లేక, చదువుకునే అవకాశం లేక ఎన్నో యిబ్బందులుపడుతున్నారు. ఈ బిల్ ప్రవేశపెట్టడం వల్ల కనీస సదుపాయాలు పెరుగుతాయి. విశాఖ జిల్లాలో ఎంతో ఖనిజసంపద వున్నప్పటికీ ప్రభుత్వ పరంగా ఆ ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి యిప్పటివరకు వీలులేకపోయింది. విశాఖ జిల్లాలోని నర్సీపట్నం ఏరియాలో ఎంతో ఖనిజ సంపద వుంది. అక్కడ గ్రానైట్, రంగురాళ్లు విరివిగా దొరుకుతున్నాయి. వీటిని కాపాడవలసిన అవసరం వుంది. మన రాష్ట్రంలో కొంతమంది వ్యక్తులు బినామీ పేర్లతో క్వారీస్ తవ్వుతున్నారు. ఈ బిల్ ప్రవేశపెట్టడం వల్ల లోకల్‌గా వున్న ప్రజల కోసం, ఆ ప్రాంతాభివృద్ధి కోసం, అక్కడి ప్రజల జీవన స్థితిగతులలో మార్పు కోసం ప్రయత్నం జరుగుతుంది కనుక అన్ని రకాలుగా ఈ బిల్లును సమర్థిస్తూ , ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఈరోజు ఉదయం సభలో వాయిదా తీర్మానం కూడా యిచ్చాము. విశాఖ బాక్సయిట్‌ను అక్కడి నుండి తరలిస్తున్నారు. దీనికి సంబంధించి ప్రభుత్వం నోట్ యిస్తామన్నారు. నోట్ వరకు ఫరవాలేదు. ఈబిల్‌కు సంబంధించి తమ ద్వారా తెలియజేయవలసిన అంశం ఏమంటే పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి కేశోరాం సిమెంట్స్‌కు సంబంధించిన కేసులో సుప్రీంకోర్టు ఒక తీర్పు చెప్పిందని, ఆ తీర్పు ప్రకారం '' పశ్చిమ బెంగాల్ పన్ను విధింపు శాసనముల (సవరణ) చట్టము , 1992 ద్వారా సవరింపబడిన పశ్చిమ బెంగాల్ ప్రాథమిక విద్యా చట్టము, 1973 మరియు పశ్చిమ బెంగాల్ గ్రామీణ ఉపాధి మరియు ఉత్పత్తి చట్టము, 1976 ద్వారా భూమిపై విధించిన సెస్సు సదరు సవరణ చట్టము, 1992 రాజ్య శాసనమండలి యొక్క సమర్థతకు అనుగుణమై వున్నదని భారత సర్వోన్నత న్యాయస్థానం తీర్పు చెప్పింది. కాని, సదరు సర్వోన్నత న్యాయస్థానము ఇండియా సిమెంట్స్ కేసులో దామాషా ప్రాతిపదికపై ఆంధ్రప్రదేశ్ ( ఖనిజహక్కుల) పన్నుచట్టము , 1975 ( 1975లోని 14వ ఆంధ్రప్రదేశ్ చట్టము) అధికారాతీతమని ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానము యిచ్చిన తీర్పును ( ఏఐఆర్ 1990 ఆంధ్రప్రదేశ్ 314) నిరాకరించుట గాని కొట్టివేయుట గాని చేయలేదు.

పైన తెలిపిన కారణముల దృష్ట్యా రాజ్యంలోని ఖనిజ వనరులను వినియోగించుకొనుటకు గాను మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడానికి, అభివృద్ధి చేయడానికి ఖనిజము నిక్షిప్తమైన భూముల నుండి వెలికితీసిన ఖనిజోత్పత్తిపై సెస్సు విధించాలని నిర్ణయించడమైనది'' అన్నారు. దీని వుద్దేశం మంచిగానే వుంది. ఖనిజ ఉత్పత్తిపై సెస్ విధించి లోకల్‌గా బాగు చేస్తామని చెబుతున్నారు. ప్రభుత్వానికి ఒక క్లారిటీ కావాలి. ఒకవైపు కోర్టుల్లో ఏమీ డిసైడ్ కాలేదు. ఎందుకు కాలేదు? ఉన్న అవరోధాలు ఏమిటి? ప్రభుత్వానికి కోర్టు ఏమి చెప్పింది? పశ్చిమ బెంగాల్‌కు సంబంధించిన సిమిలర్ కేసులలో చేసుకోవడానికి వీలుందని చెప్పింది.. కొన్ని కేసులలో ఆ రకంగా స్పష్టమైన తీర్పు రాలేదు. మనం చేసిన ప్రొవిజన్స్ ఎగెనెస్ట్ కాన్‌స్టిట్యూషన్ వున్నాయా?

బాక్సయిట్ నిక్షేపాలకు సంబంధించి గాని, యితర నిక్షేపాలకు సంబంధించి గాని , ట్రైబల్ ఏరియాస్‌లో, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కంట్రోలింగ్ ఏరియాస్‌లో , స్పెసిఫైడ్ ఏరియాస్‌లో వున్నప్పటికీ గత పాలకుల ద్వారా కొంత ప్రయత్నం జరిగింది. ట్రైబల్స్ సీరియస్‌గా బల్లేలు పట్టుకుని వెంటపడ్డారు. మీరు ఫలానా, ఫలానా నిక్షేపాలు రాష్ట్రంలో వున్నాయని , ఫలానా రకంగా ఆ ప్రాంతాలను అభివృద్ధి చేయాలని అనుకుంటున్నామని చెప్పండి. ఎగెనెస్ట్ కాన్‌స్టిట్యూషనల్ ప్రొవిజన్ చేయడానికి అవకాశం వుంది. ప్రైవేటు పెట్టుబడిదారు కంపెనీ పెట్టుకొని ఎక్కడో ఖనిజ సంపద వుందంటే , ఫలానా చోట వుందని చెప్పమనండి. అది, ఇది లేకుండా చట్టం చేస్తామంటే ఎలా? చట్టం చేసేటప్పుడు మనం ఆలోచించాలి. దరఖాస్తు పెట్టుకునే వాడు ఏదో పెట్టుకుంటాడు. హైకోర్టులో పెండింగ్‌లో వుంది కాబట్టి ఒక బిల్ పెట్టి పాస్ చేసుకొని ఆ బిల్ ప్రకారం ప్రొసీడ్ అవుతామంటే అది పద్ధతి కాదు. We are for the Constitution. కోర్టులో పెండింగ్ వున్న విషయం ఏమిటి?

సా.6.00

దానికి ఉన్న ఫ్యాక్ట్స్ ఏమిటి? ఎందుకు పెండింగులో ఉంది? పెండింగులో ఉన్న తరువాత ఈ బిల్లును ఎందుకు తీసుకుని వస్తున్నారు? What are the sailent features? వాటిని ఓవర్‌కమ్ చేయవలసిన అవసరం ఏముంది? కోర్టు అంత సామాజిక స్పృహతో ఎందుకు ఆలోచించ లేదు? మన వైపు నుండి ఎటువంటి ఆర్గ్యుమెంట్స్ చేస్తున్నాము? ఈ విషయాలన్నీ కూడా ఉంటాయి కదా సార్. అది ఆలోచించకపోతే ఎలా? ఖనిజ సంపద అంటే మీకు తెలుసు ఇసుక కూడా ఖనిజ సంపదే. ఇసుక తవ్వొద్దని హైకోర్టు తీర్పు ఇచ్చింది. కాని హైదరాబాద్ చుట్టుప్రక్కల ఎటు చూసినా 100 లారీలకు తక్కువ ఉండవు. అందరూ సద్బ్రాహ్మణులు, కోడిని ఎవరు మింగుతున్నారు? సర్కారుకు మాత్రం రాయల్టీ రావడం లేదు. అంటే చట్టం చట్టం తీరుగానే ఉంది, తీర్పు తీర్పు తీరుగానే ఉంది. అమ్ముడుపోయేది అమ్ముడుపోతూనే ఉంది. ఆ ఖనిజ సంపద అంతటా దుర్వినియోగం చేయబడుతున్నది. మీరు అర హెక్టారు ఇస్తే, వాడు అయిదారు హెక్టార్లో చేసుకుంటున్నాడు బండతో సహా. అసలు మీరు ఈ సెస్ విధించే ముందు క్వారీల్లో పనిచేసే కార్మికులు గురించి ఆలోచించాలి. క్వారీల మీద ఆధారపడిన చేతివృత్తుల వారు ఉన్నారు. వారిని ఐడెంటిఫై చేయండి. వారి ప్రధానమైన హక్కుల్ని వారికి కల్పించండి. సొసైటీలు ఏర్పాటు చేసుకున్న వారికి కొంత భూమి లీజుకు ఇవ్వండి. అంతేగాని ఏవో hurdles వస్తే, వాటిని అధిగమించడం కోసం, కోర్టులో పెండింగులో ఉందని చెప్పి ఒక బిల్లును తీసుకుని రావడం అంటే it is against the Constitutional provisions. ఇది సరైంది కాదు అన్నది నాకు ఉన్న అభిప్రాయం.

శ్రీ జి. దేముడు : అధ్యక్షా, ఈ బిల్లుకు నేను సంపూర్ణంగా మద్దతు తెల్పుతున్నాను. ఎందుకంటే, ఖనిజ సంపద ఎక్కడెక్కడ ఉందో తెలుసుకుని, దానిని బయటకు తీసేందుకు చర్యలు తీసుకుని, త్రవ్వడం వల్ల అటు ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది, ఇటు స్థానిక సంస్థలకు ఉపయోగపడుతుంది. అయితే నిష్పక్షపాతంగా లోకల్ బాడీస్‌కు ఇవ్వవలసిన డబ్బు పంపిణీ చేస్తే వాళ్లు కూడా అభివృద్ధి కార్యక్రమాలను చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. అయితే ప్రస్తుతం ఆ మేరకు ప్రభుత్వం ఇవ్వలేకపోతున్నది. ఖనిజాలను త్రవ్వేటప్పుడు ఆ ఏరియా కొంత disturb అవుతుంది. కాబట్టి త్రవ్వకాల వచ్చే ఆదాయంలో కొంత మొత్తాన్ని ఆ ఏరియా అభివృద్ధి కోసం ఖర్చు పెట్టేందుకు, పచ్చదనం పరిశుభ్రత, రహదార్లు ఏర్పాటు, స్కూల్స్, మంచినీరు వంటి మౌలిక వసతుల ఏర్పాటు కొరకు ఖర్చు పెడితే బాగుంటుంది. అయితే ఇందులో ముఖ్యమైన అంశం ఏమిటంటే, ఇందాకే నా ముందు విశాఖపట్టణం జిల్లా సోదరుడు, నోముల నరసింహయ్యగారు మాట్లాడుతూ విశాఖ జిల్లాలో అపారమైన నిధులు ఉన్నాయని చెప్పారు. అది నా నియోజకవర్గంలోనే ఉంది అధ్యక్షా. బాక్సైట్ గురించి చెప్పారు. అయితే ఈ బాక్సైట్ ఖనిజాన్ని దొంగతనంగా తీయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు ప్రయివేట్ కంపెనీలకు ఇచ్చి. వన్ ఆఫ్ సెవెంటీ యాక్ట్ అక్కడ అమల్లో

ఉంది. అది ఉండి కూడా ప్రయివేటు కంపెనీలు ఎట్లా త్రవ్వుతున్నారు అని తమరి ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. నా నియోజకవర్గాన్నంతా disturb చేశారు. త్రవ్వకాలకు అనుమతి ఇచ్చే ముందు స్థానిక గిరిజనుల ప్రయోజనం కొరకు ఏమి చేయబోతున్నారు, ఎటువంటి ప్యాకేజ్ ప్రకటించబోతున్నారో కూడా చెప్పాలి కదా! అటువంటిది ఏదీ ప్రకటించకుండానే దొంగతనంగా నిక్షేపాలు త్రవ్వుకోవడానికి ప్రయివేటు కంపెనీలకు అనుమతి ఇచ్చేస్తున్నారు. గిరిజనులు ఎవరూ దీనికి ఒప్పుకోరు. దానికి నేను కూడా ఒప్పుకోలేదు. కాబట్టి త్రవ్వకాలు చేపట్టే ముందే ప్రభుత్వం స్థానిక గిరిజనులకు ఎటువంటి సౌకర్యాలు కల్పించబోతున్నారో ప్రకటన చేయాలి. అధ్యక్షా, రంగు రాళ్ల గురించి గత తెలుగుదేశం ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లాను. ఈ ప్రభుత్వానికీ విజ్ఞప్తి చేస్తున్నాను. వ్రాతపూర్వకంగా సంబంధిత అధికారులకు కూడా లెటర్లు వ్రాశాను. రంగు రాళ్ల త్రవ్వకం వల్ల అనేక మంది కూలీలు చనిపోతున్నారు. ఎక్కడ నుండో కొంత మంది సేఠ్‌లు కూలీలను తీసుకుని వచ్చి, గోతుల లోపలకు పంపుతున్నారు, మట్టి పెళ్లలు విరిగి అనేక మంది కూలీలు చనిపోతున్నారు. దీని గురించి ప్రభుత్వం ద్వారా జిల్లా కలెక్టరుకు తెలియచేశాను. ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టం ప్రకారం గిరిజనులకు, గిరిజన సొసైటీలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే త్రవ్వకాలు జరపాలని ఉంది. కాబట్టి గిరిజన సొసైటీలకు కనుక రంగు రాళ్ల త్రవ్వకానికి అనుమతి ఇస్తే, అటు గిరిజనులకు ఆదాయం లభించడంతోపాటు, ఇటు ప్రభుత్వానికి బోలెడు డబ్బు వస్తుంది. లోకల్ బాడీస్‌కు ఆ డబ్బును కేటాయించడం వల్ల స్థానిక పంచాయితీలు తమ గ్రామాల్లో రోడ్లను వేసుకునేందుకు, మంచి నీటి సౌకర్యం కల్పించుకోవడానికి అవకాశం ఉంటుంది. ఇప్పుడు గ్రామాల్లో అనేక సమస్యలున్నాయి. వాటన్నింటిని పరిష్కరించుకోవచ్చు. రంగు రాళ్ల త్రవ్వకం నాకు పెద్ద తలనొప్పిగా తయారయింది. ఫారెస్టు, రెవిన్యూ వాళ్లు రంగు రాళ్లు ఉన్న ప్రదేశాలను కాపాలా కాస్తున్నారు. అయితే వంది మంది పైగా అక్రమంగా తవ్వుకునే వాళ్లు కర్రలు పట్టుకుని రాగానే ఈ సిబ్బంది అంతా పారిపోతున్నారు. ఈ విధంగా దొంగ త్రవ్వకాల వల్ల సేఠ్‌లు బాగుపడుతున్నారు, లేబర్ లేబర్‌గానే మిగిలిపోతున్నారు. ఈ బిల్లు ద్వారా సెస్ వసూలు చేసే అవకాశం కల్పిస్తున్నప్పుడు, వచ్చే రాయల్టీని ఏ విధంగా మేనేజ్ చేయాలో ఆలోచించి చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఏదేమైనా సరే, నా నియోజకవర్గంలో ఉత్పన్నమైన ఈ సమస్యను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ, ఈ బిల్లును సంపూర్ణంగా బలపరుస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, మైనింగ్ ఏరియాల్లో పెద్దఎత్తున రాయల్టీగాని, మైనింగ్ సెస్ కాని ప్రభుత్వ ఖజానకు వస్తోంది. అయితే అదే సమయంలో ఖనిజ త్రవ్వకాల గురించి కాని, క్వారీల్లో కాని పనిచేసే కార్మికుల గురించి కాని, ఆ గ్రామ ప్రాంత ప్రజలను కాని ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదు అనే విషయం మనకు చాలా స్పష్టంగా కనిపిస్తోంది. ఉదాహరణకు ఈ రోజు మైనింగు ఏరియాలో పనిచేస్తున్న కార్మికులు ఎవరయితే ఉన్నారో వారికి ఇండ్ల నిర్మాణ విషయంలో కాని, ఆరోగ్యానికి సంబంధించిన సహాయ కార్యక్రమాలు కల్పించడంలో కాని, అక్కడ పనిచేస్తున్న కార్మికుల యొక్క టాలెంట్‌ను బయటకు వెలికితీసేందుకు అవసరమైన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానికి సంబంధించి శిక్షణ ఇచ్చే విషయంలో గాని ఈ సెస్సును ఖర్చు పెట్టవలసిన అవసరం ఉందని చెప్పి నేను మీ ద్వారా ప్రభుత్వానికి సూచిస్తున్నాను. అదే విధంగా మైనింగ్ తీసుకున్న భూములు ఏవయితే ఉన్నాయో, అక్కడ త్రవ్వకాలు పూర్తయిన తరువాత చాలా పాడైపోతున్నాయి. గ్రానైట్ త్రవ్వకానికి లీజుకు తీసుకున్న కంపెనీలు త్రవ్వకాలు అయిపోయిన తరువాత గోతులతో నిండిన భూముల్ని అలాగే వదిలివేసి వెళ్లిపోవడం వల్ల, చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి. కాబట్టి భవిష్యత్తులో 20 ,30, 40 ఏళ్లకో ప్రజలకు ఉపయోగపడే విధంగా, సెస్ ద్వారా వచ్చిన డబ్బుతో ఆ భూములను కొంత చదును చేసి ట్రీ ప్లాంటేషన్ చేసేందుకు ఖర్చు పెట్టి, ఆ విధంగా పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వానికి సూచిస్తున్నాను.....

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

ఈ రోజున అనేక సిమెంట్ ఇండస్ట్రీస్ ఉన్నాయి. అవన్నీ చాలా పెద్ద ఎత్తున వాతావరణ కాలుష్యాన్ని కల్గిస్తున్నాయి. అయితే ఈ ఇండస్ట్రీస్ గురించి ప్రభుత్వం ఏ విధంగా ఆలోచిస్తున్నామంటే, ఆ సిమెంట్ ఇండస్ట్రీస్ మనకు ఎంత సెస్సు ఇచ్చింది, మనకు దాని నుండి ఎంత వరకు ఆదాయం వస్తుందీ అనే విషయం గురించే ఆలోచిస్తున్నది. అయితే వచ్చిన సెస్సు నుండి సిమెంట్ ఇండ్రస్ట్రీస్ ఉన్న చుట్టుప్రక్కల గ్రామాల్లోని రైతులకు ఎంతవరకు నష్టపరిహారం ఇస్తున్నాం, అనారోగ్యానికి గురయితే ఎంత మేరకు ఆదుకుంటాన్నాము, పరిసరాల పరిరక్షణకు ఎంతమేరకు ఖర్చు పెడుతున్నామనే విషయాలను ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం ఉంది.

అదే విధంగా ఈ రోజున పెద్దఎత్తున మైనింగ్ వేస్ట్స్ డిస్పోజల్ పెద్ద సమస్యగా తయారయింది. దీనికి సంబంధించి కామన్ ఫెసిలిటీస్ ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా ఈ డిస్పోజల్స్‌ను వ్యవసాయ భూముల్లోనూ, చుట్టు ప్రక్కల ప్రాంతాల్లోనూ వదలివేస్తున్నారు. చిన్న చిన్న యూనిట్స్ కూడా అదే విధంగా చేస్తున్నాయి. కాబట్టి ఆ డిస్పోజల్స్‌కు సంబంధించి కామన్ ఫెసిలిటీస్‌ను కల్పించడానికి ఈ సెస్ నుండి ఖర్చుపెట్టవలసిందిగా కోరుతున్నాను.

మైనింగ్ ఏరియాల నుండి వచ్చే సెస్సులోని కొంత మొత్తాన్ని రోడ్ల ఏర్పాటు, ఎలక్ట్రిసిటీ ఏర్పాటు, ట్రాన్స్‌పోర్టు ఏర్పాటు, కమ్యూనికేషన్స్ సిస్టమ్ అభివృద్ధి వంటి మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

మినరల్‌కు సంబంధించి క్లస్టర్స్ ఏవయితే ఉన్నాయో, ఆ క్లస్టర్ విలేజ్స్‌కు, ఆ చుట్టుప్రక్కల ప్రాంతాలకు గాని సక్రమమైన మౌలిక వసతులు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. అదే విధంగా క్వారీల్లో పనిచేసే కార్మికుల ఆరోగ్య విషయం మీద కూడా దృష్టి కేంద్రీకరించవలసిన అవసరం ఉంది.
సా.6.10

ఆరోగ్య పరిరక్షణకు ఆసుపత్రులను గాని, ఇన్సూరెన్సును గాని, కామన్ ఇన్సూరెన్సుని గాని ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసి మైనింగ్ ఏరియాలలో ఉన్న ప్రైవేటు ఏజెన్సీలలో పని చేస్తున్న వారికి కూడా ఆ కార్మికుల హక్కును కాపాడే విధంగా ఆరోగ్యపరమైన సదుపాయాలను కల్పించడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. లింగయ్య : అధ్యక్షా, ఈ బిల్లును తెలంగాణా రాష్ట్ర సమితి సమర్థిస్తుంది. కాని కొన్ని సూచనలను చేయదలచుకున్నాము. మేడమ్ ప్రవేశపెట్టిన ఈ బిల్లులో ముఖ్యంగా గమనిస్తే, బొగ్గు మీదనే రూ.70 కోట్లు వస్తోందని ప్రభుత్వము, అందరమూ గమనించవలసిన విషయం. ఎందుకంటే ఉన్న సబ్జెక్టులలో బొగ్గు, సున్నం, గ్రైనైటు కరీంనగరు జిల్లాలోనే ఉన్నాయి. కరీంనగరు జిల్లాకు రావలసిన సీనరేజ్ ఎమౌంటు సెస్ ఎమౌంటు ఇప్పటి వరకూ ప్రభుత్వం వద్దనే పెండింగులో ఉన్నాయి. మా కరీంనగరు జిల్లా తెలంగాణాలోనే అతి దారుణంగా వెనుకబడిన జిల్లా. కాని మా వద్దనే 35 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతోంది. గోదావరిఖని కేంద్రంగా 35 వేల టన్నుల బొగ్గు ఇన్‌ఫ్రాస్ట్రక్చరు, అందులో గ్రామ ప్రాంతాలలో నివసించే ముఖ్యంగా మంథని, మేడారం, పెద్దపల్లి కార్మికులు పని చేస్తున్నారు. సెస్సు వసూలు చేస్తున్నారు గానీ అక్కడున్న పల్లెల పట్ల ప్రభుత్వం దృష్టి సారించడం లేదు. వారికి అవసరమయ్యే కార్యక్రమాలను చేపట్టాలని, ప్రభుత్వం వద్ద ఉన్న సెస్ ఎమౌంటును వెంటనే రిలీజు చేసి, మా జిల్లాకు ఉపయోగపడే విధంగా సహకరించవలసిందిగా కోరుతూ ఈ బిల్లుకు సంపూర్ణంగా మద్దతు నిస్తూ, నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

శ్రీ జి. సాయన్న : అధ్యక్షా, మైనింగ్ మినిస్టరు గారు ప్రవేశపెట్టిన ఈ బిల్లులో సెస్సు విషయంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గాని, ఇండియా సిమెంట్సు వెర్సెస్ స్టేట్ ఆఫ్ తమిళనాడు, కేశోరామ్ సిమెంట్సు వెర్సెస్ వెస్ట్ బెంగాల్ విషయంలో గాని సుప్రీం కోర్టు స్పష్టంగా చెప్పింది, రాయల్టీ ఉన్న తర్వాత మళ్లీ సెస్ తీసుకోకూడదని. అయినా ఇప్పుడు ఖనిజం మీద సెస్ వల్ల దాదాపు సంవత్సరానికి రూ.105 కోట్లు వరకూ ఆదాయం వస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. అయితే ఇప్పుడు మైనర్ మినరల్స్‌గా కేవలం 6 మినరల్సునే తీసుకోవడం జరిగింది. బొగ్గు, సహజ వాయువు, క్రూడ్ ఆయిల్, బెరైటీస్, సున్నపు రాయి, గ్రెనైటు. ముఖ్యంగా మైనర్ మినరల్ అత్యధికంగా వాడుతున్నది స్టోన్ అండ్ మెటల్ గాని, బ్రిక్స్ గాని, శాండ్ గాని, మొరం గాని అది కూడా గ్రామీణ ప్రాంతంలో ఉన్న వాగుల నుంచి తీస్తున్నాము కాబట్టి ఆ చుట్టు ప్రక్కల గ్రామాలకు ఈ సెస్సు ద్వారా ఉపయోగపడుతుంది కాబట్టి వాటిని వీటిలోంచి ఎందుకు తొలగించలేదని మంత్రి గారిని అడుగుతున్నాను.

అదే విధంగా సెస్సు రూ.105 కోట్లు సంవత్సరానికి మనకు వస్తోంది కనుక ఆయా గ్రామ పంచాయతీలకు గాని, మండలాలకు గాని, జిల్లా పరిషత్తులకు గాని ఏ రేషియోలో ఇస్తున్నారు? ఒక గ్రామంలో గాని, దాని చుట్టు పక్కల ఉన్న గుట్టల నుండి గాని తీసుకున్నా అక్కడ వచ్చిన సెస్సును ఆ గ్రామ పంచాయతీకి ఏ నిష్పత్తిలో ఇస్తున్నారో స్పష్టంగా చెప్పడం జరగలేదు. ఈ గ్రామాలను డెవలప్ చేయడానికి, మంచినీరు, స్కూల్సు, రోడ్సు వంటి వాటి కొరకు స్పష్టంగా ఎంత రేషియో ఇస్తున్నారని అడుగుతున్నాను.

అదే విధంగా, బ్లాక్ గ్రనేట్ మీద గాని, రంగురాళ్ల మీద గాని రాయల్టీ ఏ రాష్ట్రంలోనూ లేనంత మన ఆంధ్రప్రదేశ్‌లోనే డెడ్‌ఎండ్ రూపంలో వసూలు చేస్తున్నాము. ఈ సెస్సు వేయడం వల్ల అధిక భారం పడి, లీజ్ హోల్డర్సు చాలా ఇబ్బందులు పడే అవకాశం ఉంది. ఈ సెస్సు వసూలు చేస్తున్నారు కాబట్టి 10 శాతం వేసి, రాయల్టీలో ఏమైనా తక్కువ చేస్తున్నారా లీజ్ హోల్డర్సుకు? గోదావరి చుట్టుపక్కల ఉన్న సహజ వాయువు ఓఎన్‌జిసి వాళ్లు తీసే గ్యాస్ క్యూబిక్ మీటర్సులో మన రాష్ట్రానికి ప్రతి సంవత్సరం ఎంత ఆదాయం వస్తోంది? దానికి తగ్గట్లుగా మన రాష్ట్ర ప్రభుత్వం ఆ ఏజెన్సీ నుంచి సెస్సును కలెక్టు చేస్తున్నారా? వారు మైనింగ్ ఆఫీసు ద్వారానే సెస్ ఇస్తారా? లేక ప్రత్యేకమైన ఏజెన్సీ ఉందా?

ఏది ఏమైనా ఈ సెస్సు వల్ల గ్రామాలు అభివృద్ధి చెందడానికి చాలా అధికంగా కేటాయించాలని, ఇప్పటికే రాయల్టీ డెడ్ ఎండ్ ద్వారా మైనింగ్ డిపార్టుమెంటుకి లాభాలు వస్తున్నాయి. సక్రమంగా వసూలు చేస్తే, నేను చెప్పిన ఇతర బ్రిక్స్, శాండ్, స్టోన్, మొరం వీటి ద్వారా సెస్ వసూలు చేయవచ్చు. గ్రామాలను అభివృద్ధి చేయవచ్చు. ముఖ్యంగా సహజ వాయువు ద్వారా ఎంత లభిస్తోంది? దీని ద్వారా మార్పు చేయడానికి అవకాశం ఉందా?

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి : అధ్యక్షా, ఈ బిల్లును ఆమోదిస్తూ, గౌరవ సభ్యులు ధర్మశ్రీ గారు, నోముల నరసింహయ్య గారు, దేముడు గారు, కిషన్ రెడ్డి గారు, సాయన్న గారు మెజారిటీ సమర్థిస్తూ మాట్లాడినందుకు ధన్యవాదాలు చెబుతూ, ఇది కొత్తగా తీసుకువచ్చిన చట్టం కాదని, 1975లోనే తీసుకు వచ్చిన చట్టం అని, 1991 వరకూ దీనిని రాష్ట్రంలో అమలు చేస్తూ వచ్చామని తెలియజేస్తున్నాను. ఇది చాలావరకు శాసన సభ్యులు కోరుకుంటున్నట్లు గానే గని క్వారీ ఉన్న ప్రాంతాలలో కార్మికులకు మేలు చేయడానికి తీసుకువచ్చిన సెస్సు ఇది. అక్కడ ఉన్న ఖనిజ వనరులను వినియోగించుకోడానికి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి సెపరేటుగా సెస్సు విధించడం జరిగింది. ప్రధాన రహదారి నుంచి కొన్ని ప్రాంతాలకు లింకు రోడ్లు వేయడం గాని, సామాజికాభివృద్ధి కల్పించడం గాని, నీరు మరియు గాలి, ఇంతకు ముందు కిషన్ రెడ్డి గారు చెప్పినట్లు, పర్యావరణ పరి రక్షణకు గాని ఉద్దేశించబడింది.

క్వారీలో పని చేస్తున్న లేబరుకు కనీస వసతులు ఉండవు. త్రాగడానికి మంచి నీళ్లు ఉండవు. వారి పిల్లలకు స్కూలు గాని, ఆసుపత్రి గాని లీజుకు తీసుకున్న వాళ్లు ఏర్పాటు చేయలేకపోతున్నారు. వారికి ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేయాలంటే ఈ సెస్సును విధించి, దీని ద్వారా వచ్చే ఇన్‌కంతో అవకాశాలు కల్పించాలనే ఆలోచనతో ప్రభుత్వం దీనిని తీసుకురావడం జరిగింది. ఇంతకు ముందు పెద్దలు నోముల నరసింహయ్య గారు చెప్పినట్లు వాస్తవానికి 1990లో ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ కేశోరామ్ సిమెంటు వారు కోర్టుకు వెళ్లడం, సుప్రీం కోర్టు అబ్జెక్షను చెప్పడం వల్ల మన రాష్ట్రంలో 1991 నుంచి ఆపి వేయడం జరిగింది. వెస్టు బెంగాల్ వారు 1992లో కోర్టుకు వెడితే తీసుకోవచ్చునని, అమలు చేయవచ్చునని కోర్టు తీర్పు ఇవ్వడం వల్ల మనకు కూడా కోర్టు అభ్యంతరాలు లేవని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ విధంగా ఈ తీర్పును అనుసరించి మినరల్ బేరింగ్స్ ల్యాండ్ మీద సెస్సును విధించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చట్టం చేయడం జరిగింది. ఇంతకు ముందు చెప్పినట్లు, ప్రధానంగా ఆదాయం కలిగిన ఖనిజాల మీద దీనిని విధించడం జరిగింది. బొగ్గు, క్రూడ్ ఆయిల్, గ్యాస్, బెరైటీస్, సున్నం రాయి, గ్రెనైట్ మీద, సాయన్న గారు చెప్పినట్లు ఇంకా అన్నిటి మీద కూడా వేయాలనే ఉంది.

**సా . 6 . 20**

కానీ చాలామంది రాయల్టీ పెంచుతున్నారు, సెస్ వేస్తున్నారు అని అన్నారు . ఇక్కడ అధిక ఉత్పత్తి చేస్తే ఖనిజాల మీద వేసి వచ్చే ఆదాయంతో అక్కడ వున్న వాళ్లకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కల్పించే పని చేయగలిగితే , మీరంతా సహకరించితే మీరు కోరుకున్న విధంగా అన్నింటిమీద వేసి అవసరమైన మౌలిక సదుపాయాలు పెంచుతామని తెలియజేస్తున్నాను . మీరంతా అభ్యంతరం చెబుతారని ముందు భయపడ్డాను, మీరంతా వీటిని ఇంప్లిమెంట్ చేయడానికి ప్రోత్సహిస్తున్నామని తెలియజేసినందుకు , ముందుగా నర్సింహయ్యగారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను . ఈ సెస్ విధించేది సింగరేణి కాలరీస్ పై వచ్చే ఇన్‌కం, ఒ . ఎన్ . జి . సి, . ఎ . పి . ఎం . డి . సి అనేవిధంగా సిమెంటు రంగ సంస్థలు , గ్రానైట్ వీటికి మాత్రమే వర్తింపజేయడం జరిగింది . వీటన్నింటిమీద చాలా తక్కువగా సెస్ విధించడం జరిగింది . బొగ్గుమీద ప్రతి టన్నుకు రు 20, క్రూడాయిల్ మీద ప్రతి టన్నుకు రు . 640 లు, గ్యాస్ పైన 1000 క్యూబిక్ మీటర్లకు రు 60, బెరైట్స్ మీద టన్నుకు రు . 20, సున్నంరాయిపై టన్నుకు రు . 3, గ్రానైట్‌పై క్యూబిక్ మీటరుకు రు 25, ఈ విధంగా వసూలుచేసినపుడు దాదాపు రు 100 కోట్ల వరకు ఆదాయం వస్తుంది . దీనిని లోకల్ బాడీస్‌కు ఇవ్వడం కాకుండా డిపార్ట్‌మెంట్ దగ్గర ఉంటుంది . ముఖ్యంగా ఇంతకుముందే చెప్పినట్లుగా కార్మికులకు ప్రయోజనం చేయడానికి, స్కూల్స్, నివాసయోగ్యమైన ఇండ్లు, గని ప్రాంతంలో రోడ్లు కరక్టుగా ఉండవు, అటువంటివి ఏర్పాటుచేయడానికి పొల్యూషన్ నుండి కాపాడడానికి చెట్లు పెంచడం, డ్రింకింగ్ వాటర్ వంటివి ఏర్పాటుచేయడం వంటి వాటికి ఈ ఆదాయం ఖర్చుచేయడం జరుగుతుంది . దీనివలన స్థానికులకు గానీ, మైన్ ఆపరేటర్లకు గానీ ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రయోజనం పొందుతారని మరొకసారి తెలియజేస్తూ, మీరంతా చెప్పినట్లు లోకల్ బాడీస్‌కు సెస్ నుండి వచ్చిన ఆదాయం ఇవ్వడం జరగదు . మైనింగ్ ఆదాయం ఇంతకుముందు శాయన్నగారు అడిగినట్లు పంచాయతీలకు 50 శాతం, 25 మండలాలకు, 25 శాతం జిల్లా పరిషత్‌లకు ఇవ్వడం జరుగుతుందని తెలియజేస్తూ, గౌరవ శాసనసభ్యులు దేవుడుగారు, నర్సింహయ్యగారు జిందాల్ బాక్సైట్ విషయం గురించి అడిగారు . గిరిజనులకు మేలు చేయాలనే ఉద్దేశ్యంతో దీనిని చేస్తున్నాము . బాక్సైట్ వెలికి తీయడానికి ఎ . పి . ఎం . డి . సి వారు క్వారీయింగ్ చేయడం జరుగుతున్నది . ప్రైవేటు వారికి ఇచ్చే విషయం డిస్కస్ చేయాలంటే దానిపై ఎ . పి . ఎం . డి . సి వారు చేసుకున్న ఒడంబడిక మీ దృష్టికి తెస్తానని తెలియజేస్తూ, ఈ చట్టం వలన మేలు జరుగుతుంది కాబట్టి దీనిని మీరంతా బలపరచాలని మరొకసారి కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ జి దేవుడుః జిందాల్ విషయం తరువాత చూద్దాము . రంగురాయి సమస్య గత ప్రభుత్వంలో చెప్పాము . . మనుషులు చనిపోతున్నారు . రిజర్వు ఫారెస్ట్‌లో ఉంది . అది త్రవ్వడం వలన ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది . ఆ గ్రామాలకు రోడ్లు, స్కూల్స్, హాస్పిటల్స్ వస్తాయి అని ఆశపడుతున్నాము . కోట్ల విలువచేసే రంగురాళ్లు నా

కానిస్టిట్యుయెన్సీలో వున్నాయి . గవర్నమెంట్‌కు చెప్పాము . జిల్లా కలక్టరుగారికి కూ డా చెప్పాము . చాలా మంది ప్రజలు బాగుపడ్డారు . నా కానిస్టిట్యుయెన్సీ మాత్రం రిచ్ . ప్రజలు మాత్రం పూర్ . రాష్ట్రానికి కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది . ట్రైబల్ కమిటీ ద్వారా ఈ కార్యక్రమం చేపట్టాలని కోరుతున్నాను .

శ్రీమతి పి . సబితా ఇంద్రారెడ్డి : స్పీకర్ సర్, ఈ రంగురాళ్లు ఫారెస్ట్ ఏరియాలో ఉందని గౌరవ శాసనసభ్యులే చెబుతున్నారు . మైనింగ్, లీజు ఫారెస్ట్ ఏరియాలో ఇవ్వకూడదని చట్టం ఉంది . అందువలన ట్రైకార్ సంస్థ ద్వారా, ఇది కూడా ప్రభుత్వరంగ సంస్థ, అందువలన ఈ సంస్థ ద్వారా ట్రైబల్ సొసైటీలను ఏర్పాటుచేసి ఈ మధ్య 7 సొసైటీలకు ఇచ్చాము . ఈ సంస్థ ద్వారా ఈ సొసైటిలను మెయిన్‌టెయిన్ చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది .

MR. SPEAKER : Now, the question is :

" that the Andhra Pradesh Mineral Bearing Lands (Infrastructure) Cess Bill, 2005, be taken into Consideration"

(Pause)

The motion was adopted and the Bill was Considered.

MR. SPEAKER : Now, I will put the clauses to vote.

" There are no amendments to Clauses-2 to 3 and they are before the House"

Now, the question is :

" That Clauses-2 to 3 will stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses-2 to 3 were added to the Bill.

MR. SPEAKER : There is one Non-official Amendment for Clause 4. The notice given by Sri G. Kishan Reddy is before the House.

Now, the question is :

" Add the following as Sub-clause-4 after Sub-Clause-3 of Clause-4 :

(4) The entire sum of cess thus collected shall be spent only for the purpose of creation of infrastructure and other facilities in the mineral bearing lands, mining clusters, such as,

a) Creation of common facilities for disposal of mining waste.

b) Creation of housing and sanitation for the workers.

c) Training and up-gradation of workers skills.

d) Up-gradation of health and medical facilities for the workers.

e) Provision of powers, transport and communication facilities for the mining areas and mining clusters.

f) The compliance of the expenditure in the requisite manner shall be monitored by an officer not less than the rank of Joint Director, Department of Mines and Geology."

(Pause)

The motion was negatived and the amendment was lost.

MR. SPEAKER : Now, the question is :

" Clause-4 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause-4 was added to the Bill.

MR. SPEAKER : There are no amendments to Clauses 5 to 9, Clause-1, Enacting Formula and Long Title and they are before the House.

Now, the question is :

" that Clauses 5 to 9, Clause-1, Enacting Formula and Long Title do stand part of the Bill. "

(Pause)

The motion was adopted and Clause 5 to 9, Clause-1, Enacting Formula and Long Title were added to the Bill.

MR. SPEAKER : Now, I will request the Minister to move the bill for passing.

SMT. P. SABITHA : Sir, with your permission, I beg to move :

" that the Andhra Pradesh Mineral Bearing Lands (Infrastructure) Cess Bill, 2005, be Passed."

MR. SPEAKER : Motion moved. Now, the question is :

" that the Andhra Pradesh Mineral Bearing Lands (Infrastructure) Cess Bill, 2005, be Passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

## 4. 2005, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (రెండవ సవరణ )బిల్లు (2005/ఎల్.ఎ.బిల్లు నెం.29 )(ఆమోదించబడినది)

SRI K. LAXMINARAYANA : Sir, with your permission, I beg to move :

" that the Andhra Pradesh Co-operative Societies (Second Amendment) Bill, 2005, be taken into Consideration)

MR. SPEAKER : Motion moved. Now, discussion on the Bill.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ ః అధ్యక్షా, ఇది చాలా చిన్న బిల్లు . కాని పరిస్థితిలో దీనికి ఎమెండ్‌మెంట్ మేము తేవాల్సిన పరిస్థితి ఏర్పడింది . దీనికి డిస్కషన్ అవసరం ఉందని నేను భావించడంలేదు . ఇంతకుముందే యాక్ట్‌లో ఉన్న పర్సన్ ఇన్‌చార్జిలు టెరం 5 సంవత్సరాలు ఉండేది . కానీ జూలై 31 తో అది ఐపోయింది . జూలై 25 వరకు రీ స్ట్రక్చరించ్ ప్రాసెస్ పూర్తి కాకపోవడం వలన , 31 జూలైన ఎన్నికలు పెట్టలేకపోవడం వలన తప్పనిసరి పరిస్థితిలో ఎమెండ్‌మెంట్ తేవాల్సిన పరిస్థితి ఏర్పడింది . దీనికి చర్చ అవసరం ఉంటుందని నేను భావించడంలేదు . ఈ బిల్ పాస్ చేయడంలో అంతా సహకరించాలని రిక్వెస్ట్ చేస్తున్నాను .

సా.6.30

శ్రీ కె.కళా వెంకట్రావు ః అధ్యక్షా, బిల్ నెం.29లో అమెండ్‌మెంట్ తీసుకొచ్చారు. అమెండ్‌ంట్ తోపాటు నిన్ననే నోటిఫికేషన్ కూడా ఇవ్వడం జరిగింది. నోటిఫికేషన్ ఇచ్చిన తరువాత జరుగుతున్న పరిణామాల గురించి, బిల్లుకు సంబంధించిన అంశాలతోపాటు మనం చర్చించుకోవలసిన అవసరం వుంది. సంఖ్యాబలం కోసం కొన్ని కార్యక్రమాలు జరుగుతున్నాయి. సంఖ్యాబలం అనేటటువంటి దాని గురించి చెప్పుకోవాలంటే, 1971 లో కాంగ్రెస్ పార్టీకి 300 పార్లమెంట్ సీట్లు వస్తే, 1975 లో ఎమర్జెన్సీ పెట్టుకోవలసిన పరిస్థితి వచ్చింది. 1977 లో వచ్చిన జనతాపార్టీకి 300కు పైగా సీట్లు వస్తే, 1980 వచ్చేసరికి పతనమైంది. 1984లో శ్రీమతి ఇందిరా గాంధీ గారు చనిపోతే ఆ పార్టీ 440 పై చిలుకు సీట్లు తెచ్చుకున్నప్పటికీ, ఆ తరువాత నాలుగున్నర సంవత్సరాలలో జరిపిన ఎన్నికలలో 180 సీట్లతో ఓడిపోవలసిన పరిస్థితి వచ్చింది.

ఇవన్నీ డెమాక్రటిక్ సిస్టమ్‌లో మనం చూస్తున్నాము. ఈ రోజు ఉదయం నుంచీ మా జిల్లాకు ఇక్కడ నుంచి 5, 6 ఫోన్లు వెళ్లాయి. మంత్రి గారి దృష్టికి తీసుకురావాలని చెబుతున్నాను. ఒక చోట కోపరేటివ్ హెడ్ క్వార్టర్స్ వుండే చోట ఎలక్షన్లు పెడుతున్నారు. మరొక చోట మండల హెడ్ క్వార్టర్స్‌లో ఎలక్షన్లు పెడుతున్నారు. శ్రీకాకుళం జిల్లాలోని రేగిడి ఆముదాల వలస మండల హెడ్ క్వార్టర్స్‌లో ఒక హైస్కూలు వుంటే, అక్కడ 13 బూత్‌లు అవసరమైతే, ఉదయం కోపరేటివ్ ఆఫీసర్ వచ్చి, హైస్కూల్‌కు 2 గేట్లు వున్నాయి, ఇక్కడ కాంపౌండ్ వాల్‌కూడా వుంది, 8 రూమ్స్ వున్నాయి, 13 బూత్‌లూ ఒకటే చోట పెట్టుకుంటే బాగుంటుందని చెప్పారు. మధ్యాహ్నం 4 గంటలకు ఆర్.డి.ఒ. గారు వచ్చి, పోలీసు స్టేషన్‌లో 3 బూత్‌లు, ఎం.ఆర్.ఒ. ఆఫీసులో 3 బూత్‌లు, ఎం.డి.ఒ. ఆఫీసులో 7 బూత్‌లు పెడితే బాగుంటుందని రిపోర్ట్ చేసారు. ఇదీ ఈ రోజు ఉదయం నుంచీ సాయంత్రం వరకూ జరిగిన తతంగం.

ఓట్లు వేస్తే గెలుచుకోండి కాని, గెలవడానికి వున్న డెమాక్రటిక్ సిస్టమ్‌ను డైల్యూట్ చేయడం మంచి పద్ధతి కాదని తమరి ద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రతి జిల్లాలోనూ వుండే శాసన సభ్యులందరికీ ఇది అనుభవంలోకి వచ్చే వుంటుంది. నిన్ననే నోటిఫికేషన్ వచ్చింది, ఇప్పుడు కార్యక్రమాలు జరుగుతున్నాయి. నా నియోజక వర్గంలో శివాం అనే గ్రామం వుంది. అక్కడ కోపరేటివ్ ఆఫీసులో వుండే ఎకామడేషన్ బాగానే వుంది. కాని బూత్‌ను మండల హెడ్ క్వార్టర్స్‌లో పెట్టుకుందామంటే, నిజానికి అక్కడ కన్నా ఆ గ్రామంలోనే అకామడేషన్ బాగుంది. ఇదేమిటని జిల్లా యంత్రాంగాన్ని అడిగితే మా బాధలు మాకుంటాయని వారు చెబుతున్నారు.

అందుకని నేను కోరేది, అటువంటివి ఏమీ లేకుండా సక్రమమైన పద్ధతిలో ఎన్నికలు నిర్వహించండి. ఎక్కువ సీట్లు వస్తే పరిపాలన చేయండి, తప్పేమీ లేదు. సమయం వచ్చింది కాబట్టి మంత్రి గారి దృష్టికీ, సభ దృష్టికీ, మీ దృష్టికీ తీసుకు వద్దామనే ఉద్దేశ్యంతో చెబుతున్నాను. ఇక సంఖ్యా బలం తోపాటుగా ఉచ్చారణ, సంబోధన, మాట తీరు – నేను రాష్ట్ర నాయకుల గురించి చెప్పలేదు, సెంట్రల్ లెవెల్‌లో ఏ విధంగా క్రింద పడ్డారో, వాటి గురించి మాత్రమే చెప్పాను. వాటిని గురించి ఆంధ్ర ప్రదేశ్‌లో మనం అందరం జ్ఞాపకం పెట్టుకుంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

ఈ బిల్లులో 5 సంవత్సరాలకు బదులు 6 సంవత్సరాలకు మారుస్తున్నారు, పెద్దగా దీనిని వ్యతిరేకించవలసిన పరిస్థితి లేదు. కాని ఇప్పుడు వుండే పరిస్థితిని మంత్రిగారి దృష్టికి తమరి ద్వారా తీసుకువచ్చాను. కలెక్టరు గారికి కాని, డి.సి.ఒ. గారికి కాని హైదరాబాదు నుంచి గంట గంటకూ ఫోన్లు వెళుతుంటే, వారు అక్కడ పడరాని బాధలు పడుతూ, వాటిని అమలు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటువంటి కార్యక్రమాలను మానుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఈ బిల్లుకు సంబంధించి పెద్దగా వ్యతిరేకత చూపించవలసిన అవసరం లేదు కాని, 2, 3 సూచనలు చేయాలి. కోపరేటివ్ ఎన్నికలకు సంబంధించి, దానికి పూర్తి కాలం నిర్ణయించారు, ఎన్నికలు జరగబోతున్నాయి. కాల పరిమితికి సంబంధించి ఒక సంవత్సరం పెంచారు, బాగుంది. ఆరోగ్యకరమైన సొసైటీలు వుండడం కోసం ఇప్పటికే వాటిని కుదించారు. కుదించిన తరువాత కూడా రికవరీలు లేవు. ఈ రోజు నాబార్డుకు సంబంధించి ఏ రకమైన గ్యారంటీ తీసుకునేటట్లు లేదు, అప్పులు ఇచ్చేటట్లుగా లేదు. బుక్ ఎడ్జస్ట్‌మెంట్స్ మాత్రమే వుంటాయి. నేను తీసుకున్నట్లుగానూ, తిరిగి ఇచ్చేసినట్లుటగానూ పేపర్ మీద వుంటుంది. కమర్షియల్ బ్యాంకుల వారు డబ్బులు ఇవ్వగలుగుతున్నారు, గవర్నమెంటు నుంచి మనం మాత్రం ఇవ్వలేకపోతున్నాము.

ఒక వైపున రైతాంగానికి మనం అప్పులు ఇవ్వవలసిన అవసరం వుంది. ఆ అప్పులను మనం కోపరేటివ్ సొసైటీల ద్వారా మాత్రమే ఇవ్వగలుగుతాము. మరి వాటిని ఎట్లా స్ట్రెంగ్థెన్ చేస్తారు? యాక్చువల్ రికవరీలు మాత్రం జరగడం లేదు. పెద్దల దగ్గరే పెద్ద బకాయిలు వున్నాయి. మధ్య తరగతి, చిన్న వారి దగ్గరా పెద్ద బకాయిలు లేవు. మరి ఏ విధమైన డ్రైవ్ చేస్తారు ? ఏ రకమైన డ్రైవ్ చేసి సొసైటీలను సజీవంగా వుంచగలుగుతారు ? చాలా సొసైటీలను మండలానికి ఒకటి చొప్పున చేసారు, మహాఅయితే 2 చేసారు. సొసైటీలను నిర్జీవంగా కాకుండా, సజీవంగా వుండేలా ఎట్లా చేస్తారో మంత్రిగారు చెప్పాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్ సహకార రంగం చట్టం 1964 ప్రకారంగా, 1995లో ఎన్నికలు జరుపగా, 2000 సంవత్సరానికల్లా వాటి కాల పరిమితి ముగిసింది. వాటి టెర్మ్ అయిపోయి 5 సంవత్సరాలు దాటి పోయింది. అయినా కూడా పర్సన్ ఇన్‌ఛార్జ్‌లు కంటిన్యూ అయ్యారు. ఇది చాలా అన్‌డెమాక్రటిక్‌గా వుంది. కాల పరిమితి ముగియగానే వెంటనే ఎన్నికలు జరపాలని చట్టంలో చాలా స్పెసిఫిక్‌గా పొందుపరిస్తే బాగుంటుందని నేను అభిప్రాయపడుతున్నాను.

ఇక సొసైటీల సంఖ్యను వయబిలిటీ పేరుతో బాగా కుదించారు. మరి అవి అప్పులెలా ఇస్తాయనుకుంటున్నారు ? మీరు ఏ రకంగా సొసైటీలను స్ట్రెంగ్థెన్ చేస్తారు ? సహకార రంగానికి సంబంధించిన ప్రధానమైన ఉద్దేశ్యాలను, లక్ష్యాలను, అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఆలోచించిన విధానాలను ఎట్లా అమలు పరుస్తారు, ఏ రకమైన పద్ధతులలో ముందుకు తీసుకువెళతారని నేను ప్రశ్నిస్తున్నాను. సహకార బ్యాంకుల ద్వారా మాత్రమే రైతులకు అప్పులు వచ్చే పరిస్థితి వుంటుంది కాబట్టి వాటిని స్ట్రెంగ్థెన్ చేయడానికి మంత్రి గారు తగిన చర్యలు తీసుకుంటే బాగుంటుందని తమరి ద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను.

డా. ఎస్.శైలజానాథ్ : స్పీకర్ సర్, ఈ బిల్లును తప్పనిసరిగా తీసుకురావలసిన పరిస్థితి వచ్చింది. గతంలో సహకార రంగాన్ని పట్టించుకోకపోవడం వల్ల, రీస్ట్రక్చరింగ్, సహకార రంగాన్ని బాగా చూస్తామని చెప్పుకుంటూ కొన్ని సంవత్సరాలు పొడిగించి అట్లానే వుంచడం వల్ల చివరకు అనివార్యమైన పరిస్థితులలో పర్సన్ ఇన్‌ఛార్జ్‌లను కంటిన్యూ చేసిన పరిస్థితి ఏర్పడింది. ఆల్‌రెడీ జరిగిపోయిన ఒక కార్యక్రమానికి ఆమోద ముద్ర వేసే పరిస్థితి. కాబట్టి ఈ బిల్లును బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె.లింగయ్య ః అధ్యక్షా, ఈ బిల్లును తెలంగాణా రాష్ట్ర సమితి బలపరుస్తుంది కాని, కొన్ని ముఖ్యమైన సూచనలను చేయదలచుకున్నాను. ఇంతకు ముందు వెంకట రెడ్డి గారు చెప్పినట్లుగా, భారత దేశంలో సహకార రంగానికి అంకురార్పణ చేసింది పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ. సహకార రంగంలో వున్న లోటుపాట్లను ఎప్పటికప్పుడు సరి చేసుకుంటూ, చిన్న, సన్న కారు రైతులకు, పేద వారి ఆర్థిక వికాసానికి, వారి ఆర్థిక పరిపుష్టికి సహకార రంగం ద్వారా రుణాలను ఆర్థిక సహాయాన్ని అందించాలనే సత్‌సంకల్పం ప్రభుత్వం తీసుకోవడం దీని ముఖ్యోద్దేశ్యం.

సా.6.40

శ్రీ కె. లింగయ్యః దురదృష్టవశాత్తు 1995లో ఎన్నికలు జరిగితే, ఇప్పటివరకూ మళ్లీ ఎన్నికలు జరగకపోవడం బాధాకరమైన విషయం. రాజ్యాంగ అధికరణ 74,75 ప్రకారంగా ప్రతి 5 సంవత్సరాలకు ఎన్నికలు జరిగే విధంగా దీనిని వర్తింపచేసే విధంగా మంత్రిగారు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. సహకార రంగ సభ్యులు మంచి వారు అయితే బాగుంటుంది. హైదరాబాదు పట్టణంలో ప్రొడన్షియల్ కోఆపరేటివ్ బ్యాంక్ ఉంది. అనేక మంది పెద్దలు ఆ బ్యాంకులో సభ్యులయి ఉండి కూడా బ్యాంక్ దివాలా తీసింది. ఎక్కడ కూడా కోఆపరేటివ్ సొసైటీని రైతులు ముంచినది లేదు. ప్రభుత్వం ఏమి ఆర్థిక సహాయం ఇవ్వకపోయినా పెత్తనం తగ్గించవలసిన బాధ్యత సదరు ప్రభుత్వం మీద ఉంది.గౌ.నీయులు డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత కొన్ని వీకర్ సెక్షన్స్ లేబర్ కాంట్రాక్ట్ ఫెడరేషన్‌లను మూసి వేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని మూసి వేశారు. అందులో వేలాది మంది సభ్యత్వం తీసుకున్నవారు ఉన్నారు. వారికి నష్టం జరగకుండా ఉండే విధంగా ప్రభుత్వం చర్య తీసుకోవాలని కోరుతున్నాను. ఈ మంత్రిగారు గతంలో కూడా ఇదే శాఖను నిర్వహించారు. వారికి పరిపక్వంగా శాఖ గురించి అంతా తెలుసు. ఈ విధంగా పునరావృతం కాకుండా ఎన్నికలు 73-74 రాజ్యాంగ అధికరణ ప్రకారంగా ప్రతి 5 సంవత్సరాలకు అయేటట్లు చేయాలని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః చాలా సంతోషం. ఈ బిల్లు మీద మాట్లాడిన కళా వెంకట్రావు, నోముల నర్సింహయ్య, వెంకటరెడ్డి, డా. శైలజానాథ్, లింగయ్యగార్లు బిల్లుకి సంబంధించి మాట్లాడారు. అందరూ యునానిమస్‌గా అభ్యంతరం చెప్పనందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. పెద్దలు కళా వెంకట్రావు గారు పదవులు వస్తూ ఉంటాయి, పోతూ ఉంటాయని అన్నారు. ప్రజలు ప్రస్తుతం సంఖ్యాబలం పేరుతో అధికారాన్ని అప్పచెబితే ఎన్నికలు విచ్చలవిడిగా చేస్తున్నారని అన్నారు. వారిని ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవలసిందిగా కోరుతున్నాను. 5 సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరగాలి. 1995లో ఎన్నికలు అయిన తరువాత 2000 సంవత్సరంలో జరపాలి. ఈనాడు జరపవలసిన అవసరం ఏమి వచ్చింది? సంఖ్యా బలం మనకు ఉంది, ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ప్రజలకు పంచకుండా మనం చేసాము కాబట్టి ఈనాడు ఈ విధంగా పెంచుకోవలసిన అవసరం వచ్చింది. ప్రస్తుతం మనకు ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగపరచుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో ఏదైనా అవకతవకలు జరిగితే అని మాట్లాడారు. అలా ఉంటే చట్టానికి వ్యతిరేకంగా క్రింద ఉన్న అధికారులు, ఏ చర్యలు చేపడుతున్నా, ఖచ్చితంగా వారిపై చర్యలు తీసుకుంటామని చెబుతున్నాను. చట్ట పరిధిలో కాకుండా, చట్టానికి వ్యతిరేకంగాఅని నోములనర్సింహయ్యగారు చెప్పారు.

మనం ఇప్పుడు మాట్లాడుకున్న బుక్ అడ్జస్ట్‌మెంట్ కోఆపరేటివ్ సిస్టంఅని అన్నారు. ఇది ఈ రోజు వచ్చింది కాదు. ఈ బుక్ అడ్జస్ట్‌మెంట్ సిస్టంని అవాయిడ్ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీ స్కీమ్‌లో జూన్ నెలాఖరు వరకూ ఉంది. ఈ సబ్సిడీ స్కీమ్‌ని జూలై 1వ తేదీ నుండి మళ్లీ ఖరీఫ్‌లో దాటివేసే పరిస్థితి ఉంది . దీనిని అవాయిడ్ చేయడం కోసం ఈసారి

ఏప్రిల్ 30 తరువాత ప్రభుత్వం ప్రకటించిన సబ్సిడీని పెంచలేదు. ఎందుకంటే, ఏప్రిల్ 30 తరువాత జూలైలో తీసుకొన్న ఫ్రెష్ లోన్ కట్టేసి చేయాలి.

ఈ సిస్టంని డెవలప్ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత తోటి శాసనసభ్యులు, పార్టీ పరంగా ఎంత ఒత్తిడి తెచ్చినా దీనిలో డిసిప్లిన్ తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ఏప్రిల్ 30 తరువాత ఒక్క రోజు కూడా ఈ సబ్సిడీ పథకాన్ని ఎక్స్టెండ్ చేయకపోవడానికి కారణం లోనింగ్ సిస్టం ప్రాపర్గా తీసుకురావడం అనేదే ప్రస్తుత పద్ధతి. వెంకటరెడ్డిగారు కూడా మాట్లాడారు. రీ స్ట్రక్చరింగ్ గురించి మాట్లాడారు. ఈనాడు భారతదేశం అంతా చెప్పవలసిన పరిస్థితి ఉంది. మొన్న పెద్దలు మన్మోహన్ సింగ్గారు, ముఖ్యమంత్రిగారితో మీటింగ్ పెట్టినప్పుడు వైద్యనాధన్ రిపోర్ట్ భారతదేశం మొత్తం యాక్సెప్ట్ చేయడం జరిగింది. ఆ తరువాత రీస్ట్రక్చరింగ్ కంపల్సరీగా వయబుల్, నాన్వయబుల్ దృష్టితో మనం చెప్పుకోవలసినదే.

గర్వంగా చెప్పుకోదగింది ఏమిటంటే, భారతదేశంలో వైద్యనాధన్ కమిటి రిపోర్ట్ యాక్సెప్ట్ చేసిన తరువాత మన దేశంలో మొట్టమొదటగా మన రాష్ట్రం రీస్ట్రక్చరింగ్ని పూర్తి చేయడం జరిగింది. ఎన్నికలు జరిగిన పరిస్థితి అది. కేంద్ర ఫైనాన్స్ మినిస్టర్ రీస్ట్రక్చరింగ్ చాలా కష్టమైన టాస్కఅనీ, దానిని పూర్తి చేసినందుకుగాను వారు అభినందించారు. భారతదేశం అంతా కూడా సహకార రంగాన్ని పటిష్టం చేయాలనేదే భారత ప్రభుత్వ ఆలోచన. మిగతా సభ్యులు బిల్లుకు సంబంధం లేని సూచనలను ఇచ్చారు. ఖచ్చితంగా సహకార రంగాన్ని పటిష్టం చేద్దామనేదే ప్రభుత్వ ఉద్దేశ్యం. మరొకసారి గౌరవసభ్యులను కోరేదేమంటే, ఇది తప్పనిసరి పరిస్థితిలో టు అవాయిడ్ ది లీగల్ కాంప్లికేషన్స్ ఈ పరిస్థితి ఏర్పడింది. తమ ద్వారా మరొకసారి గౌరవ సభ్యులకు బిల్లును పాస్ చేయాలని కోరుతున్నాను.

MR. SPEAKER: The question is :

" That the Andhra Pradesh Cooperative Societies (Second Amendment) Bill, 2005 be taken into consideration. "

(PAUSE)

The motion was carried and the Bill was considered.

MR. SPEAKER: The question is:

" That the Clause 2, Clause 3 and Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was carried and Clause 2, Clause 3 and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI KANNA LAKSHMINARAYANA: Speaker sir, I beg to move :

" That the Andhra Pradesh Cooperative Societies (Second Amendment) Bill, 2005 be passed. "

MR. SPEAKER: Motion moved. The question is :

" That the Andhra Pradesh Cooperative Societies (Second Amendment) Bill, 2005 be passed. "

(PAUSE)

The motion was carried and the Bill was passed.

**5. 2005, ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ (నాల్గవ సవరణ )బిల్లు**
**(2005/ఎల్.ఎ.బిల్లు నెం.26 )(ఆమోదించబడినది)**

SRI KONATHALA RAMAKRISHNA: Speaker sir, I beg to move :

" That the Andhra Pradesh Excise (Fourth Amendment) Bill, 2005 be taken into consideration. "

MR. SPEAKER: Motion moved.

SRI KONATHALA RAMAKRISHNA: Speaker sir, I beg to move :

" That the Andhra Pradesh (Regulation of Whole Sale Trade and Distribution and Retail Trade in Indian Liquor, Foreign Liquor, Wine and Beer) (Amendment) Bill, 2005 be taken into consideration."

MR. SPEAKER: Motion moved. Both the Bills are clubbed together so that the Members may discuss them together. Before going into the discussion, the Minister may explain the objects and reasons of the Bills.

శ్రీ కొణతాల రామకృష్ణః 1968లో ఎక్సైజ్ పాలసీ రూపొందించబడింది. మధ్యలో చిన్న చిన్న అమెండ్‌మెంట్స్ తీసుకురావడం జరుగుతోంది. రూల్స్ మొత్తం పూర్తిగా ఫ్రేమ్ చేయడానికి అమెండ్‌మెంట్ మూవ్ చేయవలసి వస్తుంది. 31.3.05న లైసెన్సింగ్ విధానం పూర్తి కావడంతో కొత్త లైసెన్సింగ్ విధానాన్ని చేపట్టడం, ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్‌లో కొన్ని అభ్యంతరాలు వ్యక్తపరచడం జరిగింది. యాక్ట్‌లో కొన్ని మౌలిక మార్పులు తీసుకురావడం జరిగింది.అవి లైసెన్సింగ్ విధానంలో లైసెన్స్ ఫీ విధానంలో కొన్ని ఎగ్జెంప్షన్స్, రూల్స్ అమలుచేసే అధికారులు ప్రభుత్వానికి ఉండే విధంగా మ్యానుఫ్యాక్చరర్స్, సెల్లింగ్, సప్లయింగ్, హోల్‌సేల్ డీలర్స్ వీటికి సంబంధించి విపులంగా ఈ చట్టంలో కొన్ని మౌలిక మార్పులు తీసుకువచ్చి వివరణ ఇవ్వడం జరిగింది. అంతకన్నా కొత్తగా వచ్చింది ఏ మాత్రమూ లేదు. కాబట్టి దీనిని పాస్ చేయాలని కోరుతున్నాను.
సా.6.50

శ్రీ జి.ఎస్.ఎస్. శివాజి :- అధ్యక్షా, ఇది ఆర్డినెన్స్ ద్వారా ఇప్పటికే అమల్లోకి వచ్చిన విధానం. అమలులోకి వచ్చిన విధానాలకు సంబంధించిన చర్చ చట్ట ప్రకారం చేయాల్సి ఉంది. కాబట్టే చేస్తున్నాము. ఆర్డినెన్స్ రాక ముందు చర్చకు, ఆర్డినెన్స్ వచ్చిన తరువాత చర్చకు చాలా వ్యత్యాసం ఉంటుందని మీ దృష్టికి తెస్తున్నాను. ఈ మార్పులు, చేర్పులు అన్నవి ప్రధానమైన అంశానికి సంబంధించినవి. విధాన పరమైన నిర్ణయానికి సంబంధించింది కాబట్టి, ఆర్డినెన్స్ రాకముందే దీనిపై చర్చ జరిగి ఉంటే బాగుండేదేమో. ఏదేమైనప్పటికి, విజ్ఞులైన పరిపాలకులు, అధికారులు ఉన్నారు. మరి ఎందుకు తొందరపాటు చర్యలు ఈవిధంగా జరుగుతూన్నాయో అర్థం కావడం లేదు. కోర్టు మనకు ఆదేశిస్తే తప్ప, మనం సరిచేసుకోలేని పరిస్థితుల్లో ఉన్నాము. ఆర్డినెన్స్, రాజ్యాంగబద్ధంగా, ఒక ప్రత్యేకమైన పరిస్థితుల్లో ప్రభుత్వానికి ఉన్న ఒక అవకాశం. ఈ విషయంలో కోర్టు కొన్ని వివర్శలు చేసింది. కాబట్టి దానిని ఆర్డినెన్స్‌గా తీసుకు వచ్చి చర్చకు పెడుతున్నాము. దీని విషయమై కోర్టు చేసిన విమర్శలు చాలా తీవ్రంగా ఉన్న విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ప్రభుత్వ విధానాన్ని 'మాఫియా' విధానంతో కోర్టు పోల్చడం జరిగింది. కోర్టు ఫైండింగ్స్ ఇచ్చిన జి.ఓ. 184 రద్దు చేసినప్పుడు, మాఫియా చేసే పని ప్రభుత్వం చేయడం, గొప్ప మాఫియా నియంత, ఈ విధమైన మాఫియాకి సంబంధించి విమర్శలు చేసిందంటే ఈ లోపాలను గుర్తించాలి. ఈ లోపాలను సరిచేయాలి. ప్రస్తుతం అవలంభిస్తున్న విధానంతో మాఫియా కార్యకలాపాలను ఎంతవరకు అరికట్టగలిగామో ఆలోచించాల్సిందిగా కోరుతున్నాను. మాఫియా కార్యకలపాలు జరుగుతున్నాయా, లేదా, అని అడిగితే అసెంబ్లీలో 'లేదని' మంత్రి గారు సహజంగానే అం టారు. నేనూ అదే అంటాను.

వాస్తవంగా బయట జరుగుతున్న విషయం మీకు తెలుసు, నాకు తెలుసు, అధికారులకు తెలుసు. ఈ విషయంలో ఎంత వరకు అరికట్టగలిగాము. అరికట్టగలిగినా అవకాశాలు ప్రభుత్వం పూర్తిగా ఉపయోగిస్తుందా. లేకపోతే మాఫియా`సంబంధాలు ఉన్న వ్యక్తులను ఎప్పుడూ, చూసి చూడకుండా వ్యవహరిస్తున్నమా అనే విషయాలను గమనించాల్సి ఉంది. ఈ విషయమై ప్రభుత్వం కూడా ఆలోచించాలని కోరుతున్నాను. ఎన్నికల మ్యానిఫెస్టోని చూస్తే,దాని విశిష్టతను వేరే చెప్పక్కరలేదు. వంద సంవత్సరాల చరిత్ర కలిగిన పార్టీ. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఏమి చెప్పారు. ఏమి జరుగుతోంది. దశల వారీగా మద్య నిషేధం అమలు చేస్తామని చెప్పారు. ఇప్పుడు దశ, దిశ లేదనే అర్థం వచ్చేట్లు చేస్తున్నారా? ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. మద్యపానానికి వ్యతిరేకంగా, పూర్తి గా నిషే ధించడం సాధ్యమౌతుందా, కాదా అంటే సాధ్యం కాదన్నది నా వ్యక్తిగత అభిప్రాయం. మద్యనిషేదం దిశగా, ప్రభుత్వం చర్యలకు మనందరం సమిష్టిగా కృషి చేయాడం ఎంతైనా అవసరమని ఈ సందర్భంగా మీ దృష్టికితీసుకు వస్తున్నాను. మా తండ్రి గారి సమాకాలీకులు, పెద్దలు శ్రీ రోశయ్య గారు, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మద్యపాన నిషేదం విషయంలో టి.వి.లో ప్రసంగించిన విషయం గురించి వివరంగా చెప్పాల్సిన అవసరం లేదు. అది అందరికి తెలిసిందే. ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం ఏ విధంగా ప్రోత్సహిస్తున్నదని రోశయ్య గారు చెప్పారో దాని గురించి ఆలోచించి, ఇప్పుడు ప్రభుత్వం ఏవిధంగా చేస్తున్నదో రెంటిని బేరీజు వేసుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. పరిపాలనా సౌలభ్యం గురించి బిల్లు పెట్టారు. ఆర్డినెన్స్ ప్రత్యేక పరిస్థితుల్లో కాకుండా, ఆర్డినరిగా జరుగుతున్న వ్యవస్థగా మారిపోయింది. అయితే, పరిపాలన సౌలభ్యంతోబాటు, ప్రజల సౌభాగ్యం కూడా ఉండాలన్న విషయాన్ని వేరే చెప్పక్కంలేదు. ప్రభుత్వం పెద్ద పెద్ద హోర్డింగ్స్ ద్వారా ప్రచారం చేస్తూ కనిపిస్తున్నది. బెల్టు షాపులను ఎంత వరకు అరికట్టామని అడుగుతున్నాను. బెల్ట్ షాప్స్ విషయమై అడిగితే, మంత్రిగారు బెల్ట్ షాప్స్ లేవనే సమాధానం చెపుతారు. కానీ ఉన్నాయన్న విషయం వాస్తవం. ఇవన్నీ అందరికి తెలిసిన నిజాలే. అసెంబ్లి బయట జరుగుతున్న వాస్తవ విషయాలను ఎందుకో అసెంబ్లీ నాలుగు గోడల మధ్యన మనం అంగీకరించడం లేదు. బెల్ట్ షాప్స్ విషయంలో కఠినమైన నిర్ణయాలు అమలుచేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. మొన్న జరిగిన ఆక్షన్స్‌లో సుమారు రూ.270 కోట్లు ఆదాయం ప్రభుత్వంకి వచ్చిందని అనుకొంటాను. వచ్చినప్పుడు, ఆర్డినెన్స్ ప్రవే శపెట్టి విధానన్ని అమలు చేస్తున్నప్పుడు ఒక ప్రకటన చేసింది. ఆ ఆదాయంలో కొంత మొత్తం మద్యపాన వ్యతిరేక ప్రచారానికి ఉపయోగిస్తామని చెప్పారు. ఆ విధంగా ప్రచారం ఇప్పటి వరకు ఎక్కడా కనిపించలేదు. దీని నిమిత్తం ఏమైనా కేటాయింపులు చేశారా అని ఆరా తీస్తే, పది కోట్ల రూపాయలు కేటాయించినట్లు కనిపిస్తున్నది. వాస్తవం కాదా మంత్రిగారు చెప్పాలి. ఆ పది కోట్లు కేటాయిస్తే, వాటిని రిలీజ్ చేశారా? లేదా? ఈ సొమ్ముని ఏ విధమైన ప్రచారానికి ప్రకటిస్తున్నారు. అది విడుదల చేశారా? ఎవరిద్వారా అమలు చేస్తారు. ఇంకా విధి విధానాలు నిర్ణయించలేదని అనుకొంటాను. నిర్ణయించి ఉంటే దయచేసి తెలియజేయాలి. ఇంకా నిర్ణయించకుండా ఉంటే, ఈ విధి విధానాలను, మద్య నిషేధ వ్యతిరేకప్రచారోద్యమ విధి విధానాల పరిస్థితికి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఒకవేళ ఈ ప్రచారం ఎక్సైజ్ శాఖ ద్వారా అమలు చేయాలనుకొంటే, అక్కడ కొద్దిగా ఇబ్బందికరమైన పరిస్థితి డిపార్ట్‌మెంట్‌కి ఉంటుంది. అలాగే ప్రభుత్వానికి ఉంటుంది. డిపార్ట్‌మెంట్ డ్యూటి ఏమిటో మీకు తెలుసు. షాప్స్‌కి కెటాయించిన మద్యం కేసెస్ అన్ని తప్పనిసరిగా కొనుక్కొనేట్లు చేయాలి. అమ్మేట్లు చేయాలి. ట్యాక్స్ రాబట్టాలి. వీరికి మద్యపాన వ్యతిరేక ప్రచారోద్యమ కార్యక్రమం ఇస్తే అదంత కాంట్రవర్శిగా ఉంటుంది. మరి మీరు ఏ విధంగా ప్రచారం నిర్విహిస్తారు. ప్రచారంలో మీరు గత ప్రభుత్వాన్ని మించిపోయారు. కేవలం ప్రచారానికేనా, లేక మరొక దానికి ఉపయోగిసారా, తెలియజేస్తే దానికిగాను నేను ఒక సూచన చేయదలచాను. ఇప్పటికే కొన్ని రూరల్ ఏరియాల్లో కొన్ని గ్రామాల్లో కట్టుబాట్లు ఉన్నాయి. అందరూ కట్టుబడి ఉండి, నూటికి నూరుపాళ్లు మద్యపాన నిషేధం అమలు చేస్తున్నారు. అటువంటి గ్రామాలు అభివృద్ధికి ఈ కేటాయింపులను ఏమైనా చేస్తారా? పది కోట్ల రూపాయలు విడుదల చేశారా? నయాపైసా విడుదల కాలేదని తెలిసింది. అలా కాకుండా మీకు వస్తున్న ఆదాయం లోని ఏదైనా పర్సంటేజీ ఫిక్స్ చేసి ఈ మొత్తాన్ని పెంచాల్సినదిగా కోరుతున్నాను.

రా.7.00

అయితే నేను కోరేది కూడా ఎంతో ఇబ్బందికరమైనదని తెలుస్తోంది. ఎందకంటే రూ.10 కోట్లు మీరింకా విడుదల చేయలేదు. రూ.10 కోట్లకు ఇంకా పెంచమని ఒక పక్క మీ దృష్టికి తీసుకురాదలచాను. అదే విధంగా కోర్టు దీనికి సంబంధించి అప్పుడు మనకు కొన్ని విమర్శలు చేసినపుడు కొన్ని సూచనలు కూడా చేసింది. అందులో చేసిన ఒక సూచన చాలా ప్రధానమైనది. విద్యా కమిటీల మాదిరిగా మద్యం షాపుల నియంత్రణ కు కూడా గ్రామ కమిటీలు ఉండాలని కోర్టు సూచన చేసింది. ఇది చాలా అవసరమైనదిగా మేము భావిస్తున్నాము. ఈ విషయం ప్రభుత్వం ఆలోచించి, ఈ నియంత్రణ అన్ని విధానాలుగా డిపార్టుమెంటుకు సహకారంగా ఉంటుంది. అంటే, అక్రమ మద్యం రావడానికి అవకాశం లేకుండా ఉండటానికి అలాగే ఇర్రెగ్యులారిటీస్ జరగకుండా సక్రమంగా జరగడానికి అవకాశం ఉంటుంది అన్నారు. కోర్టు చేసే సూచన మంచి సూచన. కాబట్టి దీని విషయంలో ఏమైనా అలోచిస్తారా అని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

ఇటువంటి కమిటీలు వేసే ఆలోచన ఉంటే సక్రమంగా అమలు జరుగుతుందా అని నేను ఈ సందర్భంగా సూచన చేస్తూ, చివరగా ఈ మధ్యన బెంగుళూరు నుంచి మహారాష్ట్ర నుంచి అక్రమ మద్యం దిగుమతి అవుతున్న దన్న విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకురాదలచాను. దీనిని అరికట్టకపోతే మనకు వచ్చే రెవెన్యూలో చాలా ఎక్కువగా లాస్ ఏర్పడుతుంది. ఈ విషయంలో ఇంతకు ముందు చెప్పినట్లు గా, అంటే మొట్టమొదట్లో నేను చెప్పాను. మాఫియా లింక్స్ ఏర్పడతాయి. ఏ మాఫియా లింక్ ఏర్పడకుండా ఉండటానికి మీరు కార్యక్రమాలు చేపట్టారో ఆ మాఫియా అనేది సర్వాంతర్యామిగా ఉంది. ఆ మాఫియా ఈ అక్రమ దిగుబడి ద్వారా జరుగుతున్నది . కాబట్టి , దీనిని అరికట్టడానికి అందులో ఇన్వాల్వ్‌మెంట్ ఉన్న వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి. ఎందుకంటే ప్రస్తుత ప్రభుత్వం ఈ పరిస్థితిలో కొంత వెసులు బాటు కల్పిస్తున్నది. వ్యక్తులను బట్టి అక్కడ చట్టాలు అమలు జరుగుతున్నాయి. కాబట్టి ఆ విధంగా చట్టాలు వేరుగా కాకుండా అందరికీ ఒకటే అన్న విధంగా అమలు చేయవలసిందిగా తమరిని కోరుతున్నాను. మరి నేను వెలిబుచ్చిన అభిప్రాయాలకు మంత్రి గారు తమ సమాధానంలో జవాబు ఇస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను. ధన్యవాదాలు.

శ్రీ పి. వెంకటేశ్వర్లు : అధ్యక్షా, ఈ ఆర్డినెన్సు మే 19 వ తేదీ 2005 న తీసుకు వచ్చారు. ఈ ప్రభుత్వ ఉద్దేశ్యం ఏదయితే ఉందో, ఏ ఉద్దేశ్యంతో ఈ పాలసీ తెచ్చారో మాకు అర్థం కాని పరిస్థితి ఉంది. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుకోవడానికి ఇది మీరు ప్రవేశ పెట్టారు తప్ప మరొకటి కాదు అనేది మా అభిప్రాయంగా తెలియజేస్తున్నాను. అదే విధంగా ఎన్నికల ముందు కాంగ్రెసు పార్టీ చేసిన వాగ్దానాల మేరకు ఈ రోజు ఈ పాలసీ ఉందా? ఆ పాలసీకి భిన్నంగా మీరు పోతున్నారా లేదా అనే దాని పై మంత్రి గారు స్పష్టంగా జవాబు చెప్పాలని కోరుతున్నాను. షాపులకు లైసెన్సు ఇచ్చిన ప్రాంతాలలో గమనిస్తే , ఏజెన్సీ ప్రాంతాలలో ఒక షాప్‌కు లైసెన్సు ఉంటే దానికి కింద అనేక బెల్టు షాపులు నడుస్తున్న విధానం ఉంది. మా ఏజెన్సీ ప్రాంతంలో అలాగే ఉంది. అసలు, ఈ బెల్టు షాపులు లైసెన్సులు లేకుండా ఏ విధంగా , ఎలా నడుస్తున్నాయి? దీనిని అరికట్టవలసిన బాధ్యత గల అధికారులు ఏమి చేస్తున్నారు? ప్రభుత్వం అటువంటి వారిపై ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నదో కూడా మాకు తెలియజేయాలి. దానితోబాటు గుడుంబా. ఈ రోజు గుడుంబా ఏరులై పారుతున్నది. దానిని అరికట్టడానికి , బెల్ట్ షాపులను అరికట్టడానికి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాల్సి ఉందని ఈ సందర్భంగా నేను తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ముందు ప్రకటించిన విధానానికి భిన్నంగా ఈ రోజు మీరు వైన్ బార్స్, చీప్ లిక్కరులను మార్కెటులోకి తీసుకు రావడం అభ్యంతరకరమైన విషయంగా మేము భావిస్తున్నాము. ఈ రోజు మాదక ద్రవ్యాల లభ్యంతో నేడు రాష్ట్రంలో ఉన్నటువంటి యువత, నిరుద్యోగులు, విద్యార్థులు దీని బారిన పడే విధానం తీవ్రతరం కోబోతున్నది. దీనిని అరికట్ట వలసిన బాధ్యత కూడా మనకు ఉంది. కాబట్టి ఆ వైపు నుంచి కూడా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మా వైపు నుంచి సూచిస్తున్నాం . గత సంవత్సరం చూస్తే జివో 761 ద్వారా ప్రవేశపెట్టిన ఎక్సైజ్ పాలసీ లోని ఫస్ట్ క్లాజులో సూచించిన ప్రకారం , హైదరాబాదుకు 50 కి.మీ పరిధిలో కల్లు దుకాణాలు ఏర్పాటు చేయకూడదని, హైదరాబాదులో ఉన్నటువంటి కల్లు దుకాణాలన్నింటిని రద్దు చేయడం జరిగింది. దాని ఫలితంగా ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి కల్లు గీత వృత్తిని ఎవరైతే నమ్ముకుని ఉన్నారో వారంతా కూడా ఈ రోజు

తమ గూడేలు వదలి వీధి పాలయ్యే పరిస్థితి ఏర్పడిందని తెలియజేస్తున్నాను. ఈ సందర్భంలో 12 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిని మనం చూశాము.

ఈ రోజు హైదరాబాదుకు సంబంధించిన హైదరాబాదుకి కల్లు సరఫరా చేసేటువంటి అనంతపురం, నల్గొండ, రంగారెడ్డి, కరీంనగర్, కృష్ణా, మహబూబ్‌నగర్ జిల్లాలలో వేతనంపై పని చేసే గీత కార్మికులు ఉపాధి కోల్పోయి బిచ్చం ఎత్తుకునే పరిస్థితి ఏర్పడింది. కాబట్టి వీరికి సంబంధించిన క్లాజును రద్దు చేయాలని, రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు కోరినప్పటికీ ప్రభుత్వం వారు మారకపోవడం హర్షదాయకంగా భావిస్తున్నాం . మరి లిక్కర్ కంపెనీలకు ఉపయోగకరంగా ఉందనే నిందను ఈ ప్రభుత్వం మోసే విధంగా అది ఉందని మేము భావిస్తున్నాను. దీనితోబాటు ఒక జీవో తెచ్చారు. ఈ కల్లుగీత కార్మిక కుటుంబాలు ఏవైతే ఉన్నాయో వారికి వనం పెంచుకోవడానికిగాను ఒక కుటుంబానికి 5 ఎకరాల భూమి ఇస్తామని ఆ జీవోలో చెప్పారు. మరి రాష్ట్రంలో ఎంతమంది, ఎన్ని కుటుంబాల వారికి ఆ విధంగా 5 ఎకరాల భూమిని ఇచ్చారు? ఇంకా ఎంతమందికి ఇవ్వలేదు. స్పష్టం చేయాలని కోరుతున్నాను.

దానితో బాటు రాష్ట్రంలో మూసి వేయబడిన కల్లు దుకాణాలు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి గారు 17-8-2005 గీత కార్మికులు ప్రకటించిన రెండు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాను అమలు చేయవలసిన అవసరం ఉందని కూడా తెలియజేస్తున్నాను. అలాగే పెండింగ్ ఉన్న ఎక్స్ గ్రేషియాను వారికి ఇవ్వాలని తమ దృష్టికి తెస్తున్నాను. ఈ బిల్లు ఏదైతే ప్రవేశ పెట్టారో అది మీరు ఆదాయం పెంచుకోవడానికి తప్ప ప్రజా సంక్షేమాన్ని గానీ, అభివృద్ధిని గానీ కాంక్షించే విధంగా చేయబడలేదనే అభిప్రాయాన్ని తెలియజేస్తూ, ఈ పాలసీని మా సిపిఐ పార్టీ తరఫున వ్యతిరేకిస్తున్నామని తెలియజేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, బిల్లు 26 కు సంబంధించి ఇది పేరుకు సెక్షను 68 – బి కి సంబంధించి కొంత ఉన్నప్పటికీ కూడా , అందులో ఉన్న ఉద్దేశ్యాలు కారణాలలో ప్రభుత్వం తెలియజేసిన విధంగా కల్లు తయారు చేయుట, సరఫరా చేయుట, టోకుగా విక్రయించుట, దుకాణాలు లేదా బారులలో , లేదా ఇన్ హౌజ్‌ల ద్వారా విక్రయంచేటువంటి ప్రయోజనాలకు , యదార్థ ప్రయోజనాల కొరకు ఆంధ్ర ప్రదేశ్ అబ్కారీ చట్టం 68 చట్టం నియమావళి చట్టం సవరిస్తూ ఇప్పుడు ఎందుకు ప్రతిపాదించడం జరిగింది. నా ఉద్దేశ్యం ఏమిటంటే ప్రభుత్వానికి ఒక ఆలోచన ఉండాలి. మొదటి నుంచి ప్రజల కోసం పనిచేసేటువంటి ప్రభుత్వం అనుకున్నాము. ఇప్పుడు కల్లుగీత తీయుట గురించి, అది తయారు చేయడం , సరఫరా చేయడం, టోకుగా విక్రయించడం ఇది ఎవరు చేస్తారు? ఇది ఏమైనా కంపెనీ నుంచి తయారు చేసేదా? వృత్తిదారులలో ప్రధానమైనటువంటి వారు రోజుకు మూడు సార్లు చెట్టుపైకి ఎక్కి దిగాలి. మూడు సార్లు దిగితే తీసుకు రావడం, సరఫరా చేయడం జరుగుతుంది. ఎప్పుడు సరఫరా చేస్తున్నారు? సరఫరా ఆగిపోయింది. 50 కిలోమీటర్ల వరకూ సరఫరా ఆగిపోయింది. ఇంతకు ముందు చౌటుప్పల్, మహబూబునగర్, అనంతపూర్, కరీంనగరు ల నుంచి తాండాలుగా పని చేసి కల్లు అక్కడి నుంచి ఇక్కడికి పంపిస్తే, అది ఇక్కడకు వచ్చేసరికి మరీ కల్తీ అవుతున్నది. విస్కీ అయితే కల్తీ కాదని చెప్పి, దానిని బంద్ చేసి దీనిని పెట్టారు. కాకులు తినేది పక్కకు పెట్టి, గద్దలను మేపుతున్నారు.

ఇప్పుడు కూడా కల్లును, బార్ షాపులను రెండూ ఒకే సెంటెన్సులో పెట్టడం అత్యంత బాధాకరమైనది. ఇది మనుష్యులు చేతితో తీస్తున్నది. అది కంపెనీలు తయారు చేస్తున్నది. దీనికి దానికి తేడా ఉంది. ఇంకొకటి ఏమిటంటే, ఈ బిల్లు ఉద్దేశ్యం ఏమిటి? మీరు అంటున్నారు, కల్లు తియ్యడానికి, సరఫరా చేయడానికి, టోకుగా విక్రయం చేయడానికి ఏమి ఇబ్బంది వచ్చింది? ఈ సవరణ 68 గతంలో ఉన్నటువంటి 68 ప్రొవిజన్ మీకు అస్సలు కాకుండా ఆగిపోయాయి. మీకు ఏమి హర్డిల్సు ప్రాక్టికల్‌గా వచ్చాయి?

రా.7.10

మీకు ప్రాక్టికల్‌గా ఏ రకమైన హర్డిల్స్ వచ్చాయి? కల్లు తీసేవద్ద, అమ్మేవద్ద, ట్రాన్స్‌పోర్ట్ చేసేవద్ద ఈ ఇబ్బంది వచ్చింది, ఈ సెక్షన్‌ను మేము అప్లై చేయలేకపోయాము, అందుకనే సెక్షన్.68(బి) ఇన్‌సర్ట్ చేసుకుంటూ ఈ బిల్లును తెస్తున్నామని చెప్పగలుగుతారా? గీత కార్మికులకు సంబంధించి వారి నిరంతర వృత్తిద్వారా ఉత్పత్తి చేస్తున్న కల్లును మరియు పెద్దలు, కోటీశ్వరులు మద్యం మత్తులో ముంచేందుకు తయారుచేస్తున్న ఇతర వైన్స్‌ను కలిపి ఒకటిగా చూడకూడదు. ప్రభుత్వం వీటిని వేర్వేరుగా చూడవలసిన అవసరం ఉన్నది. దీనికి సంబంధించిన ఇబ్బందులేవో చెప్పలేదు.

ఇంకొకటి ఏమంటే కల్లు సొసైటీలకు సంబంధించి మీరు ఇక్కడ సెక్షన్.68 తీసుకువస్తున్నారు, బాగుంది. మేము వందసార్లు మొత్తుకున్నాము. తమరు ఒక్క విషయాన్ని ఆలోచిస్తే అన్ని విషయాలు అర్థమవుతాయి. 50 మంది సభ్యులవరకు ఉండే సొసైటీలో ఎవరో ఒకరు కల్తీ చేశారనే నెపంతో మొత్తం సొసైటి రద్దవుతోంది. ఇది రాజ్యాంగ వ్యతిరేకం. కనీస హక్కులకు వ్యతిరేకం కాదా? తప్పు చేసేది ఒకరు, శిక్ష వేసేది అందరికా? అసలు మన పీనల్ లాస్ ఏమి చెబుతున్నాయి? వెయ్యిమంది నేరస్తులు తప్పించుకున్నా ఫర్వాలేదు, ఒక్క అమాయకుడు శిక్షించబడకూడదని చెబుతున్నాయి. ఎవరో ఒకరు చేసినదానికి ఈ అమాయకులందరినీ బలిచేస్తున్నారు. దానికి ఎమండ్‌మెంట్ కావాలి కదా? చట్ట సవరణ తీసుకురమ్మ చెప్పాము కదా? ఆ చట్ట సవరణకు మీ అధికారులకు చేతులు రాలేదా? సొసైటీలు రద్దుచేస్తే హైకోర్ట్ అడ్వకేట్స్ చుట్టూ తిరుగుతున్నారు. ఎక్కడెక్కడైతే వృత్తి చేసుకుంటున్నారో అక్కడి వారందరూ తిరుగుతున్నారు. వారికి డబ్బు సరిగా రాకపోతే ఇదంతా చేస్తున్నారు. కల్తీ ఉందని అంటున్నారు. నేను కల్తీ పూర్తిగా లేదని అంటున్నానా? కల్తీ ఎక్కడో ఒకచోట జరిగితే మొత్తం సొసైటీలనే నాశనం చేస్తున్నారు. సొసైటీనుండి సరిపోను డబ్బు ఇస్తే అక్కడకు అక్కడే మాఫీ. వాడు చేసే కష్టం లంచాల రూపంలో లాగేసే కార్యక్రమంలో ఉన్నారు. వాడు నేరం చేయాలి, వీరికి మేపాలి. నేరంచేసిన సొమ్ము మేసినవాడు నేరస్తుడు కాదా? దయచేసి దీనికి సంబంధించి ఏమి చేయబోతున్నారో చూడండి.

కల్లు గీత కార్మికులకు సంబంధించి ఎక్స్‌గ్రేషియా ఉన్నది. మూడు నెలలకు ఒకసారి ఎక్సైజ్ జిల్లా అధికారితో ఎంతమందికి ఇచ్చాము, ఎంతమందికి ఇవ్వలేదు అనే వివరాలు తీసుకోమని చెప్పాము కదా? చెట్టుమీదనుండి పడి స్పైనల్‌కార్డ్ దెబ్బతింటే కాళ్లు, చేతులు లేవవు, జీవశ్చవంలా పడి ఉండారు. వారిని చూస్తుంటే ఏడుపు వస్తుంది. గ్రామాల్లో తిరుగుతున్నప్పుడు ఈ దృశ్యాలు కన్పిస్తున్నాయి. ఏమంటే చెట్టుమీదనుండి పడిపోయారని అంటున్నారు. మీరు ఇచ్చేది రూ.25,000. ఆ డబ్బు కూడా సక్రమంగా రావటంలేదు. ఒక్కసారి చచ్చిపోకపోతినే అనుకుంటూ ఆ వ్యక్తి, కుటుంబ సభ్యులు జీవశ్చవాలుగా బ్రతుకుతున్నారు. గీత కార్మికుల శ్రేయస్సుకోసం ఈ మాత్రమైనా మీరు చేశారా? ఇది చేయలేదు. హైదరాబాద్‌కు సంబంధించి కల్లుకు ఈ క్లాజ్ ఎక్కడ వర్తిస్తుంది? సరఫరాచేసేది ఎక్కడ? మా రోశయ్యగారు గవర్నర్ ప్రసంగంలో దీనికి సంబంధించి కన్‌జంప్షన్ పెంచుతామంటే నేను ఏమిటో అనుకున్నాను. ఆఖరికి వచ్చేసరికి ఇది జరిగింది. అందుకనే నేననేదేమంటే చెట్లు ఉన్నచోట్ల ఇవ్వమన్నాము. పాపం మా కమిషనర్‌గారు ఇది ఒక్కటి ఇస్తే అందరికీ దారి ఏర్పడుతుందని, దీనిని ఒప్పుకోకూడదని అంటున్నారు. ఒక్కచోట ఇస్తే అన్నిచోట్ల మెతకపడవలసి వస్తుందని అంటున్నారు. పాలు తీసుకువచ్చి పాల ఉత్పత్తిదారుడు అమ్ముకోవటంలేదా? వ్యవసాయంచేసే రైతు కూరగాయలు అమ్ముకోవటంలేదా? కల్లు గీసుకునే వాడే తీసుకువచ్చి అమ్ముకుంటే ఏమిటి? కల్లు తీసేవాడినే అమ్ముకోవటానికి పర్మిట్‌చేయండి. అతడే అమ్ముతాడు, ఇంకెవరూ అవసరంలేదు. మధ్య దళారీ వద్దని అంటున్నారు, అతడికే అవకాశం ఇవ్వండి. కల్లు గీసుకున్నప్పుడు తీసుకువచ్చి అమ్ముకోనివ్వండి లేదంటే అసలు నిషేధం విధించండి. ఈ విషయాలన్నీ ఆలోచించకపోతే అన్ని రకాలుగా ఇబ్బందవుతుంది. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో వెనుకబడిన వర్గాలలో వీరు అత్యంత కష్టంచేసే వర్గం.

నల్లబెల్లంగురించి ఎక్కడా ప్రస్తావన లేదు. మంత్రిగారు దయచేసి అర్థంచేసుకోవాలి. నల్లబెల్లానికి సంబంధించి కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయి. ఎక్సైజ్‌లో ఈజీ మనీ అంటే నల్లబెల్లమే. ఆ నల్లబెల్లం తయారైనప్పటినుండి మొదలుపెడితే మరల గుడుంబా తయారయ్యేవరకు దాదాపు 70% లంచాలకే పోతుంది. దీనిమీద ఏ రకమైన చట్టం తీసుకువస్తున్నారు. వ్యాపారులు అల్లాడుతున్నారు. ఎక్సైజ్‌వారికి మామూళ్లు ఇవ్వలేక చస్తున్నారు. వీరి వెనుక పోలీసులు సందులో సడేమియా. వీరిద్దరూ దీనిమీదే బ్రతుకుతున్నారు. దీనిపై ఏమి చేద్దామనుకుంటున్నారో చెప్పాలి. దీనిపై చట్టం తీసుకువచ్చే ఆలోచన ఏదైనా ఉన్నదా? మీరు తీసుకువచ్చిన ఈ బిల్లు ఉద్దేశాలు ఫలానా అని కరెక్ట్‌గా లేవు కాబట్టి మంచి స్పష్టత తీసుకువచ్చిన తరువాత సభముందుకు బిల్లును తీసుకువస్తే బాగుంటుంది. 68(ఎ) బిల్లు ఇంగ్లీష్ వెర్షన్‌ను ఒక్కసారి చూడండి, " Powers of state government to notify exemption or grant relaxation" అని ఉన్నది. ఇంకేమి రిలాక్సేషన్స్? ఇవ్వవలసినదంతా ఇచ్చారు, చేయవలసినదంతా చేశారు. అందుకనే ఇది ఒక స్పష్టమైన పద్ధతుల్లో ఉంటే బాగుంటుంది. మంత్రిగారికి లోతుగా ఎక్స్‌ప్లెన్‌చేసి ఎన్‌లైటెన్ చేస్తున్నారో, లేదో నాకు తెలియదుగాని దీంట్లో ఉన్న పరిస్థితి మాత్రం చాలా ఇబ్బందికరంగా ఉంది. ఈ అంశాలు కూడా ఆలోచిస్తే ఉపయోగకరంగా ఉంటుంది.

రెండవది బిల్ నంబరు.27. దీనిపై మేము పెద్దగా అభ్యంతరం పెట్టముగాని ఒక్క విషయం చెప్పాలి. "మా ఇంటిపేరు కస్తూరి, మా ఇళ్లుచూస్తే గబ్బిలాల వాసన" అన్నారంట వెనుకటికెవరో. మీరు ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన మాటలు ఏమిటి? గాంధీగారికి నిజమైన శిష్యులమని చెప్పారు. గాంధీగారి విగ్రహం ప్రక్కన బ్రాందీసీసాలు కోకొల్లలుగా మిగిలిపోతున్నాయి. ఇదంతా ఎవరి కోసం? ఇదేమిటండీ? ఒకటే ఒక మాట చూడండి. "ఆంధ్రప్రదేశ్ స్వదేశీ మద్యం, విదేశీ మద్యం, వైట్ బీర్‌ల టోకు వ్యాపారుల పంపిణీ మరియు చిల్లర వ్యాపారుల క్రమబద్ధీకరణ ఉద్దేశం, 2005." ఏమి మించిపోయిందని దీనికి ఒక ఆర్డినెన్స్‌ను ఇచ్చి బిల్లు తీసుకువచ్చారు? ఏమైంది సర్? పాపం మా రెవెన్యూ మంత్రిగారు లేరు. ఈ సీట్లలోనే కూర్చుని బెల్ట్ షాప్స్‌గురించి ఒక కామెంట్‌చేస్తే ఆరోజు మొత్తం శాసనసభ అల్లాడిపోయి అట్టుడికిపోయింది. క్రమబద్ధీకరించటమంటే ఆ బెల్ట్ షాప్‌లను రెగ్యులరైజ్ చేస్తారా? ఇప్పటికే మీ ఎక్సైజ్‌వారు అడ్డగోలుగా డబ్బులు వసూలుచేస్తున్నారు. "ఇదెక్కడ తెచ్చావురా, నువ్వు నకిరేకల్‌లో కొనుక్కురాలేదు కదరా" అంటారు. నకిరేకల్‌లోని హోల్‌సేల్‌వాడు డబ్బులు ఇస్తే ఇంకొకడిని వెళ్లి తన్ని వస్తాడు. ఆయన సీసాలన్నీ తీసుకువచ్చి పగలగొడతాడు. వీడు, వాడు కలిసినా నెలనాటికి ఇది కూడా అమ్ముడుపోలేదా అని మరలా వెంటపడతాడు. తావు, తావు అని మీరు లైసెన్స్‌దారుల వెంటపడి తాపిస్తిరి. ఆవిధంగా చేసిన తరువాత వాని ఇంట్లో ఉంది, వీని ఇంట్లో ఉంది, ఆ మండలానిది కాదు, ఈ మండలానిది కాదు అంటూ జురిస్‌డిక్షన్ పేరుతో అల్లాడిస్తూ వెంటపడుతున్నారు. మీరు ఏరకంగా తయారుచేస్తారు? ఏరకంగా క్రమబద్ధీకరిస్తారు? కనీసం దాని విషయమైనా చెబితే మనం చర్చించుకునేవారం కదా? రోజువారీ ఇబ్బందులు వస్తున్నాయి కదా? తన్నులు తింటున్నారు కదా? మద్యాన్ని నాశనం చేస్తున్నారు కదా? తయారుచేయించేది మీరే, అన్నీ చేసేది మీరే. మొన్న మీరు టి.వి.లో చూశారో, లేదో బీరు సీసాలో ఏదో లావుపాటిది కన్పిస్తుంది. కల్తీ మా గీత కార్మికులు చేశారో లేక మరెవరు చేశారో. వారెట్లాగూ చేశారాయె. అందుచేత మీరు దయచేసి వీటన్నింటికి సంబంధించిన వాస్తవిక విషయాలను చూడండి. మేము గాంధీగారికి సంబంధించిన పరమభక్తులమని చెప్పి ఈ రకమైన కార్యక్రమాలు చేయటం హాస్యాస్పదంగా ఉందని తెలియచేస్తున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో సాగునీరు పారుతుందో లేదో తెలియదుగాని రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలో మద్యం మాత్రం ఏరులై పారుతోంది. కాంగ్రెస్‌పార్టీ మేనిఫెస్టోలోని పేజి నంబరు.28లో "అన్ని మద్యం, బెల్ట్ షాప్‌ల మూసివేతకు కాంగ్రెస్‌పార్టీ ఆదేశాలు జారీచేస్తుంది. మద్యపాన దురాచారానికి వ్యతిరేకంగా తీవ్ర స్థాయిలో ప్రజా ఉద్యమాలు నిర్వహించి దశలవారీగా మద్య నిషేధం ప్రవేశపెట్టటానికి కృషిచేస్తుంది." ఇది కాంగ్రెస్‌పార్టీ ఎలక్షన్ మేనిఫెస్టో. 16 నెలలముందు ఎలక్షన్ సమయంలో విడుదలచేసిన మేనిఫెస్టోకు పూర్తి విరుద్ధంగా ఈనాడు మీరు ప్రవేశపెట్టిన బిల్లు ఉన్నది. ఈరోజు సారాయి దొరకని గ్రామం లేదు. ఈనాడు కాలనీలలో, చిన్నచిన్న బస్తీలలో, అనేక ప్రాంతాలలో షాప్స్‌ను ఓపెన్ ఆక్షన్‌లో విపరీతంగా

అమ్ముకుంటున్నారు. ఈనాడు మా కాన్స్టిట్యుయెన్సీలో సూపర్‌వైన్ షాప్ పెడుతున్నారు. సూపర్‌బజార్ లెక్కన సూపర్‌వైన్ షాప్ పెడుతున్నారు. మొత్తం ఎ.సి., 5000 స్క్వేర్ ఫీట్స్‌తో ఒక వైన్‌షాప్‌ను పెడుతున్నారు. ఇది సూపర్‌వైన్ షాప్ అంటున్నారు. గతంలో ఒక నియమం ఉండేది. ఆ నియమం ఎక్సైజ్ ఆఫీసర్స్ పట్టించుకోవటంలేదు. చట్టంలో ఆ నియమం ఎత్తివేశారో, లేదో మంత్రిగారే చెప్పాలి. కారణం ఏమంటే హైదరాబాద్‌లో టి.టి.డి.వారి తిరుపతి వెంకటేశ్వరస్వామి దేవాలయం ఉన్నది. టి.టి.డి. అఫిషియల్ కళ్యాణోత్సవం గత అనేక సంవత్సరాలుగా తిరుపతి తరువాత హైదరాబాద్‌లోనే జరుగుతోంది. ఆ దేవాలయాన్ని ఆనుకునే ఒక బార్ ఉన్నది. కళ్యాణోత్సవం ప్రారంభం సందర్భంగా వచ్చిన ఎండోమెంట్ మినిస్టర్‌గారికి ప్రక్కనే బార్ ఉన్న విషయం చూపించాను.

రా.7.20

ఆ విషయం గురించి నేను మంత్రి గారిని అడిగినప్పుడు దానికి మంత్రి గారు నేను ఎండోమెంట్ మినిస్టర్ని. ఈ విషయం నా చేతుల్లో ఏమీ లేదు. అది ఎక్సైజ్ మినిస్టర్‌కు సంబంధించిన విషయమని చెప్పారు. అధ్యక్షా, మన రాష్ట్రంలో బాల కార్మికుల నిషేధ చట్టం అమలులో ఉన్నప్పటికీ ఈరోజున ఏ వైన్ షాప్‌లో చూసినా ఏ బారులో చూసినా చిన్న చిన్న పిల్లలు పనిచేస్తూ బీరు సీసాలు మోస్తున్నారు. చిన్న పిల్లలకు మద్యం అమ్మకూడదని, మద్యం సరఫరా చేయకూడదని వారిని మద్యానికి దూరంగా ఉంచాలని నియమ నిబంధనలు ఉన్నప్పటికీ ఈ చిన్న పిల్లలే నేడు ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన వైన్ షాపులలో, బార్లలో అంకితమై పనిచేస్తున్నారు. దీనిని మంత్రి గారు సీరియస్‌గా తీసుకోవాలి. నేను దీనిని ఎందుకు చెబుతున్నానంటే రేపు ఎక్సైజ్ రెవ్యూ మీటింగ్‌లో మంత్రి గారు ఈ విషయం అధికారులను అడగడం కోసం చెబుతున్నాను. అదే విధంగా ఈరోజున వైన్ షాపులకు గాని బారులకు గాని టైమింగ్స్ లేవు. రాత్రి పదకొండు గంటలకు మూసి వేయాలనేనిబంధన ఉన్నప్పటికీరాత్రి పదకొండు కాగానే ఫ్రంట్ డోర్ మూసి వేసి వెనుక డోర్ తెరుస్తారు.ఈ విధంగా తెల్లవారుజామున మూడు గంటల వరకు తమ వ్యాపారాలను యదేచ్ఛగా కొనసాగిస్తారు. దీనికి గాను పోలీసులకు ఎక్సైజ్ అధికారులకు మామూళ్ళు ముడుతున్నాయి కాబట్టి వాళ్లు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. అందువల్లనే ఈ వైన్ షాప్స్ గాని బారులు గాని తెల్లవారుజాము మూడు గంటల వరకు యథేచ్ఛగా కొనసాగుతుంటాయి.

అధ్యక్షా, ఈరోజున సారాయి దొరకని గ్రామం లేదు. సారాయి దొరకని ట్రైబల్ ఏరియా లేదు. ట్రైబల్ ఏరియాస్‌లోని వారు సారాయి కాచుకొని తాగుతారు. కాని ఈ రోజున గ్రామాలలో అన్ అఫీషియల్‌గా మాఫియా వారు ప్రవేశించి ఫలానా గ్రామంలో నీవు అమ్ముకో! ఫలానా గ్రామంలో నేను అమ్ముకుంటాను , ఫలానా గ్రామంలో ఇతను అమ్ముతాడని వారంతట వారే నిర్ణయించుకొని యథేచ్ఛగా అమ్మకాలు కొనసాగిస్తున్నారు. దీనివల్ల ప్రభుత్వానికి ఎంత నష్టం వస్తున్నదో ఆలోచించారా అని అడుగుతున్నాను. మరోవైపు ఇలాంటి సారా అమ్మకాల వల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్న విషయాన్ని కూడా ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారన్నకారణం చెప్పి ప్రభుత్వం హైదరాబాదులోని సుమారు లక్షన్నర మంది గీత కార్మికులు నడుపుతున్న రెండు వందల షాపులను నిర్దాక్షిణ్యంగా మూసివేసిన విషయాన్ని గుర్తుచేస్తున్నాను. ఈరోజున ఒక్కొక్క షాపులో పదకొండు, పన్నెండు మంది గీత కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారు. ఈ విధంగా హైదరాబాదులో రెండు వందల కల్లు షాపులను మూసివేసి దానిపై ఆధారపడిన లక్షన్నర మంది గీత కార్మికుల జీవితాలను నిర్దాక్షిణ్యంగా బలి చేసారు. ముఖ్యమంత్రి గారు తన సంవత్సర పరిపాలన పూర్తి అయిన సంధర్భంగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో తన సంవత్సర పాలనలో ఈ కల్లు దుకాణాల మూసివేత తనకు పూర్తిగా సంతృప్తి ఇచ్చిందని అన్నారు. ఈ లక్షన్నర మంది గీత కార్మికులు తమ జీవనోపాధి కోసం ఆ కల్లు దుకాణాలను తెరిపించేందుకు గౌరవ రోశయ్య గారిని కూడా కలిశారు. ఆయన కల్లును ఏ విధంగా తీస్తారో, ఏ విధంగా అమ్ముతారో కూడా నాకు తెలియదు. అయినా నేను ప్రభుత్వంతో మాట్లాడి చెబుతానని అన్నారు. కాని సంవత్సరం గడిచిపోయినా ఆ సమస్య ఇంతవరకు పరిష్కారం కాలేదు. ఈ జి.ఓ.76 ద్వారా హైదరాబాదులోని రెండు వందల కల్లు దుకాణాలను అన్యాయంగా మూసివేశారు. ఇంతకుముందు నోముల

నర్సింహయ్య గారు చెప్పినట్లు ఈ కల్లు దుకాణాలను మూసివేయడం ప్రజల ఆరోగ్యం కాపాడడం కోసం కాదు. ఈ కల్లు దుకాణాలను మూసివేయడానికి కారణం హైదరాబాదులో ఐ.యం.ఎఫ్.ఎల్‌కు సంబంధించి చీప్ లిక్కర్ అమ్మడం కోసం ప్రభుత్వం చేసిన కుట్రలో భాగంగానే ఈ కల్లు దుకాణాలను మూసివేసారనేది వాస్తవము.

కాబట్టి, నేను మీ ద్వారా కోరేదేమిటంటే కల్లు దుకాణాలను మూసి వేస్తూ జారీచేసిన జి.ఒ.76ను మానవతా దృక్పథంతో ఆలోచించి రద్దు చేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

కల్తీ కల్లును అరికట్టండి కాని కల్తీ పేరుతో అనేక సంవత్సరాలుగా కల్లు గీత వృత్తి పై ఆధారపడిన గీత కార్మికులకు అన్యాయం చేయవద్దని మనవి చేస్తున్నాను. ఎందుకంటే దేవతల కాలం నుండి కూడా ఈ కల్లు గీత వ్యవస్థ అనేది కొనసాగుతున్నది. అలాంటి కల్లు గీత వ్యవస్థను ఈరోజున ప్రభుత్వపరంగా ప్రోత్సహించి అన్ని రకాలుగా అవసరమైన సహాయసహకారాలు అందించకుండా ఈ వ్యవస్థను నాశనం చెయ్యాలనుకోవడం తప్పు. కాబట్టి గీత కార్మికుల వృత్తిని పరిరక్షించవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా వైన్ షాపులలో, బారులలో బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించడం కోసం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదే విధంగా వైన్ షాపులలో బార్లలో టైమింగ్స్ పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. గ్రామీణ ప్రాంతాలలో అక్రమ సారాయి అమ్మకాలను నిరోధించే విషయంలో చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదేవిధంగా మీరు ఎన్నికల సందర్భంలో ఏదైతే మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తామని మీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టారో ఆ వాగ్దానాన్ని తు చ తప్పకుండా అమలు చేయాలని కోరుతున్నాను. కాబట్టి ప్రభుత్వం ఈ విషయాలన్నింటిపై పాజిటివ్‌గా ఆలోచన చేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. నేను ప్రభుత్వాన్ని విమర్శించడం లేదు. కేవలం సూచనలు చేస్తున్నాను. నేను పైన చెప్పిన విషయాలను తప్పక అమలు చేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎస్. రంగరాజు: అధ్యక్షా, ఈరోజు గౌరవ ఆబ్కారి శాఖ మంత్రి గారు ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ చట్టానికి సంబంధించి కొన్ని సవరణలు చేస్తూ ఈ బిల్లును ప్రతిపాదించినందుకు నేను ఈ బిల్లును మనసారా బలపరుస్తున్నాను. ఇంతకు ముందు సీనియర్ సభ్యులు శివాజి గారు మాఫియా గురించి చాలా పద్ధతిగా, సౌమ్యంగా మాట్లాడారు. ఈ మాఫియా గురించి చెప్పాలంటే ఇది ఈనాడు వచ్చిందా? అది ఎప్పుడో వచ్చింది. గత ప్రభుత్వంలో వారుండగా ఈ మాఫియా వచ్చిన విషయం వారు మరచిపోయారా?

ఛైర్మన్ మీరు సబ్జెక్ట్ గురించి మాట్లాడండి. కేవలం బిల్లు పై మాట్లాడండి.

శ్రీ ఎస్. రంగరాజు: అధ్యక్షా, గతంలో వారి ప్రభుత్వంలో ప్రొహిబిషన్ పెట్టినప్పుడు స్టేట్‌లో మాఫియాను ప్రోత్సహించి, ఈ మాఫియా అన్ని చోట్ల అమ్ముతున్నారంటూ ఆ మాఫియాను కంట్రోల్ చేయలేమని ఆరోజు మాట్లాడిన వారు ఆ రోజు ఎక్సైజ్‌ను మళ్లీ ఓపెన్ చేసినవారే ఈ ఆబ్కారీని తిరిగి ప్రవేశపెట్టారు. ఆ విషయాన్ని వారు మరచిపోయారు. ఈ మాఫియా ఇతర రాష్ట్రాల నుండి వస్తున్నదని చెబుతున్నారు. వారి కాలంలో ఈ మాఫియా గురించి తగిన చర్యలు తీసుకొని ఉంటే బాగుండేది. అట్లా తీసుకొని వుంటే పరిస్థితి ఇంతవరకు వచ్చేది కాదు కదా? అందులోనూ ఆయన సీనియర్ మెంబర్. ఆ విధంగా మాట్లాడితే ఎట్లా? అట్లాగే మాఫియాలతో ఎట్లా ఈ ఆబ్కారీ పరిశ్రమ ముడిపడిపోయిందో మనకన్నా వారికే బాగా తెలుసు. అదేవిధంగా బెల్ట్ షాపుల గురించి వారు మాట్లాడారు. ఈ బెల్టు షాపుల విషయం గూడా వారికే బాగా తెలుసు. ఎందుకంటే ఈ బెల్టు షాపులు తెచ్చిందే వారు. బెల్టు షాపులు పెట్టాలని చెప్పిందే వారు. వారు ఈ విషయం మరచిపోయారు. ఇక కిషన్‌రెడ్డి గారు కూడా చెప్పారు. వారితోబాటు బి.జె.పి వారు 5 సంవత్సరాలు ఉన్నారు. ఆ రోజున కిషన్ రెడ్డి గారికి దీని గురించి తెలియనట్లు ఉంది.

(అంతరాయం )

చైర్మన్: రంగరాజు గారూ, కంక్లూడ్ చేయండి.

శ్రీ ఎస్. రంగ రాజు: తరువాత రెండవది..... ఈ క్రమబద్ధీకరణ సవరణ చట్టం విషయానికి వస్తే స్వదేశీ లేదా విదేశీ మద్యాన్ని సేకరించుట తయారు చేయుట, సరఫరా చేయుట మరియు టోకుగా విక్రయించుట లేక దుకాణం ద్వారా విక్రయించుట లేక ఇన్‌హౌజ్ ద్వారా విక్రయించుట మొదలైన వాటికి సంబంధించి..... మరియు దుకాణము, బారు లేక ఇన్ హౌజ్ కొరకు వేరు వేరుగా ఏ యే వాడలలో మరియు ఏ వ్యక్తులకు లేక వ్యక్తుల వర్గములకు లీజు, లైసెన్స్‌లు లేక రెండింటినీ మంజూరు చేయవచ్చునో వాటిని క్రమబద్ధము చేయుట మరియు ఏదేని ప్రాంతంలో అట్లు మంజూరు చేయదగు వాటి సంఖ్యను మరియు అట్టి విశేషాధికారము, లీజు లేక లైసెన్స్ మంజూరు కొరకు ఎంపిక విధానములను క్రమబద్ధము చేయుట.......మొదలైనవి.

కాబట్టి ఈ బిల్లును అన్ని పక్షాల వారు ఆమోదించవలసిందిగా కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

రా.7.30

శ్రీ కొణతాల రామకృష్ణ: అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్యామసుందర్ శివాజీ, వెంకటేశ్వర్లు, నోముల నర్సింహయ్య, రంగారెడ్డి గారలు ఈ బిల్లుపై మాట్లాడుతూ తమ తమ అభిప్రాయాలను స్పష్టంగా తెలియజేయడం జరిగింది. రాష్ట్రంలో గత చాలా సంవత్సరాలుగా ఈ ఎక్సైజ్ విధానంలో, మద్యం పాలసీ విధానంలో చాలా తీవ్రమైన విభేదాలున్నాయి, కన్‌ఫ్యూజన్స్ వున్నాయి. గతంలో 1994 ఎన్నికలకు ముందు, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక సంపూర్త మద్య నిషేధాన్ని అమలు చేస్తామని వారు ప్రమాణం చేసి రెండు సంవత్సరాలు తిరగక ముందే సంపూర్ణ మద్య నిషేధాన్ని పూర్తిగా ఎత్తేసి, ఎలక్షన్ మేనిఫెస్టోకు పూర్తిగా తిలోదకాలు ఇచ్చిన విషయం మనకందరికీ తెలుసు . వాస్తవంగా సంపూర్ణ మద్య నిషేధమన్నది ఆచరణ సాధ్యం కాదనే విషయం స్పష్టంగా ప్రతి ఒక్కరూ కూడా అంగీకరించినటువంటి నగ్న సత్యం . సంపూర్ణ మద్య నిషేధం ఒక రోజులో, ఒక యాక్ట్‌తో, ఒక అమెండ్‌మెంటుతో తీసుకరావడం సాధ్యం కాదు. ఏ రాజకీయ పార్టీకి కూడా సాధ్యం కాదు. దాని వల్ల మాఫియా పెరుగుతుంది, ప్యార్‌లల్ గవర్నమెంట్లు పెరిగే అవకాశాలున్నాయని గత అనుభవాలు చెబుతున్నాయి . ఏదేమైనా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కీర్తి పొందింది, మద్యం ఎక్కువగా సేవిస్తున్న రాష్ట్రంగా ప్రథమ స్థానంలో వుందని చెప్పడానికి సిగ్గు పడవలసిన అవసరం వుంది. కిషన్‌రెడ్డిగారి పార్టీకి మిత్రులైన తెలుగుదేశం పార్టీ హయాంలోనే రాష్ట్రానికి ఆ కీర్తి వచ్చింది. ఆ కీర్తి నుంచి వెనక్కి రావడానికి మేము తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నాం . మొదటి స్థానం నుంచి చివరి స్థానానికి రావడానికి ప్రయత్నం చేస్తున్నాం, కాని రాలేకపోతున్నాం . ఎందుకంటే గతంలో అయ్యన్నపాత్రుడుగారు చాలా స్ట్రాంగ్ ఫౌండేషన్ వేశారు దీనికి . ఏదేమైనప్పటికీ, దశల వారీగా ఈ మద్యాన్ని తొలగించడానికి ప్రయత్నం చేస్తామని మా ఎన్నికల మేనిఫెస్టోలో వాగ్దానం చేయడం జరిగింది. ప్రజల్లో అవేర్‌నెస్ తీసుకరావడానికి ప్రయత్నం చేస్తాం, ప్రజల్లో అవేర్‌నెస్ వచ్చి వారు సహకరిస్తే తప్ప దీన్ని రూపుమాపే పరిస్థితి లేదు. ప్రజల్లో అవేర్‌నెస్ తీసుకరావడానికి కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం వుంది. ఇంతకు ముందు సభ్యులు కిషన్‌రెడ్డిగారు చాలా ఉద్రేకంగా చెప్పారు. ఇక్కడ సభ్యులందరమూ మద్యం సేవించమని ప్రతిజ్ఞ చేద్దాం . తాము మద్యం సేవించమని బిజెపి తరపున కిషన్‌రెడ్డి గారు చెబితే ఆఫ్ బ్యాటిల్ విజయం సాధించినట్లవుతుంది. మనం చట్టం తీసుకొస్తే ఆచట్టం ఎంతవరకు అమలవుతుందో చూడవలసిన అవసరం వుంది. దీనికి పార్టీలతో సంబంధం లేదు, దీనికి ఎక్సెప్షన్ ఎవ్వరూ లేరు. ఇది సాంఘిక దురాచారం, దీన్ని మార్చాలంటే సామాన్యమైన విషయం కాదు. మహాత్మాగాంధీ జన్మించిన గుజరాతు రాష్ట్రంలో కూడా వాళ్లు ఎఫెక్టివ్‌గా మద్యపాన నిషేధాన్ని అమలు చేయలేక విఫలమయ్యారనే విషయం మనకందరికీ తెలుసు . గత అనుభవాలను గుర్తించి, ప్రజల్లో అవేర్‌నెస్ క్రియేట్ చేయడానికి కార్యక్రమాలను చేపట్టాలని అనుకుంటున్నాం . తున్నామని మనవి చేస్తున్నాను.

2004-05 లో 6859 మద్య దుకాణాలుంటే ఇప్పుడు 6586 ఉన్నాయి, గతంలో కంటే ఇప్పుడు 273 తక్కువగా ఉన్నాయి. గతం కంటే ఇంకా 70,80 బార్లకు తక్కువగా అనుమతి ఇవ్వడం జరిగింది. ఇవన్నీ రెగ్యులరైజ్ చేయడానికి కావలసిన చర్యలు ఈ చట్టంతో తీసుకరావడం జరిగింది. ఈరోజు అమెండ్‌మెంట్స్ తీసుకొచ్చాం, ఈ అమెండ్‌మెంట్స్‌లో స్పష్టంగా ఏఏ లైసెన్సులు ఏ రకంగా ఉండాలి, రూల్స్ ఏ రకంగా వుండాలి, ఎగ్జంప్షన్స్ ఏవిధంగా వుండాలి తదితర వాటికి సంబంధించి మౌలిక మార్పులు తీసుకొచ్చామే తప్ప ఇతరత్రా ఏ మార్పులు లేవు. ప్రక్క రాష్ట్రాల నుంచి ఇల్లిసిట్ లిక్కర్ దిగుమతి అవుతున్న పరిస్థితులున్నాయని గౌరవ సభ్యులు శివాజీగారు చెప్పారు. అది వాస్తవం, కొత్త బ్రాండ్లు దిగుమతి అవుతున్న విషయం వాస్తవం . అవన్నీ కూడా నాన్ ట్యాక్స్ పెయిడ్ .ట్యాక్స్ లేకుండా ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్న వాటి విషయంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ విజిలెన్స్ విభాగాన్ని పటిష్టం చేసే కార్యక్రమాలు జరుగుతున్నాయి. 640 బెల్ట్ షాపులను మూసేయడం జరిగింది. శివాజీగారు చెప్పినట్లుగా అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడూ కూడా మద్య దుకాణాలు వ్యవస్థలో ఉన్నాయి. వీటిని రూపమాపడానికి రాజకీయ పక్షాల తరపున మనం గట్టిగా మద్దతు పలకవలసిన అవసరం వుంది. ఈ రకమైన సపోర్టు ఉన్నపుడే అధికార యంత్రాంగం సరైన చర్యలు తీసుకోగలదు. దాని వెనక అన్ని రకాలైన ప్రోద్బలాలు ఉన్నాయి కాబట్టే వీటిని ఎఫెక్టివ్‌గా మూసేయలేకపోతున్న పరిస్థితులున్నాయి. అయినా కూడా అన్ని చర్యలు తీసుకుని గతంలో కంటే ఎఫెక్టివ్‌గా మూసేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. సిపిఐ సభ్యులు వెంకటేశ్వర్లుగారు మాట్లాడుతూ, ఎక్సైజ్ పాలసీ, ట్యాడీ పాలసీ వల్ల కల్లు గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు చెప్పారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత హైదరాబాదు చుట్టుప్రక్కల సుమారు 120 షాపుల లైసెన్సులను క్యాన్సిల్ చేయడం జరిగింది. అయితే గ్రామీణ ప్రాంతాలలో అదనంగా 405 షాపులకు లైసెన్స్ ఇచ్చే కార్యక్రమాలు చేయడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు కల్లు గీత కార్మికుల కష్టాలను దృష్టిలో పెట్టుకుని , ఈ చట్టం వల్ల కల్లు గీత కార్మికులు మాత్రమే లబ్ది పొందేలా, వారిని అడ్డంపెట్టుకుని పని చేసే సిండికేట్లు, మాఫియాలు వారిని దోచుకునే పరిస్థితి వుంది కాబట్టి అటువంటి దోపిడీ జరగకుండా విధంగా రెగ్యులేట్ చేసే ఆలోచనతో ఒక కేబినెట్ సబ్‌కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. రెండు, మూడు మాసాలలో ఈ కేబినెట్ సబ్‌కమిటీ అధ్యయనం చేసి ఒక సమగ్రమైన పాలసీని రూపొందిస్తారు. ఈకల్లులో క్లోరల్ హైడ్రేట్ కలపడం వల్ల చాలా మంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. హైదరాబాదు ప్రాంతంలో షాపులు మూసేయడం వల్ల ఉద్యోగాలు కోల్పోయిన కార్మికులు ఎవరైతే ఉన్నారో వారి రిహాబిలిటేషన్ కోసం, వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించడం కోసం బిసి కార్పోరేషన్ నుంచి రూ. 3.70కోట్లు రుణ సదుపాయం కల్పించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. చనిపోయిన గీత కార్మికులకు గతంలో ఎక్స్‌గ్రేషియా క్రింద రూ. 50 వేలు ఇచ్చేవారు, ఇప్పుడు మేము దాన్ని ఒక లక్ష రూపాయలకు పెంచడం జరిగింది. మొన్ననే ముఖ్యమంత్రిగారు దీన్ని రెండు లక్షల రూపాయల వరకు పెంచినట్లు ప్రకటించడం జరిగింది. రెంటల్స్ కూడా గతంలో ఎక్కువగా వుండేవి. ఇప్పుడు రూ. 25 లకు తగ్గించడం జరిగింది. ప్రతి ఒక్క గీత కార్మికుడు కూడా చాలా సంతోషించే విషయం ఇది. మైసూరులో నేషనల్ ఫుడ్ టెక్నాలజీ ఇనిస్టిట్యూట్ ఒకటి వుంది. ఆ ఇనిస్టిట్యూట్‌కు కల్లును పరీక్షకు పంపించి, ఒక సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్, బాటిలింగ్ సెంటర్‌ను పెట్టి నాణ్యమైన కల్లును సరఫరా చేసే విషయం ప్రభుత్వ పరిశీలనలో వుంది.

రా.7.40

ఆ రకంగా చేసినప్పుడు కల్లు కార్మికుల ద్వారా డైరెక్టుగా చెట్టు నుండి కల్లు తీసి ప్రొక్యూర్ చేసి గతంలో గవర్నమెంట్ చేసిన బాటిలింగ్ యూనిట్సున్నాయి. దాని గురించి సాధ్యాసాధ్యాల విషయం చూడాలి. ఎంత వరకు ప్రిజర్వేటివ్స్ ఉంటాయి, ఎంత వరకు ఆపగలము అనేది చూడాలి. వాటిని టెస్టింగ్ కొరకు మైసూరు ఫుడ్ టెక్నాలజి ఇన్‌స్టిట్యూట్‌కు పంపించడం జరిగింది. కల్లు గీత కార్మికులకు ఉపయోగ పడే విధంగా ఆ కార్యక్రమాలు జరిగాయి. కిషన్‌రెడ్డిగారు లైసెన్సు విధానాలు దేవాలయాలలో, చర్చిల దగ్గర స్కూల్సు దగ్గరపర్మిషన్సు ఇస్తున్నారని అన్నారు. వాటికి ఎంత దూరంలో ఉండాలనేది చట్టంలో రూపొందించిన విధంగా ఉన్నాయి. నిబంధనలకు వ్యతిరేకంగా ఉంటే వాటి యొక్క లైసెన్సులను ఇచ్చిన అధికారులను మీద చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అటువంటి వారిని సస్పెండ్ చేయడం జరుగుతుంది. స్కూల్సు, దేవాలయాల దగ్గర ఉండడానికి వీలు లేదు.

అంటువంటివి మా దృష్టికి తెస్తే అన్ని చర్యలు తీసుకుంటున్నాము. కొత్తగా వచ్చిన పాలసీ మీద గౌరవ ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టుకు వెళ్లడం జరిగింది. దీనిలో ఎటువంటి తప్పు పట్టకుండా ఈ విధానానికి పూర్తిగా హైకోర్టు సమర్థించడం జరిగింది. ఈ విధానం వల్ల స్పష్టమైన రూల్సు వల్ల ఎటువంటి ఇబ్బందులు లేకుండా సులభతరంగా ఈ చట్టాన్ని మార్చడానికి ఈ అమెండ్‌మెంట్సు ద్వారా తీసుకురావడం జరిగింది. దీనికి గౌరవ సభ్యులు సహకరించాలని అమెండ్‌మెంట్స్ ఆమోదింప చేస్తారని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ః మినిస్టరుగారు అఫీషియల్సుతో టోటల్‌గా బ్రీఫింగ్ తీసుకున్నారో లేదో నాకు తెలియదు. 68-బి ఆన్సర్ చేస్తూ టాపింగ్‌కు సంబందించి గీత కార్మికులకు సంబంధించి ఒక ప్రొవిజన్ ఇంక్లూడ్ చేస్తున్నారు. నర్సింహయ్యగారు చెప్పినట్లు ఐఎమ్ఎఫ్‌లతో బార్‌లతో దానికి సంబంధించిన క్లాజ్‌లో వీటికి టాపింగ్ తెచ్చే ప్రయత్నం చేస్తే డీటెయిలింగ్ ఏమి చెప్పలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత గీత కార్మికులకు సంబంధించి అనేక వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటుంది. హైదరాబాదు, సికింద్రాబాదులలో ఎలాగు షాపు మూసి వేశారు. అన్ని ప్రాంతాలలో విపరీతమైన దాడులు చేస్తున్నారు. చాలా అరెస్టులు చేస్తున్నారు. బీభత్సం చేస్తున్నారు. వాటికి సంబంధించి ఈ వృత్తి పై పని చేసే వారిని ఇబ్బంది పెట్టాలని లక్ష్యంతో ముందుకు పోతుంది. వారు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా వాస్తవాలు అలా జరుగుతున్నాయి. ఈ వృత్తిపైన వస్తున్న ఆదాయం పెద్దగా లేదు. రు.100 కోట్లు వస్తుంది. ఇప్పుడు పూర్తిగా తగ్గిపోయింది. మెల్లమెల్లగా తగ్గిస్తే రెవిన్యూస్ పెరుగుతాయనే దురాలోచన ఈ ప్రభుత్వానికి వచ్చింది. ఈ వృత్తిని తప్పించాలనే ఏకైక లక్ష్యంతో ముందుకు నడిపిస్తున్నారు. తప్పనిసరిగా లక్షలాది మంది ఈ వృత్తిపై ఆధరపడి బ్రతుకుతున్నారు. మినిస్టరుగారు కాని శాసనసభ్యులు కాని ఆలోచన చేయవలసిన విషయం . ఈ రోజు కల్లు గీత కార్మికులు సంతోషంగా బ్రతుకుతున్నారని అనుకుంటున్నారు. ఈ వృత్తి చాలా బ్రహ్మాండమైన వృత్తి కాదు. ఈ వృత్తి గురించి చాలామందికి తెలియక పోవచ్చు. మూడునాలుగు సార్లు రోజుకు చెట్టు ఎక్కవలసి వస్తుంది. ఈ వృత్తిలో చాలా మంది చనిపోయారు. ఈ వృత్తిలో చనిపోయినట్లుగా ఎవరూ చనిపోరు. వికలాంగులు అవుతున్నారు. మూడు నాలుగు వందల మంది చనిపోతున్నారు. అయినా వేరే గత్యంతరం లేక వేరే జీవనం సాగిస్తున్నారు. చాలా మంది ఈ వృత్తి నుండి వెళ్లిపోయారు. ఏమి బ్రతుకుదెరువు లేని వారు ఈ వృత్తిలో ఉన్నారు. చెట్లు కూడా తగ్గిపోయాయి. చెట్లకు ప్రొటెక్షన్‌లేక రకరకాల ఇబ్బందులు ఉండడంలో ఐదు ఎకరాలు ఇచ్చి లైసెన్సు రవాణ లేకుండా ఉండాలని మేము కొన్ని కార్యక్రమాలు చేపట్టాము. అంతా బ్రహ్మాండంగా చేశామని చెప్పడం లేదు. వాటిపై వచ్చిన సమస్యను సానుభూతితో అర్థం చేసుకొంటే బాగుంటుంది. లక్షలాది మంది బ్రతుకుతున్న వృత్తి కాబట్టి కక్ష కట్టే విధంగా ఈ వృత్తిని తొలగించాలని చూస్తున్నారు. కల్తీ పడితే పిడి యాక్టు పెడతమని అన్నారు. వారి జిల్లాలోనే వేలాది మంది ఈ వృత్తిపై ఆధారపడి ఉన్నారు. ఈ పిడియాక్టు పెడితే వారి పరిస్థితి ఏమి కావాలి? కల్తీ చేసే వారిపై యాక్షన్ తీసుకోండి. సామాన్య మానవునిపై పిడి యాక్టు పెడితే ఈ రాష్ట్రంలో ఉన్న జైల్సు సరిపోవు. ఈ ఆలోచన ఎందుకు వచ్చిందో తెలపాలని కోరుతున్నాను. వారి మీద దాడులు ఏ ఉద్దేశ్యముతో చేస్తున్నారు? ఈ వృత్తిని తొలగించి ఐఎమ్ఎఫ్‌లు విపరీతం పెంచుకోవాలని ఈ ప్రభుత్వానికి ఉంది. అది ఏ విధంగా చేయదలచుకున్నారు? క్లారిఫై చేయాలి. ఈ సెక్షన్ ఎందుకు పెట్టవలసి వచ్చింది? మేము టోటల్‌గా పర్మినెంట్ లైసెన్సులు ఇచ్చాము. లైసెన్సు పేరుతో ఎక్సైజ్ వారు వీరిని పీడించుకుతింటున్నారు. స్పెసిఫిక్‌గా ఒక సొసైటీకి ఇచ్చేవారు. ప్రతిసంవత్సరం రెన్యువల్ అవసరం లేదు. ఆల్ పార్టీస్ డిమాండ్ చేసిన తరువాత కొత్తగా పర్మినెంట్ సిస్టమ్ పెట్టాము. మరల ఈ చట్టం వల్ల కొత్త లైసెన్సు విధానం ప్రతి సంవత్సరం తీసుకునే విధంగా తీసుకువచ్చే దురాలోచన దీని వల్ల కనపడుతుంది.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్ః కల్లు గీతకు సంబంధించినంత వరకు వారి సంక్షేమం కోసం ప్రభుత్వం చాలా చర్యలు తీసుకుందని చెబుతున్నారు. ఈ రోజు హిందూ పేపర్‌లో ఒక ఆర్టికల్ వచ్చింది. అనిందుల దివ్య అనే అమ్మాయి 8వ తరగతి చదువుతుంది. తన కుటుంబాన్ని పోషించడం కోసం తను గీత కార్మికురాలిగ మారింది. తన తండ్రి చెట్టు మీద నుండి పడి చని పోవడం జరిగింది. అందువల్ల కుటుంబ భారం ఆ అమ్మాయి మీద పడింది. కల్లు గీత కార్మికులకు చేసిన సంక్షేమం ఇదేనా, అని అడుగుతున్నాను. కల్లు గీత వృత్తిలో ఉన్న నిరుపేదలు లక్షలాది మంది ఉన్నారు.

రా . 7 . 50

ఈ ఆదాయంలో కొంత భాగాన్ని ఇటువంటి కార్మికుల సంక్షేమం కొరకు మీరు ఖర్చుచేస్తామని హామీ ఇస్తారా అని అడుగుతున్నాను . రెండవది సార్, జివో నెం . 7677 వలన చాలా మంది తమ ఉపాధిని కోల్పోయారు . మంత్రిగారు కల్తీ కల్లు గురించి ఈ చట్టం చేశామని చెబుతున్నారు . ఇప్పుడు ఆధారాలతో సహా వివిధ పార్టీల నాయకులు ఈనాడు కూడా కల్తీ కల్లు క్లోరల్ హైడ్రేట్‌తో అమ్ముతున్నారు . దీనిపై ఏమి చర్యలు తీసుకున్నారు ? దీనిపైన ఆంక్షలు పెడుతున్నారు . రాజకీయ నాయకులు క్లోరల్ హైడ్రేట్ కల్లు తయారుచేసి దుకాణాలు నడుపుతుంటే ఇంతవరకు ఏమన్నా యాక్షన్ తీసుకున్నారా ? ఎందుకంటే, వారు చేస్తున్న చట్టంలోని 76 గానీ, 68 (బి ) గానీ ఏదైతే క్లాజెస్ పెట్టారో వాటి ఉద్దేశ్యం మా అభిప్రాయంలో ఇవి మరింతగా మద్యం వ్యాపారాన్ని పెంచుతాయా లేదా ? దీనికి మీరేమి చెబుతున్నారు ? రెగ్యులరైజ్ చేస్తామని అంటున్నారు . లైసెన్సులు ఇచ్చిన షాపులు కాకుండా ఇతరంగా ఉండే షాపులను రెగ్యులరైజ్ చేయడానికి 76 లో ప్రొవిజన్ పెడుతున్నారు . 68 (బి) ఇప్పుడు ఉన్న చట్టంలో అవసరమైన ఎగ్జంప్షన్, రిలాక్సేషన్ ఇవ్వడానికి మీరు అధికారాలు పెట్టుకుంటున్నారు . కొత్త షాపులు, కొత్త లెటవుట్లు పెట్టడానికి, వ్యాపారం పెంచడం కోసం వోట్ల రోజు చెప్పింది దశలవారీ మద్యనిషేధం పెడతామని అన్నారు . ఇప్పుడు నోట్లు కావాలి కాబట్టి మద్యం వ్యాపారాన్ని పెంచుతామనే పద్ధతిలో బిల్ పెడుతున్నపుడు మాట్లాడకుండా ఎట్లా వుంటామండీ ? మీకు చిత్తశుద్ధి ఉంటే దయచేసి విత్‌డ్రా చేసుకోండి . బెల్ట్‌షాపుల సంగతి ఏమిటండీ ? కుప్పలు తెప్పలుగా వస్తున్నాయి . ఎగ్జాంపుల్ చెబితే యాక్షన్ తీసుకుంటామని చెబుతున్నారు . స్పెసిఫిక్‌గా చాలాసార్లు చెప్పము . గౌరవ మంత్రిగారి దృష్టికి తెచ్చాము . మా టౌనులో మసీదుల పక్కన పెడుతున్నారు, నేషనల్ హైవేల పక్కన పెడుతున్నారు . ఒకవైపు ఇంకొక కార్యక్రమం పెట్టి యాక్సిడెంట్లు జరుగుతున్నాయి, మీరు తాగవద్దు అని చెబుతున్నారు . నేషనల్ హైవేల పక్కన షాపులు పెట్టడానికి లైసెన్సులు ఇస్తున్నారు . ఒక కార్యక్రమానికి, ఇంకొక కార్యక్రమానికి సంబంధం లేకుండా చేస్తున్నారు . నేషనల్ హైవేల పక్కన, మసీదులు, చర్చి, దేవాలయాలు, స్కూల్స్ ఎక్కడా పెట్టమని హామీ ఇవ్వగలుగుతారా ? మీ అధికారులకు డబ్బులు కావాలి . టార్గెట్ ఉంటాయి కాబట్టి డబ్బులు కడితే చాలని అంటున్నారు . కాబట్టి 68 (బి) , 76 గానీ ఈ రెండు సెక్షన్లు మంత్రిగారు చెప్పేదానికి భిన్నంగా వున్నాయి . సారా వ్యాపారం పెంచే పద్ధతిగా ఉన్నాయి, హరితాంధ్రప్రదేశ్ కాదు, మద్యాంధ్రప్రదేశ్‌గా మార్చే క్రమం కనపడుతుంది . కాబట్టి విత్‌డ్రా చేసుకోమని చెబుతున్నాను సార్ .

శ్రీ జి . ఎస్ . ఎస్ . శివాజీ, అధ్యక్షా, ......

ఛైర్మన్ ః మీ సమాధానం రైటింగ్‌లో ఇవ్వండి . మంత్రిగారు సమాధానం చెబుతారు .

శ్రీ టి . దేవేందర్ గౌడ్ ః బిల్ మీద చర్చలో రిటెన్‌గా సమాధానం ఇవ్వడం ఏమిటండీ ? ఇది కరక్టు కాదు .

శ్రీ జి . ఎస్ . ఎస్ . శివాజీ ః అధ్యక్షా, మినిస్టరుగారు నేను చెప్పిన అంశాలన్నింటిమీద స్పందించారు . అయితే, ప్రభుత్వం ఈ విధానాలను అమలుచేసినప్పుడు ఏదైతే మద్యపాన వ్యతిరేక ప్రచారానికి కొంత నిధులు కేటాయించామని అన్నారో , బడ్జెట్‌లో దానికి రు 10 కోట్లు కేటాయించిన మాట వాస్తవమేనా ? ఇందులో నయాపైసా కూడా విడుదల కాని మాట వాస్తవమేనా ? రెండవది మాఫియా కంట్రోల్ చేయాలని జనరల్‌గా చెప్పాను . ఎవరూ స్పందించలేదు గానీ మా సోదరుడు రంగరాజుగారు ఎందుకు ప్రతిస్పందించారో నాకు అర్థం కావడంలేదు . మంత్రిగారు కూడా వారికి సర్టిఫికెట్ ఇచ్చారు . ఆ విధానం ఏదో వారికే తెలుసు . ఆ లోగుట్టు ఏదో వారే చెప్పాలని మీద్వారా కోరుతున్నాను .

శ్రీ చాడా వెంకట రెడ్డి : ఈ బిల్లు నెం. 26, 18వ పేజీలో పేర్కొన్న కల్లు తీయుట, తయారుచేయుట, సరఫరా చేయుట మరియు టోకుగా విక్రయించుట, దుకాణాల ద్వారా, బార్ల ద్వారా, ఇంటి నుండి విక్రయించుట అనేది చాలా స్పష్టంగా ఇందులో పొందుపరచారు . అందువలన కల్లు తీసుకునే వాటికి అమ్ముకునేదానికి అధికారం ఉంది కాబట్టి , లైసెన్సు ఇస్తున్నారు కాబట్టి హైదరాబాద్ తెచ్చి అమ్ముకోడానికి ప్రభుత్వం ఎందుకు అభ్యంతర పెడుతున్నారు ? రెండవ అంశం ఎక్స్‌గ్రేషియాకు సంబంధించి గీత కార్మికుల సంక్షేమం కొరకు సంఘం ఏర్పడింది . అది పనిచేస్తుందా లేదా ? చేస్తే రు 25 వేలు చేయి, కాలు విరిగి వికలాంగులైతే , మన గౌరవ సభ్యులందరికీ తెలుసు . ఇది చాలా బాధాకరం . మనం ప్రకటించడం తప్ప అమలుపరచడం లేదు . ఇటువంటి వాటిపై చర్య తీసుకుంటారా లేదా ? ఈ బిల్స్ రెండు కూడా మద్యపాన నిషేధాన్ని అమలు పరచడం కాకుండా సంపూర్ణంగా కొనసాగించే దశలో నడుస్తుందని అభిప్రాయపడుతూ, మాపార్టీ వైపు నుండి దీనిని వ్యతిరేకిస్తున్నాము .

శ్రీ కె . రామకృష్ణ: అధ్యక్షా, ఇది ఎక్సైజ్ యాక్ట్‌లో సవరణ తప్పితే పార్టీ పాలసీ కాదు . దానిపై సెపరేట్ క్యాబినెట్ సబ్ కమిటీ వేయడం జరిగింది . దీనిపై ఒక మూడు మాసాల కాలం లోపలనే సమగ్రమైన పాలసీ తీసుకురావడం జరుగుతుంది . దీనిపై అప్పుడు తప్పకుండా చర్చ చేద్దాము . హైదరాబాద్‌లో పూర్తిగా రద్దుచేయడానికి కారణం హైదరాబాదులో అసలు చెట్లే లేని పరిస్థితిలో , చెట్లు లేనపుడు దుకాణాలు ఉండే అవసరం లేదని భావించి , పైగా కల్తీ కల్లు ఎక్కువగా దొరుకుతుంది కాబట్టి దానిని అరికట్టడానికి దానివలన చాలామంది ప్రాణాలు కోల్పోయే పరిస్థితిలో మళ్లీ ఈ గౌరవ సభలోనే ప్రభుత్వం అరికట్టలేకపోయింది, కండ్లు మూసుకుంది అనే నింద ప్రభుత్వం మీద వచ్చే పరిస్థితి ఉంది . ఏది ఏమైనా కల్లుగీత కార్మికుల మీద ఈ ప్రభుత్వానికి అపారమైన ప్రేమ ఉంది . వారిని చిన్నచూపు చూడడం, వారి జీవితాలు పాడుచేయాలని, లేక వారి ఉపాధి అవకాశాలు పాడుచేయాలనే ఉద్దేశ్యం ఈ ప్రభుత్వానికి ఏ కోశాన లేదు . అటువంటి ఆలోచన ఉంటే రెంట్ రు 25 లకు తగ్గిండం, గత 9 సంవత్సరాలలో అధికారంలో వున్నవారు చేయలేని కార్యక్రమం ఈ రోజు డా . వై ఎస్ రాజశేఖర రెడ్డిగారు చేశారు . ఎక్స్‌గ్రేషియా రు . 50 వేల నుండి రు 2 లక్షలకు పెంచే కార్యక్రమం జరిగింది . ఈ సంవత్సరం ఇప్పటివరకు రు . 2కోట్ల ఎక్స్‌గ్రేషియా రిలీజ్ చేశాము . రుణసదుపాయం రు . 4 కోట్లు ఇచ్చాము . తప్పనిసరిగా కల్లుగీత కార్మికుల పట్ల ప్రభుత్వానికి ప్రత్యేకమైన సానుభూతి ఉంది కాబట్టి వారికి సమగ్రమైన విధానం ప్రవేశపెట్టి ఎవరైతే కల్లు గీత కార్మికులు ఉంటారో వారికి లబ్ధి చేసే విధానాన్ని రూపొందించి మధ్యలో వచ్చి న మాఫియా గ్రూపులు గానీ, అటువంటి వారిని పూర్తిగా అరికట్టాలని, వారి ప్రభావం ఎక్కువగా ఉండడం వలన క్లోరిన్ హైడ్రేట్ కలపడం వలన ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయి. కొన్ని జిల్లాలకు వెళితే చిన్న వయసులోనే చనిపోతున్న పరిస్థితులు ఉన్నాయి . వారి ఆరోగ్య చాలా హీనాతిహీనంగా క్షీణించి 25, 30 సంవత్సరాల వయసుకే వారి దినసరి కార్యక్రమాలు కూడా చేసుకోలేని పరిస్థితిలో ఉన్నారు . మనం ఇటువంటి పరిస్థితి చూచి కూడా ఇటువంటి కల్తీకల్లు ఏదైతే ఉందో, దీనిని ఎంకరేజ్ చేయడం వలన సమాజం ఎక్కువగా నష్టపోతున్నది కాబట్టి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంతో పాటు దానిని రెగ్యులేట్ చేయడానికి కావలసిన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుంది .

రా.8.00

అధ్యక్షా, ఈ చట్టంలో నేను ఏదో రెగ్యులేట్ చెయ్యాలని కాదు. ఈ కల్లు గీత కార్మికులకు వ్యతిరేకంగా ఈ చట్టం లేదు. చాలా విపులంగా రూల్స్ తీసుకొచ్చాం తప్పితే మరొకటి కాదు. కల్లుగీత కార్మికులకు వ్యతిరేకమైన అంశం ఎక్కడా లేదు. భవిష్యత్తులో కూడా ఎటువంటి ఆలోచనా రాదు. పి.డి చట్టం అని వారు అంటున్నారు. ఎక్కడ వచ్చిందో, ఏ పేపర్‌లో వచ్చిందో నాకు తెలియదు. ఏ ఉద్దేశ్యంతో రాసినప్పటికీ పి.డి చట్టం పెట్టి గీత కార్మికులను బలి తీసే కార్యక్రమం ఎక్కడా లేదని పెద్దలు దేవేందర్ గౌడ్ గారికి తెలియజేస్తున్నాను. ఎవరైతే కల్తీ చెయ్యడానికి సహకరిస్తారో, అటువంటి వ్యక్తుల మీద కఠినమైన చర్య

తీసుకోవడం తప్పదు. అదే విధంగా అమాయకులైన కల్లు గీత కార్మికులను పూర్తిగా రక్షిస్తామని తెలియజేస్తూ గౌరవసభ్యులందరూ ఈ అమెండ్‌మెంట్‌ని ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Excise (Fourth Amendment) Bill, 2005 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES

CHAIRMAN: The question is:

"That Clauses 2 to 8, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 8, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, ఈ బిల్లు రాష్ట్రంలో మద్య విక్రయాన్ని కంట్రోలు చేసే బదులుగా మద్యం యొక్క అమ్మకాలను పెంచే విధంగా ఉంది. ఇంకా పెద్ద ఎత్తున వీటిని ఎక్స్‌ప్యాండ్ చేసే విధంగా ఈ బిల్లును ప్రవేశపెడుతున్నారు. అదే విధంగా గీత కార్మికులకు సంబంధించి ఈ ప్రభుత్వం అవలింభించినటువంటి తీరు ఎలా ఉందంటేఈ బిల్లులో ట్యాపింగ్ అనేది పూర్తిగా మద్యానికి సంబంధించి ఒక క్లాస్ మొదటిసారిగా ఇంక్లూడ్ చేసారు. ట్యాపింగ్ కు సెపరేట్‌గా యాక్ట్స్, రూల్స్ ఉన్నాయి. దానికి సంబంధించి ప్రొవిజన్స్ ఉన్నాయి. మొదటిసారి బార్ లైసెన్సెతో ఈ ట్యాపింగ్ లైసెన్స్‌కు సంబంధించి వాటినిఇంక్లూడ్ చేసి, ఆదాయాన్ని పెంచుకోవడాని, ఆ వృత్తిని సర్వనాశనం చేసేలా, ప్రభుత్వం దురుద్దేశ పూర్వకంగా తయారుచేస్తున్న కార్యక్రమం అని తెలియజేస్తూ మేము ప్రొటెస్ట్ చేస్తున్నాము.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, కల్లుకు సంబంధించి ఇతర మద్యంతో, వైన్‌తో ఇక్కడ రాసి ఉంది. లైసెన్సింగ్ విధానంలో క్లారిటీ లేదు. ఇప్పటికే అనేక రకాల వేధింపులతో చచ్చిపోతున్నారు. గీత కార్మికులకు సంబంధించి వాళ్లు ఇవ్వడమే తప్పితే తీసుకోవడం లేదు. పన్ను రూపంగా ఎక్సైజ్‌కు కోట్ల రూపంలో డబ్బులిస్తున్నారు, చాలా చెల్లిస్తున్నారు. మనమిచ్చే ఎక్స్‌గ్రేషియా చాలా తక్కువ ఉంది. ప్రతి ఆరు మాసాలకు ఒకసారి రెవ్యూ చేసి, డబ్బులు వస్తున్నాయా లేదా చూడాలి. ఎక్సైజ్ ఆఫీసర్, జిల్లా ఎక్సైజ్ ఆఫీసర్స్‌ను తీసుకోమన్నారు అది జరగడం లేదు. నేను ఇంతకు ముందే చెప్పాను. మీరు కంట్రోల్ చెయ్యలేక ఈ పరిస్థితి చెయ్యడం అంటే మద్యాన్ని పూర్తిగా మొదటిసారిగా ఇంకా అగ్రస్థానానికి తీసుకెళ్లబోతున్నారు. ఇది సరైనది కాదు. ఈ బిల్లును వెనక్కి తీసుకోవాలని చెప్పినా వినకుండా మెజారిటీ పాస్ చేసుకునే పరిస్థితి ఉంది కాబటి సి.పి.ఐ (యం) పార్టీ తరపున ప్రొటెస్ట్ చేస్తున్నాము.

శ్రీ చాడా వెంకట రెడ్డి: అధ్యక్షా, ఈ బిల్లులో ప్రధానంగా కల్లు, బీరు, బ్రాందికి సంబంధించి బిల్లు రూపంలో తీసుకొచ్చారు. కల్లుకు ఉండేటువంటి విధానం వేరు. కల్లు చెట్టు నుండి వస్తుంది. బీరు, బ్రాంది ఫ్యాక్టరీలలో తయారవుతాయి. దానికి దీనికి వ్యత్యాసం ఉంది. కాబట్టి అది ఇది కలిపి పెట్టారు. అది అపార్థాలకు దారి తీస్తుంది. అలాగే ఎక్స్‌గ్రేషియాకి

సంబంధించి మంత్రి గారు సరిగ్గా చెప్పలేదు. రెండు కోట్లు విడుదల చేశామన్నారు. ఇప్పటి దాకా బకాయిలు చెల్లించామని చెప్పలేదు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు మద్యానిషేధాన్ని క్రమ క్రమంగా తొలగిస్తామని ఇంకా ఎక్కువగా బెల్ట్ షాపులకు లెసెన్సులిచ్చిన దానికి ప్రాధ్యానత ఇస్తున్నందుకు మేము ప్రొటెస్ట్ చేస్తున్నాము.

.

శ్రీ డి.శ్రీధరబాబు: అధ్యక్షా, రూల్ 119లో స్కోప్ అఫ్ డిబేట్ ఆన్ ఎ బిల్ గురించి చెప్పారు. Scope of Debate is like this: The discussion on a motion that the Bill or the Bills as amended as the case may be passed shall be confined to the submission of arguments either in support of the Bill or for the rejection of the Bill. There is no protest in the rules. They have to be stand corrected.

SRI KONATHALA RAMAKRISHNA: Sir, I beg to move:

"That the Andhra Pradesh Excise (Fourth Amendment) Bill, 2005 be passed."

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Excise (Fourth Amendment) Bill, 2005 be passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

## 6. 2005, ఆంధ్రప్రదేశ్ (స్వదేశీ మద్యం, విదేశీ మద్యం, వైన్, బీర్‌ల టోకు వ్యాపారం, పంపిణీ, చిల్లర వ్యాపారముల క్రమబద్ధీకరణ ) (సవరణ)బిల్లు (2005/ఎల్.ఎ.బిల్లు నెం.27 )(ఆమోదించబడినది)

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh (Regulation of Whole Sale Trade and Distribution and Retail Trade in Indian Liquor, Foreign Liquor, Wine and Beer) (Amendment) Bill, 2005 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES 2 & 3

CHAIRMAN: The question is:

"That Clauses 2 and 3 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 and 3 were added to the Bill.

CLAUSE 4

SRI G. KISHAN REDDY: Sir, I beg to move:

"That add the following to the proposed Section 6 of Clause 4:

'a) Licences of the retail distributors, bars would be cancelled in the case the Government observes that such Licence Holders are selling liquor to the children below the age of 18 or if they employ children below 18 in the shops.

b) The Licences of all the shops or bars which are located close to Educational Institutions or Temples or Mosques or Churches or Prayer House of any religious group will not be considered for renewal if they do not move to a different location away from the above mentioned places. Further, Licences will not be given to any bar or wine shop which is close to the places mentioned above hereafter.

c) All the Wine shops sell liquor only between 11.00 A.M and 8.00 P.M.

d) 15% of the income generated by the Excise Department would be earmarked annually to launch time bound campaign to educate the ` people, the masses, the workers, the youth and the down trodden over the evil impact of consumption of liquor."

CHAIRMAN: Amendment moved. The question is:

"That add the following to the proposed Section 6 of Clause 4:

'a) Licences of the retail distributors, bars would be cancelled in the case the Government observes that such Licence Holders are selling liquor to the children below the age of 18 or if they employ children below 18 in the shops.

b) The Licences of all the shops or bars which are located close to Educational Institutions or Temples or Mosques or Churches or Prayer House of any religious group will not be considered for renewal if they do not move to a different location away from the above mentioned places. Further, Licences will not be given to any bar or wine shop which is close to the places mentioned above hereafter.

c) All the Wine shops sell liquor only between 11.00 A.M and 8.00 P.M.

d) 15% of the income generated by the Excise Department would be earmarked annually to launch time bound campaign to educate the ` people, the masses, the workers, the youth and the down trodden over the evil impact of consumption of liquor."

(Pause)

The motion was negatived and the amendment was lost.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, రెండు విషయాల మీద అడుగుతున్నాను. మద్య నిషేధాన్ని దశల వారీగా ప్రవేశపెడతామన్నారు, పెట్టలేదు దానికి విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారు. రెండవది, హైదరాబాద్ నగరానికి సంబంధించి , గీత కార్మికులకుసంబంధించి జి.ఒ పెట్టి, వారిని అణిచివేయడానికి ప్రయత్నం చేస్తున్నారు దానికి నిరసన వ్యక్తం చేస్తున్నాము.

CHAIRMAN: The question is:

"That Clause 4 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 4 was added to the Bill.

CLAUSES 5 AND 6, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

CHAIRMAN: The question is:

"That Clauses 5 and 6, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 5 and 6, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI KONATHALA RAMAKRISHNA: Sir, I beg to move:

"That the Andhra Pradesh (Regulation of Whole Sale Trade and Distribution and Retail Trade in Indian Liquor, Foreign Liquor, Wine and Beer) (Amendment) Bill, 2005 be passed."

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh (Regulation of Whole Sale Trade and Distribution and Retail Trade in Indian Liquor, Foreign Liquor, Wine and Beer) (Amendment) Bill, 2005 be passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

CHAIRMAN: The House is adjourned to meet again at 8.30 A.M tomorrow.

(The House then adjourned at 8.10 P.M to meet again at 8.30 A.M on Friday, the 7th October, 2005.)